Acc. No; 12332

శబ్దరత్నావళిః

శ్రీ గరణి వైయాకరణ కృష్ణాచార్యేణ విరచితా

సంపాదకః

శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రి, ఎం.ఎ.

ప్రిన్సిపాలు, వైదిక సంస్కృత కళాశాల, నెల్లూరు

ప్రచురణ

తెలుగు విశ్వవిద్యాలయము

లలితకళాక్షేత్రం, హైదరాబాదు- 500 004.

Shabda Ratnavali — Written by Sri Garani Yayakarana Krishnacharya

తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణలు సంఖ్య : 131

ప్రథమముద్రణ : జనవరి 1978
ద్వితీయముద్రణ : 1992

ప్రతులు : 1000

వెల : 55/-

ప్రతులకు :
తెలుగు విశ్వవిద్యాలయం
లలితకళాక్షేత్రం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాద్ - 500 004.

ముద్రణ :
భారత భార్గవి ఆఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్
హిమాయత్‌నగర్
హైదరాబాద్..

భూమిక

తెలుగు భాషా సాహిత్య కళాసంస్కృతుల సర్వతోముఖ వికాసానికీ, వికసనానికీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ చేసిన చట్టం ప్రకారం 1985 డిసెంబరు 2వ తేదీన రూపుదాల్చిన విశిష్ట విద్యాసంస్థ తెలుగు విశ్వవిద్యాలయం. బోధన, పరిశోధన, ప్రచురణలతోపాటు విస్తరణ సేవ, రాష్ట్రేతరాంధ్రులకు - విదేశాంధ్రులకూ సహాయ సహకారాల కల్పన లాంటి బహుముఖీన కార్యక్రమాలను కూడా ఈ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్నది. పూర్వం వున్న సాహిత్య, సంగీత, నృత్య, నాటక, లలితకళా అకాడమీలు, తెలుగు భాషా సమితి, అంతర్జాతీయ తెలుగు కేంద్రం విలీనం కావడంతో విశ్వవిద్యాలయం వివిధ పీఠాలు, కేంద్రాలు, విభాగాల సమాహారంగా వ్యవహరిస్తున్నది.

తెలుగు జాతి మహోన్నతికి అద్దంపట్టే గ్రంథాల ప్రచురణ విశ్వవిద్యాలయ ప్రధానాశయాల్లో ఒకటి. విశ్వవిద్యాలయం ఇప్పటివరకు 136 గ్రంథాలను వెలువరించింది.

ప్రాచీన కావ్యాలు, ప్రామాణిక నిఘంటువులు, పదకోశాలు, పరిశోధనాత్మక గ్రంథాలు, శాస్త్ర గ్రంథాలు, జీవితచరిత్రలు, జనరంజక సాహిత్యం, అనువాదాలు మొదలైన వాటి ప్రచురణ పట్ల విశ్వవిద్యాలయం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది.

ప్రస్తుత గ్రంథం "శబ్దరత్నావళి" సంస్కృత భాషాధ్యయానికి విశేషంగా తోడ్పడుతుంది. ఈ సుప్రసిద్ధ వ్యాకరణ గ్రంథాన్ని సంస్కృతంలో శ్రీ గరణి వైయాకరణ కృష్ణాచార్యులు గారు 1978 లో రచించారు. శ్రీ కృష్ణాచార్యులు కర్ణాటకులైనా తెలుగులిపి ఉపయోగించడం తెలుగు పట్ల వారి అభిమానానికి నిదర్శనం. శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రిగారి సంపాదకత్వాన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి దీనిని 1978 లో ప్రచురించింది. కొన్ని ప్రకరణాలకు తెలుగు అనువాదం ఇవ్వడమే కాకుండా శ్రీ శాస్త్రిగారు మూలంలో లేని 'స్త్రీ ప్రత్యయ ప్రకరణమ్' చేర్చి దానికి తెలుగు అనువాదంకూడా జతపరచి గ్రంథోపయోగాన్ని ఇనుమడింప జేశారు.

సంస్కృత భాషాభిమానుల అభ్యర్థనపై తెలుగు విశ్వవిద్యాలయం ఈ గ్రంథాన్ని పునర్ముద్రిస్తున్నది.

యథాపూర్వంగా ఈ ప్రచురణకూడా అందరి ఆదరాభిమానాలు చూరగొంటుందని విశ్వసిస్తున్నాను.

ఆచార్య సి. నారాయణరెడ్డి

హైదరాబాదు — ఉపాధ్యక్షులు

16-5-1992 — తెలుగు విశ్వవిద్యాలయం

ఉపోద్ఘాతము

"శిక్షా వ్యాకరణం ఛందోనిరుక్తం జ్యోతిషం తథా ।
కల్పశ్చేతి షడఙ్గాని వేదస్యాహుర్మనీషిణః ॥

అని చెప్పఁబడిన వేదాఙ్గములలో వ్యాకరణము రెండవది. దేవభాషకు వ్యాకరణ మెంత ప్రధానమైనదో, యా విషయము "సంస్కృత"మను పేరుతోడనే విదితమగుచున్నది. ఆ దేవభాష భూతలమునకు వచ్చి యపశబ్దములతోఁగూడి సంస్కారహీనముకాగా, దానిని వ్యాకరణశాస్త్రము సంస్కరించినది. గాన నయ్యది వేఱు సంస్కృతమై విరాజిల్లుచున్నది. ఇతర భాషల కట్టి సంస్కారమున్నను లేకపోయినను నది యంత గణింపఁ దగినదికాదు. కాని దేవభాషకట్టి సంస్కారము చాల ముఖ్యమై యుండినందువలన ప్రాచీన కాలమునుండి పెక్కండ్రు అనగా ఐంద్రచాన్ద్రాది వ్యాకరణ కర్తలు తమ తమ వ్యాకరణములను వెలయింపఁజేసి దేవవాణీ వధూటిని నవనవ సంస్కారములతో శుద్ధిఁజేయుచు వచ్చిరి. చివరకు పాణినిమహర్షి యవతరించి పరమేశ్వర ప్రసాదమున వారిఢక్కానాదము నుండి వెలువడిన సూత్రజాలముతో, తత్పూర్వములగు నైంద్రాది వ్యాకరణముల సారములను గ్రహించి యతి విస్తృత మగు వ్యాకరణ దర్శనమును వెలయించిరి. ఇతర భాషలలో వ్యాకరణము భాషా సంస్కారమున కొక యుపకరణముగా నున్నది. కాని సంస్కృతమున నది యుక్త కరణమేగాక ప్రత్యేక శాస్త్రమై వెలయుచున్నది. పాణిని కాలము నాటికి నీ శాస్త్రము చాల విస్తృతముగాఁ బెరిగినది. పాణినికిఁ బూర్వము సరియైన వ్యవస్థలేక యస్తవ్యస్తమై, భిన్న భిన్న ప్రస్థానరాద్ధాన్తములతోఁగూడి యేకగ్రీవమగు సిద్ధాన్తము లేక యుండి యఖండతలేక, ఖండ ఖండములుగా నుండినది. అట్టి వ్యాకరణ ప్రస్థానమును నఖండము గావించి "కృత్స్నం వ్యాకరణం ప్రోక్తం తస్మై పాణినయేనమః" యని చెప్పిన విధముగా వ్యాకరణమునకు సమగ్రతను పాణిని మహర్షి సమకూర్చెను.

"అష్టాధ్యాయి"గా వెలసిన యాపాణిని వ్యాకరణసూత్రములను అనుపూర్విగ వ్యాఖ్యానింపఁ బొడమిన, కాశికా-ప్రక్రియా కౌముదుల నధిగమించి

శ్రీ భట్టోజి దీక్షితులు సూత్రక్రమమును వీడి యర్థాను సారిణిగా సిద్ధాన్తకౌముది యను వ్యాఖ్యను రచియించిరి. అది వేద పఠనపాఠన సంప్రదాయముల యందనువర్తించుచున్న విషయ మెల్లరకును విదితమే. ఆ సిద్ధాన్త కౌముది యాధునిక యుగప్రభావముచే నల్పమేధస్కులగు బాలుర కంత బాగున లేనందు వలన నిప్పటికి సుమారు వంద సంవత్సరముల క్రిందట, నాసిద్ధాన్త కౌముది ననుసరించి, సంస్కృత వ్యాకరణమును సంప్రదాయ పద్ధతులను వీడక సుగమముఁగావించుటకై బ్రహ్మశ్రీ గరణి వైయాకరణ కృష్ణాచార్యులు గారు, శబ్దరత్నావళి, ధాతురత్నావళి యను గ్రంథములను రచియించి సంస్కృత భారతి కెనలేని సేవఁగావించిరి. అందు శబ్దరత్నావళి సిద్ధాన్త కౌముదిలోని పూర్వార్ధముతోను, ధాతురత్నావళి యుత్తరార్ధముతోడను సంబంధించినవి. పై సిద్ధాన్త కౌముది మున్నగు గ్రంథములు మిక్కిలి ప్రౌఢశైలిలో నుండి భాషకువలసిన వ్యాకరణాంశములను మాత్రమే బోధింపక, శాస్త్రవాదములతో జటిలముగా నుండుటవలన, బాలురకు దురవగాహములు కాన నందలి వాద ప్రకరణములను వర్జించి కేవలము ప్రక్రియకు నుపయుక్తములగు నంశములను మాత్రము పరిగ్రహించి, సంప్రదాయ సేతువుల నుల్లంఘింపక లలితశైలిలో భాష కుపయోగించెడి యంశములతో శబ్దరత్నావళిని రచియించిన, శ్రీ కృష్ణాచార్యులుగారు సంస్కృత ప్రపంచ మున కంతటికిని, దానిని మూలముఁగావించుకొనిన దేశభాషా ప్రపంచమునకును నెల్లప్పుడు నభినందనీయులు.

శ్రీ ఆప్టే మున్నగు మహారాష్ట్ర పణ్డితులు సైతము సంస్కృత వ్యాకరణ సుగమీకరణమునకై కృషిఁగావించి గ్రంథములను వ్రాసియున్నారు. కాని యవి మన సంప్రదాయ పద్ధతులను బాటింపక యాంగ్లేయుల నుద్దేశించి యాంగ్లమందే వ్రాయఁబడియుండుట వలన నవి సాంప్రదాయికముగా వ్యాకరణము నేర్చువారికి సమగ్రముగాఁ దోడ్పడవు. శ్రీ కృష్ణాచార్యులవారి "శబ్దరత్నావళి" యట్టి కొఱతలను దీర్చినది.

ఈ శబ్దరత్నావళియందు సిద్ధాన్తకౌముదిలోని ముఖ్యప్రకరణముల సంగ్రహింపఁబడినవి. అని యీ గ్రంథ మందలి విషయ సూచికతోడనే తెలియనగును. మఱియు నీశబ్దరత్నావళి యందు గురుశిష్య సంప్రదాయ పరమ్పరచే దెలియనగు విషయములు పెక్కులు క్రోడీకరింపఁబడినవి.

ధాతువులలో ముఖ్యములు, అనగా ప్రయోగ ప్రసిద్ధిఁగలవి యిందుఁ జేర్పఁబడినవి. ఇది చాలదని భావించి కాబోలు, గ్రంథకర్త, "ధాతురత్నావళి" పేర ధాతువులకు ప్రత్యేకమగు గ్రంథమును వ్రాసియుందురు. అదిగాక శబ్దరత్నావళి యందు యాంగ్లభాషలోను ధాతుపాఠములోని ధాతువుల కర్థములను వ్యాకరణమందలి పారిభాషికపదములకు నర్థములను, అకారాది వర్ణక్రమముతోఁడను, పుట సంఖ్యలతోఁడను, శబ్దానుక్రమణికను నేర్పఱచి యద్దిశబ్దములకు నాంగ్లమున నర్థములను సమకూర్చిరి. ఈ రచనావిధానమునగాని, పద్ధతిహీన విధానముకాని, యొక సంక్షిప్తమార్గమున జరిగి యనవసరమగు గ్రంథవిస్తృతిని దొలగించినది. వీరు రచియించిన రెండు గ్రంథములును, నేఁటి యాధునిక యుగప్రభావముచే సంప్రదాయములను మఱచుచున్నవారికి నా సంప్రదాయములను స్మరింపఁజేయుచు, మౌలికసిద్ధాంతముల వంక, వారి దృష్టిని మఱలింపఁగలవని యాశింపవచ్చును.

ఈ శబ్దరత్నావళియందు సిద్ధాన్తకౌముది యందలి పెక్కు ప్రకరణములు సంగ్రహింపఁబడినవి. కాని భాషకు చాల ముఖ్యమైన స్త్రీ ప్రత్యయ ప్రకరణము సంగ్రహింపఁ బడలేదు. దీనికి కారణము మృగ్యము. కాని ధాతురత్నావళికి ననుబంధమైన ప్రకాశికయందు. "స్త్రీ ప్రత్యయాన్తాని, ధాతూనా ముపసర్గయోగేన అర్థవిశేషాణ్......యథాశాస్త్రం సవిస్తరం ప్రదర్శయిష్యామః" అని చెప్పిరేకాని యందు "పూతక్రతుః ఇంద్రః తస్య స్త్రీత్యర్థే పూతక్రతాయీ (పూతక్రతాయీ మన్వేతీతిభట్టిః) (౮) కరణ్డః కరణ్డీ కరణ్డికా = (పువ్వు బేదో, భాణ్డభేదశ్చ) (పుట ౧౪) అని యొకటి రెండు శబ్దములను మాత్రమే స్త్రీప్రత్యయాన్తములుగా నుదాహరించిరి. కాని యా ప్రకాశికయందు ప్రకరణాన్తరములకు సంబంధించిన ప్రయోగములకుఁ దగిన సిద్ధరూపములు పెక్కులు కానవచ్చుచున్నవి. మఱియు నీ శబ్దరత్నావళియందు భాషకు మిక్కిలి యుపయోగకరములగు నాత్మనేపద పరస్మైపద ప్రక్రియలతోఁబాటు ఉణాదులు, ఉత్తరకృదన్తము, వైదికప్రక్రియ స్వరప్రక్రియలును సంగ్రహింపఁ బడలేదు.

వీనిలో స్త్రీ ప్రత్యయములు తక్కిన ప్రకరణముల కంటె చాలముఖ్యములు కాన దానిని సంస్కృతమున సంగ్రహించి యాన్ధ్రానువాదముతో దీనికి జోడించితిని. తక్కిన ప్రకరణములు బాలుర కవసరము లేనందువలన, శబ్దరత్నావళిని బాగుచేయక ముద్రింపవలసి వచ్చుట వలనను, నా ప్రకరణ

ములను వెంటనే సంస్కృతమున సంగ్రహించి యాంధ్రానువాదముతో దీనికి జతపఱుప నవకాశము లేకపోయినది. ఈ శబ్దరత్నావళియొక్క పునర్ముద్రణ యందు విడిపోయిన పై ప్రకరణములను, సంస్కృతమున సంగ్రహించి యాంధ్రానువాదముతో జోడించుట యవసరము. అట్లు చేసిననే శబ్దరత్నావళి సమగ్రమై సర్వాఙ్గ సుందరముగా శోభిల్లఁగలదు. శబ్దరత్నావళి యందు గ్రన్థకర్త, విభక్త్యర్థప్రకరణమును (కారక ప్రకరణమును) అనుష్టుప్ శ్లోకము లతో వ్రాసిరి. వాక్యరూపమున నున్నప్పుడుగూడ నివి క్లిష్టములై యుండగా నిక శ్లోకరూపమున నున్న యివి యన్వయ సాపేక్షములై యింకను క్లిష్టములై యుండఁగలవు. కాన వాక్యరూపమున, కారకప్రకణమును వ్రాసి దాని నాంధ్రీ కరణతో దీనికి జోడించితిని.

వంద సంవత్సరములనాటి శబ్దరత్నావళిలోని సంస్కృత వివరణము, నాటి విద్యార్థులకు సరళమై, సులభమై యుండవచ్చును. కాని యది నేటివారికి దుర్గ్రాహముగానుండి, యందుబాటులో లేనందువలన పై రెండు ప్రకరణములవలెనే, యితర ప్రకరణములకును నాంధ్రమున వివరణమును వ్రాసితిని.

కేవలము వ్యుత్పత్తి ప్రధానములైన తద్ధితాది వృత్తులకు వివరణము అనవసరము గాన, గ్రంథకర్త యిచ్చిన విగ్రహ వ్యుత్పత్తులే చాలును కాన వానికి నాంధ్ర వివరణములను వ్రాయలేదు. ఈ యనువాద సహాయముతో చాలవరకు సంస్కృత వ్యాకరణమును స్వయముగ నేర్చుకొనవచ్చును. కాని నెమ్మదిగా గ్రంథములోని ఘట్టములను క్రమబద్ధముగా నభ్యసింప వలయును. రెండుమూడు తడవలు, అనువాదమును సావధానముగ పరికించవలయును. అప్పుడు, ఇందు దీయఁబడిన యుదాహరణములతో నన్వయించుకొనిన విషయము బోధపడును. ఈ సందర్భమున నొక విషయము చెప్పవలసి యున్నది.

సంస్కృతమున చిరకాలమునుండి సిద్ధాన్త కౌముది ననుసరించి బాలోప యోగి వ్యాకరణ గ్రంథములు రచియింపఁబడినవి. అందు సిద్ధాన్త కౌముదిని సంగ్రహించి రచింపఁబడిన లఘుసిద్ధాన్తకౌముది, లఘుకౌముది, లఘుపాణినీ యము మున్నగునవి ప్రసిద్ధములు. ఈ గ్రన్థము లేవియు ననుకొనినంత ప్రయో జనము జేకూర్పలేక పోయినవని భావింప వలసి యున్నది. ఏలయనగా నివి యన్నియు మూలగ్రంథమైన సిద్ధాన్త కౌముది యందలి కొన్ని సూత్రములను

వర్తించి, వృత్తియందలి పదములను ముందువెనుకలు గావించుట యనుతప్పులను బొందినవి. కాని మూలమందలి వాదధోరణిని వీడనందువలనను, స్వతంత్ర మైన, సరళమార్గమున బాలోపయోగిగ సంగ్రహించనందువలన నవి బాలురకు దుర్బోధములుగనే యుండిపోయినవి. కాని శబ్దరత్నావళి రచయిత, తనకృతికి సిద్ధాన్తకౌముది నాధారముగాఁ జేసికొనియు, నందలి భాషను సమ్ప్రదాయము ననుసరించియు, నందలి కటుతిక్తమగు శాస్త్రకాఠిన్యమునుఁ దొలగించుటచేత నతని గ్రంథము బాలావబోధమైయుండి ప్రచారాదరణమునుఁ బొందినది. నేడును నాగ్రన్థము, ఆన్ధ్రానువాద సహకారముచే బాలురకు సులభావబోధమై యుండఁగలదని యాశింతును.

ఇఁక నింతటి యుపయోగకరమగు గ్రంథమును గూర్చి కి-సెప్ 1888 నందు శ్రీ M: శేషగిరిశాస్త్రిగారును(M.A.)(A.Q. First Senoir Assistane Professor. Presidency College, Madras).

14 ఏప్రిల్ 1888 నందు బ్రహ్మశ్రీ వేదము వేఙ్కటరాయశాస్త్రిగారును (మదరాసు క్రిస్టియన్ కాలేజి సంస్కృత ప్రధానోపాధ్యాయులును)

22 ఏప్రిల్ 1892 నందు దండిగుంట (ఉదాలి) సూర్యనారాయణ శాస్త్రిగారును (చెన్నపురస్థిత మిల్లర్ కలాశాలలోని సంస్కృతభాషా ద్వితీయాధ్యాపకులును) తామిచ్చిన యభిప్రాయములయందు నీ శబ్దరత్నావళినిఁ జక్కగాఁ బ్రశంసించిరి.

Presidency Collage Madras లో నాఁటి సంస్కృతోపాధ్యాయులు శ్రీ తాతదేశిక తాతాచార్యులుగారు "తస్మాత్ దివిషద్భాషామేషా మస్త్రైవ పరిచిచీషూణాం, రత్నావళిరుభయథా ఉప్యుపచేక్రియే తనిష్టమితి మనుమః" అను శ్లోకముతో ప్రశంసించిరి.

కాని యింతటి గ్రంథము వ్రాసియు గ్రంథకర్త "య్యదప్యత్ర బాలబోధోపయోగినో విజ్ఞేయాంశాః సర్వేఽపినాదర్శితాః" యని తన యసంతృప్తి నివెలిబుచ్చిరి. ఆ విషయములేవో దెలిసికొని దీని పునర్ముద్రణమునందుఁ జేర్ప వలసియున్నది."తమే నమామూలచూడం పఠతో గురుముఖాత్" అని చెప్పుట వలన దీనికి గురువు సహకారమావశ్యకమని సూచితము. అయినను ప్రకృతము దీనికి వ్రాయఁబడిన యాన్ధ్రానువాదము బాలవరకు తీర్పఁదవచ్చును.

ఈ శబ్దరత్నావళిని రచియించుటలో గ్రంథకర్త చేఁబట్టిన విశిష్టమగు శైలి ప్రశంసింపఁదగి యున్నది. ముఖ్యముగా నిది సఙ్గ్రహణ విధానమునకుఁ జెందినది. గ్రంథకర్త లఘుకౌముద్యాది గ్రంథకర్తల వలెఁగాక, సిద్ధాన్త కౌముదిలోని యుపయోగకరములగు విషయములను సమగ్రముగాఁ జక్కఁగా వివరించుటకై శబ్దరత్నావళి యను పేర, స్వతంత్రమార్గమున గ్రంథమును రచియించి, యందు మూలముతో విషయముల యందు మాత్రమే కట్టుబడి శైలియందు స్వతంత్రతను వహించి సరళమార్గమునుఁ జేపట్టెను. ఇదియే వారి విశిష్ట విధానము. ఈ విధానమే ప్రాచీనశాస్త్ర గ్రంథములను సఙ్గ్రహరూపమున సరళమార్గమున వెలికిఁ దెచ్చుటకు సాధనము. తొలుత నిట్టి సఙ్గ్రహవిధానమున శాస్త్రగ్రంథములను రచియించినచో వానికి నావశ్యమున తగు పరిమితితో వివరణములను వ్రాసిన ప్రజలకవి మిక్కిలి యందుబాటులో నుండగలవు. వేరు భాషానువాదము లేని సంస్కృత గ్రంథముల ప్రచురణ కొంది పండితులకు మాత్రమే యుపయోగకరము గాని తదితర ప్రజలకు దాని యుపయోగము చాల విరళము కాన ప్రతిసంస్కృత గ్రంథమునకు ననువాద మవసరము.

ఇక నింతటి ప్రశంసనీయమగు వ్యాకరణ గ్రన్థమును రచియించిన శ్రీ కృష్ణాచార్యులుగారి చరిత్రను కొంతవరకు నిట వ్రాయవలసి యున్నది.

శ్రీకృష్ణాచార్యులుగారు 1888 ప్రాంతమున చెన్నపురియందలి క్రైస్తవ కళాశాలయందు కర్ణాటక భాషకుఁ బ్రధానోపాధ్యాయులుగ నుండిరి. వీరు మైసూరు రాష్ట్రమందలి "పరగి" యనఁబడు ప్రదేశమందలి గరణియను గ్రామమునకుఁ జెందినవారు. వీరి తండ్రిగారు తిమ్మణాచార్యులు. వీరు శ్రీ సుధానన్దతీర్థ భగవత్పాదుల శిష్యులు. ఈ తిమ్మణాచార్యులుగారు మైసూరు నందలి శ్రీమద్వైయాకరణ వ్యాసకృష్ణాచార్యుల సన్నిధియందు మహాభాష్యము నధ్యయనముఁ గావించిరి. వీరివద్దనే వీరిపుత్రులైన శబ్దరత్నావళి కర్త శ్రీ కృష్ణాచార్యులుగారు సిద్ధాన్త కౌముద్యాది వ్యాకరణ గ్రన్థముల నభ్యసించిరి. వారియాజ్ఞచేతను, చెన్నపురీ వాస్తవ్యుల ప్రార్థనచేతను, శ్రీ వైయాకరణ కృష్ణాచార్యులవారీ గ్రంథమును రచియించిరి.

వారు తమ శబ్దరత్నావళిని, తెనుగు లిపియందు ముద్రింపఁగూడ యొక గొప్పవిషయము. వారు కర్ణాటకులుగనుండి దీనిని కర్ణాటక లిపి

యందు ముద్రింపక దీనిని తెలుగు లిపియందు ముద్రించి తమ యుదారబుద్ధిని ప్రకటించిరి. ముఖ్యముగా నాంధ్రలోకమునకు గొప్ప యుపాయనము నొసంగిరి. నాడు దక్షిణ దేశమునందు సంస్కృత లిపికి ప్రచారము తక్కువగానుండుట వలన నీ శబ్దరత్నావళి సంస్కృత లిపియందు ముద్రింపఁ బడియుండదు. అది సంస్కృతమునందు ముద్రింపఁ బడియున్నచో, నీ గ్రంథమునకు యావద్భారత ప్రచారము తప్పక యుండి యుండెడిది. పునర్ముద్రణమున దీని మూల భాగమును, పరిత్యజింపఁబడిన సిద్ధాన్తకౌముదీ ప్రకరణ సఙ్గ్రహముతో సంశోధనముఁ గావించి సంస్కృత లిపియందు ముద్రించుట సముచితమని భావింతును.

ఇట్టి మహోపయోగముతోఁ గూడిన శబ్దరత్నావళికి నాంధ్రానువాదముతో ముద్రణమావశ్యకమని, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాదమికి, అధ్యక్షులవారగు డాక్టర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికిని, కార్యదర్శిగారైన శ్రీయుతులు దేవులపల్లి రామానుజరావు B.A.B.L.గారికిని విన్నవింపగా, వారును దయతో నా విన్నపము నాలకించి, యీ విషయమును సంస్కృతమునకు సంబంధించిన సలహా సంఘమునందుంచి యనుమతింపఁజేసి, ముద్రించి యావదాంధ్ర ప్రదేశ సంస్కృత ప్రజకు గొప్పకానుకను ప్రసాదించినందులకు వారికిని, అకాదమికి సంబంధించిన సంస్కృత సంఘమునకును, కార్యనిర్వాహక సంఘమునకును హృదయపూర్వకములగు కృతజ్ఞతల నందఁజేయుచున్నాను. మఱియు నీగ్రంథ ముద్రణకాలమునందు, మూలానువాదములయందలి దొసంగులను దిద్దుటతోఁ బాటు, దీని ప్రూఫులను జాగ్రత్తగాచూచి స్ఖాలిత్యములేక దీని ముద్రణకు తోడ్పడిన శ్రీయుతులు డాక్టర్ పుల్లెల శ్రీరామచన్ద్రుఁడుగారు, M.A. Ph.D (Reader in Sanskrit, Osmania University) గారికిని కృతజ్ఞతల నావిష్కరింతును. ఈ గ్రంథమందలి మూలభాగమునందుగాని యాన్ధ్ర వివరణ మందుఁగాని యేవేని దొసంగులున్న పాఠకలోకము క్షమించి దయచేసి తెలిపిన పునర్ముద్రణమున వానిని సవరించుకొనఁ గలము.

ఇట్లు
బుధజన విధేయుఁడు

1-1-1978

కేదారి. సుబ్బరామశాస్త్రి
Principal, Veda & Sanskrit College, Nellore

CONTENTS

విషయానుక్రమణికా

విషయః	పుటాఙ్కాః
1 మఙ్గలమ్ ప్రతిజ్ఞాదికంచ.	1
2. సంజ్ఞాప్రకరణమ్	1
3. సన్ధిప్రకరణమ్	11
4. సవర్ణదీర్ఘసన్ధిః	13
5. గుణసన్ధిః	14
6 వృద్ధిసన్ధిః	16
7. యణాదేశసన్ధిః	21
8. యాన్తాదేశవాన్తాదేశసన్ధీ	22
9. పూర్వరూపసన్ధిః.	24
10 పరరూపసన్ధిః	25
11. ప్రకృతిభావసన్ధిః	29
12. హల్సన్ధిః:- శ్చుత్వసన్ధిః	33
13. ష్టుత్వసన్ధిః	34
14. జశ్త్వసన్ధిః	35
15 అనునాసిక సన్ధిః	36
16. అనుస్వారసన్ధిః	38
17 పరసవర్ణసన్ధిః	39
18. పూర్వసవర్ణసన్ధిః	41
19 ఛత్వసంధిః	43
20. చర్త్వసన్ధిః.	43
21. సత్వసన్ధాః.	44
22. తుగాగమసన్ధిః	46
23. ధుడాగమసన్ధిః	48
24. ఙముడాగమసన్ధిః	49
25. విసర్గసన్ధిః.	50
26. స్వాదిసన్ధిః	59
27. సుబన్త ప్రకరణమ్.	68
28. శబ్దానుక్రమణికా	71
29. అజన్తపుంలింగ సాధారణ శబ్దాః	76
30 అజన్తస్త్రీలిఙ్గసాధారణశబ్దా	80
31 అజన్త నపుసకలిఙ్గ సాధారణ శబ్దాః	82
32 హలన్త పుంలిఙ్గ సాధారణ శబ్దాః.	84
33. హలన్త స్త్రీలిఙ్గ సాధారణ శబ్దాః	88
34. హలన్త నపుంసకలిఙ్గ సాధారణశబ్దాః	90
35. సర్వనామసు పుంలిఙ్గశబ్దాః	93
36. సర్వనామసు స్త్రీలిఙ్గశబ్దాః	99
37. సర్వనామసు నపుంసక లిఙ్గశబ్దాః.	102
38. అజన్త పుంలిఙ్గ విశేషశబ్దాః	104
39. అజన్త స్త్రీలిఙ్గ విశేషశబ్దాః	113
40. అజన్త నపుంసకలిఙ్గ విశేషశబ్దాః	117
41. హలన్తపుంలిఙ్గ విశేషశబ్దాః	122
42. హలన్త స్త్రీలిఙ్గ విశేషశబ్దాః	136
43. హలన్త నపుంసకలిఙ్గ విశేషశబ్దాః	138
44. అవ్యయప్రకరణమ్	142
45 సమాసవృత్తిః	148
46. అవ్యయీభావసమాసః	152
47. తత్పురుష సమాసః	156
48. కర్మధారయసమాసః	166

ఆంధ్ర వివరణము

సంజ్ఞా ప్రకరణము

పరమశివుఁడు నాట్యము ముగియు సమయమున పదునాలుగు పర్యాయములు తన ఢక్కను ప్రమోగింపగా "అ ఇ ఉ ణ్'' మొదలు "హ ల్'' వరకు నున్న పదునాలుగు సూత్రము లుద్భవించినవి. ఇవియే మహేశ్వర సూత్రములు. ''అణ్'' ''అక్'' మొదలగు పేర్లను కల్పించుకొనుటయే యీ సూత్రములకు ప్రయోజనము.

1. మూలమ్ : ఉపదేశే* అన్త్యభూతా హల్వర్ణాః ఇత్సఞ్జ్ఞకా స్స్యుః, తేషాం లోపశ్చ ఇత్యుక్తత్వేన ఏతచ్చతుర్దశ సూత్రాన్త్యవర్ణాః ణ్, క్ ప్రభృతయః ఇత్సఞ్జ్ఞకాస్సన్తః అణాది సఞ్జ్ఞాసు న గృహ్యన్తే.

అనువాదము : 'అ ఇ ఉ ణ్' మొదలు 'హ ల్' వరకు గల సూత్రములకు ఉపదేశములని పేరు. ఈ యుపదేశము లనఁబడు "అ ఇ ఉ ణ్ - ఋ ఌ క్'' మున్నగు సూత్రములకు చివరనున్న 'ణ్' 'క్' మున్నగు హల్లులు 'ఇత్తు' లనఁబడును. ఆ ఇత్తు లనఁబడు అక్షరములు లోపముఁ జెందును. 'అణ్' అనగా అ ఇ ఉ అక్షరములకు మాత్రమే పేరు. 'ణ్' కు పేరు గాదు. 'అక్' అనగా అ ఇ ఉ ఋ ఌ అక్షరములకు మాత్రమే పేరు. 'క' కు పేరు గాదు. కావున నీ పదు నాలుగు సూత్రముల చివరి యక్షరములు ఇత్సంజ్ఞ కలిగియుండునేగాని, అణ్ అక్కు మొదలగు పేర్లలో గ్రహింపఁబడవు.

2. మూలమ్ : ఇత్సఞ్జ్ఞకైః అణ్సూత్రాద్యన్త్యవర్ణైః (ణకారాదిభిః) సహితో వర్ణః (అకారాదిః) మధ్యగానామ్ (ఇ ఉ ఇత్యాదీనామ్) స్వస్య చ (అకారస్య) సఞ్జ్ఞా (ప్రత్యాహారః) స్యాత్. యథా - (౧) అణ్ - ఇతి అ ఇ ఉ వర్ణానాం సంజ్ఞా; (౨) అక్ - ఇతి అ ఇ ఉ ఋ ఌ వర్ణానాం

* మూలమ్ :- ధాతుసూత్రగణోణాది వాక్య లిఙ్గాను శాసనమ్
ఆగమప్రత్యయాఽఽదేశా ఉపదేశాః ప్రకీర్తితాః.

అనువాదము :- భూ ప్రభృతి ధాతువులు, సూత్రములు, గణములు, ఉణాదులు, వాక్యము, లిఙ్గానుశాసనము, ఆగమము, ప్రత్యయము, ఆదేశము, ఉపదేశములనఁబడును.

సంజ్ఞా; ఏవమ్ ఇక్ - ఇ ఉ ఋ ఌ, ఉక్ - ఉ ఋ ఌ, (3) ఏఙ్ - ఏ ఓ; (४) అచ్ - అ ఇ ఉ ఋ ఌ ఏ ఓ ఐ ఔ; ఇత్థమేవ ఇచ్, ఐచ్; (౫) అట్; (౬) అణ్; ఇణ్; యణ్; (౭) అమ్, యమ్, ఞమ్, ఙమ్; (౮) యఞ్; (౯) ఝష్, భష్, (౧౦) అశ్, హశ్, వశ్, ఝశ్, జశ్, బశ్; (౧౧) ఛవ్; (౧౨) యయ్, మయ్, ఝయ్, ఖయ్, చయ్; (౧౩) యర్, ఝర్, వర్, ఖర్, చర్, శర్ (౧౪) అల్, హల్, వల్, రల్, ఝల్, శల్; ఏతే చతుశ్చత్వారింశదేవ ప్రత్యాహారా వ్యవహ్రియన్త ఇతి బోధ్యమ్. హయవరడి త్యాదిషు హకార ప్రభృతిషు శ్రూయమాణః అకారః కేవల ముచ్చారణార్థః.

అనువాదము:- ఇత్తులను పేరుగల 'అ ఇ ఉ ణ్' ఇత్యాది సూత్రముల చివరి యక్షరములైన "ణ్" మున్నగు వానితోఁ గూడిన 'అ' మున్నగునవి మధ్యనున్న 'ఇ-ఉ' మున్నగు అక్షరములకు, తనకును అనగా అకారము మున్నగు వానికిని సంజ్ఞయగును. అట్లు ఇత్తుతో మొదటి యక్షరమును కల్పిన నవి ప్రత్యాహారము లని పిలువబడును. ఎట్లన—ణ్ అను నిత్తుతో కలుపఁబడిన 'అ' అణ్ అగును. ఈ 'అణ్' అ-ఇ-ఉ అక్షరములను గ్రహించుకొనుచున్నది గాన నిది "అణ్' ప్రత్యాహారమనఁబడును. ప్రత్యాహారమనగా సంగ్రహించునది. ఇట్లే(౨)'అక్' అనునది, అ ఇ ఉ ఋ ఌ అక్షరములను సంగ్రహించుకొని యా యక్షరములకు పేనగుచున్నది. ఇట్లే 'ఇక్' అనునది ఇ ఉ ఋ ఌ అక్షరములను గ్రహించుకొని యా యక్షరములకు పేరగుచున్నది. ఇట్లే(౩) 'ఏఙ్' అనునది ఏ-ఓ అక్షరములను గ్రహించుకొని యా యక్షరములకు పేరగుచున్నది. అట్లే (४) 'అచ్' అనునది అ-ఇ-ఉ-ఋ-ఌ-ఏ-ఓ-ఐ-ఔ అక్షరములను గ్రహించుకొని యా యక్షరములకు పేరగుచున్నది. ఇట్లే (౫) అట్, (౬) అణ్, ఇణ్, యణ్, (౭) అమ్, యమ్, ఞమ్, ఙమ్, (౮) యఞ్ (౯) ఝష్, భష్, (౧౦) అశ్, హశ్, వశ్. ఝశ్, జశ్, బశ్, (౧౧) ఛవ్ (౧౨) యయ్, మయ్, ఝయ్, ఖయ్, చయ్ (౧౩) యర్, ఝర్, వర్, ఖర్, చర్, శర్ (౧౪) అల్, హల్, వల్, రల్, ఝల్, శల్ అని ఈ నలుబది నాలుగే ప్రత్యాహారములనఁబడును. వెనుకటి పదునాల్గు సూత్రములలో (౫) వ సూత్రమైన "హయవరట్" మొదలు కడపటి సూత్రమైన "హల్" వరకును గలవానిలో హ,య,వ,ర,ల,ఞ,మ,గ,ఙ,న, ఇత్యాద్యక్షరములలో వినబడుచున్న (హ్ + అ = హ; య్ + అ = య; వ్ + అ = వ ఇత్యాదిగ వినఁ

బడుచున్న) అకారములు ఉచ్చారణము కొఱకే యున్నవి. కాని వానికి ప్రత్యాహారముల యందు గ్రహణము లేదు. అవి లేనిచో మనము హ్,య్,వ్, ర్, ఇత్యాది పొల్లక్షరములను పలుకవలయునుగదా: అట్లు పొల్లు అక్షరములను పలుకుట కష్టము గాన, వాని బలుకుటకై వానిమీద "అ" చేర్చబడినది.

వి.మూలమ్ : — "ఏకమాత్రో భవేద్ధ్రస్వః, ద్విమాత్రో దీర్ఘఉచ్యతే

త్రిమాత్రస్తుప్లుతో జ్ఞేయః, వ్యఞ్జనస్త్వర్ధమాత్రకమ్".

ఇత్యుక్తత్వేన అ ఇ ఉ ఋ ఏతే హ్రస్వ దీర్ఘప్లుతానాం బోధకాస్స్యుః. ఌ – అయం హ్రస్వప్లుతయోర్బోధకః. ఏచః దీర్ఘప్లుతయోర్బోధకాః. హ్–య్ ఇత్యాదయః హలః (వ్యఞ్జనాని) అర్ధమాత్రాకాలికాః.

అనువాదము:- 'అ' అను నక్షరము "అ" యను హ్రస్వమునకును, "ఆ" యనెడి దీర్ఘమునకును "ఆ౩" యనెడి ప్లుతమునకును గ్రాహకము. అట్లే ఇ–ఉ–ఋ అను అక్షరములును తమ తమ హ్రస్వ దీర్ఘ ప్లుతములకు గ్రాహకములు. 'ఌ' అను నక్షరము తన హ్రస్వమునకు ప్లుతమునకు గ్రాహకము. దీర్ఘములేదుగాన దానికి గ్రాహకముగాదు. 'ఏచ్' లు అనగా-ఏ-ఓ-ఐ-ఔ అక్షరములు తమ దీర్ఘ ప్లుతములకు మాత్రమె గ్రాహకములు. వానికి హ్రస్వము లేదు గాన హ్రస్వమునకు గ్రాహకములుగావు. గ్రాహకములనుటలో నర్థమేమనగా-పైన జెప్పిన అ–ఇ–ఉ–ఋ–ఌ–ఏ-ఓ-ఐ-ఔ అను నక్షరములలో అ–ఇ–ఉ–ఋ అనునవి హ్రస్వములుగా వినబడుచున్నను, తమకున్న దీర్ఘ-ప్లుతములను గూడ నవియే సూచించును. అట్లే "ఌ" తాను హ్రస్వముగ వినబడినను, తనకున్న ప్లుతమును తానే సూచించును. అట్లే ఏ, ఓ, ఐ, ఔలు దీర్ఘములుగా వినబడినను తమకున్న ప్లుతములను గూడ సూచించును.

ఒక్క మాత్రాకాలము అనగా – 'అ' యని యుచ్చరించునంతటి కాలము గల్గినందున హ్రస్వమనియు, "ఆ" యని యుచ్చరించునంతటి రెండు మాత్రాకాలములు (అ + అ) కల్గియుండుటవలన దీర్ఘమనియు, మూడు మాత్రాకాలములు గల్గినందువలన ఆ౩ (అ + అ + అ) అనునది ప్లుతమనియు నెఱుంగవలయును. హ్, య్, వ్, మున్నగు పొల్లులైన హల్లులు అర్ధ మాత్రలనబడును.

మూలమ్:- అనుస్వారః(ం) విసర్గ(ః) జిహ్వామూలీయః(ఁక్) *ఉప ధ్మానీయః(ఁప్) ద్విమాత్రకాస్సన్తః(గురుసఞ్జ్ఞకాః)అచి హలి చ సామాన్యతో గృహ్యన్తే. హ్రస్వాస్సర్వేఽపి (అ ఇ క కి ఇత్యాదయః) లఘుసఞ్జ్ఞకాః. సంయోగపరకాస్తే గురుసఞ్జ్ఞకాః. (కృష్ణచ్ఛత్రమ్). దీర్ఘాస్తు(ఆ ఈ కా కీ ఆద్యాః) గురుసఞ్జ్ఞకాః; ప్లుతా అపి గురవఏవేతి బోధ్యమ్.

అనువాదము:- (ం) అను అనుస్వారము(ః) అను విసర్గము (ఁక్)అని "క్"కుముందున్న జిహ్వామూలీయము. (ఁప్) అని "ప్" అను వర్ణమునకు ముందున్న ఉపధ్మానీయము రెండుమాత్రల కాలముగలవై గురువులనఁబడును. ఈ(ః) విసర్గ(ఁక్) అనుజిహ్వామూ లీయము (ఁప్)అను ఉపధ్మానీయము అచ్చులుగను హల్లులుగను గ్రహింపఁబడును. అ ఇ క కి మున్నగు హ్రస్వములన్నియు లఘువులనబడును. వీనికి సంయోగాక్షరములు అనగా-అచ్చులు వ్యవధానము లుగాలేని జడ్డలు "ష్ణ" "చ్ఛ" ఇత్యాదులు పరములైనప్పుడు గురువులగును. "కృష్ణచ్ఛత్రమ్" అనువెడ "కృ" యందలి"ఋ"అను నచ్చునకు "ష్ణ"అను సంయోగాక్షరము పరమైనందువలన "ఋ" అనగా వట్రుసుడి గురువగును. అట్లే "ష్ణ" (ష్ణ+అ) లోని అకారమునకు 'చ్ఛత్రమ్'లోని మొదటి 'చ్ఛ' అను సంయోగాక్షరము పరమైనందువలన నా 'అ' కారము గురువగుచున్నది. దీర్ఘములైన ఆ-ఈ-కా-కీ మున్నగు నక్షరములు గురువులనబడును. అట్లే ప్లుతములు (అ+అ+అ=ఆ౩) (ఇ+ఇ+ఇ=ఈ౩) ఇత్యాది మూడుమాత్రాకాలములు గలవియు గురువులగును.

***మూలమ్ :-** జిహ్వామూలీయః = క, - ఖాభ్యామ్ ప్రాగర్ధచన్ద్రాకార ద్వయవద్విద్యమాన విసర్గః. ప్రాతఃకాలః, కఃఖనతీ త్యాదౌబోధ్యః.

ఉపధ్మానీయః=ప. ఫాభ్యామ్ ప్రాగర్ధచన్ద్రాకారద్వయవత్ విద్యమాన విసర్గః. యథా-కఃపఠతి, తరుఃఫలతీ త్యాదౌ జ్ఞేయః.

అనువాదము : జిహ్వామూలీయము= క-ఖ లకు పూర్వము అర్ధచంద్రాకారమువలె నుండెడి విసర్గ. "ప్రాతఃకాలః", "కఃఖనతి" అనునప్పుడు "క"కు "ఖ"కు ముందున్న యర్ధచంద్రాకారపు (ఁ) విసర్గ జిహ్వామూలీయము.

ఉపధ్మానీయము : ప, ఫలకు పూర్వము అర్ధచంద్రాకారమువలె నుండెడి విసర్గ. "కఃపఠతి" "తరుఃఫలతి" అనువెడ "ప"కును "ఫ"కును ముందున్న (ఁ) అర్ధచంద్రాకారపు విసర్గలు ఉపధ్మానీయములనఁబడును.

4. మూలమ్: ముఖసహితనాసికయా ఉచ్చార్యమాణావర్ణాః అనునాసిక సఙ్జ్ఞా స్స్యుః. తత్ర అచః ఉదాత్తానుదాత్త స్వరితభేదేన త్రివిధాః. తేచ వేదే ద్రష్టవ్యాః.

అనువాదము:- నోటితోఁగూడిన నాసికతో నుచ్చరింపఁబడు నక్షరములు అనునాసిక లనఁబడును. "ఙ-ఞ-ణ-న-మ" యనునవి పైవిధముగా నుచ్చరింపఁ బడుటవలన ననునాసికములు. అట్లే అనుస్వారమైన (ం) గూడ ననునాసికము. అచ్చులు ఉదాత్తములు, అనుదాత్తములు, స్వరితములను భేదములచే మూడు తెఱంగులు. అవి వేదమునందుఁజూడ దగినవి.

5. మూలమ్ :- సమాన స్థానప్రయత్నా † వర్ణాః పరస్పరం సవర్ణ సఙ్జ్ఞకాః. తేన అకారస్య ఆకారః, ఆకారస్య అకారశ్చ అనులోమ విలోమాభ్యాం సదృశ ఇత్యర్థః. ఏవమేవ ఇకారాదిషు విశేషతః ఋ ౡ వర్ణయోశ్చ మిథః సవర్ణ సఙ్జ్ఞా బోధ్యా.

† **మూలము :** సవర్ణోపయోగి ప్రయత్నః ద్విధా - ఆభ్యన్తరో బాహ్యశ్చేతి. తత్రాభ్యన్తరః చతుర్ధా - స్పృష్టః, ఈషత్స్పృష్టః, వివృతః, సంవృతశ్చేతి. స్పృష్టప్రయత్నః స్పర్శానామ్. ఈషత్స్పృష్టః అన్తస్థానామ్. వివృతః స్వరాణామ్. ఊష్మణాఞ్చ. హ్రస్వాకారప్రయోగే సంవృత ఇతి. బాహ్యప్రయత్న స్త్వేకాదశధా-వివారః, సంవారః, శ్వాసో, నాదో, ఘోషోఽఘోషోఽల్పప్రాణో, మహాప్రాణ, ఉదాత్తోఽనుదాత్త స్స్వరి తశ్చేతి. అయం ప్రాయశస్స వర్ణసఙ్జ్ఞాయా మనుపయుక్తో ప్యాన్తరతమ్య పరీక్షాయా ముపయోక్ష్యత ఇతి పఞ్జ్ఞహితః.-

అనువాదము : సవర్ణత్వమున కుపయోగపడు ప్రయత్నము తొలుత 'ఆభ్యంతరము' 'బాహ్యము' అని రెండు విధములు. అందు ఆభ్యంతరము నలు తెఱంగులు. స్పృష్టము. ఈషత్ స్పృష్టము, వివృతము, సంవృతము అని. స్పృష్ట ప్రయత్నము స్పర్శము అనఁబడు నక్షరములకును, అనగా 'క' మొదలు 'మ' వరకు నుండు నక్షరములకును, ఈషత్స్పృష్టము అంతస్థము లనఁబడు నక్షరముల కును అనగా "య-వ-ర-ల"కును, వివృతము అచ్చులకును, ఊష్మలనఁబడు నక్షరములకును అనగా "శ-ష-స-హ"లకును నగును. హ్రస్వమైన అకారమును ప్రయోగించునపుడు సంవృత ప్రయత్నము.

బాహ్యప్రయత్నము పదునొకండు తెఱంగులు. ఎట్లనగా-వివారము, సంవారము, శ్వాసము, నాదము, ఘోషము, అఘోషము, అల్పప్రాణము, మహాప్రాణము, ఉదాత్తము, అనుదాత్తము, స్వరితము అని. ఈ బాహ్యప్రయత్నము సవర్ణ సంజ్ఞకుపయుక్తము కాకపోయినను 'స్థానేఽంతరతమః' అను

అనువాదము:- సమానములైన స్థానములు, సమానములైన ప్రయత్న ములుగల యక్షరము లొండొంటికి సవర్ణములనఁబడును కాన 'అ' కారమునకు 'ఆ' కారము, 'ఆ' కారమునకు 'అ' కారాము సవర్ణములు. అందు అకార మునకు ఆ కారము అనులోమముగాను, ఆ కారమునకు అ కారము విలోమ ముగాను సవర్ణములు. ఇట్లే ఇ కారమునకు ఈ కారము, ఈ కారమునకు ఇ కారము సవర్ణములు. ఉకారాదులకు నిట్లేయెఱుంగునది. "ఋ ౡ" వర్ణము లొండొంటికి సవర్ణములు.

6 మూలమ్:- అత్ (హ్రస్వాకారః) ఏ, ఓ ఏతేగుణ సఞ్జ్ఞకాః. ఆత్ (దీర్ఘాకారః), ఐ, ఔ ఏతేవృద్ధి సఞ్జ్ఞకాః. తత్ర ఋకార, ౡకారస్థానికో గుణః అర్, అల్ ఇతి వృద్ధిస్తు ఆర్, ఆల్. ఇతిచబోధ్యః.

అనువాదము:- 'అత్' అనగా-కేవలము హ్రస్వమైన అకారము, ఏ, ఓ అనునవియు గుణములనఁబడును.

'ఆత్' అనగా కేవలము దీర్ఘమైన ఆకారము, ఐ, ఔ అనునవియు వృద్ధులనఁబడును. అందు ఋకార, ౡకార స్థానములయందు నాదేశముగా వచ్చెడి గుణము 'అర్' 'అల్' అనియు, ఆ స్థానములయందే యాదేశములుగా వచ్చెడి వృద్ధి 'ఆర్' 'ఆల్' అనియు తెలియఁదగును. అనగా-'ఋ' కార మునకు వచ్చెడి గుణము 'అర్' అనియు 'ౡ' కారమునకు వచ్చెడి గుణము 'అల్' అనియు, అట్లే 'ఋ' కారమునకు వచ్చెడి వృద్ధి 'ఆర్' అనియు 'ౡ' కారమునకు వచ్చెడి వృద్ధి 'ఆల్' అనియు తెలియనగును.

7. మూలమ్:- వర్ణానా మవిలమ్బేనోచ్చారణం సంహితా సఞ్జ్ఞం స్యాత్. స్వరైరవ్యవహితాః హలః సంయోగసఞ్జ్ఞాస్స్యుః.

అనువాదము:- అక్షరములను నిలుపక పలుకుట సంహిత యనఁ బడును. అచ్చులతో మధ్య వ్యవధానము బొందని హల్లులు అనగా ఱడ్డలు సంయోగములనఁబడును.

సూత్రముచే చెప్పఁబడు నాంతరతమ్య పరీక్షయందు ప్రయోగ పడగలదని యిటఁ జెప్పఁబడినది.

8. మూలమ్:— సుబన్తం తిఙన్తఞ్చ పదసఞ్జ్ఞంస్యాత్. సుప్, తిఙ్ ప్రత్యాహారౌతూత్తరత్రవక్ష్యేతే.

అనువాదము:— సుప్పులనెడి యిరువదియొక్క సంస్కృత విభక్తులలో నేయొక్క విభక్తినైనను చివరఁగల్గిన శబ్దములు "రామః" "రామేణ" ఇత్యాదులును, తిఙ్ఙులనెడి సంస్కృత పురుష ప్రత్యయములైన పదునెనిమిదింటిలో నేయొక్క పురుషప్రత్యయమును చివర గల్గిన శబ్దములు "భవతి" "గచ్ఛతి" ఇత్యాది క్రియావాచకములగు శబ్దములును పదములనఁబడును. వీనికి గూడ ప్రత్యాహార వ్యవహారము అనగా "సు" ప్రత్యయము మొదలు "సుప్" లోని "ప"నుకలుపుకొని "సుప్" లను వ్యవహారము, వానిని చివరఁ గల్గినందువలన సుబంతములనెడి వ్యవహారము. అట్లే "తిప్" ప్రత్యయము మొదలు "మహిఙ్" అను ప్రత్యయములోని "ఙ" ను కలుపుకొని "తిఙ్" లను వ్యవహారము, వానిని చివర గల్గినందువలన తిఙంతములనెడి వ్యవహారము మున్ముందు విచారింపఁబడును.

9. మూలమ్:— క్రియాయోగే సతి ప్రాదయః ఉపసర్గ సఞ్జ్ఞకాః, గతి సఞ్జ్ఞకాశ్చస్యుః. తేతు వింశతిః—ప్ర, పరా, అప, సమ్, అను, అవ, నిస్, దుస్, (నిర్, దుర్,) వి, ఆఙ్, ని, అధి, అపి, అతి, సు, ఉత్, అభి, ప్రతి, పరి, ఉపఇతి. ఏతేషా మర్థాః ప్రయోగాశ్చ అన్యత్ర మయా సప్రపఞ్చం ప్రదర్శితాః.

అనువాదము :— క్రియలతో సంబంధమున్నప్పుడు ప్రాదులు ఉపసర్గలనఁబడును. అట్లే గతి సఞ్జ్ఞ లనబడును. ఆ ప్రాదులు ఇరువది. అవి యేవనగా—ప్ర—పరా—అప—సమ్—అను—అవ—నిస్—దుస్ (నిర్—దుర్) వి—ఆఙ్—ని—అధి—అపి—అతి—సు—ఉత్—అభి—ప్రతి—పరి—ఉపఅని. వీనికి అర్థములు ప్రయోగములు మఱియొకచోట వివరముతో నాచేఁజూపఁ బడినవి.

10. మూలమ్ :- అద్రవ్యార్థాః ప్రాదయః, చాదయశ్చ (చ—వా—హ—అహో—భో ఇత్యాదయః) నిపాతసఞ్జ్ఞాస్స్యుః. చాదిరాకృతిగణః.

అనువాదము :- ద్రవ్యమును బోధింపకయున్న ప్రాదులు చాదులు నిపాతములనఁబడును. ప్రాదులు పైనఁజెప్పఁబడినవి. చాదులు అనగా—చ—వా—హ—అహో—భో ఇత్యాదులు. చాదులను ఆకృతితో నూహించుకొనవలయును.

మూలమ్ :- అథ వర్ణానాం స్థానాది వివరణమ్;- అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఏ, ఐ, ఓ, ఔ, అమ్ (ం), అః, ఏతే అచః-స్వరాః.

క ఖ గ ఘ ఙ	=	క వర్గః
చ ఛ జ ఝ ఞ	=	చ వర్గః
ట ఠ డ ఢ ణ	=	ట వర్గః
త థ ద ధ న	=	త వర్గః
ప ఫ బ భ మ	=	ప వర్గః

ఏతే పఞ్చవింశతి స్పర్శాః. య-ర-ల-వ- ఏతే అన్తస్థాః. శ ష స హ- ఏతే ఊష్మాణః. 'ళ'కారస్తు భిన్నో న-కిన్తులకార ఏవ. క్షకారః కషయో ర్యోగేన, జ్ఞకారః జఞోర్యోగేన, భవతీతి జ్ఞేయమ్.

అ, కవర్గ, విసర్గ, హకారాణాం కణ్ఠః.
ఇ, చ వర్గ, య, శానాం తాలు.
ఋ, ట వర్గ, ర, షాణాం మూర్ధా,
ఌ త వర్గ, ల, సానాం దన్తాః.
ఉ, ప వర్గో, పధ్మానీయానామోష్ఠౌ.
ఞ, మ, ఙ, ణ, నానాం, నాసికాచ.
ఏకారైకారయోః కణ్ఠతాలు.
ఓకారౌకారయోః కణ్ఠోష్ఠమ్.
వకారస్య దన్తోష్ఠమ్.
అనుస్వారస్య నాసికా.
జిహ్వామూలీయస్య జిహ్వామూలమ్.
ఇతి స్థానాని

ఇతి సఞ్జ్ఞా ప్రకరణమ్.

అనువాదము :— ఇఁక వర్ణములకు స్థానము మున్నగు వాని వివరణము :

అ-ఆ-ఇ-ఈ-ఉ-ఊ-ఋ-ౠ-ఌ-ౡ-ఏ-ఐ-ఓ-ఔ- అమ్ (ం)- అః అను నీ యచ్చులు స్వరము లనఁబడును.

క-ఖ-గ-ఘ-ఙ = క వర్గము.

చ-ఛ-జ-ఝ-ఞ = చ వర్గము.

ట-ఠ-డ-ఢ-ణ = ట వర్గము.

త-థ-ద-ధ-న = త వర్గము.

ప-ఫ-బ-భ-మ = ప వర్గము.

ఈ యెదు వర్గములలోని యిరువది యైదు వర్ణములు స్పర్శము లనఁబడును.

య-ర-ల-వ-లు అంతస్థలములనఁబడును.

శ-ష-స-హ లు ఊష్మలనఁబడును.

'ళ' కారము వేఱువర్ణము కాదు. అది లకారమే.

'క్ష' కారము 'క్' వర్ణముతో 'ష' వర్ణము కలియుటవలనను, 'జ్ఞ' కారము 'జ్' వర్ణముతో 'ఞ' వర్ణము కలియుటవలనను నేర్పడును.

'అ' వర్ణమునకు, క వర్గకు, విసర్గలకు, 'హ' కారమునకు కంఠము ఉత్పత్తిస్థానము.

'ఇ' వర్ణమునకు,చ వర్గకు, 'య' కారమునకు, 'శ' కారమునకు దవుడలు ఉత్పత్తిస్థానము.

'ఋ'కారమునకు, టవర్గకు, 'ర'వర్ణమునకు 'ష' కారమునకు శిరస్సు ఉత్పత్తిస్థానము.

'ౡ'కారమునకు, తవర్గకు, 'ల'కారమునకు 'స'కారమునకు దంతములు ఉత్పత్తిస్థానము.

'ఉ' కారమునకు, ప వర్గకు, (ఁప) ఉపధ్మానీయమునకు పెదవిలు ఉత్పత్తిస్థానము.

ఞ-మ-ఙ-ణ-న లకు నాసికయు ఉత్పత్తిస్థానము.

ఏ-ఐలకు కంఠము, దవుడలు ఉత్పత్తిస్థానము.

ఓ-ఔలకు కంఠము, పెదవులు ఉత్పత్తిస్థానము.

వకారమునకు దంతములు, పెదవులు ఉత్పత్తిస్థానము.

(ఁక) జిహ్వామూలీయమునకు నాలుక మొదలు ఉత్పత్తిస్థానము.

ఇట్లు వర్ణోత్పత్తిస్థానములు నిరూపింపఁబడినవి.

ఇట్లు సంజ్ఞా ప్రకరణము సమాప్తము

అథ సన్ధి ప్రకరణమ్.

* **మూలమ్:-** వర్ణానాం పదానాం వా సమాయోగః * లోపాగమా దేశాది వర్ణవికారో వా సన్ధిరిత్యుచ్యతే. స చ సంహితా విషయే బోధ్యః సంహితాతు క్వచిన్నిత్యా క్వచిద్వివక్షాయత్తా. తథా చోక్తమ్.

శ్లో॥ ''సంహితైకపదే నిత్యా నిత్యాధాతూపసర్గయోః,
నిత్యాసమాసే; వాక్యేతు సావివక్షా మపేక్షతే''.

ఇతి. స సన్ధిః సామాన్యతః అచ్సన్ధిః (స్వరసన్ధిః) ప్రకృతిభావసన్ధిః, హల్సన్ధిః, (వ్యఞ్జనసన్ధిః) విసర్గసన్ధిః, స్వాదిసన్ధి శ్చేతి పఞ్చధా. తత్రాచ్సన్ధిః సవర్ణ దీర్ఘ, గుణ, వృద్ధి, యణాదేశ, వాన్తాదేశ, పూర్వరూప, పరరూపా, వజాదేశ భేదాన్నవధా.

అనువాదము :

వర్ణములుగాని, పదములుగాని కలియుట సంధి యనబడును. లేదా-లోపము, ఆగమము, ఆదేశము మున్నగు వానివలనఁగల్గు వికారము సంధియనఁబడును. ఆ సంధి, సంధినొందెడు రెండు వర్ణములకు గాని పదములకుగాని సంహిత అనగా సామీప్యమున్నప్పుడే వచ్చును. అదెట్లనగా- ఈ సంహిత ఒక్క పదమునందు నిత్యము. అట్లే ధాతూపసర్గలకు నిత్యము. సమాసము నందును నిత్యము. వాక్యమునందు వక్తయొక్క వివక్ష ననుసరించి యుండును.

ఏకపదమునకు ఉదా॥ రామ+ఇన అను ప్రకృతి ప్రత్యయములు కలిసి రామేన=రామేణ యని పదమగును. కాన ఇచ్చట సంహిత యనగా సంధినిత్యముగా జెప్పవలయును. అనగా- రామేణ యని గుణసంధి చేసి ప్రయోగింప వలయును. అట్లు సంధిచేయక రామ+ఇన అని ప్రయోగింపరాదు

* **మూలమ్:-** లోపః-వర్ణానా మదర్శనమ్. ఆగమః=(మిత్రవత్) పశ్చాత్పురతో వా వర్ణాయతిః. ఆదేశః (శత్రువత్) స్థితస్య వర్ణస్యస్థానే ఏవ అన్య వర్ణాగమః.

అనువాదము:- లోపమనగా-వర్ణములు కానరాక పోవుట. అనగా వినబడక పోవుట. ఆగమమనగా మిత్రునివలె ముందో, వెనుకనో వర్ణము వచ్చి యుండుట. ఆదేశమనగా శత్రువువలె వర్ణముయొక్క స్థానము నందే మఱియొక వర్ణము వచ్చుట.

ఉపసర్గ ధాతువులకు ఉదాహరణము:-

ప్ర + ఏధతే అనుచోట ప్ర-ఉపసర్గకు ఏధతే అను ధాతువునకు సంధి నిత్యముగఁజేసి 'ప్రేధతే' యని ప్రయోగింపవలయును. కాని విసంధిగాఁ బ్రయోగింపరాదు.

సమాసమునకు ఉదా:-

మధు + అరి అను సమాసమునందు యణాదేశసంధిని నిత్యముగాఁజేసి "మధ్వరిః" అని ప్రయోగింపవలయును. కాని మధు + అరిః అని విసంధిగాఁ బ్రయోగింపరాదు.

వాక్యమునకు ఉదా:-

రామస్య + అనుజః ఇది వాక్యము. ఇచ్చట 'రామస్యానుజః' అని సవర్ణ దీర్ఘసంధిఁ జేయవచ్చును. లేదా చేయకయే రామస్య అనుజః అని విసంధిగా నైనను ప్రయోగింప వచ్చును. ఇది వక్తయొక్క కోరిక ననుసరించి యుండును గాన వాక్యమునందు సంధి నిత్యముకాదు. అనగా తప్పక చేయవలయునను నియమము లేదు.

ఆ సంధి సామాన్యముగ నైదు తెఱంగులు. అవేవనగా-

1. అచ్సంధి (స్వరసంధి)
2. ప్రకృతిభావసంధి.
3. హల్సంధి (వ్యఞ్జన సంధి)
4. విసర్గ సంధి
5. స్వాది సంధి అని.

వానిలో అచ్సంధి తొమ్మిది తెఱంగులు. అవేవనగా:-

1. సవర్ణదీర్ఘ సంధి.
2. గుణ సంధి.
3. వృద్ధి సంధి.
4. యణాదేశ సంధి.
5. వాన్తాదేశ సంధి.
6. యాన్తాదేశ సంధి.

7. పూర్వరూప సంధి.
8. పరరూప సంధి.
9. అవజాదేశ సంధి–అని.

మూలమ్ :-

1—సవర్ణదీర్ఘసంధిః- అకః సవర్ణే అకి పరే దీర్ఘ ఏకాదేశః (పూర్వ పరయోః స్థానే) స్యాత్. యథా-దైత్య+అరిః=దైత్యారిః; రమా+ఆశ్రయః=రమాశ్రయః; రామ+ఆదిః - రామాదిః; పితా+అత్ర= పితాత్ర; అత్రి+ఇదమ్=అత్రీదమ్; లక్ష్మీ+ఈశః=లక్ష్మీశః; మతి+ఈడ్యః= మతీడ్యః; గౌరీ+ఇయమ్=గౌరీయమ్: వధూ+ఊరూ=వధూరూ; చారు+ఊహః=చారూహః; చమూ+ఉదధిః=చమూదధిః; హోతృ+ఋకారః;= హోతౄకారః భ్రాతృ+ఌకారః=భ్రాతౄకారః; ఋకార-ఌకారయో స్సావర్ణ్యాత్ దీర్ఘః. ఌకారస్య ఋకారః. అన్యా న్యుదాహరణాని ప్రయోగా ద్భావాన్నోదాహృతాని; ఏవమగ్రేపి.

అనువాదము :

1. సవర్ణదీర్ఘసంధి :— అక్ ప్రత్యాహారములోని వర్ణములకు అనగా అ–ఇ–ఉ–ఋ–ఌ వర్ణములకు సవర్ణములైన యా 'అక్' వర్ణములు పరమైనచో పూర్వవర్ణమునకును పరమైన వర్ణమునకునుకలిపి సవర్ణమైన దీర్ఘాక్షర మొక్కటియే యాదేశమగును.

ఎట్లనగా—దైత్య+అరిః అనునెడ త్య(త్య్+అ)పైన అకారమునకు, 'అరిః' అని సవర్ణమైన అకారము పరమైనదిగాన ఈరెండు అకారములకు సవర్ణమైన దీర్ఘాకారము "ఆ" ఆదేశమైనందువలన "దైత్యారిః" అను రూపము సిద్ధించు చున్నది.

ఇట్లే— రమా +ఆశ్రయః అనునెడ సంధిలో పూర్వమందలి మకారముపైని(మ్+ఆ=మా)'ఆ'కు ఆశ్రయః అని సవర్ణమైన 'ఆ' పరమైనందువలన రెంటికిని కలిపి దీర్ఘాకారము 'ఆ' ఆదేశమైనది కాన 'రమాశ్రయః' అని సవర్ణదీర్ఘసంధి రూపము సిద్ధించినది.

ఇట్లే- రామ+ఆదిః అనునెడ (రామ్+అ)+ఆదిః యనియు,
పితా+అత్ర అనునెడ (పిత్+ఆ)+అత్ర యనియు,

అత్రి + ఇదమ్ అనునెడ (అత్ + ఇ) + ఇదమ్ అనియు,
లక్ష్మీ + ఈశః అనునెడ (లక్ష్మ్ + ఈ) + ఈశః అనియు,
మతిః + ఈద్యః అనునెడ (మత్ + ఇ) + ఈద్యః అనియు,
గౌరీ + ఇయమ్ అనునెడ (గౌర్ + ఈ) + ఇయమ్ అనియు,
గురు + ఉదయః అనునెడ (గుర్ + ఉ) + ఉదయః అనియు,
వధూ + ఊరూ అనునెడ (వధ్ + ఊ) + ఊరూ అనియు,
చారు + ఊహః అనునెడ (చార్ + ఉ) + ఊహః అనియు,
చమూ + ఉదధిః అనునెడ (చమ్ + ఊ) + ఉదధిః అనియు,
హోతృ + ఋకారః అనునెడ (హోత్ + ఋ) + ఋకారః అనియు,
భ్రాతృ + ౡకారః అనునెడ (భ్రాత్ + ఋ) + ౡకారః అనియు విభజించుకొని సవర్ణదీర్ఘసంధులు చేసికొనవలయును.

(భ్రాత్ + ఋ) + ౡకారః అనునెడ ఋ ౡ వర్ణములకు సావర్ణ్యము చెప్పుటవలన ౡకారమునకు ఋకారము వచ్చినది. ౡకారమునకు దీర్ఘము లేదు. కాన దాని స్థానమున ౠకారమే రావలసివచ్చినది. ఇతరములైన యుదాహరణములకు ప్రయోగములేనందువలన నవి యుదహరింపఁబడలేదు. ఇట్లేముందుఁ గూడఁ జూచుకొన వలయును.

మూలమ్:—

2. గుణసన్ధిః:— అకారాన్తా దాకారాన్తాద్వా ఇకి పరే పూర్వపరయోః స్థానే ఏకో గుణ ఆదేశస్స్యాత్॥ యథా- వద + ఇతి = వదేతి; రాజా + ఇవ = రాజేవ; ధన + ఈశః = ధనేశః; రమా + ఈశః = రమేశః; కూప + ఉదకమ్ = కూపోదకమ్; గఙ్గా + ఉదకమ్ = గఙ్గోదకమ్; రామ + ఊహః = రామోహః; రామా + ఊరూ = రామోరూ; కృష్ణ + ఋద్ధిః = కృష్ణర్ధిః; తవ + ౡకారః = తవల్కారః. ఋకారవిషయే ప్రకృతిభావో వక్ష్యతే.

అనువాదము:—

2. గుణసంధి:— అకారము చివర కల్గిన దానికంటెను ఆకారము చివర కల్గిన దానికంటెను ఇక్కు అనగా ఇక్ ప్రత్యాహారమునకుఁ జెందిన ఇ-ఉ-ఋ-ౡ వర్ణములు పరమైనచో సంధిలోని పూర్వవర్ణము యొక్కయు పరవర్ణము

యొక్కయు స్థానమున ఒక్క గుణము అనగా అ-ఏ-ఓ అక్షరములలో నొక్కటి ఆదేశమగును.

ఎట్లనగా-వద+ఇతి అనునెడ ద(ద్+అ) అకారమును చివరగల్గి యున్నది గాన దీనికి 'ఇతి' యని 'ఇ' కారము పరిమైయుండుట వలన అ+ఇ లకు స్థానాదిసామ్యముననుసరించి ''ఏ'' ఆదేశమై ''వదేతి'' యని రూపము సిద్ధించు చున్నది.

రాజా+ఇవ అనునెడ జకారముపైని ఆకారమునకు (జ్+ఆ) ఇవయని ఇకారము పరమగుటవలన నారెంటికిని 'ఏ' కారమను గుణము వచ్చినది.

ధన+ఈశః ఇచ్చట నకారముపైని అకారమునకు ఈశః అని ఈ కారము పరమగుట వలన నా రెంటికి 'ఏ' కారమను గుణము వచ్చినది.

రమా+ఈశః అనునెడ ఆ+ఈ లకు గుణము 'ఏ' కారమువచ్చి రమేశః అనియైనది.

కూప+ఉదకమ్ అనునెడ పకారముపైని అకారమునకు ఉదకమ్ అని అని ఉకారము పరమగుటవలన నారెంటికిని స్థానసామ్యముచే ఓ కారము గుణముగా వచ్చి కూపోదకమ్ అను రూపము సిద్ధించినది.

గఙ్గా+ఉదకమ్ అనునప్పుడు ''ఙ్గా'' పైని ఆ కారమునకు ఉదకమ్ అను దానిలోని ఉ కారము పరమగుటవలన గుణము 'ఓ' కారము వచ్చి ''గఙ్గోదకమ్'' అను రూపము సిద్ధించినది.

రామ+ఊహః అనునెడ మకారము మీది అ కారమునకు ఊహః అను పదములోని ఊ కారము పరమగుటవలన ఓ కారము వచ్చి ''రామోహః'' అనియు;

రామా+ఊరూ అనునెడ ఆ కారమునకు ఊకారము పరమగుటవలన ''రామోరూ'' అనియు గుణసంధి రూపములు సిద్ధించినవి. ఇట్లు ఏ, ఓ లను గుణముల కుదాహరణములొసంగఁ బడినవి.

ఇక అకారరూప గుణమున కుదాహరణములు:-

కృష్ణ + ఋద్ధిః. ఇచ్చట 'ష్ణ' పైని అకారమునకు 'ఋ' యనెడి ఇక్కు పరమగుట వలన, అకారమునకును ఋకారమునకును స్థానసామ్యముచే "అర్" అని రేఫముతో గూడిన 'అ' యను గుణము వచ్చి "కృష్ణర్ధిః" అని రూపము సిద్ధించినది. కృష్ణ్ + అర్ + ధిః అని దానికి విభాగము.

తవ + ఌకారః అనునెడ 'వ' పైని అ కారమునకు ఌ యనెడి ఇక్కు పరమగుట వలన అకారమునకును ఌ కారమునకును స్థానసామ్యముచే 'అల్' అని లకారముతో గూడిన 'అ' యను గుణము వచ్చి "తవల్కారః" అను రూపము సిద్ధించినది.

తవ్ + అల్ + కారః అని దానికి విభాగము. ఋ కారము పరమైన ప్రకృతిభావసంధియు చెప్పఁబడును.

మూలమ్:-

3. వృద్ధిసన్ధిః—అ కారాన్తా దాకారాన్తాద్వా, ఏచి పరే పూర్వపరయోః స్థానే వృద్ధిరేకాదేశ స్స్యాత్. యథా—

తస్య + ఏషః = తస్యైషః; ప్రథమా + ఏకవచనమ్ = ప్రథమైకవచనమ్; గృహ + ఓషధిః = గృహౌషధిః; గఙ్గా + ఓఘః = గఙ్గౌఘః; దేవ + ఐశ్వర్యమ్ = దేవైశ్వర్యమ్; రమా + ఐక్యమ్ = రమైక్యమ్; కృష్ణ + ఔత్కణ్ఠ్యమ్ = కృష్ణౌత్కణ్ఠ్యమ్, రమా + ఔదార్యమ్ = రమౌదార్యమ్,

అనువాదము

3. వృద్ధిసంధి:-అ కారాన్త శబ్దమునకుగాని, ఆకారాన్త శబ్దమునకు గాని ఏచ్ అనగా ఏ-ఓ-ఐ-ఔ లు పరములైనచో పూర్వమందలి యక్షరమునకును, పరమందలి యక్షరమునకును కలిసి వృద్ధి ఏకాదేశముగవచ్చును.

ఎట్లనగా—తస్య + ఏషః అనునెడ 'స్య' పైని అకారమునకు "ఏషః" అనునెడ ఏకారము అనగా ఏచ్ పరమైనందు వలన ఆ రెండక్షరములకును అనగా అ + ఏ లకు కలసి "ఐ" ఆదేశమైనందువలన "తస్యైషః" అను రూపము సిద్ధించినది.

అట్లే ప్రథమా+ఏకవచనమ్ అనునెడ 'మా' పైని అకారమునకు, ఏకవచనమ్ అనునెడ దానిలోని ఏ అనగా ఏచ్చు పరమగుట వలన ఆరెండక్షరములకును, అనగా-ఆ+ఏ అక్షరములకు పూర్వము వలెనే "ఐ" ఆదేశమై "ప్రథమైకవచనమ్" అను రూపము సిద్ధించినది.

అట్లే-గృహ+ఓషధిః అనునెడ "హ" కారముపైని అకారమునకు 'ఓషధిః' అనునెడ 'ఓ' కారము పరమగుటవలన రెంటికిని అనగా అ+ఓ లకు కలసి 'ఔ' కారము ఏకాదేశమై "గృహౌషధిః" అనురూపము సిద్ధించినది.

అట్లే — గంగా+ఓఘః అనునెడ 'గా'కారముపైని ఆ కారమునకు ఓఘః అనునెడ ఓ కారమునకును రెంటికిని అనగా ఆ+ఓ లకు కలసి 'ఔ' కారము ఏకాదేశముకాగా "గంగౌఘః" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే — దేవ+ఐశ్వర్యమ్ అనునెడ వ కారముపైని అ కారమునకును ఐశ్వర్యములోని ఐ కారమునకును కలసి 'ఐ' కారము ఏకాదేశము కాగా "దేవైశ్వర్యమ్" అను రూపము సిద్ధించినది.

అట్లే — రమా + ఐక్యమ్ అనునెడ మా పైని ఆ కారమునకు ఐక్యమనునెడ ఐ కారమునకును కలసి 'ఐ' కారము రాగా "రమైక్యమ్" అనురూపము సిద్ధించినది.

అట్లే — కృష్ణ+ఔత్కణ్ఠ్యమ్ అనునెడ 'ష్ణ' పైని అకారమునకును ఔత్కణ్ఠ్యమ్ అనునెడ ఔ కారమునకును కలసి ఔ కారము రాగా "కృష్ణౌత్కణ్ఠ్యమ్" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే — రమా+ఔదార్యమ్, అనునెడ 'మా' పైని ఆ కారమునకును "ఔదార్యమ్" అనునెడ ఔ కారమునకును కలసి 'ఔ' కారమురాగా "రమౌదార్యమ్" అను రూపము సిద్ధించుచున్నది.

మూలమ్:— అత్ర విశేషః.

4. అకారాన్తా దుపసర్గాత్ ఋకారాదౌ ధాతౌ పరే వృద్ధి రేకాదేశః స్యాత్. యథా - ప్ర+ఋచ్ఛతి=ప్రార్ఛతి; ఏవముపార్ఛతీత్యాది. తత్ర విశేషః - నామధాతౌ పరేతువా. ప్ర+ఋషభీయతి=ప్రార్షభీయతి, ప్రర్షభీయతీత్యాది.

అనువాదము:—

ఇచ్చట నొక విశేషము :—

4. అకారాన్తమైన ఉపసర్గకు ఋకారము ఆదియందుగల ధాతువు పర మైనచో వృద్ధి అనగా సామ్యమును బట్టి ఆ కారము అనగా రేఫసహితమైన ఆ కారము ఏకాదేశమగును.

ఎట్లనగా— ప్ర + ఋచ్ఛతి అనునెడ 'ప్ర' అనునది అకారాన్తమైన యుపసర్గ. దీనికి 'ఋచ్ఛతి' యని ఋకార మాదియందుగల ధాతువు పరమై నందువలన 'ఆర్' అని రేఫ సహితమైన ఆ కారము వృద్ధిపేరుతో నా రెంటికిని అనగా 'ప్ర' పైని అకారమునకును 'ఋచ్ఛతి'లోని ఋ కారమునకును ఆ దేశము కాగా "పార్ఛతి" అను రూపము సిద్ధించినది.

ఇట్లే- ఉప + ఋచ్ఛతి = ఉపార్ఛతి యనునదియు నూహ్యము.

అందొక విశేషము—నామ ధాతువు పరమైనప్పుడు ఈ వృద్ధి వికల్పము కాన నొక పక్షమున వృద్ధి మఱియొక పక్షమున గుణము వచ్చును.

ఎట్లనగా—ప్ర + ఋషభీయతి అనునెడ ఋషభీయతి (ఋషభఇవ ఆచ రతి) అనునది నామధాతువు. కాన నిది పరమైనందువలన 'ప్ర' అనునెడ అకా రమునకును ఋషభీయతి యనునెడ ఋ కారమునకును కలసి పూర్వమువలె 'ఆర్' రాగా 'ప్రార్షభీయతి' యను రూపము సిద్ధించును. ఇది వికల్పము గాన, ఇది రాని పక్షమున గుణము 'అర్' రాగా 'ప్రర్షభీయతి' యను హ్రస్వాకారము తోఁ గూడిన రూపము సిద్ధించును.

మూలమ్:-

5. అవర్ణాత్ ఏజాద్యోః ఇణ్ధాత్వేధధాత్వోః పరయోః ఊఠాదేశే పరే చ (పరరూపం గుణఞ్చ బాధిత్వా) వృద్ధిర్భవతి. యథా-ఉప + ఏతి = ఉపైతి; ప్ర + ఏధతే = ప్రైధతే; ప్రష్ఠ + ఊహః = ప్రష్ఠౌహః.

అనువాదము :-

5. అవర్ణమునకు ఏచ్ అనగా-ఏ-ఓ-ఐ-ఔ అక్షరములాది యందు గల ఇణ్ ధాతువుగాని, ఏధ ధాతువుగాని పరమైనపుడును, ఊఠాదేశము పర

మైనపుడును పరరూపమును గుణమును రానీయక వృద్ధివచ్చును.

ఎట్లనగా—ఉప+ఏతి అనునెడ పకారముపైని అకారమునకు "ఏతి" అను 'ఏచ్' ఆది యందుగల ఇణ్ ధాతువు పరమైనందు వలన ఆ రెంటికిని అనగా అ+ఏ లకు కలసి వృద్ధిరాగా "ఉపైతి" యను రూపము సిద్ధించుచున్నది.

అట్లే—ప్ర+ఏధతే, అనునెడ "ప్ర" పైని అకారమునకును 'ఏధతే' లోని ఏ కారమునకును అనగా అ+ఏ లకు కలసి వృద్ధిరాగా "ప్రైధతే" యను రూపము సిద్ధించుచున్నది.

అట్లే ప్ర+ఊహః అనునెడ 'ప్ర' పైని అకారమునకును 'ఊహః' అను ఊఢా దేశములోని ఉకారమునకును కలసి వృద్ధిరాగా ప్రౌహః అను రూపము సిద్ధించుచున్నది.

మూలమ్ :

౬. ప్రేత్యుపసర్గాత్ ఊహ, ఊఢ, ఊఢి, ఏష, ఏష్య; ఋణ, ఏషు పరేషు వృద్ధిః. క్రమేణో దాహరణాని: ప్రౌహః, ప్రౌఢః, ప్రౌఢిః, ప్రైషః, ప్రైష్యః, ప్రార్ణమ్. ప్రేషః, ప్రేష్యః ఇత్యాదౌ ప్ర+ఈషః, ఈష్య ఇతిజ్ఞేయమ్.

అనువాదము :

౬. 'ప్ర' అను ఉపసర్గకు ఊహ, ఊఢ, ఊఢి, ఏష, ఏష్య, ఋణ శబ్దములు పరములైనపుడు వృద్ధి వచ్చును,

వీనికి క్రమముగా నుదాహరణములు:—

ప్ర+ఊహః. ఇచ్చట 'ప్ర' అను ఉపసర్గకు ఊహశబ్దము పరమైనందు వలన వృద్ధిరాగా "ప్రౌహః" అను రూపము; 'ఊఢ' శబ్దము పరమగుటవలన "ప్రౌఢః" అను రూపము; 'ఊఢి' శబ్దము పరమైనందువలన "ప్రౌఢిః" అనురూపము; 'ఏష' శబ్దము పరమైనందువలన "ప్రైష" అనురూపము, 'ఏష్య' శబ్దము పరమైనందు వలనకె"ప్రైష్యః" అను రూపము, 'ఋణ' శబ్దము పరమైనందువలన "ప్రార్ణ" అను రూపము వృద్ధి వచ్చుటవలన సిద్ధించుచున్నవి.

ప్రేషః, ప్రేష్యః ఇత్యాది స్థలముల యందు ప్ర+ఈషః; ప్ర+ఈష్యః అని విభజించుకొని గుణమునుఁ జెప్పవలయునేగాని ప్ర+ఏషః; ప్ర+ఏష్యః అని విభజింపరాదు.

మూలమ్:-

7. అక్ష శబ్దాత్ ఊహినీ శబ్దే పరే; స్వశబ్దాత్ ఈర, ఈరిణ్ శబ్దే పరే; వత్సతర, కమ్బల, వసన, దశ, ఋణ ఏభ్యః ఋణశబ్దేపరే; తృతీయాసమాసే ఋత శబ్దేపరే చవృద్ధిస్స్యాత్. క్రమేణోదాహరణాని.

అక్షౌహిణీ; స్వైరిణీ; వత్సతరార్ణమ్; కమ్బలార్ణమ్; వసనార్ణమ్; దశార్ణః దేశః. నదీ చ దశార్ణా. ఋణార్ణమ్=ఋణాపనయనాయ కృత మన్యదృణమ్; సుఖార్తః=సుఖేన ఋతః. అన్యత్ర పరమర్తః

అనువాదము :

7. 'అక్ష' శబ్దమునకు 'ఊహినీ' శబ్దము పరమైనను, 'స్వ' శబ్దమునకు 'ఈర' 'ఈరిన్' శబ్దములు పరమైనను; 'వత్సతర,' 'కమ్బల,' 'వసన,' 'దశ' 'ఋణ' శబ్దములకు 'ఋణ' శబ్దము పరమైనపుడును, తృతీయా సమాసమునందు 'ఋత' శబ్దము పరమైనను వృద్ధి వచ్చును.

వానికి క్రమముగా నుదాహరణములు.—

అక్ష+ఊహినీ	=అక్షౌహిణీ
స్వ+ఈరః	=స్వైరః.
స్వ+ఈరిణీ	=స్వైరిణీ
వత్సతర+ఋణమ్	=వత్సతరార్ణమ్.
కమ్బల+ఋణమ్	=కమ్బలార్ణమ్.
వసన+ఋణమ్	=వసనార్ణమ్.
దశ+ఋణః	=దశార్ణః

దశార్ణమనగా నొకదేశము. దశార్ణయనగా నొక నది.

ఋణ+ఋణమ్=ఋణార్ణమ్. ఋణమును తొలగించుకొనుటకై చేసెడి మరియొక ఋణము ఋణార్ణమనఁబడును.

తృతీయా సమాసమునకు—

సుఖేన+ఋతః=సుఖార్తః.

తృతీయా సమాసము రానిచోట నీవృద్ధిరాదు. ఎట్లనగా-పరమశ్చా సౌఋతశ్చ పరమర్తః అని గుణము వచ్చునే గాని పరమార్తః అని వృద్ధి రాదు. ఏలయన నిది కర్మధారయ సమాసము.

మూలమ్ :

8. యణాదేశసన్ధిః: ఇకారస్థానే యణః స్వరసవర్ణే అచి పరే. దధి+అత్ర=దధ్యత్ర; సుధీ+ఉపాస్యః=సుధ్యుపాస్యః; అతి+ఊర్ధ్వమ్=అత్యూర్ధ్వమ్; మతి+ఋద్ధిః=మత్యృద్ధిః; అపి+ఏవమ్ =అప్యేవమ్; దధి+ఓదనమ్ =దధ్యోదనమ్; హరి+ఐశ్వర్యమ్=హర్యైశ్వర్యమ్; బుద్ధి+ఔత్కణ్ఠ్యమ్= బుద్ధ్యౌత్కణ్ఠ్యమ్: మధు+అరిః= మధ్వరిః; వధూ+ఆకృతిః= వధ్వాకృతిః; పితృ+అంశః=పిత్రంశః; ఌ+ఆకృతిః=లాకృతిః; శేషమూహ్యమ్.

అనువాదము :

8.యణాదేశసంధి : ఇక్కులకు అనగా ఇ-ఉ-ఋ-ఌ అను అక్షరములకు సవర్ణములు కాని అచ్చులు పరమైనపుడు వరుసగా య-వ-ర-ల వర్ణములాదేశములగును.

ఎట్లనగా— దధి+అత్రః ఇచ్చట 'ధి' పైని ఇకారమునకు 'అత్ర' అను దానిలోని 'అ' వర్ణము సవర్ణముకాని అచ్చు. అది పరమైనందువలన 'ఇ' కారమునకు యకారము అనగా యణ్ ఆదేశమురాగా దధ్య్+అత్ర=దధ్యత్రఅను రూపము సిద్ధించినది.

అట్లే సుధీ+ఉపాస్యః అనునెడ 'ధీ' లోని ఈ కారమునకు అసవర్ణమైన అచ్చగు 'ఉ' కారము పరముకాగా 'ఈ' కారమునకు 'య్' అనగా యణ్ ఆదేశమురాగా సుధ్య్+ఉపాస్యః = సుధ్యుపాస్యః అను రూపము సిద్ధించుచున్నది.

ఇట్లే అత్యూర్ధ్వమ్ అనునెడ అత్య్+ఊర్ధ్వమ్=అత్యూర్ధ్వమ్ అనియు

మతి+ఋద్ధిః అనునెడ మత్య్+ఋద్ధిః=మత్యృద్ధిః యనియు,

అపి+ఏవమ్ అనునెడ అప్య్+ఏవమ్=అప్యేవమ్ అనియు,

దధి+ఓదనమ్ అనునెడ దధ్య్+ఓదనమ్ = దధ్యోదనమ్ అనియు,

హరి+ఐశ్వర్యమ్ అనునెడ హర్య్+ఐశ్వర్యమ్ = హర్యైశ్వర్యమ్ అనియు,

బుద్ధి+ఔత్కణ్ఠ్యమ్ అనునెడ బుద్ధ్య్+ఔత్కణ్ఠ్యమ్ అనియు ఇకారము నకు యణాదేశ రూపముల నూహించునది.

అట్లే మధు+అరిః అనునెడ మధు శబ్దము చివరనున్న ఇక్కునకు అనగా ఉకారమునకు అరిః అని అసవర్ణమైన అచ్చు పరముకాగా స్థానసామ్య ముచే ఉకారమునకు యణ్ అనగా వకారము ఆదేశముకాగా మధ్వ్+అరిః = మధ్వరిః అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే వధూ+ఆకృతిః అనునెడ 'వధూ' శబ్దము చివరనున్న ఇక్కునకు అనగా ఊకారమునకు ఆకృతిః అనునెడ అసవర్ణమైన అకారము పరముకాగా యణ్ 'వ' కారమురాగా వధ్వ్+ఆకృతిః = "వధ్వాకృతిః" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే పితృ+అంశః అనునెడ 'పితృ' శబ్దము చివరనున్న ఇక్కునకు అనగా ఋకారమునకు 'అంశః' అనునెడ అసవర్ణమైన అచ్చు అకారము పర మగుటవలన స్థాన సామ్యముచే 'ర్' అనగా యణ్ ఆదేశముకాగా పితర్+ అంశః = 'పిత్రంశః' అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే ఌ+ఆకృతిః అనునెడ ఇక్కునకు అనగా 'ఌ' కారమునకు అస వర్ణమైన అకారము పరమైనందు వలన స్థానసామ్యముచే 'ల' కారమురాగా ల్+ ఆకృతిః = "లాకృతి" అనురూపము సిద్ధించినది. ఇట్లే తక్కినచోట్ల నూహించు కొనవలయును.

మూలమ్ :

9. యాన్తాదేశసన్ధిః, వాన్తాదేశసన్ధిశ్చ— ఏచాం స్థానే క్రమాత్ అయ్, అవ్, ఆయ్, ఆవ్ ఏతే ఆదేశాస్స్యురచిపరే. హరే+ఏ = హరయే; విష్ణో +ఏ = విష్ణవే; నై+అకః = నాయకః; పౌ+అకః = పావకః.

అనువాదము :—

అత్రవిశేషః.

9. యాన్తాదేశ సంధి మఱియు వాన్తాదేశ సంధి :-

అచ్చు పరమైనచో ఏచ్చులయొక్క అనగా ఏ - ఓ - ఐ - ఔ ల యొక్క స్థానమునందు క్రమముగా అయ్ - అవ్ - ఆయ్ - ఆవ్ లు - ఆదేశము లగును.

ఎట్లనగా - హరే + ఏ అనునెడ "హరే" యందలి 'ఏ' కారమునకు "ఏ" అను అచ్చు పరమైనందున 'అయ్' ఆదేశమురాగా - హర్‌అయ్+ఏ = హరయే అను రూపము సిద్ధించు చున్నది.

అట్లే విష్ణో + ఏ అనునెడ 'ష్ణో' పైని ఓకారమునకు 'ఏ' అను నచ్చు పరమై యున్నందున 'అవ్' ఆదేశమురాగా విష్ణ్‌అవ్ + ఏ - విష్ణవే అను రూపము సిద్ధించు చున్నది.

అట్లే నై + అకః అనునెడ 'నై' పైని 'ఐ' కారమునకు 'అకః' లోని 'అ' యను అచ్చు పరమగుటవలన 'ఆయ్' ఆదేశముకాగా న్‌ఆయ్ + అకః = "నాయకః" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే పౌ + అకః అనునెడ 'పౌ' పైని 'ఔ' కారమునకు 'అకః' లోని 'అ' యను అచ్చు పరమగుటవలన 'ఆవ్' ఆదేశముకాగా "పావకః" అను రూపము సిద్ధించుచున్నది.

మూలమ్ :- అత్రవిశేషః :-

10. యకారాదౌ ప్రత్యయే పరే ఓకారౌ కారయోః అవ్, ఆవ్ ఏతావా దేశౌ స్తః. గో + యత్ = గవ్యమ్; నౌ+యత్ = నావ్యమ్; (గో+యూతిః = గవ్యూతిః) ఏవం లవ్యవ్; అవశ్య లావ్యమ్. యాన్తాదేశవిషయే — శక్యార్థే క్షయ్య జయ్యావితి; క్రయణార్థమేవేత్యర్థే క్రయ్యమితి చ విశేషః. అన్యత్ర క్షేతుం యోగ్యం క్షేయమ్, జేతుం యోగ్యం జేయమ్; క్రేయమ్ = క్రయణార్హమ్.

అనువాదము :-

ఇచట నొక విశేషము.

10. యకారమాది యందుగల ప్రత్యయము పరమైనపుడు 'ఓ' కారము నకు 'అవ్' 'ఔ' కారమునకు 'ఆవ్' ఆదేశములగును.

ఎట్లనగా - గో + యత్ అనునెడ 'గో' శబ్దములోని ఓ కారమునకు 'యత్' అను యకారమాదియందుగల ప్రత్యయము పరమగుటవలన ఓ కారము నకు 'అవ్' ఆదేశమురాగా 'గవ్య'మను రూపము సిద్ధించుచున్నది.

అట్లే - నౌ + యత్ అనునెడ 'నౌ' శబ్దములోని 'ఔ' కారమునకు 'యత్' అను యకారాదియైన ప్రత్యయము పరమగుటవలన 'ఆవ్' ఆదేశము కాగా 'నావ్యమ్' అను రూపము సిద్ధించుచున్నది.

ఇట్లే - గవ్యూతిః, లవ్యమ్, అవశ్య లావ్యమ్ ఇత్యాదులూహ్యములు.

యాన్తాదేశవిషమునందు-క్షేతుం శక్యం, జేతుం శక్యం అనునర్థములలో క్షయ్య జయ్య శబ్దములు నిపాతితములు. అటే క్రయ్య శబ్దము క్రయించుటకై యుద్దేశింపఁబడిన వస్తువు నందు నిపాతితము. కావున క్షేతుం యోగ్యం, జేతుం యోగ్యం. క్రేతుం యోగ్యమను నర్థములలో యాంతాదేశములు రానందువలన క్షేయమ్, జేయమ్, క్రేతుమ్ అను రూపములు సిద్ధించుచున్నవి.

మూలమ్ :

11. పూర్వరూపసన్ధిః :- పదాన్తాత్ ఏఙః హ్రస్వాకారే పరే పూర్వ రూపం (పూర్వపరయోః స్థానే) స్యాత్. హరే + అవ = హరేఽవ. విష్ణో + అవ = విష్ణోఽవ.

అనువాదము :-

11. పూర్వరూపసంధి :- పదము చివరనున్న ఏఙునకు అనగా ఏ-ఓ లకు హ్రస్వాకారము పరమైనపుడు పూర్వరూపము పూర్వపరస్థానమునందు వచ్చును.

ఎట్లనగా- హరే + అవ అనునెడ 'హరే' అను పదము చివరి 'ఏ' కారమునకు అనగా ఏఙునకు 'అవ' అనునప్పుడు హ్రస్వమైన అకారము పరమై

యున్నందున 'హరే'లోని 'ఏ'కారమునకును 'అవ'లోని 'అ' కారమునకును కలసి పూర్వరూపము అనగా 'ఏ' కారము రాగా "హరేఽవ" అను రూపము సిద్ధించుచున్నది.

అటే విష్ణో+అవ అనునెడ విష్ణో అను పదము చివరనున్న 'ఓ' కారమునకు అనగా ఏజునకు "అవ" అనునప్పుడు హ్రస్వమైన అకారము పరమై యున్నందున, 'విష్ణో' లోని 'ఓ' కారమునకు 'అవ' లోని 'అ' కారమునకు కలసి పూర్వరూపము అనగా 'ఓ' కారము రాగా విష్ణోఽవ అను రూపము సిద్ధించున్నది.

మూలమ్ :—

12. పరరూపసన్ధిః :— అవర్ణాన్తోపసర్గాత్ ఏజాదౌ ధాతౌ పరే పరరూపం నిత్యం స్యాత్. ఏజాదౌ సుబన్తధాతౌ పరేతు వా. సమాసే ఓష్ఠశబ్దే పరేపి వా. ప్ర+ఏజతే = ప్రేజతే, ఉప+ఓషతి = ఉపోషతి; ఉపేడకీయతి; ఉపైడకీయతి. బిమ్బ+ఓష్ఠః = బిమ్బోష్ఠః; బిమ్బౌష్ఠః, స్థూలోతుః; స్థూలౌతుః. (అసమాసే తవౌష్ఠ ఇత్యేవ.)

అనువాదము :—

12. పరరూప సంధి :— అకారము చివరగల్గిన ఉపసర్గకు ఏజ్ అనగా- ఏ - ఓ అక్షరముల నాదియందు గలిగిన ధాతువు పరమైనచో పరరూపము నిత్యముగా వచ్చును. ఏజాదియైన సుబంతధాతువు పరమైనచో వికల్పముగా వచ్చును. సమాసమందు ఓష్ఠ శబ్దము పరమైనను వికల్పముగా వచ్చును.

ఎట్లనగా— ప్ర+ఏజతే అనునెడ 'ప్ర' అనునది అకారము చివరగలిగిన యుపసర్గ. దీనికి 'ఏజతే' యని ఏజాదియైన ధాతువు పరమైయున్నందువలన పరరూపమైన ఏకారము పూర్వపరములకు రెంటికిని రాగా "ప్రేజతే" యను రూపము సిద్ధించున్నది.

అట్లే ఉప+ఓషతి అనునెడ 'ఉప' అనునది అకారము చివరగలిగిన యుపసర్గ. దీనికి 'ఓషతి' యని ఏజాదియైన ధాతువు పరమైయున్నందున పరరూపమైన ఓకారము పూర్వ పరములకు రెంటికిని రాగా "ఉపోషతి" యను రూపము సిద్ధించుచున్నది. ఈ రెండు రూపములు నిత్యములు.

కాని, ఉప+ఏడకీయతి యనునెడ 'ఉప'యనునది అకారాంతపు టుపసర్గ మైనను, 'ఏడకీయతి' యనునది సుబ్ధాతువగుటవలన నందలి ఏ కారము ఏజ్‌గా నున్నను వికల్పముగనే పరరూపమువచ్చును. కాన ఉప యను నుపసర్గలోని యకారమునకు 'ఏడకీయతి' లోని ఏ కారము పరమగుటవలన వికల్పముగా పరరూపమురాగా "ఉపేడకీయతి" యను రూపము వికల్పముగా సిద్ధించుచున్నది ఇది వికల్పముకాన నిది రాని పక్షమున ఉప+ఏడకీయతి యనునెడ వృద్ధిరాగా "ఉపేడకీయతి" యను రూపాంతరము గూడ సిద్ధించుచున్నది.

బింబోష్ఠః అను సమాసమందు బింబశబ్దమునకు ఓష్ఠ శబ్దము పరము కాగా బింబ శబ్దము చివరి అకారమునకు ఓష్ఠశబ్దము మొదటనున్న ఓ కారము నకు కలసి పరరూపమైన ఓ కారము వికల్పముగా రాగా "బింబోష్ఠః" అను రూపము సిద్ధించుచున్నది. ఇది వికల్పము కావున పరరూపము రాని పక్షమున ఆ 'అ'కారమునకును 'ఓ' కారమునకును వృద్ధి రాగా 'బింబౌష్ఠః' అను రూపము గూడ సిద్ధించుచున్నది.

ఇట్లే సమాసమందు స్థూలశబ్దమునకు ఓతుశబ్దము పరమైనచో స్థూల+ ఓతుః అనునెడ పూర్వమువలె పరరూపము వికల్పముగా రాగా స్థూలోతుః అనియు, అదిరాని పక్షమున వృద్ధిరాగా "స్థూలౌతుః" అనియు రూపము సిద్ధించుచున్నది.

కాని, సమాసముకాని స్థలమున అనగా తవ+ఓష్ఠః ఇత్యాది స్థలమున పరరూపము రాదు. వృద్ధియే వచ్చి "తవౌష్ఠః" అను రూపము సిద్ధించుచున్నది.

మూలమ్ :

13. శకన్ధ్వాదిగణ పఠితేషు టేః పరరూపం వక్తవ్యమ్. టిర్నామ క్వచిదన్త్యాజ్వర్ణః, క్వచిదన్త్య ఙ్ఞనపర అన్త్యాజ్వర్ణః. యథా-శక ఇత్యత్ర అకారః, మనస్ ఇత్యత్ర అస్, పతత్ ఇత్యత్ర అత్. ఏవం సర్వత్ర బోధ్యమ్ శక+అన్ధుః = శకన్ధుః. మనస్+ఈషా = మనీషా. పతత్+అఞ్జలిః = పతఞ్జలిః. కుల+అటా=కులటా. ఏవం లాఙ్గలీషా, కర్కన్ధుః, మార్తణ్డః, సీమన్తః=కేశవేశః, తద్భిన్నార్థే సీమాన్త ఇత్యాది జ్ఞేయమ్. శకన్ధ్వాది రాకృతిగణః.

అనువాదము :

13. శకంధు మున్నగు శబ్దములతోఁ బ్రారంభింపఁబడిన శకంధ్వాది శబ్దముల యందు "టి" యనుసంజ్ఞగల భాగమునకు పరరూపముఁ జెప్పవలె యును. "టి" యనగా-కొన్ని యెడల అంత్యమైన అచ్చు. 'శక' అనునెడ కకారము తరువాత నున్న అకారము. కొన్నియెడల వ్యంజనము పరమైన అచ్చు. 'మనస్' అనునెడ 'అస్', 'పతత్' అనునెడ 'అత్' ఇత్యాదులగుచున్నది.

ఉదాహరణములు—

శక+అంధుః అనునెడ కకారముపైని అకారము 'టి'. దానికి అకారము పరమైనందు వలన పరరూపము రెండిటికి రాగా 'శకంధుః' అని రూపము సిద్ధించుచున్నది.

మనస్+ఈషా అనునెడ 'అస్' అనునది 'టి'. దానికి ఈషా అను నప్పుడు ఈ కారము (అచ్చు) పరమైనందువలన పరరూపమురాగా 'అస్' అనబడు 'టి' తొలంగి మనీషా అనురూపము సిద్ధించుచున్నది.

పతత్+అంజలిః అనునెడ 'అత్' అనునది 'టి'. దానికి అంజలిః అను నప్పుడు అకారము పరమైనందువలన పరరూపము రాగా 'అత్' అను 'టి' తొలగిపోయి "పతంజలిః" అను రూపము సిద్ధించినది.

కుల+అటా అనునెడ లకారముపైని అకారము టి. దానికి 'అటా' యని అకారము పరమైనందువలన లకారముపైని 'టి' ని తొలగించి పరరూపము 'రాగా "కులటా" యను రూపము సిద్ధించుచున్నది. ఇటే లాంగలీషా, కర్కంధుః, మార్తండః అను శబ్దములలోను సంధి యూహ్యము.

సీమన్త శబ్దము పాపట యను నర్థము నందు సంధినొందును. దానికి భిన్నమగు నర్థమున సంధినొందక 'సీమాంతః' యనియుండును. శకం ధ్వాదులు ఆ శబ్దముల యాకృతినిఁ జూచి గణింపఁదగినవి.

మూలమ్ :-

14 : అవర్ణాత్ ఓఙ్కారే, ఆఙిచపరే అనవధారణార్థకే ఏవ శబ్దే పరే చ పరరూపంస్యాత్. శివాయ+ఓం నమః = శివాయోంనమః. శివ+ఆ+

ఇహి = శివేహి. ఏవ మవేహీత్యాది; క్వ+ఏవభోక్ష్యసే = క్వేవభోక్ష్యసే. అవధార ణార్థే తవైవ. అనుకరణే విశేషః. పటత్+ఇతి = పటితి. పటత్పటత్+ఇతి = పటత్పటేతీత్యాది.

అనువాదము :—

14. అ వర్ణమునకు ఓంకారము 'ఆఙ్' పరమైనవుడును, అనిశ్చయా ర్థకమైన ఏవశబ్దము పరమైనపుడును పరరూపము వచ్చును.

ఎట్లనగా- శివాయ+ఓం నమః అనునెడ యకారముపైని అకారము నకు ఓఙ్కారము పరమైయున్నది. కాన యకారముపైని అకారమును తొల గించి పరరూపమైన ఓంకారము రాగా శివాయోంనమః అను రూపము సిద్ధిం చుచున్నది.

అట్లే శివ+ఆ+ఇహి అనునెడ వకారము పైని అ కారమునకు 'ఆ' యను 'అఙ్' పరమైయున్నది. కావున పరరూపము రాగా శివా + ఇహి అని రూపమేర్పడినది. దానికి గుణమురాగా 'శివేహి' అను రూపము సిద్ధించుచున్నది. ఇట్లే అవేహి మున్నగు రూపము లూహ్యములు.

అట్లే - క్వ + ఏవ (భోక్ష్యసే) అనునెడ ఏవకారము అనిశ్చితార్థకము. అది పరమగుటవలన పరరూపమురాగా "క్వేవభోక్ష్యసే" యని రూపము సిద్ధించుచున్నది.

తవ+ఏవ అనునెడ ఏవకారము నిశ్చితార్థము గాన నిచట పరరూపము రానందున వృద్ధి ఐకారము రాగా "తవైవ" యను రూపము సిద్ధించుచున్నది.

అనుకరణ శబ్దముల సంధిలో విశేషము :—

పటత్+ఇతి అనునెడ 'అత్' అను 'టి'ని తొలగించి పరరూపము రాగా "పటితి" యను రూపము సిద్ధించుచున్నది.

కాని పటత్పటత్+ఇతి యను ద్విరుక్త స్థలమున 'అత్' అను 'టి' పూర్తిగాఁ దొలగింపఁబడదు. అందులోని తకారము మాత్రమే తొలగిపోగా పటత్పట+ఇతి అను రూప మేర్పడి, తరువాత "పటత్పటేతి" యను రూపము సిద్ధించును.

మూలమ్ :

15. అవజాదేశసన్ధిః :— పదాన్తే గో శబ్దస్య అచి పరే అవజాదేశో క్వచిత్ వా స్యాత్. ఇన్ద్రశబ్దే పరే నిత్యమ్. గో+అగ్రమ్=గవాగ్రమ్; గోఽగ్రమ్; గో+ఈశః=గవేశః, గవీశః (నిత్యమ్) గవాక్షః; గో ఇన్ద్రః.

ఇత్యచ్ సన్ధిః.

అనువాదము :

15. అవజాదేశసంధి :— పదాంతమందలి గో శబ్దమునకు అచ్చు పరమైనచో నొకచోట అవజాదేశము వికల్పముగా వచ్చును. ఇన్ద్రశబ్దము పరమైనచో నిత్యముగా వచ్చును.

ఎట్లనగా — గో+అగ్రమ్ అనునెడ గో శబ్దము పదాంతము. దానికి 'అగ్రమ్' అననప్పుడు అచ్చు పరమైనది కావున ఓ కారమునకు అవజాదేశము రాగా గ్+అవ+అగ్రమ్=గవాగ్రమ్. వికల్పము కావున అవజాదేశము రాని పక్షమున గోఽగ్రమ్.

గో+ఈశః అనునెడ అవజాదేశము వికల్పమైనందున, అది వచ్చినే పక్షమున గ్+అవ+ఈశః=గవేశః అనియు, అవజాదేశమురాని పక్షమున అవాదేశమురాగా గ్+అవ్+ఈశః=గవీశః అనియు రూపములు సిద్ధించును.

గో+అక్షః అనునెడ వ్యవస్థితవిభాష ననుసరించి యీ యవజాదేశము నిత్యముగాన, గవాక్షః అను రూపము.

గో+ఇన్ద్రః అనునెడ వ్యవస్థితవిభాష ననుసరించి యీ యవజాదేశము నిత్యముగాన గవేంద్రః అను రూపము సిద్ధించును.

శాస్త్రము, శిష్టప్రయోగములనను సరించి కొన్నిచోట్ల ప్రవర్తింపక పోవుటయు, కొన్నిచోట్ల నిత్యముగా ప్రవర్తించుటయు వ్యవస్థిత విభాష యనబడును.

ఇట్లు అచ్‌సంధి సమాప్తము.

మూలమ్ :— అథ ప్రకృతిభావసన్ధిః.

16. పదాన్తా ఇకః అసవర్ణే అచి పరే ప్రకృత్యా స్యుః, హ్రస్వాశ్చ

వా భవతి. సమాసేతు న. చక్రి+అత్ర = చక్రిఅత్ర; చక్రీఅత్ర; చక్ర్యత్ర. సమాసే-వాపీ+అశ్వః = వాప్యశ్వః.

అనువాదము:- ప్రకృతిభావసంధి.

16. పదము చివరనున్న ఇక్కునకు అనగా ఇ-ఉ-ఋ-ఌ వర్ణములకు అచ్చు పరమైనచో నెట్టి వికృతినిబొందక యెట్లున్నవి యట్లేయుండును. ఇట్లుండుటయే ప్రకృతిభావము. అవి వికల్పముగా హ్రస్వమగును. సమాసమునందీ నియమము వర్తించదు. ఎట్లనగా-చక్రి+అత్ర అనునెడ ప్రకృతి భావము రాగా చక్రీఅత్ర యని యేర్పడినది. వికల్పముగా హ్రస్వమురాగా చక్రిఅత్ర అను రూపము సిద్ధించును. హస్వము వికల్పము కావున అదిరాని పక్షమున ప్రకృతిభావము తొలగగా యణాదేశము వచ్చుటచే 'చక్ర్యత్ర' అను రూపమేర్పడును.

సమాసమునందీ శాస్త్రము ప్రవర్తించదని చెప్పుట వలన వాప్యామశ్వః = వాప్యశ్వః అనునెడ వాపీ అశ్వః ఇత్యాది ప్రకృతిభావాదులురావు.

మూలమ్ :-

17. **పదాన్తస్య అకః ఋకారే పరే సమ్బుద్ధి నిమిత్తకౌకారస్య ఇతౌ ద్దే పరే; గోశబ్దస్య హ్రస్వాకారే పరే చ ప్రకృతిభావో వా స్యాత్.**

సప్త+ఋషయః = సప్తఋషయః, సప్తర్షయః. విష్ణో+ఇతి = విష్ణో ఇతి; విష్ణవితి, గో+అగ్రమ్ = గోఅగ్రమ్: గోఽగ్రమ్.

అనువాదము:-

17. పదాంతమైన అనగా పదము చివరనున్న అక్కునకు అనగా 'అక్' ప్రత్యాహారముతో చేరిన అ-ఇ-ఉ-ఋ-ఌ వర్ణములకు ఋకారము పరమైనపుడును; సంబుద్ధివలన నేర్పడునట్టి ఓ కారమునకు 'ఇతి' శబ్దము పరమైనపుడును; గో శబ్దమునకు హ్రస్వాకారము పరమైనపుడును ప్రకృతి భావసంధి వికల్పముగా వచ్చును.

ఎట్లనగా — సప్త+ఋషయః అనునెడ 'ప్త'పైని అకారము అక్కు. దానికి ఋషయః అని ఋ వర్ణము పరమైయున్నది గాన ప్రకృతిభావసంధి రాగా 'సప్తఋషయః' అను రూపమేర్పడును. ఇది వికల్పముగాన, ప్రకృతి

భావము రాని పక్షమున రేఫ సహితమైన అ కారము గుణమురాగా స్తవ్యర్షయః అనియు రూపమేర్పడినది.

అట్లే విష్ణో+ఇతి అనునెడ "విష్ణో" అను దానిలోని ఓ కారము సంబో ధనయందు వచ్చినది అట్టి సంబుద్ధినిమిత్తకమైన ఓకారమునకు 'ఇతి' శబ్దము పరముగానున్నందున ప్రకృతిభావసంధి రాగా 'విష్ణోఇతి' అను రూపమేర్పడును. ఈ ప్రకృతిభావ సంధి వికల్పము కావున ఇదిరాని పక్షమున అవాదేశము రాగా విష్ణవితి యనియు రూపము సిద్ధించుచున్నది.

అట్లే-గో+అగ్రమ్ అనునెడ 'గో' శబ్దమునకు అగ్రమనునపుడు హ్రస్వమైన అకారము పరమైనందువలన ప్రకృతిభావ సంధిరాగా "గో అగ్రమ్" అను రూపము సిద్ధించినది. ప్రకృతిభావము రాని పక్షమున పూర్వరూపము రాగా 'గోఽగ్రమ్' అనియు రూపమేర్పడుచున్నది.

మూలమ్:—

18. :- ఈ-ఊ-ఏ, ఏతదన్త ద్వివచనేభ్యః; (మీ,మూ) ఏతదన్తాదద శ్శబ్దాత్; ప్లుతాత్; ఓకారాన్తనిపాతాచ్చ; అచిపరే ప్రకృతిభావః స్యాత్. క్రమాదుదాహరణాని-

హరీ + ఏతౌ = హరీ ఏతౌ; విష్ణూ + ఇమౌ = విష్ణూఇమౌ; గఙ్గే+ అమూ = గఙ్గేఅమూ. అమీ + ఈశాః = అమీఈశాః; అమూఆసాతే, హే కృష్ణ ౩ అ గచ్ఛ; అహో ఈశాః; భో ఆయుష్మన్.

ఇతి ప్రకృతిభావ సన్ధిః

అనువాదము :—

18. ఈ—ఊ-ఏ వర్ణములను చివర గల్గిన ద్వివచనములకును; 'మీ-మూ' లను చివర గల్గిన అదః శబ్దమునకును; ప్లుతమునకును; ఓ కారము చివరగల్గిన నిపాతమునకును అచ్చు పరమైనచో ప్రకృతిభావము వచ్చును.

ఎట్లనగా-హరీ + ఏతౌ అనునెడ 'హరీ' అనునది ఈ కారము చివర గల్గిన ద్వివచనము. దానికి 'ఏతౌ' అను నప్పుడేకారమచ్చు పరమగుటవలన ప్రకృతిభావసంధిరాగా "హరీఏతౌ" అను రూపమేర్పడుచున్నది.

అట్లే-విష్ణూ+ఇమౌ అనునెడ "విష్ణూ" అనునది ఊ కారము చివర గల్గిన ద్వివచనము. దానికి 'ఇమౌ' అనునప్పుడికారమచ్చుపరమై యున్నందున ప్రకృతిభావసంధిరాగా విష్ణూ ఇమౌ అను రూపమేర్పడినది.

అటే గఙ్గే+అమూ అనునెడ "గఙ్గే" అనునది ఏ కారము చివరగల్గిన ద్వివచనము. దానికి 'అమూ' అను నప్పు డకారమచ్చు పరమై యున్నందున ప్రకృతిభావసంధివచ్చి "గఙ్గేఅమూ" అనురూపము సిద్ధించుచున్నది.

అమీ + ఈశాః అనునెడ "అమీ" అనునది 'మీ' యను వర్ణమును చివరగల్గిన అదశ్శబ్దము. దీనికి ఈశాః అనునప్పుడీ కారమచ్చు పరమై యున్నందున ప్రకృతిభావసంధిరాగా "అమీ ఈశాః" అను రూపము సిద్ధించుచున్నది.

అమూ+అసాతే అనునెడ 'అమూ' అనునది 'మూ' వర్ణమును చివర గల్గిన అదశ్శబ్దము. దీనికి అసాతే అనునప్పుడాకారమచ్చు పరమైయుండుట వలన ప్రకృతిభావసంధిరాగా 'అమూఆసాతే' అనురూపము సిద్ధించుచున్నది.

హేకృష్ణ३+అగచ్ఛ అనునెడ 'కృష్ణ' శబ్దముపైని అకారము ప్లుతము. దానినే ३ సూచించుచున్నది. ఈ ప్లుతమునకు 'ఆగచ్ఛ' అనునప్పుడా కారమచ్చు పరమైనందున ప్రకృతిభావము రాగా "హేకృష్ణ ३ ఆగచ్ఛ" యను రూపము సిద్ధించుచున్నది.

అహో+ఈశాః అనునెడ 'అహో' అనునది ఓకారము చివరగల్గిన నిపాతము అనగా అవ్యయము. దీనికి ఈశాః అను నప్పుడీకారమచ్చు పర పరమైనందున ప్రకృతిభావము రాగా 'అహోఈశాః' అను రూపము సిద్ధించినది.

అట్లే భో+ఆయుష్మన్ అనునెడ 'భో' అనునది ఓకారాన్త నిపాతము. దీనికి ఆ యుష్మన్ అననప్పుడా కారమచ్చు పరమైయున్నందున ప్రకృతి భావసంధిరాగా "భోఆయుష్మన్" అను రూపము సిద్ధించుచున్నది.

ఇంతటితో ప్రకృతిభావసంధి సమాప్తము.

అథ హల్ సన్ధిః

మూలమ్ :—

19. శ్చుత్వ సంధిః :— పూర్వత్ర పరత్ర వా శకార చవర్గాన్యతర యోగే సతి సకార తవర్గయోః క్రమాత్ శకారచవర్గౌ స్తః.

యథా — హరిస్+శేతే = హరిశ్శేతే; రామస్+చినోతి = రామశ్చినోతి; సత్+చిత్ = సచ్చిత్. శార్ఙ్గిన్+జయ= శార్ఙ్గిఞ్ జయ. [శాత్పర తవర్గస్య న - విశ్నః, ప్రశ్నః.]

అనువాదము:- హల్సంధి.

19. **శ్చుత్వసంధి:** —పూర్వమందు గాని పరమందుగాని శకారచవర్గములలో దేనితోనైన సంబంధమున్నప్పుడు సకార తవర్గములకు క్రమముగా శకార చవర్గలు వచ్చును.

ఎట్లనగా—హరిస్+శేతే అనునెడ పరపదమైన 'శేతే' అను దానిలోని శకారముతో సంబంధముండుటవలన 'హరిస్' లోని సకారమునకు శకారము రాగా హరిశ్+శేతే="హరిశ్శేతే"యను రూపము సిద్ధించుచున్నది.

అట్లే రామస్+చినోతి అనునెడ "రామస్" లోని సకారమునకు 'చినోతి' లోని చవర్గాక్షరముతో సంబంధముండుటవలన, సకారమునకు శకారమురాగా రామశ్+చినోతి=రామశ్చినోతి అను రూపమేర్పడినది.

అట్లే సత్+చిత్ అనునెడ సత్ లోని తకారమునకు చిత్‌లోని చవర్గాక్షరముతో సంబంధముండుటవలన తకారమునకు చకారము రాగా సచ్+చిత్=సచ్చిత్ అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే శార్ఙ్గిన్+జయ అనునెడ "జయ" లోని చవర్గాక్షరమైన జకారముతో 'శార్ఙ్గిన్' లో చివరనున్న తవార్గక్షర నకారమునకు సంబంధముండుట వలన ఆ నకారమునకు అనగా తవర్గపంచమాక్షరమునకు చవర్గలోని పంచమాక్షరమైన "ఞ" ఆదేశమై "శార్ఙ్గిఞ్ జయ" అను రూపము సిద్ధించుచున్నది.

కాని శకారమునకంటె పరమైన తవర్గకు శ్చుత్వమురాదు.

ఎట్లన—విశ్+నః అనునెడ పైనియమము ప్రకారము శకారమునకు తవర్గతో సంబంధమున్నందువలన తవర్గపంచమాక్షరమైన నకారమునకు చవర్గపంచమాక్షరము 'ఞ్' రావలసియున్నను పైనిషేధము వలన రాజాలదు.

అట్లే—ప్రశ్+నః అనునెడగూడ శ్చుత్వము రానేరదు.

మూలమ్ :-

20. ష్టుత్వసన్ధిః :— సకారతవర్గయోః క్రమేణ షకారటవర్గౌ స్తః, షకార టవర్గయోర్యోగే సతి. నతు పదాన్తస్థాత్ టవర్గాత్పరయోస్సకార తవర్గయోః; నచాపి తవర్గస్య షకారేపరే.

యథా—రామస్+షష్ఠః = రామష్షష్ఠః; హరిస్+టీకతే = హరిష్టీకతే; పేష్+తా = పేష్టా; తత్+టీకా = తట్టీకా; చక్రిన్+ఢౌకసే = చక్రిణ్ఢౌకసే; షట్+సన్తః = షట్సన్తః; షట్+తే = షట్తే; సన్+షష్ఠః = సన్‌షష్ఠః.

అనువాదము:-

20. ష్టుత్వసంధి : — సకారమునకుగాని తవర్గకుగాని షకార టవర్గలతో సంబంధమున్నచో క్రమముగా షకారటవర్గలు వచ్చును. కాని పదము చివరనున్న టవర్గకు పరమైన సకార తవర్గలకును, తవర్గకు షకారము పరమైనను ఈష్టుత్వమురాదు.

ఎట్లనగా—రామస్+షష్ఠః అనునెడ 'రామస్' లోని సకారమునకు 'షష్ఠః' లోని షకారముతో సంబంధముండుట వలన సకారమునకు షకారము రాగా రామష్+షష్ఠః = రామష్షష్ఠః అను రూపము సిద్ధించినది.

అట్లే—హరిస్ + టీకతే అనునేడ 'హరిస్' లోని సకారమునకు 'టీకతే' లోని ట కారముతో సంబంధముండుటవలన సకారమునకు షకారమురాగా హరిష్+టీకతే = "హరిష్టీకతే" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే-పేష్+తా అనునెడ 'పేష్' లోని షకారమునకు 'తా' అను నప్పుడు తకారముతో సంబంధముండుటవలన తకారమునకు టకారమురాగా 'పేష్టా' యను రూపము సిద్ధించుచున్నది.

అట్లే—తత్+టీకా అనునెడ తకారమునకు టకారముతో సంబంధ ముండుట వలన త కారమునకు ట కారమురాగా తట్+టీకా='తట్టీకా' అను రూపము సిద్ధించుచున్నది

అట్లే-చక్రిన్+ఢౌకసే అనునెడ తవర్గ పంచమాక్షరమైన న కార మునకు టవర్గాక్షరమైన ఢ కారముతో సంబంధముండుటవలన తవర్గ పంచ మాక్షరమైన 'న' కారమునకు ట వర్గ పంచమాక్షరమైన 'ణ' కారమురాగా చక్రిణ్+ఢౌకసే=చక్రిణ్ఢౌకసే యను రూపము సిద్ధించుచున్నది.

ఇందు విశేషము.

షట్+సన్తః, షట్+తే అను స్థలములయందు పదాంతమునందు టకారముండుట వలన సంధి రాలేదు, అనగా ష్టుత్వమురాలేదు.

సన్+షష్ఠః అనునెడ తవర్గాక్షరమైన సకారమునకు షకారము పర మగుటవలనను ష్టుత్వమురాలేదు.

మూలమ్ :

21. జశ్త్వసన్ధిః- పదాన్తే వర్తమానానాం ఝలాం స్థానే సవర్ణా జశస్స్యుః.

యథా-అచ్+అన్తః=అజన్తః; అజ్వర్ణః; అప్+లిఙ్గమ్ = అబ్లిఙ్గమ్; అబిన్ద్రియమ్; వాక్+ఈశః వాగీశః; వాగ్వాదః; షట్+అఙ్గః = షడఙ్గః; షడ్వారమ్; చిత్+రూపమ్=చిద్రూపమ్; చిదంశః.

అనువాదము :

21. జశ్త్వసంధి :- పదాన్తమునందున్న ఝల్ వర్ణములకు అనగా- "ఝ భ ఞ్"; "ఘ ఢ ధ ష్", "జ బ గ డ ద శ్"; "ఖ ఫ ఛ ఠ థ చ ట తవ్; "క ప య్"; "శ ష స ర్"; "హల్"; అను సూత్రముల యందున్న "ఝ" మొదలు "హ" వరకు గలవర్ణములయొక్క స్థానమున సవర్ణములైన జశ్ వర్ణములు అనగా "జ బ గ డ ద శ్" అను సూత్రము లోని వర్ణములు వచ్చును.

ఎట్లనగా-అచ్+అన్తః అనునెడ 'అచ్' అను పదము చివరనున్న

ఝల్ చకారమునకు సవర్ణమైన జశ్ అనగా జకారము రాగా అజన్తః అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే అచ్+వర్ణః అనునెడ 'అచ్' అను పదము చివరనున్న ఝల్ చకారమునకు సవర్ణమైన జశ్ అనగా జకారము రాగా అజ్వర్ణః అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే అప్+లింగమ్ అనునెడ "అప్" అను పదాంతమందున్న ఝల్ వర్ణమైన పకారమునకు సవర్ణమైన జశ్ అనగా బకారమురాగా "అబ్లింగమ్" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే అప్+ఇంద్రియమ్=అబింద్రియమ్ అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే వాక్+ఈశః అనునెడ 'వాక్' అను పదము చివరనున్న ఝల్ వర్ణమైన కకారమునకు సవర్ణమైన జశ్ వర్ణము గకారము రాగా 'వాగీశః' అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే వాక్+వాదః=వాగ్వాదః అను రూపము సిద్ధించును.

షట్+అఙ్గః అనునెడ 'షట్' అను పదము చివరనున్న ఝల్ వర్ణమైన టకారమునకు సవర్ణమైన జశ్ వర్ణము డ కారమురాగా 'షడఙ్గః' అను రూపము సిద్ధించినది.

అట్లే షట్+వారమ్=షడ్వారమ్ అను రూపము సిద్ధించును.

చిత్+రూపమ్ అనునెడ 'చిత్' అను పదము చివరనున్న ఝల్ వర్ణమైన తకారమునకు సవర్ణమైన జశ్ వర్ణము దకారమురాగా 'చిద్రూపము' అను రూపము సిద్ధించినది.

అట్లే చిత్+అంశః=చిదంశః అనురూపమూహ్యము.

మూలమ్ :-

22.-అనునాసికసన్ధిః—పదాన్తస్య యరః అనునాసికే పరే సవర్ణానునాసికో వా స్యాత్, తత్ర అనునాసికాది ప్రత్యయే పరే నిత్యమ్.

యథా-తత్ + మురారిః = తన్మురారిః; తద్మురారిః; కకుప్ + నేతా కకుమ్నేతా; కకుబ్నేతా; వాక్ + మహిమా = వాఙ్మహిమా; వాగ్మహిమా. విట్ + మూత్రమ్ = విణ్మూత్రమ్; విడ్మూత్రమ్; చిత్ + మయమ్ = చిన్మయమ్; చిన్మాత్రమ్. గరుత్మాన్-కకుద్మత్ ఇత్యాదౌ గణేనిపాతనాన్న.

అనువాదము :—

22. అనునాసిక సంధి :— పదము చివరనున్న యర్ నకు అనగా - 'అ ఇ ఉ ణ్' మున్నగు అక్షర సమామ్నాయమందలి 'య వ ర ట్' సూత్రము మొదలు "శ ష స ర్" వరకున్న సూత్రముల యందలి వర్ణములకు అనునాసికము పరమైనచో సవర్ణమైన యనునాసికము వికల్పముగా వచ్చును. అనునాసికాది ప్రత్యయము పరమైనచో నిత్యముగా ననునాసికము వచ్చును.

ఎట్లనగా - తత్ + మురారిః అనునెడ 'తత్' అనుపదము చివరనున్న యర్ వర్ణమైన తకారమునకు మురారి యనుపదమునందలి మువర్ణ మనునాసికము పరమైనందున, త సవర్ణమైన అనునాసికము (ముక్కుతోను నోటితోను కలసి యుచ్చరింపఁబడువర్ణము) న కారము రాగా తన్ + మురారిః = "తన్మురారిః" అను రూపము సిద్ధించినది. అనునాసికసంధి వికల్పము గాన ఇది రాని పక్షమున తత్ + మురారిః = "తద్మురారిః" అను రూపము జశ్త్వముచే సిద్ధించును.

కకుప్ + నేతా అనునెడ 'కకుప్' అను పదాంతమందలి యర్ వర్ణమైన ప కారమునకు నేతా అనునప్పుడు నకార మనునాసికము పరమైయున్నందున, పకారమునకు సవర్ణమైన అనునాసికము మ కారమురాగా కకుమ్ + నేతా = కకుమ్నేతా అను రూపము సిద్ధించినది. ఈ సంధి వికల్పము కావున ఇది రానిపక్షమున జశ్త్వముచే 'కకుబ్నేతా' యను రూపము సిద్ధించును.

వాక్ + మహిమా అనునెడ 'వాక్' అను పదముచివరనున్న కకారము యర్. దానికి 'మహిమా' అనునప్పుడు మకార మనునాసికము పరమైనందున కకారమునకు సవర్ణమైన అనునాసికము 'ఙ' కారమురాగా "వాఙ్మహిమా" అను రూపము సిద్ధించినది. ఇది వికల్పముగాన అనునాసికము రాని పక్షమున వాక్ + మహిమా = వాగ్మహిమా యను రూపము జశ్త్వముచే సిద్ధించును.

విట్ + మూత్రమ్ అనునెడ 'విట్' అనుపదము చివరనున్న యర్ వర్ణమైన టకారమునకు 'మూ' యని మకార మనునాసికము పరమైయున్నందున

టకారమునకు సవర్ణమైన 'ఙ'కారమనునాసికము రాగా "విఙ్మాత్రమ్" అను రూపము సిద్ధించినది. ఇది వికల్పముగాన అనునాసిక సంధి రానిపక్షమున జశ్త్వముచే 'విడ్మాత్రమ్' అను రూపము సిద్ధించును.

చిత్+మయమ్ అనునెడ 'చిత్' అనుపదము చివరనున్న యర్ వర్ణమైన తకారమునకు 'మయమ్' అను మకార మనునాసికాక్షరమాదియందుగల ప్రత్యయము పరముగానున్నది కావున తకారమునకు సవర్ణమై అనునాసికము నకారము నిత్యముగా రాగా "చిన్మయమ్" అను రూపము సిద్ధించినది.

అట్లే - చిత్+మాత్రమ్ అనునెడ 'చిత్' అను పదము చివరనున్న యర్ వర్ణమైన తకారమునకు 'మాత్రమ్' అను మకార మనునాసికాక్షరమాదియందు గల ప్రత్యయము పరముగా నున్నందున చిత్ తకారమునకు సవర్ణమైన అనునాసికము 'న' కారము నిత్యముగారాగా "చిన్మాత్రమ్" అను రూపము సిద్ధించినది.

గరుత్మాన్- కకుద్మన్తః ఇత్యాదులలో గణమందు నిపాతనము చేయుట వలన అనునాసికములు రాలేదు. అనగా గరున్మాన్, కకున్మన్తః అను రూపము లేర్పడలేదు.

మూలమ్:-

23. అనుస్వారసన్ధిః : అపదాన్త మకార నకార యోర్ఝలి పరే, మకారాన్తపదస్య హలిపరేచ అనుస్వారః (ం) స్యాత్.

యథా - ఆక్రమ్+స్యతే = ఆక్రంస్యతే; యశాన్+సి = యశాంసి; హరిమ్+వన్దే = హరింవన్దే. రాట్ శబ్దే పరే సమో మస్య నానుస్వారః. సమ్+రాట్ = సమ్రాట్.

అనువాదము:—

23. అనుస్వారసంధి :— పదాంతముకాని మకారమునకును, నకారమునకును, ఝల్లు పరమైనప్పుడును అనగా "ఝ భ ఞ్" మొదలు 'హల్' సూత్రము వరకు గల నక్షరములలో నొకటి పరమైనప్పుడును, మకారాన్తమైన పదమునకు హల్లు పరమైనప్పుడును అనుస్వారము (ం) వచ్చును.

ఎట్లనగా ఆక్రమ్+స్యతే అనుచోట 'ఆక్రమ్' చివరనున్న మకారము పదమధ్యము నందున్నది గాని పదాంతమునందులేదు. కాన అపదాంతమైనది. దానికి 'స్యతే' అనునెడ సకారము ఝల్లు పరమైనందువలన మకారమునకు అనుస్వారము రాగా "ఆక్రంస్యతే" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే యశాన్+సి అనునెడ 'యశాన్' చివరనున్న న కారము పదమధ్యస్థమైనందువలన పదాంతముకాలేదు. కాన అపదాంతము. దానికి 'సి' యని ఝల్లు పరమగుటవలన అనుస్వారము రాగా "యశాంసి" అను రూపము సిద్ధించినది.

ఇక హరిమ్+వన్దే అనునెడ 'హరిమ్' అనునది మకారాంతపదము. దానికి 'వన్దే' అని వకారము హల్లు పరమగుటవలన అనుస్వారమురాగా "హరిం వన్దే" యను రూపము సిద్ధించుచున్నది.

రాట్ శబ్దము పరమైనప్పుడు 'సమ్' లోని మకారమునకు అనుస్వారము రాదు.

ఎట్లన—సమ్+రాట్ అనునెడ 'సమ్' నకు 'రాట్' శబ్దము పరమై యున్నది. కాన 'సమ్' లోని మకారమునకు అనుస్వారము రాలేదు. కాన "సమ్రాట్" అనియే రూపము సిద్ధించును.

మూలమ్ :—

24. పరసవర్ణసన్ధిః :— అపదాన్తానుస్వారస్యయయి పరే నిత్యం పరసవర్ణస్స్యాత్. పదాన్తానుస్వారస్య తు వా. తవర్గస్య లకారే పరే నిత్యమ్.

యథా – అఙ్కితః; అఞ్చితః; కుణ్ఠితః; శాన్తః; గుమ్ఫితః; త్వం కరోషి; తఙ్కరోషి; త్వంచతురః త్వఞ్చతురః; తంధర్మమ్; తన్ధర్మమ్; ఏవం సంయన్తా-సయ్యన్తా; సంవత్సరః, సవ్వత్సరః; యంలోకమ్ యల్లోకమ్; తత్+లయః=తల్లయః; విద్వాన్+లిఖతి=విద్వాల్లిఖతి.

అనువాదము :—

24. పరసవర్ణ సంధి :— అపదాంతమైన అనగా పదము చివరనుండని అనుస్వారమునకు యయ్ అనగా "యవరట్" మొదలు 'కపయ్' వరకున్న

సూత్రములయందలి వర్ణములలో నొక్కటి పరమైనను, పరవర్ణమునకు సమానమైన వర్ణము నిత్యముగా వచ్చును. పదాంతమందలి యనుస్వారమునకో వికల్పముగా వచ్చును. తవర్గమునకు లకారము పరమైనచో నిత్యముగా వచ్చును.

ఎట్లనగా - అం + కితః అనునెడ 'అం' లోనున్న అనుస్వారము పదమధ్యమందుండుటవలన అపదాంతము. దానికి 'కితః' లోని కకారము యయ్ పరమైనందున దానికి సవర్ణమైన 'ఙ' కారము రాగా అఙ్ + కితః = అఙ్కితః అను రూపము సిద్ధించినది.

అట్లే—అం + చితః అనునెడ 'అం'లోని అనుస్వారము పదాంతమైనది. దానికి 'చితః' లోని చకారము యయ్ పరమైనందున దానికి అనగా చకారమునకు సవర్ణమైన 'ఞ' రాగా అఞ్ + చితః 'అఞ్చితః' అను రూపము సిద్ధించినది.

అట్లే—కుం + ఠితః అనునెడ అనుస్వారమునకు, పరమైన ఠ కారమునకు సవర్ణమైన 'ణ' కారమురాగా "కుణ్ఠితః" అను రూపము సిద్ధించినది.

అట్లే—గుం + ఫితః అనునెడ 'గుం' లోని యనుస్వారమునకు పరమైన ఫకారమునకు సవర్ణమైన మకారమురాగా గుమ్ + ఫితః = గుమ్ఫితః అను రూపముసిద్ధించుచున్నది

అట్లే శాం + తః అనునెడ అనుస్వారమునకు పరమైన తకారమునకు, సవర్ణమైన 'న' కారము—శాన్ + తః = శాన్తః అను రూపము సిద్ధించుచున్నది.

త్వం + కరోషి అనునెడ త్వంలోని అనుస్వారము పదాంతము. దానికి కరోషిలోని కకారము యయ్ పరమైనందున కకారమునకు సవర్ణమైన 'ఙ' యనునది అనుస్వారమునకు వికల్పముగారాగా 'త్వఙ్కరోషి' అను రూపమేర్పడుచున్నది. ఇది వికల్పము గాన పరసవర్ణము రాని పక్షమున 'తంకరోషి' అనియే రూపముండును.

అట్లే త్వం + చతురః అనునెడ పరమైన చకారమునకు సవర్ణము "ఞ". అది యనుస్వారమునకురాగా త్వఞ్ + చతురః = "త్వఞ్చతురః" అను రూపము సిద్ధించుచున్నది. ఇది వికల్పము గాన రానిపక్షమున త్వం చతురః అనియే రూపమేర్పడును.

అట్లే తం + ధర్మమ్ అనునెడ పరమైన ధకారమునకు సవర్ణమైన న కారము అనుస్వారమునకు రాగా తన్ + ధర్మమ్ = తన్ధర్మమ్ అను రూపము

అట్లే సం+యన్తా అనునెడ "యన్తా" లోని యకారము యయ్ పరమైనందున 'సం'లోని యనుస్వారమునకు అనునాసికమైన యకారమురాగా (పరసవర్ణమురాగా) సయ్ँయన్తా = సయ్ँయన్తా అని రూపము సిద్ధించును. ఇది వికల్పము కావున, ఇది రాని పక్షమున సంయన్తా అనియే రూపముండును.

అట్లే సం+'వత్సరః అనునెడవకారము యమ్ పరమైనందున 'సం'లోని యనుస్వారమునకు సవర్ణమైన వకారము రాగా సవ్ँ+వత్సరః = సంవ్ँత్సరః అను రూపము సిద్ధించుచున్నది. ఈపరసవర్ణము వికల్పము కావ ఇది రాని పక్షమున 'సంవత్సరః' అనియే రూపముండును.

అట్లే — యం+లోకమ్ అనునెడ 'లోకమ్ లోని లకారమునకు సవర్ణమైన లకారము అనుస్వారముయొక్క స్థానమునందు రాగా 'యల్ँలోకమ్'' అను రూపము సిద్ధించును. ఇది వికల్పమైనందున రాని పక్షమున 'యంలోకమ్' అనియే రూపమేర్పడును.

తత్+లయః అనునెడ తవర్గ తకారమునకు లకారము పరమైనది గాన నా లకారమునకు సవర్ణమైన మఱియొక లకారము తకారమునకు రాగా తత్+లయః = తల్లయః అనురూపము సిద్ధించుచున్నది.

అట్లే విద్వాన్+లిఖతి అనునెడ 'విద్వాన్' లోని తవర్గాక్షరమైన నకారమునకు 'లిఖతి' లోని లకారమునకు సవర్ణమైన మఱియొక లకారము రాగా విద్వాँల్+లిఖతి = 'విద్వాँల్లిఖతి' యను రూపము సిద్ధించును.

మూలమ్:—

25. పూర్వసవర్ణసన్ధిః :— ఝయః పరస్య హకారస్య పూర్వసవర్ణో వాస్యాత్, ఉదుప సర్గాత్పరయోః స్థాస్తమ్భ ధాత్వోః నిత్యమ్.

యథా వాక్+హరిః = వాగ్ఘరిః; షట్+హయాః = షడ్ఢయాః; తత్+హితమ్ = తద్ధితమ్; అప్+హవిః = అబ్భవిః, రూపాన్తరాణి సిద్ధాని. ఉత్+స్థానమ్ = ఉత్థానమ్. ఉత్+స్తమ్భనమ్ = ఉత్తమ్భనమ్.

అనువాదము:-

25. **పూర్వసవర్ణసంధి:-** ఝయ్ ప్రత్యాహారమునఁ జేరిన వర్ణములకు అనగా "ఝభఞ్'' మొదలు 'కపయ్' వరకు గల సూత్రముల యందలి వర

ములలో నే యొక్క వర్ణమున కంటెను పరమైన హకారమునకు పూర్వసవర్ణము వికల్పముగా వచ్చును.

వాక్+హరిః అనునెడ వాక్ లోని పదాన్తమైన ఝల్ కకారమునకు జ_స్త్వము 'గ' కారమురాగా వాగ్+హరిః నిలుచును. ఇయ్యెడ వాగ్ లోని గ కారము ఝయ్ ప్రత్యాహారమునకుఁ జెందిన వర్ణము. దానికి హకారము పరమై యున్నది. కావున పూర్వవర్ణమైన గ కారమునకు సవర్ణమైన 'ఘ' కారము వికల్పముగా హకారమునకు రాగా వాగ్ఘరిః "వాగ్ఘరిః" అను రూపము సిద్ధించుచున్నది. ఇది రాని పక్షమున 'వాగ్హరి' అను రూపముండును.

అట్లే షట్+హయాః అనునెడ జ_స్త్వమురాగా షడ్+హయాః అని నిల్చును. ఇయ్యెడ 'షడ్' లోని డకారమునకు సవర్ణమైన ఢకారము హకారమునకు వికల్పముగారాగా "షడ్ఢయాః" అను రూపముసిద్ధించును. ఈ పూర్వసవర్ణ సంధి వికల్పముగాన ఇదిరాని పక్షమున 'షడ్హయాః' అని రూపముండును.

అట్లే — తత్+హితమ్ అనునెడ జ_స్త్వము రాగా తద్+హితమ్ అని నిలుచును. ఇయ్యెడ 'తద్' లోని దకారమునకును సవర్ణమైన ధ కారము హకారమునకు వికల్పముగా రాగా తద్+ధితమ్ = "తద్ధితమ్" అనురూపము సిద్ధించును. ఇదిరాని పక్షమున 'తద్హితమ్' అనియే రూపముండును.

అట్లే అప్+హవిః అనునెడ జ_స్త్వము రాగా అబ్+హవిః అని నిల్చును. ఇయ్యెడ 'అబ్' లోని బకారమునకు సవర్ణమైన భకారము హకారమునకు వికల్పముగా రాగా అబ్+భవిః = అబ్భవిః అను రూపము సిద్ధించును. వికల్పపక్షమున 'అబ్హవిః' అనియే రూపముండును.

ఇట్లే వికల్పముచే రూపాంతరములు సిద్ధములైనవి.

ఉత్+స్థానమ్ అనునెడ 'ఉత్' అను ఉపసర్గకు స్థాధాతువు పరమై నందున, ఆ స్థాధాతువులోని సకారమునకు పూర్వ మందలి తకారమునకు సవర్ణమైన థ కారము నిత్యముగారాగా ఉత్థ్థానమ్ అనురూప మేర్పడును. అందొక థకారమునకు వికల్పముగా లోపమురాగా 'ఉత్థానమ్' అను రూపము సిద్ధించును.

అట్లే ఉత్+స్తంభనమ్ అనునెడ స్తంభధాతువు నందలి సకారమునకు తత్పూర్వమైన తకారమునకు సవర్ణమైన తకారమురాగా ఉత్ తంభనమ్, ఉత్తంభనమ్ అను రూపము సిద్ధించుచున్నది.

మూలమ్ :

26. ఛత్వసన్ధిః :- ఝయః పరస్య శకారస్య ఛకారో వాస్యాత్ అమిపరే.

యథా-తత్ × శివః (శ్చుత్వమ్) తచ్ఛివః. తచ్ × శ్లోకః = తచ్ఛ్లోకః. అత్రవిశేషః.

అనువాదము :-

26. ఛత్వసంధి : పూర్వము చెప్పిన 'ఝయ్' ప్రత్యాహార వర్ణములకంటె పరమైన శకారమునకు అమ్ పరమైనచో ఛకారము వికల్పముగా వచ్చును.

ఎట్లనగా-తత్+శివః అనునెడ 'తత్' లోని చివరి తకారము ఝయ్. దానికంటె పరమైయున్నది శకారము. ఆ శకారమునకు 'ఇ' యనెడి 'అమ్' ప్రత్యాహారమునకుఁజెందిన వర్ణము పరమైయున్నది. కాన శకారమునకు ఛ కారమురాగా తత్+ఛివః అను రూపమేర్పడినది. తర్వాత 'తత్' లోని చివరి 'త' కారమునకు శ్చుత్వమురాగా తచ్ఛివః 'తచ్ఛివః' అను రూపము సిద్ధించినది.

అట్లే-తత్+శ్లోకః అనునెడ మొదట ఛత్వము రాగా తత్ ఛ్లోకః అనియు తదుపరి 'తత్' లోని రెండవతకారమునకు శ్చుత్వము రాగా తచ్ ఛ్లోకః = "తచ్ఛ్లోకః" అను రూపము సిద్ధించును.

ఇందలి విశేషమిటఁజెప్పఁబడును-

మూలమ్ :-

27. చర్త్వసన్ధిః : ఖరి పరే ఝలాం స్థానే చరః స్యుః. తచ్ శివః; తచ్ శ్లోకః; షట్ శాస్త్రమ్; వాక్పతిః; తత్ సరః; కకుప్పతిః.

అనువాదము:-

27. చర్త్వసంధి:- పూర్వము చెప్పిన తత్+శివః ఇత్యాద్యుదాహరణములలో తత్+శివః అనునెడ తకారము జశ్త్వముచే దకారముకాగా తద్+శివః అనియు, తదుపరి శ్చుత్వముచే తజ్+శివః అనియు కాగా -

ఖర్ ప్రత్యాహారవర్ణములు అనగా "ఖ ఫ ఛ ఠ థ చ ట త వ్" మొదలు 'శ ష స ర్' సూత్రమువరకు గల ఖర్ ప్రత్యాహార వర్ణములు పరమైనచో 'ఝల్' ప్రత్యాహారమునకుఁజెందిన వర్ణముల స్థానమునందు 'చర్'లు అనగా "చటతవ్" మొదలు "శషసర్" వరకు గల ప్రత్యాహారములోని వర్ణములు వచ్చును. అట్లు తజ్+శివః లోని జకారమునకు చకారమనెడి చర్ రాగా తచ్+శివః=తచ్శివః అను రూపమేర్పడినది.

అట్లే తజ్+శ్లోకః అనునెడ 'జ'కారమునకు చర్త్వము చేయగా తచ్ శ్లోకః అను రూపమేర్పడినది.

అట్లే షడ్+శాస్త్రమ్ అనునెడ 'డ'కారమునకు చర్త్వము చేయగా షట్ శాస్త్రమ్ అని రూపమేర్పడినది.

అట్లే వాగ్+పతిః అనునెడ 'గ'కారమునకు చర్త్వముచేయగా 'వాక్పతి' యను రూపమేర్పడుచున్నది.

అట్లే తద్+సరః అనునెడ 'ద'కారమునకు చర్త్వము చేయగా తత్సరః అను రూపము సిద్ధించినది.

అట్లే కకుబ్+పతిః అనునెడ 'బ'కారమునకు చర్త్వము చేయగా "కకుప్పతిః" అను రూపము సిద్ధించినది.

మూలమ్:-

28. సత్వసన్ధిః ;-అమ్పరక ఛవి పరతః నాన్తస్య పదస్య; అమ్పరక ఖయి పరతః పుమ్ శబ్దస్య; కాన్నకారస్యామ్రేడితే పరేఽపి; రుః స్యాత్తతః పూర్వమనుస్వారశ్చ. ప్రశాన్ శబ్దస్య న. తస్య రోః విసర్గః, విసర్గస్య సకార ఇతి జ్ఞేయమ్.

యథా- చక్రిన్+త్రాయస్వ, (చక్రింరు + త్రాయస్వ; చక్రింః + త్రాయస్వ; చక్రింస్+త్రాయస్వ)-చక్రింస్త్రాయస్వ. ఏవం శార్ఙ్గిన్+ఛిన్ధి= శార్ఙ్గింశ్ఛిన్ధి; రాజన్+టఙ్కారః = రాజంష్టఙ్కారః; పుమ్+కోకిలః = పుంస్కోకిలః; కాన్+కాన్=కాంస్కాన్, ప్రశాన్+తనోతి=ప్రశాన్తనోతి.

అనువాదము :-

28. సత్వసంధి :- 'అమ్' ప్రత్యాహారములోని వర్ణములు పరముగా

గల్గిన ఛవ్ ప్రత్యాహార వర్ణములు పరమైనచో నకారాన్త పదమునకు 'రు' వచ్చును.

అవ్విధముగనే 'అమ్' ప్రత్యాహారములోని వర్ణములు పరముగాఁగల్గిన 'ఖయ్' ప్రత్యాహారవర్ణములు పరమైనచో 'పుమ్' శబ్దమునకు 'రు' వచ్చును.

అటే కాన్ లోని నకారమునకు ఆమ్రేడితము అనగా ద్విరుక్త పదము పరమైనను 'రు' వచ్చును. దానికంటెపూర్వము అనుస్వారముగూడ వచ్చును.

కాని ప్రశాన్ శబ్దమునకు రుత్వము రాదు. ఆ 'రు'నకు విసర్గయు, విసర్గకు సకారము వచ్చునని తెలియనగును.

ఉదా : చక్రిన్ + త్రాయస్వ అనునెడ త్రా = (త్ + ర్ + ఆ)ర్ అమ్. అది పరముగాగల్గిన ఛవ్ = తకారము. అది పరముగా నున్నందున నకారాన్తమైన 'చక్రిన్' పదము చివరకు రుత్వమురాగా చక్రింర్ + త్రాయస్వ యని కాగా, తదుపరి రువర్ణమునకు విసర్గరాగా చక్రింః + త్రాయస్వ అనియైనది. తరువాత నా విసర్గలకు సత్వము చేయగా చక్రింస్ + త్రాయస్వ = చక్రింస్త్రాయస్వయని రూపము సిద్ధించుచున్నది.

ఇట్లే శార్ఙ్గిన్ + ఛిన్ధి అనునెడ పైవిధముగా

శార్ఙ్గింరు + ఛిన్ధి అని తదుపరి

శార్ఙ్గింః + ఛిన్ధి యని తరువాత

శార్ఙ్గింస్ + ఛిన్ధి యని చేయగా

శ్చుత్వముచే శార్ఙ్గింశ్ + ఛిన్ధి = "శార్ఙ్గింశ్ఛిన్ధి" యని రూపము సిద్ధించుచున్నది.

ఇట్లే రాజన్ + టంకారః అనునెడ 'రు' త్వము చేయగా రాజరు + టంకారః యని నిల్వగా, తరువాత నకారమునకు ననుస్వారము చేయగా— రాజంరు + టంకారః యని కాగా. తదుపరి రు వర్ణమునకు విసర్గ చేయగా రాజంః + టంకారః యని కాగా, తరువాత విసర్గకు సత్వము చేయగా రాజంస్ + టంకారః కాగా ష్టుత్వము—"రాజంష్టంకారః" అను రూపము సిద్ధించును.

అట్లే-పుమ్+కోకిలః అనునెడ రుత్వము చేయగా
పుమ్రు+కోకిలః అనియు అనుస్వారముచే
పుంరు+కోకిలః అనియు, విసర్గచేయగా
పుంః+కోకిలః అనియు, సత్వము చేయగా
పుంస్+కోకిలః అనియు అనగా
పుంస్కోకిలః అని రూపము సిద్ధించినది.

అట్లే కాన్+కాన్ అనునెడ రుత్వము చేయగా
కాన్రు+కాన్ అనియు, అనుస్వారముచేయగా
కాంరు+కాన్ అనియు, విసర్గచేయగా
కాంః+కాన్ అనియు, సత్వముచేయగా
కాంస్+కాన్=కాంస్కాన్ అను రూపము సిద్ధించినది.

కాని ప్రశాన్+తనోతి అనునెడ రుత్వాదులు రావు గాన ప్రశాన్తనోతి యనియే రూపమేర్పడును

మూలమ్ :

29. తుగాగమసన్ధిః :— అజన్తస్య ఛకారే పరే తుగాగమో నిత్యం స్యాత్. అజ్మాజ్ భిన్న పదాన్త దీర్ఘస్యతు వా. (కిత్వాదన్తావయవః)

యథా:— రామచ్ఛత్రమ్; చేచ్ఛిద్యతే. లక్ష్మీ+ఛాయా=లక్ష్మీచ్ఛాయా, లక్ష్మీఛాయా (ఆచ్ఛాదయతి మాచ్ఛిదత్). నాన్తపదస్య శకారే పరేపి వా తుగాగమః. పక్షే ఛత్వం, శ్చుత్వ మనుస్వార పరసవర్ణతా చ. సన్+శివః = సఞ్ఛివః, సఞ్చ్ఛివః; సఞ్చ్శివః, సఞ్శివః. ఏవం రూపచతుష్టయమ్.

అనువాదము :—

29. తుగాగమసంధి:—అచ్చు అంతమునందుగల శబ్దమునకు ఛ కారము పరమైనప్పుడు 'తుక్' ఆగమముగా వచ్చును. ఆగమ మనగా మిత్రుని వలె (ప్రక్కనుండుట). ఇది నిత్యము.

ఆజ్ - మాజ్లకు భిన్నమైన పదము చివరి దీర్ఘమునకు వికల్పముగా వచ్చును. ఈ తుక్ కకారమిత్తుగాఁ గల్గియున్నదిగాన నిది పదము చివరి భాగమునకు వచ్చును.

ఎట్లనగా—రామ+ఛత్రమ్ అనునెడ 'రామ' అనునది అచ్చు చివర గల్గిన పదము. దానికి 'ఛత్రము' లోని ఛకారము పరముగా నున్నది. కాన రామ శబ్దముయొక్క చివరిభాగమునకు 'త్' ఆగమముగా వచ్చినది. అందువలన రామత్+ఛత్రమ్ అని రూపమేర్పడినది. దానికి జశ్త్వచర్త్వములు చేయగా రామచ్ఛత్రమ్=రామచ్ఛత్రమ్ అను రూపము సిద్ధించినది.

అట్లే చే+ఛిద్యతే అనునెడ తుగాగమము రాగా చేత్+ఛిద్యతేయని కాగా, జశ్త్వముచే

చేద్+ఛిద్యతే యని యేర్పడగా శ్చుత్వముచే

చేజ్+ఛిద్యతే యనికాగా, చర్త్వముచే

చేచ్+ఛిద్యతే=చేచ్ఛిద్యతే యని రూపము సిద్ధించుచున్నది.

లక్ష్మీ+ఛాయా అనునెడ తుగాగమము రాగా

లక్ష్మీత్+ఛాయా యని కాగా జశ్త్వముచే

లక్ష్మీద్+ఛాయా యనికాగా శ్చుత్వముచే

లక్ష్మీజ్+ఛాయా యనికాగా చర్త్వముచే

లక్ష్మీచ్+ఛాయా యను రూపము సిద్ధించుచున్నది. ఇది వికల్పము కావున లక్ష్మీఛాయా యనియు రూపముండును.

ఆ+ఛాదయతి యనునెడ తుగాగమముజశ్త్వశ్చుత్వ చర్త్వములు పూర్వమువలె రాగా అచ్ఛాదయతి యను రూపము నిత్యముగా సిద్ధించును.

అటే—మా+ఛిదత్ అనునెడ తుగాగమాదులు చేయగా మాచ్ఛిదత్ అను రూపము నిత్యముగా సిద్ధించును.

నకారాన్త పదమునకు శకారము పరమైనను వికల్పముగా తుగాగమము: అదిరాని పక్షమున ఛత్వము, శ్చుత్వము అనుస్వారమునకు పరమైన వర్ణముతో సవర్ణతవచ్చును.

సన్+శివః అనునెడ నకారాన్తపదము సన్ అనునది. దానికి శివః యని శకారము పరమైనది కాన తుగాగము రాగా సన్+త్+శివః అని రూపమేర్పడినది. ఇచట తకారమునకు చుత్వము రాగా సన్చ్+శివః అనికాగా, దానికి లోపమురాగా న కారమునకు శ్చుత్వము వచ్చుటచే నఞ్+శివః అని

కాగా, శకారమునకు ఛత్వమురాగా సఞ్ + ఛివః అని రూపము సిద్ధించు చున్నది. తకారమునకు లోపమురాని పక్షమున సఞ్ లోని నకారమునకు శ్చుత్వము రాగా సఞ్+ఛివః అని రూపము సిద్ధించును.

శకారమునకు ఛత్వము రాని పక్షమున తకార నకారములకు శ్చుత్వము చేయగా—సఞ్ చ్ శివః అని రూపమేర్పడును.

తుగాగమము రాని పక్షమున నకారమునకు శ్చుత్వము చేయగా సఞ్ శివః అను రూపమేర్పడును. ఇట్లు నాల్గు రూపములు సిద్ధించును.

మూలమ్ :—

30. ధుడాగమసన్ధిః :- - డకారాత్పరస్య నకారాత్పరస్య చ సకారస్య ధుడాగమో వాస్యాత్–టిత్వాదాద్యవయవః. (చర్త్వమ్) షడ్ +సన్తః (షడ్ధ్ సన్తః) షట్ త్ సన్తః=షట్త్సన్తః. షట్సన్తః; సన్+సః = సన్త్సః. సన్సః.

అనువాదము :—

30. ధుడాగమసంధి : డకారమునకంటె పరమైన సకారమునకును, నకారమునకంటె పరమైన సకారమునకును ధుడాగమము వికల్పముగా వచ్చును. ఈ ధుట్‌నకు టకారము ఇత్తు అగుటవలన నీ యాగమము మొదటి భాగమునకు వచ్చును. ఆ షడ్ లోని డకారమునకు చర్త్వము చేయవలయును.

ఎట్లన—షడ్+సన్తః అనునెడ ధుడాగమము రాగా షడ్ధ్+సన్తః యని కాగా చర్త్వము చేయుటవలన షట్త్సన్తః "షట్త్సన్తః" అను రూపమేర్పడును.

ఈ యాగమము వికల్పముగాన, రాని పక్షమున 'షట్సన్తః' అను రూపమేర్పడును.

అట్లే సన్+సః అనునెడ నకారమున కంటె పరమైన సకారమునకు ధుట్ ఆగమమురాగా సన్ధ్+సః అనికాగా, ధకారమునకు చర్త్వము చేయగా సన్త్+సః అని, 'సన్త్సః' అను రూపము సిద్ధించుచున్నది. ఇది వికల్పమైనందున ధుడాగమము రాని పక్షమున 'సన్సః' అను రూపమేర్పడును.

మూలమ్ :

31. జముడాగమసన్ధిః :-హ్రస్వాత్పరో యో ఙమ్ తదన్తం యత్పదం తస్మాత్పరస్య అచః నిత్యం ఙముడాగమస్స్యాత్.

ప్రత్యఙ్ + ఆత్మా = ప్రత్యఙ్ఙాత్మా; సుగణ్ + ఈశః = సుగణ్ణీశః; సన్ + అచ్యుతః = సన్నచ్యుతః.

అనువాదము : ॥ ఇతి హల్ సన్ధిః ॥

31. జముడాగమసంధి :- హ్రస్వమునకంటె పరమైన ఙమ్ (అనగా- 'ఙమగణనమ్' అను ప్రత్యాహారమును జెందిన వర్ణములు) అంతమందు గల్గిన యే పదముగలదో, దానికంటెపరమైన అచ్చునకు నిత్యముగా ఙముడాగమము వచ్చును.

ఎట్లనగా-ప్రత్యఙ్ + ఆత్మా అనునెడ 'త్య'లోని అకారము హ్రస్వము. దానికంటె పరమైన ఙమ్ - ఙ. అది అంతమందుగల పదము ప్రత్యఙ్. దానికంటె పరమైన అచ్చు ఆత్మా లోని ఆకారము. దానికి ఙముడాగమము రాగా అనగా-'ఙ' కారమురాగా ప్రత్యఙ్ఙ్ + ఆత్మా = "ప్రత్యఙ్ఙాత్మా" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే సుగణ్ + ఈశః అనునెడ ఙముడాగమము రాగా అనగా వర్ణసామ్యము ననుసరించి ణ కారమురాగా సుగణ్ణ్ + ఈశః = "సుగణ్ణీశః" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే సన్ + అచ్యుతః అనునెడ "ఙ"ముడాగమమురాగా అనగా వర్ణసామ్యముచే నకారమురాగా సన్న్ + అచ్యుతః = "సన్నచ్యుతః" అను రూపము సిద్ధించుచున్నది.

ఇట్లు హల్సంధి సమాప్తము.

అథ విసర్గ సన్ధిః

మూలమ్:-

32:- పదాన్త సకారస్య రేఫాదేశః, తస్య ఖరి పరే, అవసానే చ విసర్గః స్యాత్

యథా-రామస్+ఖాదతి = రామర్+ఖాదతి రామః ఖాదతి; హరిస్, హరిర్, హరిః; ఏవమ్ పునర్ = పునః, ప్రాతర్ = ప్రాతః.

అనువాదము : విసర్గసంధి

32. పదాంతమందలి సకారమునకు రేఫము ఆదేశమగును. దానికి ఖర్ అనగా- ఖ ఫ ఛ ఠ థ చ ట త వ్" "కపయ్" "శషసర్" అను సూత్రములలోని వర్ణములు పరమైనపుడును, అవసానమందును అనగా- అక్షరములేవియు పరముగా లేనపుడును విసర్గలు వచ్చును.

ఎట్లనగా-రామస్+ఖాదతి అనునెడ సకారమునకు రేఫము రాగా రామర్+ఖాదతి యని నిల్చును. దానికి ఖర్ పరమైనందున విసర్గలు రాగా రామఃఖాదతి యను రూపము సిద్ధించుచున్నది.

హరిస్ అనునెడ పదముచివర నున్న స కారమునకు రేఫమురాగా, హరిర్ అనియు, దానికి నేయక్షరమును పరముగా లేనందున అనగా అవసాన మగుటవలన విసర్గలు రాగా 'హరిః' యను రూపము సిద్ధించినది.

అట్లే పునస్, పునర్, పునః అనియు, ప్రాతస్, ప్రాతర్, ప్రాతః అనియు రూపముల నూహించునది.

మూలమ్ :

33. విసర్గస్య ఖరిపరే సకారాదేశః. శరిపరే తు వా. శర్పరక ఖరి పరే విసర్గస్య విసర్గ ఏవ నాన్యః.

హరిః + తరతి = హరి స్తరతి; రామః+చరతి = రామశ్చరతి; హరిః శేతే = హరిశ్శేతే, హరిఃశేతే; రసాఃషట్, రసాష్షట్; జనాఃసర్వే = జనాస్సర్వే, కఃత్సరుః.అద్భిః ప్సాతమ్. నరఃక్షుభ్యతి ఇత్యాది.

అనువాదము :

33. విసర్గకు ఖర్ పరమైనచో సకారాదేశము. శర్ అనగా 'శషసర్' సూత్రఘటక వర్ణములు పరమైనచో వికల్పముగా సకారాదేశము. శర్ పరముగా గల్గిన ఖర్ పరమైనచో విసర్గకు విసర్గయే వచ్చును. మఱియొండురాదు.

ఎట్లనగా-హరిః+తరతి అనునెడ విసర్గకు ఖర్ అనగా తకారము పరమైనందున సకారమురాగా హరిస్+తరతి = హరిస్తరతి యను రూపము సిద్ధించుచున్నది.

రామః+చరతి యనునెడ విసర్గకు పైవిధముగనే ఖర్ అనగా చకారము పరముగా నున్నది గాన సకారమురాగా-రామస్+చరతి యని కాగా, తదుపరి శ్చుత్వము చేయగా, రామశ్+చరతి = 'రామశ్చరతి' యను రూపము సిద్ధించుచున్నది.

హరిః+శేతే అనునెడ విసర్గకు శర్ అనగా శకారమ పరమైనందువలన స కారమురాగా హరిస్+శేతే యని కాగా స కారమునకు శ్చుత్వముచేయగా హరిశ్ శేతే = హరిశ్శేతే యను రూపము సిద్ధించుచున్నది.

శర్ పరమైనపుడు సత్వము వికల్పము గాన రాని పక్షమున హరిః శేతే యను రూపముండును.

రసాః+షట్ అనునెడ విసర్గకు షకారము శర్ పరమైనందువలన, విసర్గకు సకారమురాగా రసాస్+షట్ అని కాగా తదుపరి ష్టుత్వము రాగా రసాష్+షట్ = రసాష్షట్ అను రూపము సిద్ధించుచున్నది.

జనాః+సర్వే అనునెడ విసర్గకు సకారము శర్ పరమైనందున సత్వము చేయగా జనాస్+సర్వే = జనాస్సర్వే యను రూపము సిద్ధించుచున్నది. ఇది వికల్పము గాన రాని పక్షమున "జనాః సర్వే" యని రూపము సిద్ధించును.

కః+త్సరుః అనునెడ త్స అనునది శర్ను పరముగాగల్గిన ఖర్. ః పరమైనందున కః లోని విసర్గకు విసర్గరాగా "కఃత్సరుః" అని రూపఁ సిద్ధింఛును.

అట్లే అద్భిః + ప్సాతమ్ అనునెడ నరః+క్షుభ్యతి ఎనునెడ శర్ను

పరముగా గల్గిన ఖర్ పరమైనందున విసర్గకు విసర్గయేరాగా "అద్భిఃప్సాతమ్" అనియు "నరఃత్సుత్సరతి "యనియు రూపములు సిద్ధించుచున్నవి.

మూలమ్:—

౩౪. ఖర్పరక శరి పరే వా విసర్గస్య లోపస్స్యాత్. పక్షే సత్వం విసర్గశ్చ.

రామః+స్థాతా=రామస్థాతా; రామస్స్థాతా. ఏవం హరిః+స్ఫురతి= హరిస్ఫురతి, హరి స్స్ఫురతి.

అనువాదము :

౩౪. ఖర్‌ను పరముగా గల్గిన శర్ పరమైనచో వికల్పముగా విసర్గకు లోపము వచ్చును. అది రానిపక్షమున సత్వము విసర్గయు వచ్చును.

ఎట్లనగా—రామః+స్థాతా అనునెడ 'స్థా' సకారము ఖర్ అనగా థ కారమును పరముగాగల్గిన శర్. అది పరమైనందున విసర్గకు వికల్పముగా లోపమురాగా "రామస్థాతా" అను రూపము సిద్ధించును.

ఈ లోపము వికల్పము గాన, రానిపక్షమున విసర్గకు సత్వము రాగా రామస్+స్థాతా=రామస్స్థాతా అను రూపము సిద్ధించును. విసర్గయే యున్నచో 'రామఃస్థాతా' అనురూపము.

ఇట్లే—హరిః+స్ఫురతి అనునెడ పై విధముగనే విసర్గకు వికల్పముగా లోపమురాగా హరిఃస్ఫురతి యను రూపము సిద్ధించుచున్నది. అభావ పక్షమున విసర్గకు సత్వము వచ్చి హరిస్+స్ఫురతి="హరిస్స్ఫురతి" యను రూపము సిద్ధించును. విసర్గయే యున్నచో 'హరిఃస్ఫురతి' అనురూపము.

మూలమ్ :

౩౫. విసర్గస్య కఖయోః, పఫయోశ్చపరయోః క్రమాత్ జిహ్వామూలీయో పధ్మానీయౌ వాస్తః. పక్షే విసర్గశ్చ.

క≍కపిః, కఃకపిః; య≍ఖలః, యఃఖలః; క≍పఠతి. కఃపఠతి; ద్రుః≍ఫలతి, ద్రుఃఫలతీత్యాది.

అనువాదము :

౩౫. విసర్గకు క ఖ లు, ప ఫ లు పరమైనచో క్రమముగా జిహ్వామూలీయము. ఉపధ్మానీయము వికల్పముగా వచ్చును. రాని పక్షమున విసర్గవచ్చును.

ఎట్లనగా— కః+కపిః అనునెడ విసర్గకు క పరమైనందువలన వికల్పముగా జిహ్వామూలీయము రాగా 'కᳵకపిః' యను రూపము సిద్ధించును.

ఇది రాని పక్షమున విసర్గరాగా కఃకపిః యను రూపమేర్పడును.

అట్లే యః+ఖలః అనునెడ విసర్గకు ఖ పరమైనందున జిహ్వామూలీయము వికల్పముగా రాగా 'యᳵఖలః' అను రూపము సిద్ధించును.

ఇదిరాని పక్షమున విసర్గరాగా 'యఃఖలః' అను రూపమేర్పడును.

అట్లే కః+పఠతి అనునెడ విసర్గకు ప పరమైనందున ఉపధ్మానీయము వికల్పముగా రాగా కᳶపఠతి యను రూపము సిద్ధించును.

ఇది రాని పక్షమున విసర్గరాగా "కఃపఠతి" అను రూపమేర్పడును.

అట్లే ద్రుః+ఫలతి యనునెడ విసర్గకు 'ఫ' పరమైనందువలన ఉపధ్మానీయము వికల్పముగా రాగా "ద్రుᳶఫలతి" అను రూపము సిద్ధించినది.

ఇది రాని పక్షమున విసర్గ వచ్చి "ద్రుఃఫలతి" యను రూపమేర్పడుచున్నది.

మూలమ్:- అత్రవిశేషః

36. పాశ, కల్ప, క, కామ్య ప్రత్యయేషు పరతః అనవ్యయస్య విసర్గస్య సంాదేశః; ఇణః పరస్య విసర్గస్యాపి తథైవ షకారస్స్యాత్.

యథా - పయస్పాశమ్, కుత్సితంపయః. యశస్కల్పమ్, యశస్కమ్, పయస్కామ్యతి, సర్పిష్పాశమ్, సర్పిష్కల్పమ్, సర్పిష్కమ్, సర్పిష్కామ్యతి, సర్పిష్కుణ్డికాది గణ పఠితానామపి షః. ధనుష్కపాలమ్, భ్రాతుష్పుత్రః (మాతుః కృపా) ఆకృతిగణః.

అనువాదము ఇప్పట నొకవిశేషము.

36. పాశ, కల్ప, క, కామ్య ప్రత్యయములు పరమైనప్పుడు అవ్యయమునకు సంబంధించని విసర్గకు సకారమాదేశమగును. ఇణ్ణుకంటె పరమైన విసర్గకును అప్పుడే షకారము వచ్చును.

ఎట్లనగా - పయః+పాశమ్ అనునెడ పాశప్రత్యయము పరమైనందున

విసర్గకు సకారము రాగా పయస్+పాశమ్ = పయస్పాశమ్ అను రూపము సిద్ధించుచున్నది. చెడిన పాలనియర్థము.

అట్లే యశః+కల్పమ్ అనునెడ విసర్గకు కల్పప్రత్యయము పరమగుట వలన సకారమురాగా యశస్కల్పమ్ అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే యశః + కమ్ అనునెడ విసర్గకు కప్రత్యయము పరమగుటవలన సకారమురాగా యశస్కమ్ అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే పయః+కామ్యతి అనునెడ కామ్యతి యను ప్రత్యయము పరమై నందువలన విసర్గకు సత్వమురాగా పయస్కామ్యతి యను రూపము సిద్ధించుచున్నది.

సర్పిః+పాశమ్ అనునెడ 'సర్పి' పైని ఇకారము ఇణ్; దానికంటె పరమైన విసర్గకు పాశమను ప్రత్యయము పరమైయున్నందున ష కారము రాగా "సర్పిష్పాశమ్" అను రూపము సిద్ధించును.

అట్లే సర్పిః+కల్పమ్ అనునెడ సర్పిఃపైని ఇ కారము ఇణ్. దానికంటె పరమైన విసర్గకు కల్పప్రత్యయము పరమైయున్నందున షత్వము రాగా "సర్పిష్కల్పమ్" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే సర్పిః+కమ్ అనునెడ సర్పిఃలోని ఇణ్పైని విసర్గకు క ప్రత్యయము పరమైనందున, షకారమురాగా "సర్పిష్కమ్" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే సర్పిః+కామ్యతి అనునెడ కామ్యతి ప్రత్యయము పరమై యున్నందున 'సర్పిః' లోని ఇణ్పైని విసర్గకు షకారము రాగా "సర్పిష్కామ్యతి" యను రూపము సిద్ధించుచున్నది.

సర్పిష్కుణ్డికా మున్నగు గణమునందు పఠింపఁబడిన శబ్దములకును షకారము వచ్చును.

ఎట్లనగా— ధనుః+కపాలమ్ అనునెడ 'ధనుః' లోని ఇణ్పైని విసర్గకు కపాల శబ్దము పరమైయున్నందున షత్వము రాగా 'ధనుష్కపాలమ్ అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే భ్రాతుః+పుత్రః అనునెడ 'భ్రాతుః' లోని ఇణ్ పైని విసర్గకు పుత్ర శబ్దము పరమైయున్నందున షత్వమురాగా భ్రాతుష్పుత్రః అను రూపము

సిద్ధించుచున్నది. గణ పాఠమున లేనందువలన **మాతుః** కృపా యనునెడ షత్వము రాదు. అది ఆకృతినిఁబట్టి గణింపఁబడుటవలన నాకృతిగణమైనది.

మూలమ్:-

37. ఇకారోకారో పధస్యా ప్రత్యయస్య విసర్గస్య షకారాదేశః కవర్గే పవర్గే పరే (ముహుశ్శబ్దస్య న.)

యథా—ఆవిః+కృతః = ఆవిష్కృతః. ఏవం దుష్కృతమ్, నిష్ప్రత్యూహమ్; బహిష్కృతమ్; (ముహుఃకామా) అగ్నిః కరోతి, గురుః కరోతీత్యాదౌ విసర్గస్య ప్రత్యయ సంబంధిత్వాన్న షత్వమ్. అన్త్యవర్ణాత్పూర్వో వర్ణః ఉపధాసఞ్జ్ఞకః.

అనువాదము :

37. ఇకారమునుగాని, ఉకారమునుగాని ఉపధగాఁగల్గిన ప్రత్యయ సంబంధములేని విసర్గకు కవర్గముగాని పవర్గముగాని పరమైనచో షకారాదేశము వచ్చును.

ఎట్లనగా-ఆవిః+కృతః అనునెడ 'ఆవిః' లోని వకారముపైని ఇకారము ఉపధ. ఆ ఇకారమును ఉపధగాగల్గిన విసర్గకు 'కృతః' అని కవర్గము పరమైనందువలన షకారాదేశమురాగా "ఆవిష్కృతః" అను రూపము సిద్ధించుచున్నది.

ఇట్లే దుః+కృతమ్ అనునెడ ఉదుపధయైన విసర్గకు షత్వము రాగా "దుష్కృతమ్".

నిః+ప్రత్యూహమ్ = నిష్ప్రత్యూహమ్,
బహిః+కృతమ్ = బహిష్కృతమ్,
మున్నగు స్థలములయందు షత్వము నూహించునది.

ముహుః+కామా అనునెడ విసర్గ ప్రత్యయసంబంధము కలది కాకపోయినను నిషేధముండుటవలన షత్వమురాదు.

అగ్నిః+కరోతి, గురుః+కరోతి మున్నగు స్థలములయందు విసర్గ **'సు'** ప్రత్యయమునకు సంబంధించినది కాన షత్వము రాదు.

"యశస్కార" శబ్దము మొదలు "ఆయస్కర్ణీ" శబ్దము వరకును సమాసములు. ఇందలి విసర్గలు అవ్యయవమునకును సంబంధించినవి కావు.

పురః + కృత్వా, నమః + కృత్వా అనునెడ పురశ్శబ్దము నమశ్శబ్దము గతిసంజ్ఞ కలవి. కావున ఈ శబ్దముల యందలి విసర్గలకు కవర్గ పరమగుట వలన సకారాదేశము నిత్యముగా రాగా, పురస్కృత్వా అనియు నమస్కృత్వా అనియు రూపములు సిద్ధించుచున్నవి. ఇవియు సమాసమూలే.

తిరః + కర్తా అనునెడ విసర్గకు కవర్గ పరమైనందున సకారాదేశము వికల్పముగా వచ్చుటవలన తిరస్కర్తా అనియు రాని పక్షమున తిరఃకర్తా యనియు రూపములు సిద్ధించుచున్నవి.

మూలమ్ :—

40. నౄనిత్యస్య పకారే పరే నకారస్య వా విసర్గః, పక్షే ఉపధ్మానశ్చ వా.

నౄ౯ + పాహి = నౄఃపాహి; నౄ౯పాహి = నౄన్పాహి.

ఇతి విసర్గ సన్ధిః

అనువాదము:—

40. నౄ౯ అను శబ్దమునకు పకారము పరమైనచో నకారమునకు వికల్పముగా విసర్గ వచ్చును. రాని పక్షమున ఉపధ్మానీయము వికల్పముగా వచ్చును.

ఎట్లనగా—నౄన్ + పాహి యనునెడ న కారమునకు పకారము పరమైనందువలన విసర్గ రాగా "నౄః + పాహి" యనియు, అది వికల్పము గాన, అభావ పక్షమున ఉపధ్మానీయము వికల్పముగా రాగా "నౄఃపాహి" యనియు ఈ యుపధ్మానీయము కూడ వికల్పమైనందున మామూలు నకారముతోఁగూడి "నౄ౯పాహి" యనియు రూపములు సిద్ధించును.

ఇట్లు విసర్గసంధి సమాప్తము.

సః, పయస్కుమ్భః, పయస్పాత్రమ్, అయస్కుశా, అయస్కర్ణీ, పురస్కృత్య, నమస్కృత్య, తిరస్కర్తా, తిరఃకర్తా.

అనువాదము :-

89. అకారమునకు పరమైన అవ్యయమునకు సంబంధించని విసర్గకు సమాసమందు నిత్యముగా సకారమాదేశమగును.

కృధాతువు కమ్-ధాతువు పరమైనప్పుడును, కంస-కుంభ-పాత్ర-కుశా కర్ణీశబ్దములు పరమైనపుడును గతిసంజ్ఞగల పురస్, నమస్‌శబ్దమునకు సంబంధించిన విసర్గకు కవర్గ పవర్గలు పరమైనచో నిత్యముగా సకారాదేశము వచ్చును.

అట్లే గతిసంజ్ఞ కల తిరస్ శబ్దమునకు వికల్పముగా సకారాదేశము వచ్చును.

క్రమముగా నుదాహరణములు:

యశః+కారః అనునెడ 'యశః' అను పదమునందలి విసర్గకు 'కారః' అను కృఞ్ ధాతురూపము పరమగుటవలన సకారాదేశమురాగా యశస్ + కారః = "యశస్కారః" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే - యశః+కామః అనునెడ 'యశః' చివరి విసర్గకు 'కమ్' ధాతు రూపమైన కామ శబ్దము పరమైనందున సకారాదేశము రాగా యశస్+కామః = "యశస్కామః" అను రూపము సిద్ధించినది.

అట్లే - అయః + కంసః అనునెడ 'కంస' శబ్దము పరమైనందున 'అయః' లోని విసర్గకు సకారమాదేశమురాగా అయస్ + కంసః = "అయస్కంసః" అను రూపము సిద్ధించును.

అట్లే పయః + కుమ్భః అనునెడ "కుమ్భ" శబ్దము పరమైనందున 'పయః' లోని విసర్గకు సకారమాదేశము రాగా "పయస్కుమ్భః" రూపము సిద్ధించును.

అట్లే పయః + పాత్రమ్ - పయస్ + పాత్రమ్ = పయస్పాత్రమ్.

అయః + కుశా = అయస్ + కుశా = అయస్కుశా.

అయః + కర్ణీ = అయస్ + కర్ణీ అయస్కర్ణీ అను రూపములూహ్యములు.

"యశస్కార" శబ్దము మొదలు "అయస్కర్ణీ" శబ్దము వరకును సమాసములు. ఇందలి విసర్గలు అవ్యయమునకును సంబంధించినవి కావు.

పురః + కృత్వా, నమః + కృత్వా అనునెడ పురశ్శబ్దము నమశ్శబ్దము గతిసంజ్ఞ కలవి. కావున ఈ శబ్దముల యందలి విసర్గలకు కవర్గ పరమగుట వలన సకారాదేశము నిత్యముగా రాగా, పురస్కృత్వా అనియు నమస్కృత్వా అనియు రూపములు సిద్ధించుచున్నవి. ఇవియు సమాసములే.

తిరః + కర్తా అనునెడ విసర్గకు కవర్గ పరమైనందున సకారాదేశము వికల్పముగా వచ్చుటవలన తిరస్కర్తా అనియు రాని పక్షమున తిరఃకర్తా యనియు రూపములు సిద్ధించుచున్నవి.

మూలమ్ :—

40. నౄన్నిత్యస్య పకారే పరే నకారస్య వా విసర్గః, పక్షే ఉపధ్మానీయశ్చ వా.

నౄన్ + పాహి = నౄఃపాహి; నౄఃపాహి = నౄఀపాహి.

ఇతి విసర్గ సన్ధిః

అనువాదము:—

40. నౄన్ అను శబ్దమునకు పకారము పరమైనచో నకారమునకు వికల్పముగా విసర్గ వచ్చును. రాని పక్షమున ఉపధ్మానీయము వికల్పముగా వచ్చును.

ఎట్లనగా—నౄన్ + పాహి యనునెడ నకారమునకు పకారము పరమైనందువలన విసర్గ రాగా "నౄః + పాహి" యనియు, అది వికల్పము గాన, అభావ పక్షమున ఉపధ్మానీయము వికల్పముగా రాగా "నౄఃపాహి" యనియు ఈ యుపధ్మానీయము కూడ వికల్పమైనందున మామూలు నకారముతోఁగూడి "నౄన్పాహి" యనియు రూపములు సిద్ధించును.

ఇట్లు విసర్గసంధి సమాప్తము.

అథ స్వాది సన్ధిః

మూలమ్ :—

41. హ్రస్వాకారాత్పరస్య పదాన్త సకారస్య ఉ ఇత్యాదేశస్స్యాత్ హ్రస్వాకారే హశి చ పరే. యథా:-

రామస్+అర్చ్యః; రామ ఉ+అర్చ్యః ఇతిస్థితే గుణః (సూ. 2, 11) పూర్వరూపఞ్చ=రామోఽర్చ్యః. మనస్+రథః=మనోరథః.

అనువాదము :- స్వాదిసంధి

41. హ్రస్వమైన అకారమున కంటె పరమైన పదాంతమునందలి సకారమునకు హ్రస్వాకారము పరమైనను 'హశ్' ప్రత్యాకారమునజేరిన వర్ణములు అనగా 'హ య వ ర ట్' మొదలు 'జ బ గ డ ద శ్' వరకునున్న సూత్రములలోని వర్ణములు పరమైనచో "ఉ" అను ఆ దేశము వచ్చును.

ఎట్లనగా—రామస్+అర్చ్యః అనునెడ 'రామస్' లోని మకారముపైని అకారము హ్రస్వమైన అకారము. దానికంటె పరమైన సకారమునకు 'అర్చ్యః' లోని హ్రస్వాకారము పరమైయున్నందున ఉ కారము రాగా రామ ఉ+అర్చ్యః అనిఏర్పడును. పదుపరి మకారముపైని అకారమునకును, ఉ కారమునకును గుణము చేయగా రామో+అర్చ్యః అని యేర్పడును. తర్వాత పూర్వరూపము అనగా ఓకారము రెంటికిని అనగా పూర్వపరములయందలి యక్షరములకు ఆదేశముచేయగా అనగా-పూర్వమందలి ఓ కారమునకు పరమందలి అకారమునకు పూర్వమందలి ఓకారము రాగా రామోఽర్చ్యః అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే మనస్+రథః అనునెడ "మనస్" లోని నకారముపైన హ్రస్వాకారమునకంటె పరమైన పదాంతసకారమునకు 'రథః' అనునెడ 'ర' యను హశ్ పరమైనందున సకారమునకు ఉ కారము రాగా మన+ఉ+రథః అని యేర్పడును. అకార ఉకారములకు గుణము చేయగా 'మనోరథః' అను రూపము సిద్ధించుచున్నది.

మూలమ్ :-

42. అవర్ణాత్పరస్య పదాన్త సకారస్య అశి పరే యాదేశః.

దేవాన్+ఇహ; దేవాన్+నమ్యాః; దేవాయ్+ఇహ; దేవాయ్+నమ్యాః ఇతి స్థితే సతి.

అనువాదము :-

42 అవర్ణమునకంటె పరమైన పదాంత సకారమునకు 'అశ్' ప్రత్యాహారమునకు జెందిన యక్షరములు అనగా 'అ ఇ ఉ ణ్' మొదలు 'జ బ గ డ ద శ్' అను వరకు గల సూత్రములలోని వర్ణములు పరమైనచో యకారమాదేశమగును.

ఎట్లనగా-దేవాన్+ఇహ అనునెడ 'దేవాన్' లోని 'వా' పైని అవర్ణముకంటె పరమైన పదాంత సకారమునకు 'ఇహ' లోని 'ఇ' కారము అశ్ పరమైనందున 'య' కారము రాగా దేవాయ్+ఇహ అని యేర్పడును.

అట్లే దేవాన్+నమ్యాః అనునెడ 'దేవాన్' లోని వకారము పైని అవర్ణముకంటె పరమైన పదాంత సకారమునకు "నమ్యాః" లోని నకారము హశ్ పరమైనందున యకారము రాగా దేవాయ్+నమ్యాః అను రూపమేర్పడును.

ఇట్లు దేవాయ్+ఇహ అనియు దేవాయ్+నమ్యాః అనియు రూపములేర్పడగా.

మూలమ్ :-

43. అవర్ణాత్పరయోః పదాన్తయకార వకారయోః అశిపరే వాలోపః. తత్ర హలిపరేతు నిత్యమ్. లోపపక్షే అచిపరే గుణాది కార్యఞ్చ న భవతి.

యథా-"దేవాఇహ, దేవాయిహ, దేవానమ్యాః". అన్యాన్యుదాహరణాని:- హరే+ఏహి=హరయేహి, హరేఏహి (సూ. 9) శ్రియై+ఉద్యతః = శ్రియాయుద్యతః; శ్రియాఉద్యతః; విష్ణో+ఇహ= విష్ణవిహ, విష్ణఇహ, గురౌ+ఉత్కః=గురావుత్కః, గురాఉత్కః, మనస్+ఏవేత్యాది చ జ్ఞేయమ్.

అనువాదము :-

43. అవర్ణమునకంటె పరములైన పదాంత మందలి యకార వకారములకు అశ్ పరమైనచో వికల్పముగా లోపము హల్ పరమైనచో నిత్యముగా

లోపము. లోపము వచ్చిన పక్షమున అచ్చుపరమైనప్పుడు గుణాది కార్యములు రావు.

కాన పై నియమము ననుసరించి

దేవాయ్+ఇహ అనునెడ "దేవాయ్" లోని వకారముపైని అవర్ణమున కంటె పరమైన య కారమునకు 'ఇహ' లోని ఇకారము 'అశ్' ప్రత్యాహార ఘటక వర్ణము పరమైనందువలన యకారమునకు లోపము వికల్పముగా రాగా 'దేవాఇహ' యను రూపము సిద్ధించుచున్నది.

అట్లే దేవాయ్+నమ్యాః అనునెడ 'దేవాయ్' లోని వకారముపైని అవర్ణమున కంటే పరమైన య కారమునకు 'నమ్యాః' లోని న కారము అశ్ పరమైనందున యకారము నకు లోపము రాగా 'దేవానమ్యాః" అనురూపము సిద్ధించుచున్నది.

ఇతరోదాహరణములు-

హరే+ఏహి అనునెడ 9వ సూత్రముచే 'హరే' లోని ఏకారమునకు 'ఏహి' లోని ఏకారమచ్చు పరమైనందున అయాదేశమురాగా హర్+అయ్+ఏహి=హరయేహి అనురూపము సిద్ధించుచున్నది. తరువాత ప్రకృత సూత్రము ననుసరించి హరయ్+ఏహి అనునెడ 'హరయ్' లోని ర వర్ణము పైని అకారము కంటె పరమైన పదాంత యకారమునకు 'ఏహి' అనునప్పుడు అశ్ పరమైయున్నందున యకారమునకు లోపమురాగా హర+ఏహి = హర ఏహి యను రూపమేర్పడును. ఇచ్చట ఏహిలోని ఏకారము పరమైనందువలన వృద్ధిమున్నగు కార్యములు రావు. ఇది వికల్పముగాన యకార లోపమురాని పక్షమున 'హరయేహి' యని రూపముండును.

అట్లే శ్రియై+ఉద్యతః అనునెడ (9)వ సూత్రముననుసరించి "శ్రియై" లోని ఐకారమునకు ఆయాదేశమురాగా శ్రియ్ఆయ్+ఉద్యతః = శ్రియాయుద్యతః అను రూపము సిద్ధింపగా ప్రకృత సూత్రముననుసరించి శ్రియాయ్+ఉద్యతః అనునప్పుడు పదాంత యకారము లోపింపగా 'శ్రియా ఉద్యతః' అను రూపము సిద్ధించును. ఇది వికల్పముగాన రాని పక్షమున శ్రియాయుద్యతః అను రూపముండును.

అట్లే విష్ణో + ఇహ అనునెడ "విష్ణో" లోని ఓ కారమునకు (9)వ సూత్రముచే అవాదేశమురాగా విష్ణఅవ్ + ఇహ = విష్ణవ్ + ఇహ యను రూపమేర్పడగా ప్రకృత సూత్రము ననుసరించి 'విష్ణవ్' లోని పదాంత వ కారమునకు లోపము రాగా విష్ణఇహ యను రూపము సిద్ధించును. ఇది వికల్పముగాన లోపమురాని పక్షమున విష్ణవిహ యను వకార ఘటిత రూపముండును.

అట్లే గురౌ + ఉత్కః అనునెడ 9వ సూత్రము ననుసరించి ఆవాదేశము రాగా, ఆ వకారమునకు ప్రకృత సూత్రముననుసరించి లోపము వికల్పముగా రాగా "గురా ఉత్కః'' అని రూపమును, లోపము వికల్పముగాన అది రాని పక్షమున 'గురావుత్కః' అను వకార ఘటిత రూపమును సిద్ధించుచున్నది.

మనస్ + ఏవ అనునెడ 'మనస్' లోనున్న నకారముపైని అవర్ణమున కంటె పరమైన పదాంత సకారమునకు 'ఏవ' లోని ఏ కారము అశ్ పరముగానున్నందున 42 వ సూత్రముచేత యాదేశము చేయగా మనయ్ + ఏవ అని రూపమేర్పడగా ప్రకృత సూత్రముచేత, యకారమునకు లోపమురాగా 'మన ఏవ' అనురూపము సిద్ధించుచున్నది.

మూలమ్ :—

44. రేఫస్య, ఢకారస్య చ క్రమాద్రేఫే ఢకారే చ పరే లోపః.

అనువాదము :—

44. రేఫమునకు అనగా 'ర'కు ఢకారమునకు రేఫము, ఢకారము వరుసగా పరమైనచో లోపము వచ్చును.

మూలమ్ :—

45 తథా రేఫ, ఢకారలోపనిమిత్త భూతయోః రేఫ, ఢకారయోః పరతః పూర్వస్య అచః దీర్ఘః స్యాత్.

యథా పునర్ + రమతే = పునారమతే. లిఢ్ + ఢః (లి + ఢః) లీఢః, ఏవం హరీరమ్యః, గురూ రాజతే.

అనువాదము :—

45. అట్లు రేఫ, ఢకార లోపములకు కారణములైన రేఫ ఢకారములు పరమైనప్పుడు రేఫ ఢకారములకు పూర్వమందలి అచ్చునకు దీర్ఘము వచ్చును.

ఎట్లనగా - పునర్ + రమతే అనునెడ రేఫమునకు రేఫపరమైనందున 44 వ సూత్రము చేత పూర్వమునందలి రేఫకు లోపము రాగా పున + రమతే యను రూపము నిలుచును. ప్రకృత సూత్రము వలన రేఫలోపమునకు నిమిత్తమైన రేఫ పరముగా నున్నందున 'పున' లోని న కారము పైని అకారమునకు దీర్ఘమురాగా "పునారమతే" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే లిఢ్ + ఢః అనునెడ ఢకారమునకు ఢకారము పరమైనందున 44వ సూత్రముచేత లోపమురాగా లి + ఢః అను రూపము నిలుచును, ఇట్టియెడ ప్రకృత సూత్రముచేత 'లి' లోని ఇకారమునకు ఢ లోపనిమిత్తమైన ఢకారము పరమైనందున, దీర్ఘము రాగా "లీఢః" అను రూపము సిద్ధించుచున్నది.

ఇట్లే హరిర్ + రమ్యః అనునెడ రేఫమునకు రేఫ పరమైయున్నందున 44వ సూత్రముచేత లోపమురాగా హరి + రమ్యః అని నిలుచును. ఇయ్యెడ ప్రకృత సూత్రముచేత 'రి' లోని ఇకారమునకు రేఫలోపనిమిత్తమైన రేఫ పరముగా నున్నందున దీర్ఘమురాగా "హరీరమ్యః" అను రూపము సిద్ధించినది.

ఇట్లే-గురుర్ + రాజతే అనునెడ రేఫనముకు లోపమురాగా గురు + రాజతే యని నిలువగా, ప్రకృత సూత్రముచేత 'రు' పైని ఉకారమునకు దీర్ఘము రాగా "గురూరాజతే" అను రూపము సిద్ధించుచున్నది.

మూలమ్ :

46. హలి పరే ఏతత్తదోః సుప్రత్యయస్య **నిత్యం లోపః స్యాత్** (నఞ్ సమాసే కాత్పరస్యచ న) ఏషన్ + రుద్రః, సన్ + శివః = సశివః, (అస శ్శివః, ఏషకోరుద్రః) **అచి పరే తు** ఏషోఽత్ర. **తచ్ఛబ్దస్య తు విశేషః.**

అనువాదము :-

46. హల్లు పరమైప్పుడు ఏతచ్ఛబ్దము యొక్కయు, తచ్ఛబ్దము యొక్కయు సుప్రత్యయమునకు **నిత్యముగా లోపము** వచ్చును. కాని నఞ్

సమాసమునందు ఈలోపము రాదు. అట్లే కకారమునకు పరమైనదానికిని లోపము రాదు.

ఎట్లనగా - ఏషస్ + రుద్రః అనునెడ ఏషస్ అనునది ఏతచ్ఛబ్దము. దానియొక్క సుప్రత్యయమునకు 'రుద్రః' అనునప్పుడు హల్లు పరమైనందున లోపమురాగా "ఏషరుద్రః" అను రూపము సిద్ధించుచున్నది.

సస్ + శివః అనునెడ 'సస్' అనునది తచ్ఛబ్దము. దాని సుప్రత్యయమునకు 'శివః' లోని శకారము హల్ పరమైనందున లోపమురాగా "సశివః" అను రూపము సిద్ధించుచున్నది.

కాని అసస్ + శివః అనునెడ 'అసస్' అనునది 'న సస్' అను విగ్రహము ననుసరించి నఞ్ సమాసము గాన అందలి సుప్రత్యయమునకు లోపము రాలేదు. కాన అసస్ + శివః అనునెడ శ్చుత్వము చేయగా "అసశ్శివః" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే ఏషకోరుద్రః అనునప్పుడు ఏతచ్ఛబ్దమునకు కచ్ ప్రత్యయము పరమైనందువలన ఏషకస్‌లోని సుప్రత్యయమునకు నిషేధము ననుసరించి లోపమురాక రుత్వ ఉత్వాదులు చేయగా 'ఏషకోరుద్రః' అను రూపము సిద్ధించుచున్నది.

ఏతచ్ఛబ్దమునకు అచ్చు పరమైనచో సుప్రత్యయ లోపము రాక రుత్వ ఉత్వ గుణాదుల చేత 'ఏషోఽత్ర' యను రూపము సిద్ధించును.

తచ్ఛబ్దవిషయమున కొంత విశేషమున్నది. అది దిగువఁ జెప్పఁబడుచున్నది.

మూలమ్ :-

47. అచి పరే తచ్ఛబ్ద సంబన్ధిన స్సుప్రత్యయస్య లోపస్స్యాత్ లోపే సైవచేత్పాదపూరణమ్. లోపాఽభావే గుణాదికం భవత్యేవ.

యథా - సేమామవిడ్ఢి ప్రభృతిమ్, సైష దాశరథీ రామః, ఇత్యాది. లోపేసైవే త్యవధారణేన "సోఽహమాజన్మశుద్ధానామ్," "స ఏవముక్త్వామఘవన్తమూచే" ఇత్యాదౌ నేతి బోధ్యమ్.

అనువాదము :—

47. అచ్చు పరమైనచో తచ్ఛబ్దమునకు సంబంధించిన సు ప్రత్యయము నకు లోపము వచ్చును. కాని అట్లు లోపమువచ్చిననే శ్లోకపాదము పూరింపఁ బడవలయును. అట్టి పరిస్థితి లోనే యీలోపము రాగలదు. లోపము వచ్చిన పిదప గుణము మున్నగునవి వచ్చును.

ఎట్లనగా – "సేమామవిడ్ఢి ప్రభృతిమ్" అనునెడ సస్ + ఇమామ్ అను శ్లోకపాదములోని భాగము మన కిచ్చుట నుదాహరణము. అందు 'సస్' అనునది సు ప్రత్యయముతోఁ గూడిన తచ్ఛబ్దము. ఈ సు ప్రత్యయమునకు లోపము వచ్చినచో స + ఇమామ్ అనియై తర్వాత గుణము చేయగా "సేమామ విడ్ఢిప్రభృతిమ్" అను పాదము పూరింపఁబడి పఠింప సాధ్యమగును. అట్లు కానిచో "ససిమామవిడ్ఢిప్రభృతిమ్" అని యేర్పడి పాదపూరణము జరుగక పోవును.

అట్లే "సైష దాశరథీరామః" అనునెడ 'సైష' యని మన కవసరమైన శ్లోకపాద భాగమున సస్ + ఏషః అని పదవిభాగముచేయగా "సస్" అను సు ప్రత్యయముతోఁగూడిన తచ్ఛబ్దములోని 'సు' ప్రత్యయము లోపింపగా స + ఏషః అని రూపమేర్పడి, దానికి వృద్ధి చేయగా "సైషః" యని రూపము సిద్ధించి పాదపూరణమై పఠనయోగ్యముగా నుండును.

అట్లు లోపము చేయక పోయినచో సస్ + ఏషః = సఏషః ఇత్యాదిగా నేర్పడి పాద పూరణము కాకపోవును.

లోపము చేసినప్పుడే పాదపూరణ మగునను నియమము చెప్పుటవలన లోపముతో నిమిత్తము లేకయే పాదపూరణము జరుగు చుండు నట్టి "సోఽహ మాజన్మశుద్ధానామ్" అనునెడ సస్ + అహమ్ = సర్ + అహమ్ = స + ఉ + అహమ్ ఇత్యాది ప్రక్రియననుసరించి "సోఽహ" మను రూపము సు ప్రత్య యము లోపించినందువలన ఏర్పడినది.

అట్లే "సఏవ ముక్త్వా మఘవన్తమూచే" అనునెడ పాదపూరణమునకు అవసరము లేనందు వలన సు ప్రత్యయ లోపము వచ్చియు స + ఏవమ్ అనునెడ వృద్ధివచ్చి "సైవమ్" అని రూప సిద్ధి జరుగలేదు.

మూలమ్ :-

48. అహన్శబ్ద నకారస్య రూప-రాత్రి - రాత్ర-రథన్తర శబ్దేషు; పరేషు; సుపిపరేచ ఉ ఇత్యాదేశః; అన్యత్ర రేఫాదేశః. (గుణః) అహః + రూపమ్ (అహ ఉ+రూపమ్) = అహోరూపమ్. అహోరాత్రిః, అహోరథన్తరమ్, (అహః +భ్యామ్) = అహఉ+భ్యామ్. అహోభ్యామ్. అహన్+గణః = అహర్గణః. ఏవమ్ అహరహః. అహర్పతి; అహఃపతిః; అహఃపతిః.

అనువాదము : సంధిప్రకరణం సమాప్తమ్

48. అహన్ శబ్దముయొక్క నకారమునకు రూప-రాత్రి-రాత్ర-రథంతర శబ్దములు పరమైనపుడు, సుప్-అనగా 'సు' మొదలు 'సుప్' వరకు గల విభక్తి ప్రత్యయములు పరమైనప్పుడును "ఉ" ఆదేశమగును. ఇతరములు పరమైనపుడు రేఫము ఆదేశమగును. ఉకారమురాగా గుణము వచ్చును..

ఎట్లనగా-అహన్+రూపమ్ అనునెడ 'రూప' శబ్దము పరమైనందువలన 'అహన్' శబ్దములోని న కారమునకు 'ఉ' రాగా అహఉ+రూపమ్ అని యగును. అ+ఉలకు గుణమురాగా 'అహోరూపమ్' అను రూపము సిద్ధించును.

అట్లే-అహన్+రాత్రిః అనునెడ రాత్రి శబ్దము పరమైనందువల 'న' కారమునకు ఉ కారము రాగా అహ+ఉ+రాత్రిః అని నిలువగా గుణమువచ్చి "అహోరాత్రిః" అను రూపము సిద్ధించుచున్నది.

అట్లే అహన్+రథంతరమ్ అనునెట రథంతర శబ్దము పరమైనందు వలన నకారమునకు ఉ కారము రాగా అహ+ఉ+రథంతరమ్ అని కాగా పూర్వముపలెనే అ+ఉలకు గుణము చేయగా అహోరథంతరమ్ అను రూపము సిద్ధించుచున్నది.

అహన్ + భ్యామ్ అనునెడ అహన్ శబ్దమునకు 'భ్యామ్' అను సుబ్విభక్తిపరమైనందువలన న కారమునకు ఉకారమురాగా అహ + ఉ+భ్యామ్ అని కాగా, అ + ఉలకు గుణము చేయగా "అహోభ్యామ్" అను రూపము సిద్ధించుచున్నది.

అహన్ + గణః

అహన్ + అహః

అహన్ + పతిః

ఇత్యా ద్యుదాహరణములలో అహన్ శబ్ద నకారమునకు, ఇతరములు అనగా పైన(బేర్కొ)నని గణాదిశబ్దములు పరమైనందువలన 'న' కారమునకు రేఫమురాగా—

అహర్ + గణః = అహర్గణః
అహర్ + అహః = అహరహః
అహర్ + పతిః = అహర్పతిః అను రూపములు సిద్ధించినవి.

అహర్పతిః అనునెడ రేఫమునకు విసర్గలు వచ్చుటచే "అహఃపతిః" యనియు, 'ప' పరమైనందున "ఉపధ్మానీయములు వచ్చుటచే "అహ≍పతిః" యనియు రూపములు సిద్ధించుచున్నది.

ఇట్లు సంధిప్రకరణము
సమాప్తము.

అథ సుబన్తప్రకరణమ్

మూలమ్ :

లోకే శబ్దాస్సర్వేపి ప్రాతిపదిక *ధాతు మూలకాః సుబన్తతిఙన్త భేదేన ద్వివిధాః. సుబిత్యుక్తౌ* స్వౌజసమౌట్ ఛస్టాభ్యామ్ భిస్ ఙే భ్యామ్ భ్యస్ ఙసిభ్యామ్ భ్యస్ ఙసో సామ్ ఙ్యోః స్సుప్ ॥४-१-२॥ ప్రాతిపదికాత్పరే ఏతే ఏక వింశతి ప్రత్యయాస్స్యుః. అనేనస్వౌజసిత్యత్ర(సు)ఇత్యారభ్య ఙ్యోస్సుబిత్యన్తం సూత్రాన్త్యభూత పకారేణ (సూ2) ప్రత్యాహారే కృతే సుబితి భవతి. తదన్తా శ్శబ్దాఃసుబన్తాః. తే అష్టవిధాః ॥1॥ పుంలిఙ్గాః ॥2॥ స్త్రీలిఙ్గాః ॥3॥ నపుంసక లిఙ్గాః ॥4॥ పుంస్త్రీలిఙ్గాః ॥5॥ స్త్రీనపుంసకలిఙ్గాః ॥6॥ పున్నపుంసకలిఙ్గాః ॥7॥ త్రిలిఙ్గాః॥8॥ అవ్యయానిచేతి॥ తత్ర సామాన్యతః అజన్తేషు విసర్గదీర్ఘ, బిన్దు, ప్రభృతి చిహ్నైన పుం, స్త్రీ, క్లీబాః, క్రమాద్జ్ఞేయాః. హలన్తేషు తు లిఙ్గాను శాసనతః॥1॥ రామః, హరిః, గురుః, మరుత్, ఋత్విక్ ॥2॥ రమా, గౌరీ, దిక్, ఆశీః, వధూః॥3॥ ధనమ్, వనమ్, అహః, ధనుః, దధి ॥4॥ దాక్షిః, దాక్షీ, మృగః మృగీ ఇత్యాద్యపత్యాన్త, జాతి-భేదాదయశ్చ ॥5॥ మైత్ర్యమ్, మైత్రీ; ఔచిత్యమ్, ఔచితీ; త్రిఖట్వమ్, త్రిఖట్వీ ॥6॥ కళత్రః కళత్రమ్, కణ్టకః; కణ్టకమ్ ॥7॥ తటః, తటీ, తటమ్, పాత్రః, పాత్రీ, పాత్రమ్ ॥8॥ లిఙ్గవిభక్తి వచనశూన్యాని "కిల, పరితః, దోషా, సాకమ్, అహో" ఇత్యాదీన్యవ్యయాని తత్ప్రకరణే వక్ష్యన్తే. తథా పృథక్ అజన్తా అపి॥ సుబన్తేషు సర్వత్ర అవ్యయ

***మూలమ్:-** ధాతుభిన్న ప్రత్యయభిన్న ప్రత్యయాన్తభిన్న మర్థవచ్ఛబ్ద రూపం; కృదన్త, తద్ధితాన్త, సమాసాశ్చ, ప్రాతిపదిక సఞ్జ్ఞాస్స్యుః.

* సు, జసోః రుకారేకారౌ, జ, శ, ట, ఙ, పా-శ్చేత్సఞ్జ్ఞకా స్సన్తో లుప్యన్తే.

అనువాదము:- ధాతుభిన్నము, ప్రత్యయభిన్నము, ప్రత్యయాంతభిన్న మునగు నర్థముగల శబ్దము ప్రాతిపదిక మనఁబడును. అట్లే కృదన్తములు, తద్ధితాంతములు, సమాసములు ప్రాతిపదికములనబడును, సు-ఔ-జస్ మున్నగు విభక్తులలో "సు"లోని ఉకారము "జస్"లోని జకారము "ఔట్"లోని టకారము, "శస్"లోని శకారము "టా"లోని టకారము, "ఙే"లోని ఙకారము "ఙసి"లోని ఙకారము ఇకారము, "ఙస్"లోని ఙకారము "ఙి"లోని ఙకారము "సుప్"లోని పకారము ఇత్సంజ్ఞకలవై లోపించును.

భిన్నేషు ప్రథమా, సమ్బోధనప్రథమా, ద్వితీయా, తృతీయా, చతుర్థీ, పఞ్చమీ, షష్ఠీ, సప్తమీచేతి విభక్తయోఽష్టౌజ్ఞేయాః. తత్ర తదాదీనాం సర్వనామ్నాం సమ్బోధన ప్రథమా నాస్తీతి విశేషః. ఏకైకస్యాం విభక్తౌ త్రీణి త్రీణి వచనాని ఇతి చ బోధ్యమ్. యథా:—

ఏకవచనమ్.	ద్వివచనమ్.	బహువచనమ్.	విభక్తినామాని.
1. సు (స్)	ఔ	జస్ (అస్)	ప్రథమావిభక్తిః
			సమ్బోధనప్రథమావిభక్తిః
2. అమ్	ఔట్ (ఔ)	శస్ (అస్)	ద్వితీయావిభక్తిః
3. టా (ఆ)	భ్యామ్	భిస్	తృతీయావిభక్తిః
4. ఙే (ఏ)	భ్యామ్	భ్యస్	చతుర్థీవిభక్తిః
5. ఙసి (అస్)	భ్యామ్	భ్యస్	పఞ్చమీవిభక్తిః
6. ఙస్ (అస్)	ఓస్	ఆమ్	షష్ఠీవిభక్తిః
7. ఙి (ఇ)	ఓస్	సుప్(సు)	సప్తమీవిభక్తిః.

సుబన్తప్రకరణము

అనువాదము :-

లోకమందు శబ్దములన్నియు ప్రాతిపదిక మూలకములుగను, ధాతు మూలకములుగను నున్నవి. అవి సుబన్తములనియు, తిఙన్తములనియు. నిఱు తెఱంగులు. సుప్ప్రత్యయములను చివరగల్గినవి సుబన్తములనియు, తిఙ్ ప్రత్యయములను చివరగల్గినవి తిఙన్తములనియుఁ జెప్పఁబడును. "సుసప్" అనగా-సు-ఔ-జస్ మొదలు "సుప్" ప్రత్యయములోని పకారమువరకు సంగ్రహింపగా, అనగా ప్రత్యాహారముఁజేయగా 'సుప్' అని యగుచున్నది.
అనగా:—

ఏకవచనము	ద్వివచనము	బహువచనము	విభక్తినామములు
సు (స్)	ఔ	జస్ (అస్)	ప్రథమావిభక్తి
అమ్	ఔట్ (ఔ)	శస్ (అస్)	ద్వితీయావిభక్తి
టా (అ)	భ్యామ్	భిస్	తృతీయావిభక్తి
ఙే (ఏ)	భ్యామ్	భ్యస్	చతుర్థీవిభక్తి
ఙసి (అస్)	భ్యామ్	భ్యస్	పంచమీవిభక్తి

జస్ (అస్)	ఓస్	ఆమ్	షష్ఠీవిభక్తి
ఙి (ఇ)	ఓస్	సుప్ (సు)	సప్తమీవిభక్తి

'సు' ప్రత్యయమును కడపటి ప్రత్యయమైన 'సుప్' చివరనున్న పకారముతో గలుపగా "సుప్" అయినది. అనగా సుప్ ప్రత్యాహారమైనది. ఆ ప్రత్యాహారములో చేరిన ఇరువదియొక్క ప్రత్యయములు అనగా విభక్తులు సుప్‌లనియు, ఆ విభక్తులనంతమందుగలవి సుబన్తములనియుఁజెప్పఁబడును. పైప్రత్యయముల పట్టికలో కొన్నింటికి ఇత్తులనుఁద్రోసివేయగా తేలిన ప్రత్యయ స్వరూపములు కుండరీ కరణమునఁజూపఁటడినవి. పైనకనబఱచిన విభక్తులలో నొక్కొక్క విభక్తికి ఏకవచన, ద్వివచన బహువచనములు మూడును గలవు. ఈసుబన్తములెనిమిది విధములైయున్నవి.

(1) పుంలింగములు (2) స్త్రీలింగములు (3) నపుంసకలింగములు (4) పుంస్త్రీలింగములు (5) స్త్రీనపుంసకలింగములు (6) పున్నపుంసక లింగములు (7) త్రిలింగములు (8) అవ్యయము లని.

ఇట్లే 'రామాత్ విభీషణో భిన్నః' అనునెడ రామునికంటె విభీషణుడు భిన్నుడను నర్థమున రామశబ్దమునకు పఞ్చమి రాగా రామాత్ అని రూపము.

ఇట్లే రామాత్ న ఏవ ఇతరః సేవ్యః అనునెడ ఇతరః అనునది భిన్నార్థకము కాన రామునకంటె నితరుఁడు సేవ్యుఁడు కాఁడను నర్థములో రామ శబ్దమునకంటె పఞ్చమి రాగా రామాత్ అని యేర్పడినది.

ఇత్లే - అన్యార్థకములైన అన్య, భిన్న, ఇతర శబ్దములతో యోగ మున్నప్పుడు పఞ్చమి వచ్చుట వివరింపఁబడినది,

25. రామాత్ ఋతే న సుఖమ్:— "ఋతే" యను నవ్యయముతో యోగమున్నను పఞ్చమి వచ్చును. రాముఁడులేనిదే సుఖము లేదని పై వాక్యమున కర్థము. ఇచ్చట రామశబ్దమునకు "ఋతే" శబ్దముతో యోగమున్నందు వలన పఞ్చమి రాగా రామాత్ ఋతే యనియైనది.

26. గ్రామాత్ పూర్వం స్థితిర్మమ:— దిగ్దేశ కాలములతో సంబంధ మున్నను పఞ్చమి వచ్చును. గ్రామమునకంటె తూర్పుదిక్కున నాకు వాసము. అని పై వాక్యమున కర్థము కాన దిగ్వాచకమైన పూర్వ శబ్దమునకు గ్రామ శబ్దముతో సంబంధముండుటవలన దానికి పఞ్చమి రాగా గ్రామాత్ అని యైనది.

మూలమ్ :—

ఉత్కలా త్పశ్చిమం జ్ఞేయం పట్టణా ద్రాజ్య ముత్తమమ్ ।
రామోఽసౌ లక్ష్మణాజ్జ్యేష్ఠో వినాయోగేఽపి దృశ్యతే ॥28॥
వినా రామాన్న ముక్తి స్స్యాద్వ్యక్త స్స్యాత్ప్రేక్షణం తతః ।
పఞ్చమీ స్యాద్యథా రామః ప్రాసాదాత్ప్రేక్షతే పురమ్ ॥29॥
స్మరణార్థస్య ధాతో ర్వా షష్ఠీ కర్మణి తద్యథా ।
స్మరామి రామచన్ద్రస్య చరణామ్బుజయో రహమ్ ॥30॥
హింసార్థస్య యథా రామశ్శత్రో రుచ్చాటయత్యలమ్ ।
పినష్టి రుజతీత్యాది జ్ఞేయం సర్వత్ర పణ్డితైః ॥31॥
తృప్త్యర్థధాతోఽకరణే వా షష్ఠీ జాయతే యథా ।
తృప్తో రామఫలై రేవ ఫలానాం వా వనే వసేత్ ॥32॥
అనాదరే చ షష్ఠీ స్యాత్ సప్తమీ చ యథా తవ ।
పశ్యతో హరతి ద్రవ్యం తస్కర స్త్వయి పశ్యతి ॥33॥
నిర్ధారణే చ షష్ఠీ స్యా త్సప్తమీ చ యథా వరః ।
రామో నృపాణాం శూరాణాం నృపేష్వపి ధనుర్ధరః ॥34॥
కృత్యయోగేఽథ వా షష్ఠీ భవేత్కర్తరి తద్యథా ।
రావణస్య పురీ లఙ్కా గన్తవ్యా రామభూపతేః ॥35॥

అనువాదము :-

"ఉత్కలాత్ పశ్చిమం జ్ఞేయం పట్టణాత్ రాజ్యముత్తమమ్"

ఉత్కల పట్టణముకంటె పశ్చిమమందలి రాజ్యము శ్రేష్ఠమని యర్థము. ఇక్కడఁగూడ ముందువలెనే పశ్చిమ శబ్దము దిగ్వాచకముగాన దానితో యోగముండుట వలన "ఉత్కలాత్" అని పఞ్చమి వచ్చినది.

"రామోఽసౌ లక్ష్మణాత్ జ్యేష్ఠః' - రాముఁడు లక్ష్మణుని కంటెను జ్యేష్ఠుడు అని యర్థము. ఇచ్చట జ్యేష్ఠః అను కాలవాచక శబ్దముతో యోగముండుట వలన లక్ష్మణాత్ అని పఞ్చమి వచ్చినది.

27. వినా రామాన్న ముక్తి స్స్యాత్

రాముని వలన గాక ఇతరులచే ముక్తిరాదని యర్థము

వినా శబ్దయోగమున్నను పఞ్చమి వచ్చును గాన "వినా రామాత్" అనునెడ వినా శబ్దయోగము వలన రామశబ్దమునకంటె పఞ్చమి వచ్చి "రామాత్" అనియైనది.

28. రామః ప్రాసాదాత్ ప్రేక్షతే పురమ్. రాముఁడు మేడపై నుండి పట్టణమునుఁ జూచుచున్నాడని యర్థము.

దేనినుండి చూచునో దానికి పఞ్చమి వచ్చును కాన, ప్రాసాదమునుండి చూచుటవలన ప్రాసాద శబ్దమునకంటె పఞ్చమి వచ్చినది. ప్రాసాదాత్ అని యైనది.

29. స్మరామి రామచన్ద్రస్య చరణామ్బుజయోరహమ్.

రామచంద్రుని యొక్క చరణాంబుజములను స్మరింతునని యర్థము.

స్మరణార్థక ధాతుయోగమున కర్మార్థమున షష్ఠి వచ్చును. కాన స్మరామి యను స్మరణార్థక ధాతువుతో సంబంధముండుట వలన "చరణామ్బుజయోః" అని షష్ఠి వచ్చినది. ఇది కర్మార్థకము, కాన చరణామ్బుజములను అని యర్థముఁ జెప్పవలయును.

రామశ్శత్రూన్ దుచ్చాటయతి అలమ్.

రాముఁడు శత్రువులను లెస్సగా తఱుముచున్నాఁడని యర్థము.

హింసార్థక ధాతువుతో యోగమున్నప్పుడును షష్ఠి వచ్చును కాన నిచ్చట "ఉచ్చాటయతి" యను హింసార్థక ధాతువుతో సంబంధముండుట వలన "శత్రోః" అని షష్ఠి వచ్చినది.

రామశ్శత్రోః వినష్టి రుజతి వా.

ఇచ్చటను పైదానికి వలెనే యర్థము కావున శత్రోః అని షష్ఠి వచ్చినది.

32. తృప్తో రామః ఫలైరేవ ఫలానాం వా వనే వసన్

రాముఁడు వనవాసము చేయుచు ఫలములచేఁద్తృప్తి పడెనని యర్థము.

తృప్త్యర్థక ధాతువుతో సంబంధమున్నప్పుడు కరణార్థమునందు షష్ఠీ విభక్తి వికల్పముగా వచ్చును కాన "తృప్తో రామః ఫలైః" అనునెడ తృప్త్యర్థక ధాతువు సంబంధము ఫలశబ్దమునకుండుటవలన షష్ఠి రాగా "ఫలానాం" అనియు, తృతీయ రాగా "ఫలైః" అనియు రూపము లేర్పడినవి.

33. 1 తవ పశ్యతో హరతి ద్రవ్యం తస్కరః.
2 త్వయి పశ్యతి హరతి ద్రవ్యం తస్కరః.

నీవు చూచుచుండగనే దొంగ నిన్ను లెక్కింపక (అనాదరించి) ద్రవ్యము హరించుచున్నాఁడని యర్థము.

అనాదరార్థమున షష్ఠియు సప్తమియు వచ్చును గాన నిచ్చట తవ షష్ఠి వచ్చినది. అట్లే త్వయి యని సప్తమి వచ్చినది.

34. 1 రామో నృపాణాం శూరాణాం ధనుర్ధరః
2 రామో నృపేషు శూరేషు ధనుర్ధరః.

రాముఁడు శూరులగు రాజులలో (రాజులందు) విలుకాడు అని యర్థము.

నిర్ధారణార్థమున షష్ఠియు సప్తమియు వచ్చును కాన నిచ్చట "నృపాణాం" అని షష్ఠియు "నృపేషు" అని సప్తమియు వచ్చినది.

35. రావణస్య పురీ లఙ్కా గన్తవ్యా రామభూపతేః.

రామభూపాలునకు రావణుని పట్టణమైన లంక పోవలసినదైయున్నది. యని యర్థము.

కృత్యప్రత్యయములతో యోగమున్నప్పుడును కర్త్రర్థమునందు షష్ఠి వచ్చును కాన గన్తవ్యా యను కృత్యప్రత్యయమగు తవ్యత్ ప్రత్యయముతో యోగముండుటవలన "రామభూపతేః" యని షష్ఠి వచ్చినది.

మూలమ్:-

సప్తమీ సతి యోగే స్యాత్ సతి రామే కుతో భయమ్ ।
సత్యర్థయోగే ఽపి యథా రామే నరక భీర్నహి ॥౩౬॥

నిమిత్తాత్కర్మసంయోగే శార్దూలం హన్తి చర్మణి ।
నిమిత్తే ఽపి యథా ముక్తౌ రామో ఽయం సేవ్యతే మయా ॥౩౭॥

క్రియయా చేత్క్రియా లక్ష్యా తత్ర స్యాత్సప్తమీ యథా ।
మయి ఖాదతి రామో ఽగాన్మయ్యా చామత్యుపాగతః. ॥౩౮॥

ఏవం సర్వేషు లిఙ్గేషు విభక్తి వచనేషు చ ।
ఉక్తానుసారి విజ్ఞేయ ముదాహరణ ముత్తమమ్ ॥౩౯॥

అనువాదము :-

36. సతి రామే కుతో భయమ్.

రాముఁడున్నచో దేనివలన భయమున్నదిః యని యర్థము.

సతి శబ్దయోగ మున్నచో సప్తమి వచ్చును. కాన నిచ్చట "సతి" యను శబ్దముతో రామశబ్దమునకు యోగముండుట వలన "రామే" యని సప్తమి వచ్చినది.

రామే నరక భీర్నహి:- రాముఁడున్నచో నరక భయము లేదు గదాః యని యర్థము. సతి శబ్దయోగములేక పోయినను, సత్యర్థ మున్నను సప్తమి వచ్చును గాన నిచ్చట రామే యను శబ్దము రామేసతి యను సత్యర్థమును జెప్పుచున్నది గాన సప్తమి వచ్చినది.

37. "శార్దూలం హన్తి చర్మణి."

చర్మమును నిమిత్తము గావించుకొని అనగా చర్మమునకై పులిని చంపుదురు అని యర్థము

నిమిత్తవాచక శబ్దముతో కర్మకు యోగమున్నప్పుడు సప్తమి వచ్చును గాన నిచ్చట చర్మము నిమిత్తము గాన దానికి, కర్మవాచకమగు శార్దూలము సంబంధముండుటవలన "చర్మణి" యని సప్తమి వచ్చినది.

"ముక్తౌ రామోఽయం సేవ్యతేమయా". ముక్తిని నిమిత్తముఁగావించుకొని నాచే రాముఁడు సేవింపఁబడుచున్నాఁడని యర్థము.

కేవల నిమిత్తమునకును సప్తమి వచ్చును గాన "ముక్తౌ" అని సప్తమి వచ్చినది.

౩౩. "మయి ఖాదతి రామోఽగాత్."

నేను భుజించుచుండగా రాముఁడు వెళ్ళెనని యర్థము.

ఒక క్రియచే నింకొక క్రియ లక్ష్యమైనప్పుడు సప్తమి వచ్చును గాన నిచ్చట భోజన క్రియచే "అగాత్" అను గమన క్రియ లక్ష్యమైనది గాన "మయి" యని సప్తమి వచ్చినది.

"మయి ఆచామత్యుపాగతః"

నేను ఆచమనము చేయుచుండగా తిరిగి వచ్చినాఁడని యర్థము. ఇచ్చటఁగూడ ఆచమనక్రియచే ఉపాగమన క్రియ లక్ష్యమైనది గాన మయి యని సప్తమి వచ్చినది.

౩౪. ఈ విధముగా లిఙ్గము లన్నింటి యందును, విభక్తి వచనము లన్నింటియందునుఁ జెప్పఁబడిన విధముగా మంచి యుదాహరణముల నరయ వలయును.

మూలమ్ :-

అథ షట్కారకాణీహ కథ్యన్తే కథితాన్యపి ।
అర్థా యితో విభక్తీనాం కారకత్వేన దర్శితాః ॥౪౦॥
కర్తా చ కర్మ కరణం సమ్ప్రదానం తథైవ చ ।
అపాదానం తథాధార ఇతి షట్కారకాణి వై ॥౪౧॥

స కర్తా యస్స్వక్రియాం సాక్షా దుత్పాదయతి సర్వశః ।
తత్కర్మ క్రియయా యత్తు విషయీ క్రియతే తరామ్ ॥౪౨॥
క్రియా నిష్పాద్యతే యేన కరణం తదుదాహృతమ్.
సంప్రదానం తదాఖ్యాతం యస్మై సమ్యక్ప్రదీయతే ॥౪౩॥
యోఽపాదీయతే నూనం తదపాదానముచ్యతే ।
యత్ర నిధీయతే సర్వం స ఏవాధార ఇష్యతే ॥౪౪॥

అనువాదము :—

40. విభక్తుల యర్థములు కారకములుగా నిరూపింపఁబడినవి. కాన నా యాఱు విధములైన కారకములు ముందు జెప్పబడినను, మఱల నిరూపింపఁ బడుచున్నవి.

41. కర్తయనియు, కర్మయనియు, కరణమనియు, సంప్రదాన మనియు, నపాదానమనియు, నాధారమనియు, కారకము లాఱు తెఱంగులై యున్నవి.

42. ఎవ్వఁడు నేరుగా కార్యము నుత్పత్తి జేయునో యతడు కర్త యనఁబడును.

క్రియ దేనిని విషయముఁ గావించుకొనునో యది కర్మ యనఁబడును.

43. దేనిచేత క్రియ యుత్పత్తిఁ జేయఁబడునో యది కరణము.

ఎవనికి చక్కఁగా నీయఁబడునో యతఁడు సంప్రదాన మనబడును.

44. దేనినుండి తొలగింపఁబడునో అది అపాదాన మనఁబడును.

ఎచ్చట సర్వము నుత్పత్తిఁ జేయఁబడునో లేదా యుంచబడునో అది యాధార మనఁబడును.

మూలమ్:—

స్వతన్త్ర హేతుకర్మోక్తానుక్త కర్తేతి పఞ్చధా ।
ఉదాహరణ ఏవైషాం రూప మావిర్భవిష్యతి ॥౪౫॥
స్వతన్త్ర కర్తా స భవే న్నిరపేక్షస్క్రియాసు యః ।
యథా భజామ్యహం రామం భక్తే రామః ప్రసీదతి ॥౪౬॥

స హేతుకర్తా భవతి కుర్వన్తం ప్రేరయేత్తు యః ।
యథా యాతి వనం రామః పితా తం యాపయత్యదః ॥౪౭॥
గతి బుద్ధ్యవసానార్థ శబ్దకర్మ స్వ కర్మసు ।
అహేతౌ యో భవేత్కర్తా సహేతౌ కర్మ జాయతే ॥౪౮॥
గమనార్థే యథా రామో వనం గచ్ఛతి ధార్మికః ।
రామం దశరథో రాజా విపినం గమయత్యముమ్ ॥౪౯॥
నీ వహోర్గ్యమనార్థే తు ప్రతిషేధో భవేద్యథా ।
జానకీం నయతి శ్రీమా నయోధ్యాం రఘునందనః. ॥౫౦॥
జనకో నాయయత్యేనాం సీతాం రామేణ ధీమతా ।
ఏవం వహే రుదాహార్య మథ బుద్ధ్యర్థధాతుషు ॥౫౧॥
లక్ష్మణో బుధ్యతే కార్యం రామస్తం బోధయత్యదః ।
భక్షణార్థే యథా రామో భక్తం భుఙ్క్తే క్షుధాకులః ॥౫౨॥
రామం భోజయతి ప్రీతా సీతా సఘృతమోదనమ్ ।
భక్షణార్థే నిషేధ స్స్యా దదిఖాద్యోస్తు తద్యథా ॥౫౩॥
రామోఽన్న మత్తి సీతాన్నం రామేణా దయతీప్సితమ్ ।
ఏవం ఖాదతి రామోఽన్నం తేన ఖాదయతి ప్రియా ॥౫౪॥
శబ్దకర్మసు రామోఽసౌ శాస్త్రం పఠతి నిత్యశః ।
తం గురుః పాఠయత్యేతత్ నిషేధో హ్వాయతేర్యథా ॥౫౫॥
రావణం హ్వాయతే శ్రీమాన్ రామ స్తం రావణం రిపుమ్ ।
రామేణ హ్వాయయత్యేష మహాబలవిభీషణః ॥౫౬॥
అకర్మసు యథా రామశ్శేతే తం శాయయత్యసౌ ।
సీతా, నిషేధః క్రన్దేశ్చ తథా శబ్దాయతేరపి ॥౫౭॥
యథా సౌ క్రన్దతే సీతా సీతయాక్రన్దయత్యసౌ ।
రామచన్ద్రోస్య విరహా దేవం శబ్దాయతే దపి ॥౫౮॥

అనువాదము :-

46. స్వతన్త్రకర్త, హేతుకర్త, కర్మకర్త, ఉక్తకర్త, అనుక్తకర్త యని కర్త యైదు తెఱంగులు. క్రిందనీయఁబడు నుదాహరణములతో వీని స్వరూపము తెల్లమగును.

46. స్వాతంత్రకర్త - క్రియలయందు దేనిని నపేక్షించనిది స్వాతన్త్రకర్త యనఁబడును.

ఉదా॥ "అహం రామం భజామి". ఇచ్చట అహమ్ అనునది కర్త. ఇది రాముని భజించుట యను క్రియయందు దేనిని గూఁడ నపేక్షింపలేదు.

అట్లే—'రామః భక్తే ప్రసీదతి' అను చోట రాముఁడు భక్తుల విషయమునఁ బ్రసన్నుఁడగుటలో స్వాతంత్రుఁడు కాన ప్రసీదనమను క్రియకు దేనిని నపేక్షింపఁడు.

47. హేతుకర్త: ఎవ్వఁడు పనిఁజేయు వానిని ప్రేరేపించునో యతఁడు హేతుకర్త.

ఉదా: "రామః వనం యాతి". ఇచ్చట రాముఁడు వనగమనమున పనిఁ జేయుచున్నాఁడు. అట్టివానిని "పితాతం యాపయతి" యని తండ్రి వానిని వెళ్లునట్లుఁ జేయుచున్నాఁ డని చెప్పుట వలన నతఁడు అనగా తండ్రి హేతుకర్త యైనాఁడు.

48. గత్యర్థకములు, బుద్ధ్యర్థకములు, భక్షణార్థకములు, శబ్దమును కర్మకారకములుగా గలవియు, అకర్మకములునగు ధాతువుల ప్రయోగమునందును అహేతువునందు అనగా "ణిచ్" ధాతువున కుత్పన్నము గానపుడు అనగా శుద్ధధాతువునకు ఎవ్వఁడు కర్తయో యతడు హేతువునందు అనగా 'ణిచ్' ఉత్పన్నమైనప్పుడు కర్మయగును.

49. ఉదా: "రామో వనం గచ్ఛతి ధార్మికః"

ఇచ్చట ణిచ్చు రాకపూర్వము కేవలము గచ్ఛతి' యను శుద్ధధాతువునకు రాముఁడు కర్త. అతఁడు "గమయతి" యని "ణిచ్" యేర్పడినప్పుడు "రామం దశరథో ఽపినం గమయత్యముమ్" అని కర్మయై "రామమ్" అని ద్వితీయను పొందెను. కాన ణిచ్ రానపుడు "రామో గచ్ఛతి" యని రాముఁడు కర్తకాగా, ణిచ్ వచ్చినపుడు "రామం గమయతి" యని రాముఁడు కర్మ యైనాడు.

50. కాని జీఙ్ ధాతువునకు వహధాతువునకు గమనార్థమునందు పై విషయము నిషిద్ధము.

ఉదా: "జానకీం నయతి (శ్రీమాన్ అయోధ్యాం) రఘునందనః."

ఇచ్చట నయతి యని నీ ధాతువు. ఇచ్చట కర్త రాముఁడు, ఇది శుద్ధావస్థ లేదా అణ్యంతావస్థ.

51. "జనకో నాయయత్యేనాం సీతాం రామేణ ధీమతా"

ఇచ్చట 'నాయయతి' యనునది నీ- ధాతువునకు ణిజన్త రూపము. కాన నిచ్చట అణ్యంతావస్థయందు కర్తయైన రాముఁడు కర్మగాఁ గావలసియుండగా నట్లు గాక కరణమై తృతీయనుఁ బొంది "రామేణ నాయయతి" యైనది.

ఇట్లే వహధాతువునకును ఉదహరించు కొనవలయును.

ఇక బుద్ధ్యర్థ ధాతువుల కుదాహరణము లొసంగఁబడుచున్నవి.

52. "లక్ష్మణో బుధ్యతే కార్యమ్" అనునెడ అణ్యన్తావస్థయందు లక్ష్మణుఁడు కర్త. అతఁడు-

"రామస్తంబోధయత్యదః" అని 'బోధయతి' యను ణ్యన్తావస్థయందు "తం" యని కర్మయై ద్వితీయను బొందినది.

ఇఁక భక్షణార్థమునందు నుదాహరణము లొసంగబడుచున్నవి.

"రామః భక్తం భుఙ్క్తే (క్షుధాకులః)"

ఇచ్చట భుఙ్క్తే యనునది భక్షణార్థకము. దీనికి ణిచ్ రానందువలన నిది అణ్యన్తము. ఇప్పుడు దీనికి కర్త రాముఁడు.

53. రామం భోజయతి ప్రీతా సీతా సఘృతమోదనమ్".

ఇచ్చట పై ధాతువు ణిచ్‌ను పొందుట వలన "భోజయతి" యను రూపమునుఁ బొందినది. కావున నీ దశయందు రాముఁడు కర్మయై ద్వితీయనుఁ బొందుట వలన "రామం భోజయతి" యని యైనది.

54. అద భక్షణే యని "అది" ధాతువు, ఖాదృ భక్షణే యని ఖాది ధాతువు ప్రయోగింపఁబడినపుడు అణ్యంతావస్థ యందలి కర్త ణ్యంతావస్థ యందు కర్మ కానేరదు కాన, కర్తృవాచకమునకు తృతీయయే వచ్చును.

ఉదా: "రామః అన్నమత్తి": ఇచ్చట "అత్తి" యని అదధాతువు. దానికి కర్త రాముఁడు. ఇది ణిచ్ రానట్టి దశ.

"సీతా రామేణ అన్న మాదయతి" ఇది ణిచ్ వచ్చిన దశ. ఇచ్చట "ఆదయతి" యనునది ణ్యంతము. కాని పై నిషేధము ననుసరించి ఇచ్చట రాముఁడు కర్మ కానేలేదు. కాన ద్వితీయ రాక తృతీయయే వచ్చినది.

ఇట్లే- "రామః అన్నం ఖాదతి" అనునది అణ్యన్త దశ. ఇచ్చట "ఖాదతి" యనునది ణిచ్నుఁ బొందని ధాతువు కాన నీ దశయందు రాముఁడు కర్తగా నున్నాడు.

"సీతా రామేణ అన్నం ఖాదయతి" అనునెడ ఖాదృ ధాతువు ణిచ్చును బొందుట వలన, 'ఖాదయతి' యని రూపమునొందినది. అణ్యంత దశయందు కర్తయైన రాముఁడిందు కర్మత్వముచే ద్వితీయను బొందక "రామేణ ఖాదయతి ప్రియా" యని తృతీయా విభక్తి నొందినది

౫౫. శబ్దకర్మలయందు అణ్యంతావస్థయందు కర్త ణ్యంతావస్థ యందు కర్మయై ద్వితీయనుఁ బొందును.

ఉదా॥ "రామోఽసౌ శాస్త్రం పఠతి నిత్యశః"

ఇచ్చట "పఠతి" యను క్రియకు "శాస్త్రమ్" అనునది కర్మ. అది శబ్దము. కర్త రాముఁడు. ఇది ప్రథమాన్తము.

ఇచ్చట 'పఠతి' యను ధాతువునకు ణిచ్ రాగా "పాఠయతి" యను రూపము. ఈ దశయందు రాముఁడు కర్మత్వము నొందుట వలన ద్వితీయ రాగా-

"తం (రామం) గురుః పాఠయత్యేతత్" అని 'రామం పాఠయతి' యని ద్వితీయ వచ్చినది.

౫౬. హ్వేఞ్ ధాతువునకు అణ్యన్తావస్థ యందలి కర్త ణ్యంతావస్థయందు కర్మత్వము నొందదు కాన తృతీయయే వచ్చును.

ఉదా॥ "రావణం హ్వాయతే శ్రీమాన్ రామః".

"రామః" అని అణ్యన్త దశయందలి కర్త రాముఁడు ప్రథమాంతముగా నున్నాఁడు. కాని ఆక్రియకు ణిచ్ రాగా "హ్వాయయతి" యని రూపమేర్పడి-

"రావణం రిపుం రామేణ హ్వాయయ త్యేష మహాబలవిభీషణః" అని. కర్మత్వము రాకపోవుటవలన తృతీయ రాగా 'రామేణ హ్వాయయతి' యని. తృతీయ వచ్చినది.

57. అకర్మకములయందు అణ్యన్తావస్థయందు కర్త, ణ్యంతావస్థయందు కర్మయై ద్వితీయనుఁ బొందును.

ఎట్లనగా–'రామః శేతే" – ఇందు శీఙ్ ధాతువు అకర్మకము. అణ్యన్తావస్థయందు రాముఁడు కర్త. అతఁడు ణ్యన్తావస్థయందు కర్మయై–

"(తం) రామం శాయయత్యసౌ" అని ద్వితీయను బొందినది. "శేతే" యను దానికి "శాయయతి" యనునది ణ్యన్తావస్థ.

58. క్రంద–ధాతువునకు, శబ్దాయతి ధాతువునకును ప్రయోగమున అణ్యన్తావస్థ యందలి కర్త, ణ్యన్తావస్థయందు కర్మత్వమునుఁబొందక కర్తగానే యుండి తృతీయనుఁ బొందును–

ఉదా॥ అసౌ సీతా క్రన్దతే" యనునెడ క్రంద ధాతువునకు సీతకర్త, పైఁజెప్పిన విధముగా ణ్యన్తావస్థయందు "సీతయా క్రన్దయత్యసౌ" అని తృతీయను బొందినది.

ఇట్లే "శబ్దాయతి"నిఁ బ్రయోగించినపుడును నెఱుంగ వలయును.

మూలమ్ :-

హరతేశ్చ కరోతేరప్యభి వాదదృశో రపి ।
వికల్పక్లకథితః ప్రాజ్ఞై స్తదుదాహ్రియతే మయా ॥౫౯॥
పాథేయం రామచన్ద్రస్య లక్ష్మణో హరతి స్వయమ్ ।
హారయత్యేష పాథేయం లక్ష్మణం లక్ష్మణేన వా ॥౬౦॥
కరోతి లక్ష్మణః కార్యం రామః కారయతి ద్రుతమ్ ।
లక్ష్మణం కార్య మధునా లక్ష్మణేనేతి వా భవేత్ ॥౬౧॥
అభివాదయతే రామో గురుం హేతౌ తథా పునః ।
అభివాదయతే రామం గురుం రామేణ వా పితా ॥౬౨॥

అజ్ఞాం పశ్యతి రామోఽయం రామం దర్శయతే కపిః ।
అజ్ఞాం రామేణ శేత్యేవ ముదాహరణ మూహ్యతామ్ ॥ ౬౩॥
ఉక్తాదన్యత్ర నాస్త్యేవ హేతౌ కర్తుశ్చ కర్మతా ।
పాచకాశ్చపచ న్త్యన్నం పాచకైః పాచయత్యసౌ. ॥ ౬౪॥
ప్రాపయత్యేష శూద్రేణ వాహయత్యేష తేన వై ।
ఇత్యేవ మాది బోద్ధవ్య మనుక్రమపి బాలకైః ॥ ౬౫॥

అనువాదము :-

59. 'హరతి' ధాతువునకు 'కరోతి' ధాతువునకు, 'అభివాది' ధాతువునకు 'దృశి' ధాతువునకును అణ్యన్తావస్థయందలి కర్త వికల్పముగా ణ్యన్తావస్థయందు కర్మ యగును. కాన కర్మయైనపుడు ద్వితీయయు, కానపుడు తృతీయయు వచ్చును.

60. ''పాథేయం రామచన్ద్రస్య లక్ష్మణః హరతి''

ఇచ్చట అణ్యన్తావస్థయందలి కర్త లక్ష్మణుఁడు. అతనికి ణ్యన్తావస్థ యందు కర్మత్వము వికల్పముగా రాగా-

''హారయత్యేష పాథేయం లక్ష్మణం లక్ష్మణేన వా''

అని 'లక్ష్మణమ్'- అని ద్వితీయయు, వికల్పము గాన 'లక్ష్మణేన' యని తృతీయయు వచ్చినది.

61. ''కరోతి లక్ష్మణః కార్యం రామః కారయతి ద్రుతమ్''

ఇచ్చట అణ్యన్తావస్థయందు కర్త లక్ష్మణుఁడు, అతనికి ణ్యన్తావస్థయందు కర్మత్వము వికల్పముగా రాగా ''కారయతి ద్రుతమ్ లక్ష్మణం లక్షణేనవా'' ''లక్ష్మణమ్'' అని ద్వితీయయు అది వికల్పముగాన ''లక్ష్మణేన'' యని తృతీయయు వచ్చినది.

62. ''అభివాద యతే రామో గురుమ్'': ఇచ్చట గూడ నభివాదన క్రియకు అణ్యన్తావస్థయందు కర్త రాముఁడు. హేత్వవస్థ యందు అనగా- ణ్యన్తావస్థ యందు నతనికి ద్వితీయ వికల్పముగా రాగా-

''అభివాదయతే గురుం రామం రామేణ వా పితా''.

అని "రామమ్" అని ద్వితీయయు, అది వికల్పము గాన రామేణ యని తృతీయయు వచ్చినది.

63. "లఙ్కాం పశ్యతి రామోఽయమ్": ఇచ్చట అణ్యన్తావస్థయందు కర్త రాముఁడు. అతనికి ణ్యన్తావస్థయందు కర్మత్వము వికల్పముగ రాగా

"లఙ్కాం రామం దర్శయతే కపిః రామేణవా"

రామమ్ అని ద్వితీయయు, అది వికల్పముగాన నది రాని పక్షమున "రామేణ" యని తృతీయయు వచ్చినది.

64. ఇట్లు పైనఁ జెప్పఁబడిన చోటులఁ దప్ప నితర స్థలములయందు నణ్యన్త దశలోని కర్తకు ణ్యన్త దశలో కర్మత్వము రాదు. కావుననే–

"పాచకాశ్చ పచన్త్యన్నమ్" అని యణ్యన్త దశలోని కర్త యగు "పాచకైః పాచయత్యసౌ" అని ణ్యన్తదశలో కర్మత్వముఁ బొంది పాచకాః యనునది ద్వితీయనుఁ బొందక "పాచకైః" అని తృతీయనే పొందినది.

65. అట్లే – "ప్రాపయత్యేష శూద్రేణ" అని యణ్యన్త దశలోని కర్త యగు శూద్రునకు ణ్యన్తదశలో కర్మత్వము రానందు వలన తృతీయ వచ్చి "శూద్రేణ" యని యైనది.

అట్లే – దాపయత్యేష తేన వై" అను చోటఁగూడ అణ్యన్తావస్థయందు కర్తయైన "సః" యను తచ్ఛబ్దార్థమునకు ణ్యన్తదశయందు ననగా "దాపయతి" యను దశయందు కర్మత్వము వలని ద్వితీయ రాక "తేన" యని తృతీయయే వచ్చినది.

ఇవి మున్నుగఁ జెప్పని విషయములను బాలకు లెఱుంగవలయును.

మూలమ్ :-

కర్మకర్తా యథా రామే ణౌ దనన్న పచ్యతే స్వయమ్ ।
కర్తృకర్తా యథా రామో రావణం హన్తి సాయకైః ॥౭౭॥

అనుక్త కర్తా చ యథా రామేణా హన్యతే రిపుః ।
సర్వత్రతచోక్తే ప్రథమా తృతీయానుక్త కర్మణి ॥౧౭॥
నిర్వర్త్యఞ్చ వికార్యఞ్చ ప్రాప్యఞ్చేతి త్రిధా భవేత్ ।
కర్మ తత్సప్తథా జ్ఞేయ మీప్సితానీప్సితాదినా ॥౧౮॥

అని ర్వృత్తం హి యత్పూర్వం తన్నిర్వర్త్య ముదాహృతమ్ ।
యథా రామ పటం తన్తూన్తను వాయః కరోత్యసౌ ॥౧౯॥

ఘటయామి సువర్ణాని రామ చన్ద్రస్య కుణ్డలే
ఇత్యాది నిర్వర్త్య మిద మనుక్త మపి చేప్సితమ్ ॥౨౦॥

వికృతిం క్రియతే యత్తు తద్వికార్య ముదాహృతమ్ ।
రామ కాణ్డం లునాత్యేష కాణ్డకారోఽతి కౌశలీ ॥౨౧॥

సిద్ధమేవాన్యతో యత్తు ప్రాప్యతే ప్రాప్యమీదృశమ్।
యథా స్మరామి రామఞ్చ రామచన్ద్రం నమామ్యహమ్ ॥౨౨॥

కన్దర్ప శరమూఢాత్మా సీతాం హరతి రావణః
క్రోధాన్ధఃఖాదతి విషమితి ప్రాప్యమనీప్సితమ్ ॥౨౩॥

ఈప్సితా నీప్సితం ప్రాప్యం యథా బాలః క్షుధాకులః ।
భునక్తి సరజస్కాన్నం ఫలం ధూళీ మలీమసమ్ ॥౨౪॥

కృష్ణేన దుహ్యతే దుగ్ధం గౌరేషా స్త్రీ పయస్వినీ ।
ఇదఞ్చాకథితం ప్రాప్య ముక్తఞ్చేత్యేవ గమ్యతామ్ ॥౨౫॥

ఉపయోగ నిమిత్తం యత్తదేవా కథితం మతమ్ ।
కర్తృకర్మ యథా రామ స్సీతాం కారయ తీప్సితమ్ ॥౨౬॥

అనువాదము :-

66. "రామోరావణం హన్తి సాయకైః" ఇచ్చట రామః - యని కర్త చెప్పఁబడినది కాన నిది ఉక్త కర్త కుదాహరణము.

67. ఇక అనుక్త కర్త కుదాహరణము.

"రామేణాఽఽహన్యతేరిపుః" ఇచ్చట 'రిపుః' అని కర్మయే ప్రథమాన్తముగాఁ జెప్పబడినది కాని కర్త చెప్పఁబడలేదు.

అంతట కర్త చెప్పఁబడినచో ప్రథమా విభక్తి వచ్చును.

కర్త చెప్పఁబడనిచో తృతీయ వచ్చును.

ఎట్లనగా- (1) "చైత్రః ఓదనం పచతి" ఇచ్చట పచతి యను నాఖ్యాతము చైత్రునితో నన్వయించునుగాన నాఖ్యాతముచే చైత్రుఁడు చెప్పఁబడుచున్నాఁడు కాన "చైత్రః" యని ప్రథమ వచ్చినది.

(2) 'చైత్రేణ ఓదనం పచ్యతే' ఇచ్చట "పచ్యతే" యను ఆఖ్యాతముచే చైత్రుఁడు చెప్పఁబడుటలేదు. మఱేమనగా-ఓదనమ్ అను కర్మ చెప్పఁబడుచున్నది. కాన కర్త చెప్పఁబడనందువలన తృతీయ వచ్చినది.

68. కర్మ నిర్వర్త్యము, వికార్యము, ప్రాప్యము, అని మూఁడు అంగులు. అందు ప్రాప్యము——

ఈప్సితము, అనీప్సితము, ఈప్సితానీప్సితము అని ముత్తెఱంగులు. అకథితము, కర్తృకర్మ యని రెండు తెఱంగులు. మొత్తము ఏడు తెఱంగులు.

69. పూర్వము సిద్ధముకాని దానిని సిద్ధము చేసినచో అది నిర్వర్త్యము.

"రామ పటం తన్తువాయః తంతూఁకరోతి"

ఇచ్చట పూర్వము సిద్ధముకాని పటమును సిద్ధము చేయుట వలన నిది నిర్వర్త్యము.

70. "ఘటయామి సువర్ణాని రామచన్ద్రస్య కుణ్డలే"

ఇచ్చటఁగూడ పూర్వము వలె సిద్ధముగాని కుణ్డలములను సిద్ధము చేయుట వలన నీ కుణ్డలముఁగూడ నిర్వర్త్యకర్మయే యగును.

71. వికృతినిఁబొందింపఁ బడినది వికార్యము. "రామః కాణ్డం లునాత్యేవః"

ఇచ్చట కాణ్డము అనగా బాణము. దీనిని 'లునాతి' యనగా-విచ్ఛేదము చేయుట కాన కర్మయైన బాణము విచ్ఛేద వికారమునుఁ బొందినది గాన వికార్యము.

72. సిద్ధమైన దానిని మఱియొక విధముగాఁ బొందినచో నది ప్రాప్యము.

"స్మరామి రామఞ్చ రామచన్ద్రం నమామి" అనునవి ప్రాప్యములలో నీప్సితమున కుదాహరణములు.

73. "సీతాం హరతి రావణః' అను నిది యనీప్సిత ప్రాప్యమున కుదాహరణము.

74. "క్షుధాకులః బాలః సరజసాన్నం భునక్తి" యనునదియు,

"దూళీ మలీమసం ఫలం భుక్తే" యనునదియు ఈప్సితానీప్సిత ప్రాప్యముల కుదాహరణములు.

75. "కృష్ణేన దుహ్యతే దుగ్ధం గౌరేషా శ్రీ పయస్వినీ"

ఇచ్చట పయస్విని యను గోవు క్షీరమనెడి ప్రయోజనము నిమిత్తము గాన అకథితకర్మ.

76. "రామస్సీతాం కారయతి ఈప్సితమ్"

ఇచ్చట కర్తయగు సీత కర్మయు నైనది గాన కర్మకర్త యగును.

మూలమ్ :—

కరణం ద్వివిధం ప్రోక్తం బాహ్య మాభ్యన్తరం తథా ।
శరీరావయవం యత్ర దాభ్యన్తర ముదాహృతమ్ ॥౨౭॥
తద్భిన్నం బాహ్య మాఖ్యాతం తయో ర్బాహ్యం నిగద్యతే ।
రామో రావణమూర్ధానం నికృన్తతి శితైశ్శరైః ॥౨౮॥
అయోధ్యాం డోలయా యాతి జానక్యా సహ రాఘవః ।
ఆభ్యన్తరం యథా రామం మానసేన భజామ్యహమ్ ॥౨౯॥
సీతావలోకతే రామం నయనాన్తేన సస్మితమ్ ।
సానురాగ కటాక్షేణ రామస్సీతాం విలోకతే ॥౩౦॥
సమ్ప్రదానం త్రిధా ప్రోక్తం ప్రేరకఞ్చాను మన్త్రికమ్ ।
అనిరాకర్తృకఞ్చేతి తత్ర ప్రేరక ముచ్యతే ॥౩౧॥

ముక్తిం భక్తాయ రామోఽసౌ దదాతి కరుణాన్వితః ।
మహ్యం ముక్తిం ప్రదేహీతి ప్రేరణాత్ప్రేరకం మతమ్ ॥౮౨॥
అథామన్త్రితకం కిఞ్చిదుచ్యతే తాపసో వనే ।
రామాయాతిథయే దత్తే ఫలమూలే యథా విధి ॥౮౩॥
అప్రేరణాత్పృథక్తస్య చానుమన్త్రేణ కర్మణా ।
అనుమన్త్రిక మేతత్స్యా దనిరాకర్తృ కర్మకమ్ ॥౮౪॥
పఞ్చోపచారం రామాయ భక్తలోకన్న ప్రయచ్ఛతి ।
అనిరాకరణా దేత దనిరాకర్తృ కర్మకమ్ ॥౮౫॥

అనువాదము : –

77. కరణము రెండు విధములు.— -

(1) బాహ్యము (2) ఆభ్యన్తరము అని.

శరీరావయము — అభ్యన్తరమనఁబడును.

78. దానికంటె భిన్నమైనది బాహ్యమనఁబడును. అందులో బాహ్యము చెప్పఁబడుచున్నది.

"రామో రావణమూర్ధానం నికృన్తతి శితైశ్శరైః" అనుచోట శరములు కరణములు. ఇది శరీరావయవముకంటె భిన్నముగాన బాహ్యము.

79. "అయోధ్యాం డోలయా యాతి జానక్యా సహ రాఘవః"

ఇచ్చట డోల-కరణము. ఇది శరీరావయవ భిన్నము.

అభ్యన్తరమెట్లన—

"రామం మానసేన భజామ్యహమ్" ఇచ్చట మానసము శరీరావయము గాన నాభ్యన్తరము.

80. "సీతావలోకతే రామం నయనాన్తేన సస్మితమ్"

ఇచ్చట నయనాన్తము శరీరావయవము గాన అభ్యన్తర కరణము.

"సానురాగ కటాక్షేణ రామస్సీతాం విలోకతే"

(అనురాగయుక్తమైన కడకన్నుతో రాముఁడు సీతను చూచుచున్నాడు)

ఇచ్చట సానురాగ కటాక్షము శరీరావయవము. కాన నాభ్యన్తరము.

81. సమ్ప్రదానము ముత్తెఱంగులు.

(1) ప్రేరకమ్ (2) అనుమన్త్రికమ్ (3) అనిరాకర్తృకమ్ అని.

82. "ముక్తిం భక్తాయ రామోఽసౌ దదాతి కరుణాన్వితః"

కరుణతోఁగూడిన రాముఁడు భక్తునకు ముక్తినిచ్చును.

ఇచ్చట భక్తుఁడు ముక్తికి ప్రేరకుఁడు గాన ప్రేరక సమ్ప్రదానము.

83. "రామాయాతిథయే దత్తే ఫలమూలే యథా విధి"

వనమందు తాపసుడు అతిథియైన రామునకు విధిననుసరించి ఫల మూలములు నిచ్చుచున్నాఁడు.

ఇచ్చట రాముఁడు ప్రేరకుఁడుగాడు. కేవలము అనుమన్త్రణమను కర్మచే ననగా నాహ్వానాది కర్మచే నతనికి ఫలమూలముల నొసంగుటవలన నతఁడు అనుమన్త్రిక సమ్ప్రదానము.

84, 85. "పఞ్చోపచారం రామాయ భక్తలోకః ప్రయచ్ఛతి"

రామునకు భక్తజనము పఞ్చోపచారము నిచ్చును.

ఇచ్చట నీయఁబడిన పఞ్చోపచారములు నిరాకరింపఁ బడనందునవలన అనిరాకర్తృక సమ్ప్రదానము.

మూలమ్ :—

ఆపాదానం ద్విధా ప్రోక్తం చలఞ్చాచలమేవ చ ।
చలాదపాఙ్గాన్నారీణాం నిర్యాతి విషమం విషమ్ ॥౮౬॥
అచలాచ్చ యథా వృక్షాత్పత్రం రామే సతత్యధః ।
హిమాద్రేరాగతా గఙ్గా సముద్రా ద్రత్నముత్థితమ్ ॥౮౭॥
చతుర్థా చాధికరణం తత్రాభి వ్యాపకం యథా ।
రామభక్తౌ భవేన్ముక్తి స్సీతాయాఞ్చ పతివ్రతమ్ ॥౮౮॥
తథౌపశ్లేషికం రామశ్శ్రీమాన్ సింహాసనే స్థితః ।
సస్మితం వీక్షతే భూయో వైదేహీం స వనే స్థితామ్ ॥౮౯॥
అథ వైషయికం రామోఽయోధ్యాయాం వసతి స్వయమ్ ।
వనే వసతి శార్దూల స్సింహస్తు గిరిగహ్వరే ॥౯౦॥

అథ సామీపకం రామః కపిసైన్యసమన్వితః ।
అపాత్సీత్సాగరే ఘోరే గఙ్గాయాం వసతి స్వయమ్ ॥౮౧॥
నను సమ్బన్ధస్య కిం న కారకత్వ మిహోచ్యతే ।
కారకం హి క్రియాహేతు సమ్బన్ధం స్యాత్ప్రధానతః ॥౮౨॥
సాక్షాత్క్రియాభి సమ్బన్ధం కారకం హి విదుర్బుధాః ।
స్వాతన్త్ర్యస్య వివక్షాయాం స్థాలీం పచతి సేవకః ॥౮౩॥
పాచకస్య పచతీత్యాదౌ యథా చ స్యాత్స్వతన్త్రతా ।
న తథా క్వాపి సమ్బన్ధే యథా రామస్య సేవకః ॥౮౪॥

అనువాదము:-

86. అపాదానము రెండు విధములు.

(1) చలము (2) అచలము అని.

1) "చలాదపాఙ్గాన్నారీణాం నిర్యాతి విషమం విషమ్."
స్త్రీల చంచలమగు కడకంటినుండి యుపద్రవకరమైన విషము వెలువడును

ఇచ్చట స్త్రీల కటాక్షము చలమైన అపాదానము.

87. "అచలాచ్చ యథా వృక్షాత్పత్రం రామే పతత్యధః."
నిశ్చలమై చెట్టునుండి యాకు రామునిపై రాలును.
ఇచ్చట వృక్షము అచలమైన అపాదానము.

అట్లే - "హిమాద్రేరాగతా గఙ్గా" హిమాచలమునుండి గంగ వచ్చినది.
"సముద్రాద్రత్న ముత్థితమ్" సముద్రమునుండి రత్నము పుట్టినది.
ఇచ్చట హిమాద్రి, సముద్రములు అచలములగు నపాదానములు.

88. అధికరణ కారకము నలు తెఱంగులు.

(1) అభివ్యాపకము,
(2) ఔపశ్లేషికము,
(3) వైషయికము,
(4) సామీపకము. అని.

(1) అభివ్యాపకము:- "రామభక్తౌ భవేన్ముక్తిః"
(రామభక్తియందు మోక్షము వచ్చును).

ఇచ్చట "రామభక్తౌ" అనునెడ రామభక్తి అభివ్యాపకమైన అధికరణ కారకము. అట్లే-

"సీతాయాం చ పతివ్రతమ్"

(సీతయందు పతివ్రతము కలదు)

ఇచ్చట "సీతాయాం" అనునెడ సీతయు నభివ్యాపకమైన యధికరణ కారకమే. భక్తి ముక్తిని వ్యాపించినది గాన అభివ్యాపకము.

89. (2) ఔపశ్లేషికము :-

"రామః శ్రీమాన్ సింహాసనే స్థితః"

(శ్రీమన్తుఁడగు రాముఁడు సింహాసనమందుండెను)

ఇచ్చట "సింహాసనే" యనునెడ సింహాసన మౌపశ్లేషికమైన యధికరణము.

"సస్మితం వీక్షతే భూయో -
"వైదేహీం స వనే స్థితామ్"

(వనమందలి సీతను చిఱునగవుతో చూచును)

ఇచ్చట "వనే" యనునెడ వనము ఔపశ్లేషికమైన యధికరణము.

ఔపశ్లేషికమనగా నంటికొని యుండునది యని యర్థము.

శ్రీరాముఁడు సింహాసనమును, సీత వనము నంటి యున్నారు. కాన సింహాసనము, వనము ఔపశ్లేషికాధికరణములు.

90. (3) వైషయికము :-

"రామః అయోధ్యాయాం వసతి స్వయమ్"

(రాముఁడు అయోధ్యయందు వసించుచున్నాడు.)

ఇచ్చట "అయోధ్యాయామ్" అనునెడ అయోధ్య వైషయికమైన అధికరణము.

"వనే వసతి శార్దూలః"

(వనమందు శార్దూలము వసించును)

"సింహస్తు గిరి గహ్వరే"

(సింహము కొండ గుహయందు వసించును)

ఇచ్చట "వనే" యనునెడ వనము, "గిరిగహ్వరే" యనునెడ గిరిగహ్వరము వైషయికాధికరణములు.

91. (4) సామీపకము :—

"రామః కపిసైన్య సమన్వితః"

"అవాత్సీత్ సాగరే ఘోరే గఙ్గాయాం వసతి స్వయమ్"

(రాముఁడు కపిసైన్యముతోఁగూడినవాఁడై భయఙ్కరమైన సముద్రమందు నివసించును. గఙ్గయందు స్వయముగా వసించుచున్నాఁడు)

ఇచ్చట 'సాగరే' యనునెడ సాగరము సామీపకాధికరణము. "గఙ్గాయామ్" అనునెడ గఙ్గగూడ సామీపకాధికరణము. సాగరసమీపమున, గఙ్గా సమీపమున అను నర్థమున నిది సామీపకాధికరణము.

92. సమ్బన్ధమునకు కారకత్వ మిచ్చట చెప్పఁబడు చున్నదా?
కారకమనగా క్రియాహేతు సంబంధముగదా ?

93, 94. సాక్షాత్తుగా క్రియతో సంబంధము కలది కారకమని చెప్పుదురు.

"స్థాలీం పచతి సేవకః" అనునెడను,

"పాచకః పచతి" అనునెడను స్వాతంత్ర్యము వివక్షితమైనప్పుడు ఎట్లు క్రియాభి సంబంధము గలదో అట్లు షష్ఠ్యర్థ సంబంధము నందు,

"రామస్య సేవకః" ఇత్యాదులలో నట్టి స్వాతంత్ర్యము క్రియాభి సంబంధము లేదు.

మూలమ్ :

త్యాదిభిస్తద్ధితైః కృద్భి స్సమాసైశ్చ విధీయతే ।
తదేవ కారకం తత్ర ప్రథమైవ న చాన్యతః ॥౮౪॥

ఉక్తానాం హి పదార్థానాం త్యాద్యై స్సఙ్ఖ్యైవ గృహ్యతే ।
కృత్తద్ధితసమాసైశ్చ లిఙ్గసఙ్ఖ్యా విభక్తయః ॥౮౬॥

యథా రహసి రామేణ సానురాగేణ సాదరమ్ ।
ప్రియ స్తే ప్రేయసీవాచ సుధారససహోదరాః ॥౮౭॥

రిపుం జయతి రామోఽయం రామైర్వా జీయతే రిపుః ।
సీతా ముఖేన జయతే పూర్ణేన్దు వికచామ్బుజే ॥౯౮॥

రామోఽసౌ కారక స్సీతా కారికా కారకం కులమ్ ।
అత్ర కృత్కర్తరీత్యస్య లిఙ్గాదిం భజతేతరామ్ ॥౯౯॥

రామశ్చ వైయాకరణ స్సా వైయాకరణీ వధూః ।
తద్వైయాకరణం సైన్య మిత్థం భవతి తద్ధితః ॥౧౦౦॥

కృతప్రణామో రామోఽయం కృతప్రణతి తత్కులమ్ ।
సీతా కృతప్రణామైషా సమాసః కారకే కృతః ॥౧౦౧॥

ప్రకృతి ర్వికృతిశ్చాపి స్యాదుక్తాచేద్యథా తదా ।
వాచకైః ప్రకృతే స్సఙ్ఖ్యా గృహ్యతే వికృతేర్నహి ॥౧౦౨॥

ఊయన్తే తన్తవో రామ పటస్స్వర్ణాని కుణ్డలే ।
క్రియన్తే రామచన్ద్రస్య పచ్యన్తే నవతణ్డులాః ॥౧౦౩॥

తన్తవో రామచన్ద్రస్య పటోభూతాశ్చ తణ్డులాః ।
కృతా ఓదన మిత్యాదౌ లిఙ్గాదిక మపీష్యతే ॥౧౦౪॥

అయోధ్యాం నీయతే సీతా రామేణ గురుకర్మణా ।
రామోఽయం యాచ్యతే ముక్తిం మయా సంసారభీరుణా ॥౧౦౫॥

ప్రధానే కర్మణి భవే ద్వాచకో హి ద్వికర్మణామ్ ।
అప్రధానే దుహాదీనాం హేతౌ కర్తుశ్చ కర్మణి ॥౧౦౬॥

రామోఽయం యాచ్యతే పిత్రా వనం సత్యవశాత్మనా ।
గురుణా భాష్యతే శిష్య శ్శాస్త్రం వా భోజ్యతే పయః ॥౧౦౭॥

అనువాదము :-

95. త్యాదుల చేతను, తద్ధితములచేతను, కృత్తుల చేతను, సమాసములచేతను నాకారకమే విధింపఁబడును.

అందు ప్రథమయే.

96. త్యాదులచే పదార్థములయందలి సంఖ్యయే గ్రహింపఁబడును. కృత్తద్ధిత సమాసములచే లింగ–సంఖ్యా–విభక్తులు గ్రహింపఁబడును.

ఎట్లనగా—

97. "రామేణ. . . . ప్రియన్తే ప్రేయసీ వాచః"

ఇచ్చట ప్రియన్తే యను త్యాదిచే కేవల కర్మగత సంఖ్యయే చెప్పఁబడినది.

అటే

98. "రిపుం జయతి రామోఽయమ్ రామైర్వా జీయతే రిపుః"

"సీతానుజ్ఞేన జయతే పూర్ణేన్దు వికచామ్బుజే"

పైనఁ గనుపఱచిన యుదాహరణములలో త్యాదిచే అనగా—జయతి, జీయతే, జయతే యను త్యాదిచే కర్తృగత సంఖ్యయు కర్మగత సంఖ్యయు క్రమముగాఁ జెప్పఁబడినవి.

99. రాముఁడు పుంలింగము కాన అతనికి విశేషణమైనపుడు-కారక శబ్దము పుంలింగము.

"సీత" స్త్రీ లింగము గాన నామెకు విశేషణమైనపుడు కారకశబ్దము స్త్రీ లింగము.

"కులం" నపుంసకలింగము కాన దానికి విశేషణమైనపుడు కారక శబ్దము నపుంసక లింగము.

100 అట్లే—వైయాకరణ శబ్దము రామ శబ్దమునకు విశేషణమైనపుడు పుంలింగము. 'సా' యను స్త్రీలింగమునకు విశేషణమైనపుడు వైయాకరణీ, "సైన్యమ్" అను నపుంసక లింగమునకు విశేషణమైనపుడు వైయాకరణమ్ అని విశేష్య లింగములనుఁ బొందుచుండును. ఇట్లు తద్ధిత ప్రత్యయాన్తముల స్థితి.

101. ఇట్లే-సమాసమందును విశేషణము విశేష్య నిఘ్నమైయుండును. రాముఁడు విశేష్యమైనపుడు "కృతప్రణామః" యనియు, కులమ్ విశేష్యమైనపుడు "కృతప్రణతి" యనియు, "ఏషా" యని స్త్రీలిఙ్గము విశేష్యమైనప్పుడు "కృతప్రణామా" యనియు సమాసము కారకమందు చేయఁబడును.

102. ప్రకృతియు, వికృతియుఁ జెప్పఁబడినపుడు వాచకశబ్దములు ప్రకృతిసంఖ్యనే గ్రహించును గాని వికృతి సంఖ్యను గ్రహింపవు.

103. "ఊయన్తే తన్తవో రామ పటః" అనునెడ ప్రకృతి తంతువులు, వికృతి పటము.

ఇచ్చట పై క్రియాపదము "ఊయన్తే" (నేయఁబడుచున్నవి) అనునది ప్రకృతియైన తన్తువుల బహువచనమునే గ్రహించినది కాని వికృతియైన పటము సంఖ్యయగు నేకవచనమును గ్రహించలేదు.

"స్వర్ణాని కుండలే క్రియన్తే" అనుచోట ప్రకృతి స్వర్ణములు, వికృతి కుణ్డలద్వయము.

ఇచ్చట క్రియాపదము "క్రియన్తే" యనునది. ఇది ప్రకృతియైన స్వర్ణముల సంఖ్యను, అనగా—బహువచనమునే గ్రహించినది కాని "కుణ్డలే" అను వికృతియొక్క సంఖ్యయైన ద్వివచనమును గ్రహింపలేదు.

104. "తన్తవో రామ చన్ద్రస్య పటో భూతాః"
"తణ్డులాః కృతాః ఓదనమ్"

ఇత్యాది స్థలములలో భూతాః, కృతాః యని త్యాదిభిన్న ప్రత్యయాన్తములు ప్రయోగింపఁ బడినపుడు లిఙ్గసంఖ్యాదులుగూడ గ్రహింపఁబడును.

105. "అయోధ్యాం నీయతే సీతా రామేణ"
"రామోఽయం యాచ్యతే ముక్తిం మయా"

అను నీస్థలములయందు-అనగా ద్వికర్మక స్థలములయందు ప్రధాన కర్మకు కర్తృవాచకముగా ప్రథమ వచ్చును.

106. దుహాదులకు ద్వికర్మకత్వమున్నను అప్రధానమైన దానికి కర్తృవాచకముగా ప్రథమ వచ్చును.

107. ణ్యన్తమందు కర్తకు కర్మత్వము వచ్చును—
"రామోఽయం యాచ్యతే పిత్రా వనమ్"

ఇచ్చట "యాచ్యతే" అనునది దుహాదులలో చేరును ద్వికర్మకము కాన అప్రధాన కర్మయగు రామునకు ప్రథమ వచ్చినది

"శిష్యః శాస్త్రం భాష్యతే గురుణా" అను హేత్వవస్థయందు అనగా-ణ్యంతావస్థయందు అప్రధాన కర్మయగు శిష్యునకు ప్రథమ వచ్చినది.

మూలమ్ :-

వ్యవచ్ఛేద్యం విశేష్యం స్యా ద్వ్యవచ్ఛేదక మత్ర తు ।
తద్విశేషణ మాఖ్యాతం రామో దాశరథిర్యథా ॥౧౦౮॥

విశేష్యస్య చ యల్లిఙ్గం విభక్తి వచనే చ యే ।
తాని కార్యాణి యోజ్యాని విశేషణపదేష్వపి ॥౧౦౯॥

యథా దాశరథీ రామో మాం రక్షతు సమన్తతః ।
కౌసల్యానన్దనం వన్దే రామచన్ద్రం కృపార్ణవమ్ ॥౧౧౦॥

శరణ్యేన చ రామేణ దుర్జయో రావణో జితః ।
జనకేన సుతా దత్తా రామాయ బలశాలినే ॥౧౧౧॥

రామాద్ధి ధృతకోదణ్డాద్బిభేతి యుధి రావణః ।
రామస్య రావణానీకకాలస్య యుధి విక్రమః ॥౧౧౨॥

రామే విహరతి స్ఫీతా విజయశ్రీ రహర్నిశమ్ ।
జానకీ వదనామ్భోజ మధుపానమధువ్రతే ॥౧౧౩॥

యత్రోద్దేశ్య విధేయత్వం తత్రాయం నియమో న వా ।
స్యాత్తదస్యా జహల్లిఙ్గ మజహద్వచనఞ్చ యత్ ॥౧౧౪॥

రామభక్తిర్న ప్రమాణం స్యాత్కరుణాభాజనం హరిః ।
ముక్తిక్షేత్ర మియం కాశీత్యజహల్లిఙ్గ మీదృశమ్ ॥౧౧౫॥

రామ రామశ్చ సీతేయం స్త్రియ మప్సరసః ఖలు ।
రామభక్తిర్ముక్తిగృహా అజహద్వచనం యథా ॥౧౧౬॥

బహువ్రీహి సమాసో హి స్వలిఙ్గాని జహాత్యసౌ ।
సర్వాదయో విశేష్యస్య లిఙ్గాదిక ముపాసతే ॥౧౧౭॥

అఙ్గీకృత ప్రణామోఽయం రామో వీక్షిత దారకః ।
అనాదృతాప్సరా స్సోఽయమిత్యాద్యమవగమ్యతామ్ ॥౧౧౮॥

ఉపమానోపమేయత్వం స్యాద్భేదో లిఙ్గసఙ్ఖ్యయోః ।
అభిన్నైవ విభక్తి స్స్యా దుపమానోపమేయయోః ॥౧౧౯॥

లిఙ్గభేదే యథా రామపత్నీ ముద్గతిఙ్గపరమ్
మత్తమాతఙ్గవత్సీతా మఞ్జా వాగ్వర పుష్పవత్ ॥౧౨౦॥

యథా వచన భేదే చ కన్దర్ప ఇవ సున్దరాః।
యూయం యువానో రామస్య భక్తా అహమివోత్తమాః ॥౧౨౧॥
త్వాం రామమివ పశ్యామి రామేణేవ త్వయా జితాః।
దుర్జయా శ్శత్రవ స్సర్వే రామాయేవ నమోఽస్తుతే ॥౧౨౨॥
త్వత్తో రామాదివాశేషా రణే భీభ్యతి శత్రవః।
రామస్యేవ వవహ్యేషా కీర్తి స్త్రైలోక్యగామినీ ॥౧౨౩॥
త్వయి రామ ఇవ ప్రీతిం భజన్తే సకలా జనాః।
ఏవం లిఙ్గత్రయే పి స్యా ద్వచన త్రితయేపి చ ॥౧౨౪॥

అనువాదము :-

విశేషణ విశేష్య వివరణము

108. విశేష్యము వ్యవచ్ఛేద్యము - అనగా-వేఱుచేయఁబడునది. విశేషణము వ్యవచ్ఛేదకము అనగా-వేఱుచేయునది.

"రామః దాశరథిః" అనునెడ విశేష్యమైన రాముఁడు విశేషణమైన "దాశరథిః" యను పదముతో వేఱు చేయఁబడుచున్నాఁడు. రామః-అనగా-బలరాముఁడా? పరశురాముఁడా? యని సంశయము రాగా దాశరథిః-అన-దశరథ పుత్రుఁడైన రాముఁడని చెప్పుటచే సంశయ నివృత్తి కల్గి బలరామాదులనుండి దశరథ పుత్రుఁడగు రాముఁడు వేఱుచేయఁబడును.

109. విశేష్య వాచకపదమునకు నేది లిఙ్గమో, ఏది విభక్తియో, ఏది వచనమో, అవియే విశేషణ వాచకముల కుండవలెను.

110. "కౌసల్యానన్దనం వన్దే రామచన్ద్రం కృపార్ణవమ్"

ఇచ్చట రామచన్ద్రం అని ద్వితీయాన్తము, విశేష్యవాచకము. దీనికి కౌసల్యానన్దనమ్,కృపార్ణవమ్ అను ద్వితీయాన్తములగు శబ్దములు విశేషణ వాచకములైనవి. ఇచ్చట విశేష్య వాచకమగు రామచన్ద్రునకు విశేషణ వాచకములగు కౌసల్యానన్దన, కృపార్ణవ శబ్దములకు సమాన విభక్తికత్వము, సమాన లిఙ్గత్వము, సమాన వచనత్వము గలవు.

111. అట్లే—"శరణ్యేన రామేణ" అను చోట విశేషణ వాచకమగు "శరణ్య" శబ్దము "రామేణ" అను విశేష్య వాచకము రెండును పుంలిఙ్గములు తృతీయా విభక్తి యుక్తములు, ఏకవచనా శ్రయములు కాన సమాన విభక్తి లిఙ్గ వచనములని సిద్ధించినవి.

అట్లే - దుర్జయః, రావణః అనునవి క్రమముగా—విశేషణ వాచకము, విశేష్య వాచకము. రెండును ప్రథమాన్తములుగా నున్నవి. రెండును పులిఙ్గములు కాన సమాన లిఙ్గకములు. రెండును ఏకవచనములు కాన సమానవచనకములు.

అట్లే-"బలశాలినే రామాయ" అను నీ రెండును చతుర్థ్యన్త విశేషణ విశేష్యములు.

112. అట్లే-"ధృతకోపాత్ రామాత్" అను నీ రెండును పఞ్చమ్యన్త విశేషణ విశేష్యములు.

అట్లే - "రావణానీకకాలస్య రావణస్య" అను నీ రెండును - షష్ఠ్యన్త విశేషణ విశేష్యములు.

113. అట్లే-"విహరతి రామే" అను నీ రెండును సప్తమ్యన్త విశేషణ విశేష్యములు.

ఇట్లే - తక్కిన స్థలములలోను నూహించు కొనవలసినది.

114. విశేష్య విశేషణములకు ఉద్దేశ్య విధేయ భావస్థలముల యందు సమాన విభక్తికత్వ, సమాన లిఙ్గత్వ, సమాన వచనకత్వ నియమములు లేవు. ఉద్దేశ్యమైన విశేష్యముకాని, విధేయమైన విశేషణముకాని తమతమ లిఙ్గములను వీడవు. కాన నివి యజహల్లిఙ్గములై యుండును.

ఎట్లనగా—

115. "రామభక్తిః ప్రమాణం స్యాత్"

ఇచ్చట రామభక్తి ఉద్దేశ్యము; ప్రమాణము విధేయము. రామభక్తి నుద్దేశించి ప్రమాణత్వము విధింపఁబడినది. కావున నివి ఉద్దేశ్య విధేయస్థలములు. ఇచ్చట విశేష్య వాచకమైన రామభక్తి శబ్దము స్త్రీలిఙ్గమైనను విధేయవిశేషణ వాచకమగు ప్రమాణశబ్దము తన నపుంసక లిఙ్గమును వీడలేదు.

అత్రైవ— "హరిః కరుణాభాజనమ్" అను చోట హరి ఉద్దేశ్యము. కరుణా భాజనమ్ విధేయము. ఇచ్చట హరియందు కరుణాభాజనత్వము విధింపఁబడినది. కాన హరి శబ్దము తన పుంలిఙ్గమును, కరుణా భాజన శబ్దము తన నపుంసక లిఙ్గమును వీడనందువలన నివి యజహల్లిఙ్గములకు ఉదాహరణములు.

ఇట్లే - "ముక్తి క్షేత్రమియం కాశీ" యను చోట నుద్దేశ్యమైన కాశియు, విధేయమైన ముక్తిక్షేత్రము తమతమ లిఙ్గములను వీడలేదు.

"సీతా రామదారాః" అను చోట సీత ఉద్దేశ్యము, ఏకవచనము. దారాః నిత్య బహువచనము. ఇచ్చట సీతయందు రామ దారత్వము విధేయము. కాన నిచ్చట విశేష్య వాచకమగు సీతా శబ్దము ఏక వచనత్వమును, విశేషణవాచకమైన రామదారశబ్దము తన బహుత్వమును వీడలేదు గాన నివి యజహద్వచనములు.

116. అత్రైవ—"స్త్రీ ఇయం అప్సరసః ఖలు" అనునెడ ఉద్దేశ్యవాచకము స్త్రీ శబ్దము. ఇది ఏకవచనము. "అప్సరసః" అనునది నిత్యబహువచనము కాన నివిగూడ పూర్వమువలె నజహద్వచనమున కుదాహరణములు.

"రామభక్తిః ముక్తిగృహాః" ఇచ్చట రామభక్తి శబ్దము ఏకవచనము. ముక్తిగృహశబ్దము నిత్యబహువచనము. కాన నివిగూడ పూర్వమువలె నజహద్వచనమున కుదాహరణములు.

117. బహువ్రీహిసమాసము తన లిఙ్గములను గోల్పోవును. సర్వాది శబ్దములు విశేష్యలిఙ్గములనుఁ బొందుచుండును.

బహువ్రీహి కుదాహరణములు :-

"అఙ్గీకృత ప్రణామః అయమ్"-

అఙ్గీకృతాః ప్రణామాః యేన సః - అఙ్గీకృత ప్రణామః. ఇది అన్యపదార్థ ప్రధానము - అయమ్ అనునది అన్యపదార్థము. ఇది పుంలిఙ్గము కాన దీనికి విశేషణమైన బహువ్రీహియు పుంలిఙ్గమే యగును.

అత్రైవ—

118. "వీక్షిత దారకః రామః"

వీక్షితాః దారకాః యేన సః—వీక్షిత దారకః. ఇచ్చట రాముఁడు అన్య పదార్థము. ఇచ్చటకూడ పూర్వమువలె "వీక్షితదారకః" యను బహువ్రీహి అన్య పదార్థమైన రామునియొక్క లిఙ్గమునుఁ బొందినది.

అనాదృతా అప్సరసః యేన సః అనాదృతాప్సరాః.

ఇచ్చట పూర్వమువలె బహువ్రీహి అన్య పదార్థలిఙ్గమును స్వీకరించుచున్నది.

119. లిఙ్గ సంఖ్యలకు భేదమున్నప్పుడును ఉపమానోపమేయ భావమేర్పడును.

120. ఒకచోట విభక్తి భేదము లేకపోయినను ఉపమానోపమేయ భావముండును.

"రామపత్నీ మత్తమాతఙ్గవత్"

ఇచ్చట ఉపమేయమైన రామపత్ని స్త్రీలిఙ్గము. ఉపమానమైన మత్తమాతఙ్గము పుంలిఙ్గము. కాన లిఙ్గభేదములో నుపమానోపమేయ భావమున కిది యుదాహరణము.

అట్లే—

"మఞ్జువాక్ వరపుష్పవత్" అనునెడ మఞ్జువాక్ - అయిన సీత ఉపమేయము (వరపుష్పమివ) వరపుష్పవత్. వరపుష్పము ఉపమానము.

ఇచ్చట ఉపమేయమైన సీత స్త్రీలిఙ్గము. ఉపమానమైన వరపుష్పము నపుంసక లిఙ్గము.

ఇదియు పూర్వమువలె లిఙ్గభేదమున కుదాహరణము.

121. "కన్దర్ప ఇవ సున్దరాః"
"యువానో రామస్య భక్తా అహమివ"

ఇవి వచనభేదమందలి యుపమానోపమేయ భావమున కుదాహరములు.

122, 123, 124. "త్వాం రామమివ పశ్యామి"
"త్వయా రామేణ వఞ్చితాః శత్రవః"

"రామస్యేవ తవ కీర్తిః త్రైలోక్య గామినీ" అను మున్నగు నుదాహరణ. ములలో నుపమానోపమేయములు సమానములైన విభక్తులు లింగములు వచన ములు గల్గియున్నవి.

మూలమ్ :

వింశత్యాద్యా స్సదైకత్వే సఙ్ఖ్యా స్సఙ్ఖ్యేయ సఙ్ఖ్యయోః ।
సఙ్ఖ్యాయన్తే యదా సఙ్ఖ్యాస్తదా ద్విత్వాదికం భవేత్ ॥౧౨౫॥
వింశతీ రామభక్తా స్స్యు ర్వింశతీ రామభక్తయః ।
సహస్రం రామభక్తా స్స్యుశ్శతం రామస్య భక్తయః ॥౧౨౬॥
లక్షఞ్చ రామభక్తా స్స్యుః కోటీ రామస్య భక్తయః ।
సఙ్ఖ్యాయన్తే యదా ద్విత్వాత్తదా ద్విత్వాదికం భవేత్ ॥౧౨౭॥
యథా వింశతయ స్త్రిస్రో రామభక్తాశ్చ తాని చ ।
చత్వారి భక్తయస్తిస్రస్తిస్రస్సైన్యాని కోటయః ॥౧౨౮॥
సముచ్చయేన వాక్యైశ్చ ద్వన్ద్వానాం వా ద్వయోశ్చ వా ।
లిఙ్గఞ్చ యా శ్రితా సఙ్ఖ్యా వాచకానాం వికల్పతః ॥౧౨౯॥
శ్రీమాన్రామశ్చ సీతా చ వనం గచ్ఛతి గచ్ఛతః ।
రామశ్చ లక్ష్మణశ్చాపి భరతశ్చ ప్రయాతి హి ॥౧౩౦॥
ప్రయాన్తి వా పురీం స్వీయాం జేతా జేతార ఏవ వా ।
తేజస్వినశ్చ తేజస్వీ గుణీ గుణిన ఏవ చ ॥౧౩౧॥
పురుషేషు త్రిషు భవేద్య ఏవ పురుషః పరః
సముచ్చయే స ఏవ స్యాత్సఙ్ఖ్యా చాపి తదాశ్రితా ॥౧౩౨॥
యథా రామశ్చ సీతే త్వం గచ్ఛతో విజనం వనమ్ ।
రామ స్త్వమహ మప్యాశు గచ్ఛామో గురుశాసనాత్ ॥౧౩౩॥
అహఞ్చత్వఞ్చ రామశ్చ గచ్ఛామో నిర్జనం వనమ్ ।
ప్రథమాదిక్రమాదేవ ప్రతీపోచ్చరితేపి చ ॥౧౩౪॥

అనువాదము :—

125. వింశతి మున్నగు శబ్దములు గణింపఁ దగిన వస్తువునుఁ జెప్పినను, కేవలము సంఖ్యనుఁ జెప్పినను నెల్లప్పుడు నేకవచనము నందుండును. ఎప్పుడవి లెక్కింపఁబడునో అనగా—

ఏకా వింశతిః, ద్వే వింశతీ, త్రిసః వింశతయః అని గణింపఁబడునో, అప్పుడు ఏకవచన, ద్వివచన, బహువచనాదులను బొందుచుండును.

126, 127. కేవలము గణింపఁ దగినవానియందు ప్రయోగింపఁబడి నప్పుడు ఉదాహరణములు:-

వింశతిః రామభక్తాస్సన్తిః
వింశతిః రామభక్తయః.
సహస్రం రామభక్తాస్సన్తిః
శతం రామభక్తాః సన్తిః
లక్షం రామభక్తాః సన్తిః
కోటిః రామస్య భక్తయః,

ఇత్యాద్యుదాహరణములయందు పైనఁ జెప్పఁబడిన నియమము తెల్లమగు చున్నది. వింశతి - సహస్ర - శత - లక్ష - కోటి శబ్దములు ఎన్నింటినిఁ జెప్పినను నవి యేకవచనమునందే యున్నవి.

128. ఎప్పుడు వింశతి మున్నగు శబ్దములు ద్విత్వము నుండి లెక్కింపఁబడునో, అప్పుడు ద్వివచనాదులనుఁ బొందుచుండును.

(1) ద్వే వింశతీ రామభక్తయః.
(2) తిస్రో వింశతయః రామభక్తాః
(3) చత్వారి శతాని భక్తయః
(4) తిస్రః కోటయః సైన్యాని.

ఇచ్చట ద్వే యని ద్విత్వవాచకముతోఁడను త్రిసః అని త్రిత్వ వాచకము తోఁడను వింశతి శబ్దము ప్రయోగింపఁబడుట వలన వింశతీ, యని ద్వివచనము, వింశతయః అని బహువచనము వచ్చినది.

అట్లే చత్వారి యని చతుష్ట్వ వాచకముతోఁడ శతశబ్దము ప్రయోగింపఁ బడుట వలన "శతాని" యని బహువచనము వచ్చినది.

అట్లే "తిస్రః" యని త్రిత్వవాచకముతోఁ బ్రయోగింపఁబడుట వలన కోటి శబ్దమునకు బహువచనము వచ్చి "కోటయః" అని రూపమేర్పడినది.

129. రెండుమూడు లేక పెక్కు పదముల సమూహముతో వాక్య మేర్పడినపుడు, లిఙ్గవచనములు వికల్పముగా వచ్చుచుండును.—

130. "శ్రీమాన్ రామః సీతా చ వనం గచ్ఛతి గచ్ఛతః"

ఇచ్చట రాముడు, సీత యను కర్తలిద్దఱున్నను అవి ప్రత్యేకముగా క్రియతో నన్వయించినచో నేక వచనము, సమూహముగా నన్వయించినచో ద్వివచనము వచ్చును. ప్రత్యేకముగా నన్వయించినప్పుడు "గచ్ఛతి" యనియు, సమూహముతో నన్వయించి నప్పుడు "గచ్ఛతః" యని ద్వివచనము వచ్చినవి.

అట్లే—'రామశ్చ, లక్ష్మణశ్చ, భరతశ్చ పురీం ప్రయాతి, ప్రయాన్తి వా'

అనునెడ రాముఁడు, లక్ష్మణుఁడు, భరతుఁడు ప్రత్యేకముగా క్రియతో నన్వయించినచో "ప్రయాతి" యని ఏకవచనము, సమూహముగా నన్వయించి నచో "ప్రయాన్తి" యని బహువచనము వచ్చినవి.

131. అట్లే—"రామశ్చ, లక్ష్మణశ్చ, భరతశ్చ జేతా, జేతారౌ, జేతారః వా."

రామ—లక్ష్మణ—భరతులు ప్రత్యేకముగా 'జేతా' యను విశేషణముతో నన్వయము పొందినచో, "రామః-లక్ష్మణః భరతశ్చ జేతా" యని యగును. రామ-లక్ష్మణ-భరతులలో నిఱువురు జేతా యను విశేషణముతో నన్వయము బొందినచో "రామలక్ష్మణౌ జేతారౌ" అనియు; రామ-లక్ష్మణ భరతులు ముప్వురు కలసి జేతా యను విశేషణముతో నన్వయముఁ బొందినచో "రామ లక్ష్మణ భరతాః జేతారః" యనియు నగును.

అట్లే-"రామః లక్ష్మణః భరతశ్చ తేజస్వీ తేజస్వినౌ, తేజస్వినశ్చ"

అనునెడ ప్రత్యేకముగా విశేషణ మగు తేజస్వి శబ్దముతో నన్వయ మేర్పడినచో 'తేజస్వీ' యని యేకవచనము, వారిలో నిఱువురికి విశేషణముతో నన్వయమేర్పడినచో "తేజస్వినౌ" అని ద్వివచనము, వారిలో నందఱికి విశేషణముతో నన్వయ మేర్పడినచో "తేజస్వినః" అని బహువచనము వచ్చును.

ఇట్లే-గుణీ, గుణినౌ గుణినః. అనునెడ గూడ ప్రత్యేకాన్వయ మందును సముదాయాన్వయ మందును వచనభేదముల నెఱుంగునది.

182 సముదాయ ఘటిత వాక్యములందు ప్రథమ-మధ్యమ-ఉత్తమ పురుషములలో నే పురుషము పరముగా నుండునో, ఆ పురుషము క్రియకు వచ్చును. వచనము గూడ దానినిఁబట్టి వచ్చును.

183. ఎట్లనగా-"రామశ్చ సీతే! త్వం గచ్ఛథః వనమ్"

ఇచ్చట రాముఁడు-ప్రథమ పురుషము; సీతే త్వం-మధ్యమ పురుషము కర్తలైనను చివర చెప్పఁబడినది "సీతే త్వమ్" అని మధ్యమ పురుషము. గాన క్రియ "గచ్ఛథః" అని మధ్యమ పురుషమైనది. కర్తలిద్దఱు గాన ద్వివచనము వచ్చినది. అనగా-ప్రథమ పురుష మధ్యమపురుషములలో పరమైనది మధ్యమ పురుషము గాన దానినిఁబట్టి పురుషము వచ్చినది.

184. అట్లే-"రామః త్వం, అహమపి గచ్ఛామః"

అనునెడ "రామః" యని ప్రథమపురుషము "త్వమ్" అని మధ్యమ పురుషము, అహమ్ అని ఉత్తమ పురుషము కర్తలైనను క్రమముగా పరమైనది "అహమ్" అను నుత్తమ పురుషయే కాన దానిననుసరించి "గచ్ఛామః" యని క్రియ యుత్తమ పురుషమైనది. కర్తలు పెక్కండ్రు గాన బహువచనము వచ్చినది.

వాక్యము, ప్రథమ పురుషకర్తను, మధ్యమ పురుషకర్తను, ఉత్తమ పురుషకర్తను ప్రథమాది క్రమమువదలి విపరీతముగా అనగా-తలక్రిందులుగాఁ జెప్పినను, అనగా-తొలుత ఉత్తమ పురుషకర్తయైన "అహమ్"ను, మధ్యమ పురుషకర్తను తర్వాతను, ప్రథమ పురుష కర్తను చివరను చెప్పినను ప్రథమాది పురుషక్రమముగనే కర్తలను ఏర్పఱచుకొని క్రియకు పురుషములఁ జెప్పవలయును. అనగా - ప్రథమ మధ్యమోత్తమ పురుషములలో నుత్తమ పురుషము ప్రథమోపాదేయము, తర్వాత మధ్యమ పురుషము, తర్వాత ప్రథమ పురుషమని యాశయము.

ఉదా॥ "అహం చ త్వం చ రామశ్చ గచ్ఛామో వనమ్"

ఇచ్చట ఉత్తమ పురుష కర్తయైన "అహం" అనునది మొదటను, మధ్యమపురుష కర్తయగు "త్వం" రెండవదిగను, ప్రథమ పురుషకర్తయగు

"రామః" అనునది చివరకుఁ ప్రయోగింపఁబడినను అనగా విపరీతముగాఁ ప్రయోగింపఁబడినను, "రామశ్చ త్వం చ అహం చ" అని క్రమము నేర్పఱచు కొనియే "గచ్ఛామః" యని ఉత్తమ పురుష బహువచనమే చెప్పఁబడినది.

మూలమ్ :-

ముఖ్యో గౌణో లాక్షణికస్స ప్రయోగస్త్రివిధో భవేత్ ।
ముఖ్యస్స్వార్థేన సమ్బద్ధో యథా త్వన్నం రఘూద్వహః ॥౧౩౫॥

గుణయోగా ద్భవేద్గౌణో రామక్రోధో విషం మహత్ ।
రావణం ప్రత్యయం రామః సింహశ్చ కరిణం ప్రతి ॥౧౩౬॥

స్వార్థాన్వయస్య బాధేన తాత్పర్యస్యాను రోధతః ।
లక్షణా కల్ప్యతే సాపి ద్వివిధా స్యాత్ప్రయోగతః ॥౧౩౭॥

జహత్స్వార్థాఽజహత్స్వార్థా తత్రాద్యా కథ్యతే మయా ।
స్వార్థత్యాగో భవే ద్యత్ర జహత్స్వార్థేతి సా యథా ॥౧౩౮॥

రామో వసతి పాథోధౌ యమునాయాం జనార్దనః ।
యష్టీర్భోజయ ఖడ్గాంశ్చ ఖట్వా వదతి సంసది ॥౧౩౯॥

యత్ర స్వార్థాపరిత్యాగోఽజహత్స్వార్థా చ సా యథా ।
ఛత్రిణో యాన్త్యమీ కాశీం కాకేభ్యో దధి రక్ష్యతామ్ ॥౧౪౦॥

పదార్థే ప్యపదార్థేఽపి తాత్పర్యాల్లక్షణాన్వయః ।
ఏవం సర్వత్ర బోద్ధవ్య మనుక్త మపి బాలకైః ॥౧౪౧॥

అత్రైకత్వ మతన్త్రం స్యా ద్భోజనే నాతి మానతా ।
బ్రాహ్మణా న్భోజయేత్యుక్తే శ్రోతా త్రీన్ భోజయత్యసౌ ॥౧౪౨॥

జాతి-వ్యక్తి పరత్వేన ద్విధా శబ్దప్రవర్తనమ్ ।
తత్ర జాతిపరత్వేన యథా త్వం భోజయా తిథిమ్ ॥౧౪౩॥

జాత్యా భోజయితుం నైవ శక్యో మిత్యవ ధార్యతామ్ ।
త్రీనేవ భోజయిత్వా తు తాత్పర్యానవధారణే ॥౧౪౪॥

తాత్పర్యవిషయే శబ్దస్స ప్రమాణ మితి నిశ్చితః ।
శ్రోతా తదనుసారేణ శాబ్దబోధే ప్రవర్తతే ॥౧౪౫॥

విశేష్యక్రియయా యత్స్యా దుక్తం కర్మాదికం పునః ।
విశేషణక్రియాప్యాహ తదేవేతి వినిశ్చితమ్ ॥౧౪౮॥
యథా భుక్త్వా వనం రామః ప్రయాతి సహ భార్యయా ।
రామేణ గమ్యతేఽయోధ్యా వనాద్భుక్త్వా ఫలాని చ ॥౧౪౯॥

అనువాదము :-

135. ప్రయోగము మూడు విధములు-

(1) ముఖ్యము (2) గౌణము (3) లాక్షణికము అని.

వాచ్యార్థముతో సంబంధమున్నచో ముఖ్యము. ఎట్లనగా-

"రఘూద్వహః అన్నమ్, అత్తి" ఇచ్చట రఘూద్వహ శబ్దమునకుముఖ్యార్థము శ్రీ రాముఁడు. అన్నమ్ – అనుదానికి ముఖ్యార్థము అన్నము. అత్తి యను దానికి ముఖ్యార్థము తినుచున్నాఁడు. కాన నీ వాక్యమున పదములన్నియు ముఖ్యార్థములయందే యున్నందువల వాని సంబంధము ముఖ్యార్థసంబంధమైనది. అందువలన నిది ముఖ్య ప్రయోగ మగుచున్నది.

136. గుణములతో యోగమున్నప్పుడు గౌణప్రయోగము.-

"రామక్రోధో విషం మహత్"

ఇచ్చట రాముని కోపము గొప్ప విషమని చెప్పఁబడినది. కాని కోపము విషమెట్లగును గాన, విషమనగా – విషమునందెట్టి గుణముగలదో యట్టి గుణమునుఁ గల్గినదని యర్థము, కాన నిట్టి గుణసంబంధము వలన నిది గౌణ ప్రయోగము.

అట్లే-

"రావణంప్రతి రామః సింహః కరిణంప్రతి"

ఏనుగునకు సింహమెట్లో, అట్లే రాముఁడు రావణునికి సింహము.

ఇచ్చట రాముఁడు సింహము కాక పోయినను, సింహములోని క్రౌర్యాది గుణములనుఁ బట్టి సింహమగు చున్నాడు. ఇట్టి గుణయోగముచే నిదియు గౌణ ప్రయోగము.

137. ముఖ్యార్థమునకు బాధ యేర్పడినను తాత్పర్యము ననుసరించి లక్షణ చెప్పఁబడును. అట్టి లక్షణము ననుసరించి చెప్పఁబడు నర్థము లాక్షణికము.

ఈ లక్షణము రెండు విధములు :—

(1) జహత్స్వార్థ

(2) అజహత్స్వార్థ యని.

ఎందు ముఖ్యార్థము విడిచేయఁబడునో, యది జహత్స్వార్థ. అనగా- జహత్ స్వార్థః యస్యాం సా యను విగ్రహము ననుసరించి విడచుచున్న స్వార్థము గలదని యర్థము.

१३७. దీనికి ఉదాహరణములు —

(1) రామో వసతి పాథోధౌ

(2) యమునాయాం జనార్దనః (వసతి)

(3) యష్టీః భోజయ

(4) ఖడ్గాంశ్చ భోజయ

(5) ఖట్వా వదతి సంసది.

1. రాముఁడు సముద్రమందు వసించుచున్నాడని మొదటిదాని కర్థము. సముద్రమునందు నివసించుట సాధ్యముకాదు. కావున నన్వయబాధచే, పాథోధి శబ్దమునకు లక్షణచే పాథోధి తీరమని యర్థము జెప్పవలయును. లక్షణచే నిది చెప్పఁబడినది. కాన నిది లాక్షణికమైనది. ఇందు "పాథోధి" శబ్దముయొక్క ముఖ్యార్థమైన "సముద్రము" విడువబడినదై, తత్తీరమే గ్రహింపఁబడినది కాన నిది జహత్స్వార్థయైనది.

2. "యమునాయాం జనార్దనః వసతి" ఇచ్చట యమునానదియం దుండలేడు గాన నన్వయబాధచే యమునాశబ్దమునకుఁ బైవిధముగనే "యమునా తీరమను" నర్థమును లక్షణచేఁ జెప్పుట మున్నగునవి పైవిధముగా నూహ్యము.

3. "యష్టీః భోజయ" ఇచ్చట యష్టులను అనగా-దండములను భుజింపఁ జేయుమని యర్థము. దండములచేతనములు గాన భుజింపవు కాఁబట్టి యీ యన్వయానుపపత్తిచే యష్టిశబ్దమునకు యష్టిధరులయందు అనగా - దండ ధారులయందు లక్షణ చెప్పగా, దండ ధారులు చేతనులు గాబట్టి భుజింపగలరు. గాన ననుపపత్తి తొలగును. ఇందును పూర్వమువలె ముఖ్యార్థమైన యష్టులు విడువబడినవై యష్టిధరులు గ్రహింపఁ బడినందు వలన నిదియు జహత్స్వార్థ.

4. ఇట్లే- "ఖడ్గాంశ్చ భోజయ" యనునెడగూఁడ ఖడ్గము లచేతన ములు గాన ఖడ్గధారుల యందు లక్షణఁ జెప్పుకొనవలయును.

5. ఖట్వా వదతి సంసది

ఇచ్చట సభయందు మంచము మాట్లాడు చున్నదని యర్థము. మంచము చేతనము గాన నన్వయానుపపత్తిచే ఖట్వాశబ్దమునకు లక్షణచే, ఖట్వారూఢుల యందు లక్షణనుఁ జెప్పుకొన వలయును. అనగా - మంచమందలి జనులు మాటాడు చున్నారని యర్థము. ఇందు గూడ వాచ్యార్థమైన మంచము విడువఁ బడి మంచమందలి జనులనే గ్రహించినందువలన నిదియు జహత్స్వార్థ.

140. ఎందు స్వార్థము అనగా - ముఖ్యార్థము విడువఁబడదో యది అజహత్స్వార్థ. "అజహత్ స్వార్థః యస్యాం సా" అను విగ్రహము ననుస రించి, విడువని స్వార్థమును గలది యని యర్థము.

"ఛత్రిణో యాన్తి అమీ కాశీమ్" అనుచోట ఛత్రులనగా గొడుగులను ధరించినవారు. వారు కాశికిఁ బోవుచున్నారని యర్థము.

గొడుగులను ధరించినవారిలో కొందఱికి గొడుగులు లేకపోయినను "ఛత్రిణః" యని గొడుగులు ధరించిన వారితోనే వారును నంతర్భవింతురు. కాన "ఛత్రి" శబ్దమునకు ఛత్రి - అచ్ఛత్రి సమూహమను నర్థమును లక్షణచేఁ జెప్పవలయును, కాన "ఛత్రిణః" అనగా - గొడుగులను ధరించినవారును, ధరింపని వారును అని యర్థము. అనగా ఛత్రి - అచ్ఛత్రి సమూహమని యర్థము. ఇచ్చట ఛత్రులు - ఛత్రరహితులు "ఛత్ర" శబ్దతాత్పర్య విషయులు కావున తాత్పర్యానుపపత్తిననుసరించి యిచ్చట లక్షణయని యరయవలయును.

అట్లే—

"కాకేభ్యో దధి రక్ష్యతామ్" అనునెడ కాకులనుండి పెరుగును కాపాడు మను నర్థమున్నను, కాకభిన్నములనుండియు పెరుగు కాపాడవలసిన యర్థము గూడ దానికిఁ జెప్పవలయును. ఏల యనగా పెరుగును అన్నింటినుండి రక్షింప వలసినదనియే యా వాక్యముయొక్క తాత్పర్యము కాన 'కాక' శబ్దముచే కాక భిన్నములగు మార్జాలాదులుగూడ ననగా దధ్యుపఘాతకము లన్నియు లక్ష్యము లగును. పై రెంటియందును క్రమముగా ముఖ్యార్థమైన ఛత్రులు, కాకములు

విడువఁబడక నందువలన నివి యజహత్స్వార్థలగును. పదమున కర్థములైన "ఛత్రి" "కాకము"ల యందును, పదముల కర్థములు గాని "అచ్ఛత్రి" "దధ్యుపఘాతకములు" యందును తాత్పర్యముచే లక్షణ యన్వయించును.

141. ఇట్లు అన్ని స్థలముల యందును చెప్పిన వానిని వారలు గ్రహింపవలయును.

142. జాతివాచక శబ్దములలోని ఏకవచనము అప్రయోజనము.

"బ్రాహ్మణాన్ భోజయ" ఇత్యాది స్థలములయందు కనీసము ముగ్గురు బ్రాహ్మణులను భుజింపఁ జేయుటతో బహువచనము విశ్రాన్తి నొందును గాన బ్రాహ్మణాధిక్య ప్రసక్తి లేదు.

143, 144. లోకమున శబ్దములు రెండు విధములు.

(1) జాతివాచకములు

(2) వ్యక్తివాచకములు అని.

కావున "త్వం భోజయ అతిథిమ్" అని చెప్పినప్పుడు "అతిథిమ్" అను దానిని జాతివాచకముగాఁ దీసుకొనినచో అతిథిత్వ జాతితోఁగూడినది అసంఖ్యాకము గాన నందరిని భుజింపఁ జేయుట యశక్య మగుటవలనను "అతిథీన్ భోజయ" అనునెడు వక్త తన తాత్పర్యమునుఁ దెలుపనందువలన ముగ్గురిని భుజింప జేయవచ్చును.

145. ఏలయనగా- తాత్పర్యము గోచరమైనప్పుడే శబ్దము ప్రమాణము. అట్టి శబ్దమువలననే శాబ్దబోధమును శ్రోత పొందును.

146. విశేష్యక్రియచే నేయే కర్మాదులు చెప్పఁబడునో విశేషణ క్రియచేతను నవియే చెప్పఁబడును.

147. "భుక్త్వా వనం రామః ప్రయాతి సహ భార్యయా" అను విశేష్య క్రియయందలి కర్మాదులే-

"రామేణ గమ్యతేఽయోధ్యా వనాత్ భుక్త్వా ఫలాని చ" యను విశేషణ క్రియయందును నవియే చెప్పఁబడుచున్నవి.

మూలమ్ :-

ఉక్తమేవోక్తతాం యాతి క్వచిదుక్త మనుక్తతామ్ ।
అనుక్త మపి చోక్తం స్యా త్క్వచిదేవ పదాన్తరైః ॥౧౪౮॥
ఓదనః పచ్యతే దృష్టో మయా సత్పురుషోఽప్యయమ్ ।
ఆరూఢవానరో వృక్ష శ్ఛిద్యతే దృశ్యతేఽపి చ ॥౧౪౯॥
పటోఽయం శితికో భాతి రామేణ పరిధీయతే ।
కృదాదిభిర్యదేవోక్తం త్యాద్యై రపి తదేవ హి ॥౧౫౦॥
నృత్యన్తఞ్చ నటం రామః విలోకయతి కౌతుకీ ।
ఛాత్రఞ్చ వైయాకరణం శబ్దాన్ పృచ్ఛతి లక్ష్మణః ॥౧౫౧॥
ఆరూఢవానరం వృక్షం రామః పశ్యతి సాదరమ్ ।
కృదాదినోక్తమేవైత దనుక్తం త్యాదినా భవేత్ ॥౧౫౨॥
నృత్యతే గీయతే రఙ్గే నటేన స్థీయతే క్వచిత్ ।
భోక్తుం పచతి రామోఽయ మోదనం క్షుద్వశం గతః ॥౧౫౩॥
రామభక్త స్సమానీయ రామం పూజయతి స్వయమ్ ।
ఇత్యాద్యనుక్తమేవ స్యా దనుక్త మితి బుధ్యతామ్ ॥౧౫౪॥
కర్మజ ప్రత్యయో నాన్యత్క్వచిద ప్యుచ్యతే యథా ।
కృష్ణేన దుహ్యతే గోభ్యః గవాం గోష్వథవా పయః ॥౧౫౫॥
మయా ప్రయాచ్యతే ముక్తీ రామాద్రామస్య రామకే ।
పాచ్యతే రామచన్ద్రేణ పాచకేనౌదనోఽద్భుతః ॥౧౫౬॥
క్వచిత్కాలాదికే చైవ సత్త్వే చాన్యస్య కర్మణః ।
రామేణ శ్రూయతే ధర్మో మాసం గీతఞ్చ గీయతే ॥౧౫౭॥
కాన్తోఽనుగమ్యతే క్రోశం కాన్తయా స్నిగ్ధచేతసా ।
అనన్య కర్మణోఽసత్త్వే కాలాద్యం ప్రాహ కర్మజః ॥౧౫౮॥
కుమ్భకర్ణేన సుప్యన్తే షణ్మాసాన్ రామభూభుజా ।
వనే ద్వాదశ వర్షాణి స్థీయన్తే గురుశాసనాత్ ॥౧౫౯॥
ఇత్యాదయో విశేషాశ్చ బోద్ధవ్యా బాలకైస్సదా ।
కారికా యస్య కణ్ఠస్థా స్సభాయాం మోదతే చ సః ॥౧౬౦॥

—ఇతి విభక్త్యర్థప్రకరణమ్—

అనువాదము :-

148. కొన్నిచోట్ల కర్మాదులు చెప్పఁబడినను మఱల నవి మఱియొక విధముగాఁ జెప్పఁబడును. కొన్నియెడల చెప్పఁబడినను మఱొకవిధముగా న్ని చెప్పఁబడక యుండును. ఒకప్పుడు ఏవిధముగనుఁ జెప్పఁబడనివి పదాన్తరములచేఁ జెప్పఁబడును.

ఉదా॥

149. "ఓదనః పచ్యతే దృష్టో మయా సత్పురుషోఽవ్యయమ్."
"ఆరూఢవానరో వృక్ష శ్ఛిద్యతే దృశ్యతేఽపి చ"

150. "పటోఽయం శితికో భాతి రామేణ పరిధీయతే" అని కృదాదులు వేనిని జెప్పనో వానినే త్యాదులుగూడ జెప్పను.

ఉదా :-

151. "నృత్య న్తఞ్చ నటం రామః విలోకయతి కౌతుకీ"
"ఛాత్రఞ్చ వైయాకరణం శబ్దాన్ పృచ్ఛతి లక్ష్మణః"

152. "ఆరూఢ వానరం వృక్షం రామః పశ్యతి సాదరమ్"
ఇచ్చట కృదాదులు చెప్పిన విషయమునే త్యాదులుగూడఁ జెప్పినవి.

153. ఇక కృదాదులు చెప్పిన విషయము త్యాదులు కొన్నియెడల చెప్పవు.

ఉదా :

"నృత్యతే గీయతే రజ్గే నటేన స్థీయతే క్వచిత్"
"భోక్తుం పచతి రామోయ మోదనంత్వద్వశం గతః"

154. "రామభక్త స్సమాసీయ రామం పూజయతి స్వయమ్."
ఇవి మున్నగువానిని ననుక్తములుగా భావింప వలయును.

155. కర్మార్థక ప్రత్యయము అనగా ద్వితీయ కొన్నిచోట్ల చెప్పఁబడదు
"కృష్ణేన దుహ్యతే పయః గోభ్యః"
ఇచ్చట గో శబ్దమునకంటె పఞ్చమీ విభక్తి ప్రయోగింపఁబడినది కాని కర్మణి ప్రత్యయమైన ద్వితీయ ప్రయోగింపఁ బడలేదు
"కృష్ణేన దుహ్యతే పయః గవామ్"

ఇచ్చటఁగూడ గో శబ్దమున కంటె కర్మజప్రత్యయమైన ద్వితీయ రాకుండ షష్ఠి వచ్చినది.

అట్లే—

"కృష్ణేన దుహ్యతే గోషు పయః"

ఇచ్చట గో శబ్దమునకంటె కర్మజ ప్రత్యయమైన ద్వితీయ రాకుండ సప్తమి వచ్చినది.

156. అట్లే-

"మయా ప్రయాచ్యతే ముక్తిః రామాత్"

ఇచ్చట రామ శబ్దమునకు కర్మజ ప్రత్యయమైన ద్వితీయ రాక పంచమి వచ్చినది.

అట్లే-

"మయా ప్రయాచ్యతే ముక్తిః రామస్య"

ఇచ్చట రామశబ్దమునకు కర్మజ ప్రత్యయమైన ద్వితీయ రాక షష్ఠి వచ్చినది.

అట్లే-

"మయా ప్రయాచ్యతే ముక్తిః రామకే"

ఇచ్చట రామశబ్దమునకు కర్మజ ప్రత్యయమైన ద్వితీయ రాక సప్తమి వచ్చినది.

"రామచన్ద్రేణ పాచకేన ఓదనః పాచ్యతే"

ఇచ్చట కర్మజప్రత్యయము రాక ఓదనః యని ప్రథమ వచ్చినది.

157. కొన్ని యెడల వేఱొక కర్మయున్నను, కాలదేశములుగూడ కర్మలగును. కాన వానికి కర్మజప్రత్యయము వచ్చును.

"రామేణ శ్రూయతే ధర్మః మాసమ్"

ధర్మము వేఱొకటియున్నను "మాసమ్" అని కాలమునకు కర్మత్వము వచ్చినందువలన మాస శబ్దమునకు ద్వితీయ వచ్చినది.

158. కాన్తోఽనుగమ్యతే క్రోశం కాన్తయా (స్నిగ్ధచేతసా)

ఇచ్చట దేశవాచకమైన క్రోశ శబ్దమునకు కర్మత్వము రాగా ద్వితీయ వచ్చినది. "కాన్తః" యని వేఱొక కర్మయు యున్నది.

159. స్వకీయ కర్మలేనపుడు కాలాదులు కర్మత్వమునొందును.

"కుమ్భకర్ణేన సుప్యన్తే షణ్మాసాః"

ఇచ్చట షణ్మాసములు కర్మత్వము నొందినవి.

"రామభూభుజా వనే ద్వాదశ వర్షాణి స్థీయన్తే"

ఇచ్చట ద్వాదశ వర్షములు కర్మత్వము నొందినవి.

160. ఇవి మున్నగు విశేష విషయములు బాలురెఱుంగవలయును. ఈ కారిక లెవ్వనికి కణ్ఠస్థములో వాఁడు సభయందు హర్షించును.

ఇట్లు విభక్త్యర్థ ప్రకరణము నిరూపితము.

మూలమ్:—

అథ తిఙన్త ప్రకరణమ్

పూర్వోక్తా ధాతవో దశ విధాః.

శ్లో॥ భ్వాద్యదాదీ జుహోత్యాది ర్దివాది స్స్వాదిరేవ చ ।
తుదాదిశ్చ రుధాదిశ్చ తనక్ర్యాది చురాదయః ॥

ఏభ్యః పరతః కర్త్రర్థకే సార్వధాతుకే క్రమేణ వక్ష్యమాణా వికరణ ప్రత్యయాః సంయోజ్యాః. యథా—

భ్వాదిభ్యః పరతః శప్ (అ) ఇతి శిష్యతే. అదాదిభ్యః శపః లుక్, ( ), జుహోత్యాదిభ్యః శపః శ్లుః ( ), దివాదిభ్యః శ్యన్ (య), స్వాదిభ్యః శ్నుః (ను), తుదాదిభ్యః శః (అ), రుధాదిభ్యః శ్నమ్ (న), తనాదిభ్యః ఉః (ఉ), క్ర్యాదిభ్యః శ్నా (నా), చురాదిభ్యః ణిచ్ తతశ్శప్ (ఇ + అ = అయ), ఇతి॥

తేభ్యః దశవిధధాతుభ్యః అపి లడాదయ స్సూక్తస్తే పూర్వమేవోక్తాః.

అనుదాత్తేత్సఙ్జ్ఞకేభ్యః, ఙకారేత్సఙ్జ్ఞకేభ్యశ్చ పరస్య లస్య స్థానే ఆత్మనే పదమ్.

యథా—ముద, ఏధ.

అత్ర అకార అనుదాత్తః. తతః మోదతే, ఏధతే ఇతి, సూఙ్-(ఙిత్) సూతే॥

స్వరితేతో ఞితశ్చ పరస్య లస్య క్రియాఫలే కర్తృగామిని ఆత్మనే పదమ్. పరగామిని తు పరస్మై పదమ్.

యథా—యాచృ—యాచతి, యాచతే. దాఞ్—దదాతి. దత్తే. ఆత్మనేపద నిమిత్త రహితాద్ధాతోః పరస్మైపదమ్. భూ—భవతి ఇత్యాది.

తత్ర లట్, లోట్, లఙ్, విధిలిఙ్షు సామాన్యతో రూపత్వైల్యాం వర్తత ఇతి ఆదౌ తాని (సార్వధాతుకరూపాణి) లిఖిత్వా; తతః లిట్, లుట్, లృట్, ఆశీర్లిఙ్, లుఙ్ లృఙ్షు (అర్ధధాతుక) రూపాణి ప్రదర్శయిష్యన్తే.

తథైవ దశగణీధాతుషు ప్రథమ చతుర్థ షష్ఠ దశమగణీయాః పూర్వం; ద్వితీయ, తృతీయ, పఞ్చమ సప్తమాష్టమ నవమ గణీయాశ్చ తదనన్తరం వక్ష్యన్తే. తత్రాపి ప్రసిద్ధాః సామాన్య ధాతవః ప్రథమః తతో విశేషధాతవశ్చ పరస్మైపద్యాత్మనే పద్యుభయ పదిక్రమేణ బోధ్యాః.

భూ = సత్తాయామ్. (ఉండుట) అకర్మకః*.
పరస్మైపదీ. సేట్.
కర్త్రర్థే సార్వధాతుకే పరే ధాతోః శప్, అ ఇతి శిష్యతే, యథా—
భూ + అ + తి = భవతీత్యాది.

వర్తమాన క్రియావృత్తే ర్ధాతో ర్లటి కర్తరి రూపాణి.

	ఏ.	ద్వి.	బ.	ఏ.	ద్వి.	బ.
ప్ర॥	తి —	తః —	అన్తి	భవతి	భవతః	భవన్తి**
మ॥	సి —	థః —	థ	భవసి	భవథః	భవథ
ఉ॥	మి —	వః —	మః‡	భవామి	భవావః	భవామః‡

విధ్యాశీరాదిషు లోటి.

తు, తాత్-తామ్-అన్తు	భవతు, భవతాత్	భవతామ్	భవన్తు
హి, తాత్ - తమ్ - త	భవ, భవతాత్	భవతమ్	భవత

* శ్లో॥ వృద్ధిక్షయ భయ జీవితమరణం లజ్జా సత్తా స్థితి జాగరణమ్ । శయన క్రీడా రుచి దీప్త్యర్థం ధాతుగణం తమకర్మక మాహుః॥ ఏతద్భిన్నార్థకా ధాతవః ప్రాయేణ సకర్మకా ఇతి జ్ఞేయమ్.

** అతో గుణే, ౬-౧-౯౭॥ = అపదాన్తా దకారాత్ (అ-ఏ-ఓ) గుణే పరే పరరూపమేకాదేశ స్స్యాత్, ఇతి సూత్రేణ అన్తి, అన్తు, అన్, ఏ ఇత్యాదిషు పరతః పరరూపమ్.

‡ అతో దీర్ఘో యఞి, ౭-౩-౧౦౧॥ = యఞాదౌ సార్వధాతుకే పరే అకారాన్తాఙ్గస్య దీర్ఘః; ఇత్యనేన మిప్, వస్, మస్, వహి, మహి, ఇత్యాదిషు పరేషు (సార్వధాతుకే) పూర్వస్య అకారస్య ఆకారః.

ఆని — ఆవ—ఆమ భవాని—భవావ—భవామ. §

అనద్యతన భూతే లఙ్.

	ఏ. ద్వి. బ.	ఏ.	ద్వి.	బ.
ప్ర॥	త్ - తామ్-అన్	అభవత్	అభవతామ్	అభవన్
మ॥	స్(ః)- తమ్ - త	అభవః	అభవతమ్	అభవత
ఉ॥	అమ్ - వ - మ	అభవమ్	అభవావ	అభవామ.

విధ్యాదిషు లిఙ్.

ఇత్-ఇతామ్-ఇయుః	భవేత్	భవేతామ్	భవేయుః
ఇః-ఇతమ్-ఇత	భవేః	భవేతమ్	భవేత
ఇయమ్-ఇవ-ఇమ	భవేయమ్	భవేవ	భవేమ.

ఏజృ	౧	చాయృ	౧	ద్రాహృ	౧	భ్రాజృ	౧
ఏషృ	౧	చీభృ	౧	ద్రేకృ	౧	భ్రాశృ	౧
ఓఖృ	౧	చీయృ	౧	ధోకృ	౧	భ్రేజృ	౧
ఓణృ	౧	చీవృ	౧	ధ్రాఖృ	౧	భ్రేషృ	౧
కబృ	౧	చేలృ	౧	ధ్రాఘృ	౧	భ్లాశృ	౧
కాశృ	౧,౪	జుతృ	౧	ధ్రాడృ	౧	భ్లేషృ	౧
కాసృ	౧	జేషృ	౧	ధ్రేకృ	౧	మాతృ	౧
కేపృ	౧	జేహృ	౧	నాథృ	౧	మాహృ	౧
కేలృ	౧	టికృ	౧	నాధృ	౧	మిథృ	౧
క్రీడృ	౧	టీకృ	౧	నాసృ	౧	మిదృ	౧
క్రేవృ	౧	టౌకృ	౧	నిదృ	౧	విధృ	౧
క్లీబృ	౧	ఢౌకృ	౧	నేదృ	౧	మీమృ	౧
క్లీవృ	౧	తాయృ	౧	నేషృ	౧	మేథృ	౧
క్షీబృ	౧	తికృ	౧	పిసృ	౧	మేదృ	౧
క్ష్వేలృ	౧	తిపృ	౧	పేలృ	౧	మేధృ	౧
ఖాదృ	౧	తీకృ	౧	పేవృ	౧	మేపృ	౧
ఖేలృ	౧	తుదృ	౧	పేషృ	౧	మేవృ	౧
ఖేవృ	౧	తేపృ	౧	పేసృ	౧	మ్రేటృ	౧
ఖోరృ	౧	తేవృ	౧	పైణృ	౧	మ్రేడృ	౧
ఖోలృ	౧	తోడృ	౧	ప్రేషృ	౧	మ్లేటృ	౧
గాధృ	౧	త్రౌకృ	౧	ప్రోథృ	౧	మ్లేడృ	౧
గేపృ	౧	దాయృ	౧	ఫేలృ	౧	మ్లేవృ	౧
గేవృ	౧	దాశృ	౧	బాడృ	౧	యాచృ	౧
గేషృ	౧	దాసృ	౧	బాధృ	౧	యాతృ	౧
గ్లేపృ	౧	దేవృ	౧	బాహృ	౧	యేషృ	౧
గ్లేవృ	౧	ద్రాఖృ	౧	బేహృ	౧	యౌటృ	౧
గ్లేషృ	౧	ద్రాఘృ	౧	భాసృ	౧	రాఖృ	౧
చకాసృ	౨	ద్రాడృ	౧	భేషృ	౧	రాఘృ	౧

రాఖృ	౧	వేల్లృ	౧	కృడ	౬	దృభ	౬
రాసృ	౧	వేహృ	౧	కృతీ	౬,౭	దృభ	౧౦
రేకృ	౧	శాఖృ	౧	కృప	౧౦	దృభీ	౬
రేజృ	౧	శాడృ	౧	కృపూ	౧	దృశిర్	౧
రేటృ	౧	శాల్పృ	౧	కృశ	౪	దృహ	౧
రేపృ	౧	శీకృ	౧	కృష	౬	ధృజ	౧
రేబృ	౧	శీభృ	౧	కౄత	౧౦	ధృష	౧
రేభృ	౧	శేలృ	౧	గృజ	౧	ధృష	౧౦
రేవృ	౧	శేవృ	౧	గృధు	౪	ధృషా	౫
రేషృ	౧	శోడృ	౧	గృహూ	౧	నృతీ	౪
రేషృ	౧	శౌటృ	౧	ఘృణు	౮	పృచ	౧,౧౦
రోటృ	౧	[శ్రోణృ	౧	ఘృషు	౧	పృచీ	౭
రోడృ	౧	శ్లాఖృ	౧	చృత	౧౦	పృడ	౬
లాఖృ	౧	శ్లాఘృ	౧	చృతీ	౬	పృణ	౬
లాఘృ	౧	శ్లోకృ	౧	ఛృప	౧౦	పృథ	౧౦
లేపృ	౧	శ్లోణృ	౧	ఛృదిర్	౧	పృష	౧
లోకృ	౧	షేకృ	౧	ఛృదీ	౧౦	బృడ	౬
లోకృ	౧౦	షేకృ	౧	ఛృప	౧౦	బృహ	౧౦
లోచృ	౧	[స్రేకృ	౧	ఝృషీ	౧	భృజీ	౧
లోచృ	౧౦	షేవృ	౧	తృణు	౮	భృడ	౬
లోడృ	౧	ష్టిపృ	౧	తృదిర్	౭	భృశ	౪
వాశృ	౧	ష్టేపృ	౧	తృప	౧౦	భృష	౧౦
వాహృ	౧	హుడృ	౧	తృప	౫,౬	మృగ	౧౦,౪
ధృ	౧	హాడృ	౧	తృఫ	౬	మృజ	౧
ణృ	౧	హేడృ	౧	తృషా	౪	మృజ	౧౦,౨
వధృ	౧	హేషృ	౧	తృహ	౭	మృడ	౬,౯
వేనృ	౧	హోడృ	౧	దృప	౧	మృణ	౬
వేపృ	౧	[హ్రేషృ	౧	దృప	౪,౧౦	మృద	౯

మృధ	౧	వృజీ	౭,౨	వృధు	౧౦	స్పృప	౧
మృశ	౬	వృడ	౬	వృషు	౧,౧౦	స్పృధ	౧
మృష	౧,౪	వృణు	౮	వృహ	౧	స్పృహ	౬
మృష	౧౦	వృతు	౧,౪	వృహ	౧౦	స్పృశ	౬
వృక	౧	వృతు	౧౦	శృధు	౧	స్పృహ	౧౦
వృచీ	౭	వృధు	౧	శృధు	౧౦	హృష	౪
వృజ	౧,౧౦			సృజ	౪,౬	హృషు	౧

ఏషాం ణిజన్తాల్లుఙి—అచీకృడత్; అచకర్డత్; అచీకృతత్; అచకర్తత్; అచీకృపత్; అచకల్పదిత్యాదీని రూపాణి సూత్రానుసారేణ జ్ఞేయాని.

॥*॥ ఇతి ణిజన్త ప్రకరణమ్ ॥*॥

ఇత్యాదయః బహవో విషయాః గ్రన్థ గౌరవభియా అత్రోపేక్షితా అపి ధాతురత్నావళ్యాం సప్రపఞ్చం న్యరూపయిషతేతి శివమ్.

సుబన్తానాం తిఙన్తానాం దిఙ్మాత్రమిహ దర్శితమ్ ।
ధాతురత్నావళీగ్రన్థే విస్తరో దర్శితో మయా ॥
గరణీ తిమ్మణాచార్యపుత్ర కృష్ణార్యనిర్మితా ।
శబ్దరత్నావళీర్థియా ద్వేఙ్కటేశ సమర్పితా ॥

ఇతి శబ్దరత్నావళిః
సమ్పూర్ణా.

శ్రీ కృష్ణార్పణమస్తు.

స్త్రీ ప్రత్యయ ప్రకరణమ్

(శ్రీ ఉడాలి సుబ్బరామశాస్త్రి చేర్చిన అనుబంధము)

మూలము :

లిఙ్గం ద్వివిధమ్ లౌకిక మలౌకికఞ్చ ఇతి

"స్తనకేశవతీ స్త్రీ స్యాత్ లోమశః పురుషః స్మృతః
ఉభయోరన్తరం యచ్చ తదభావే నపుంసకమ్"

ఇతి స్తనకేశాది లక్షణలక్షితం స్త్రీలిఙ్గం, లోమలక్షితం పుంలిఙ్గం, స్త్రీపుంలక్షణయోః సామ్యే నపుంసకలిఙ్గ మితి. ఇదం సర్వం లౌకికం లిఙ్గమ్. స్త్రీపురుష-నపుంసకవ్యక్తిసాధారణమ్.

అలౌకికం లిఙ్గన్తు లౌకికా దతిరిచ్యతే-తస్య లౌకికలిఙ్గస్య ఖట్వామాలాదౌ బాధాత్ స్త్రీప్రత్యయాఽనాపత్తేః । దారానిత్యాదౌ న త్వాఽనాపత్తేశ్చ. అతః సత్త్వరజస్తమసాం ప్రాకృతగుణానాం వృద్ధౌ పుంలిఙ్గత్వం, అపచయే స్త్రీలిఙ్గత్వం, స్థితౌ నపుంసకత్వమ్, అతఏవ సామాన్యే నపుంసక మితి వ్యవహారః । ఇమే సత్త్వాది ధర్మాః క్షణికాః. అతః ఏకైకస్య శబ్దస్య ద్విత్రిలిఙ్గత్వేఽపి నక్షతిః.

అనువాదము :

లిఙ్గము రెండు విధములు లౌకికము, అలౌకికము అని.

స్తనకేశములు గలది స్త్రీ యని, రోమములుగల వ్యక్తి పురుషుఁడని స్త్రీ పురుషలక్షణములకు సమత్వమున్నప్పుడు నపుంసలిఙ్గము అని ఇవియంతయు స్త్రీ పుం నపుంసక వ్యక్తి సాధారణమైనది.

అలౌకిక లిఙ్గము లౌకికలిఙ్గమునకంటె భిన్నము. ఏలయనగా లౌకిక లిఙ్గము, ఖట్వామాలాది స్థలములలో సమ్భవింపదు. కావున స్త్రీప్రత్యయములు రానేరక పోవచ్చును. ఏల యనగా లౌకికలిఙ్గము ననుసరించి ఖట్వా = మంచము స్త్రీయుకాదు, పురుషుఁడుకాదు. కావున స్త్రీపురుష భిన్నమైన లిఙ్గమును అనగా నపుంసకలిఙ్గమును దానికిఁ జెప్పవలసివచ్చును. కాని యది సంస్కృతమున స్త్రీలిఙ్గముగనే యున్నది. అట్లే భార్యనుఁజెప్పు "దార" శబ్దము నిత్యబహువచనము. అది ద్వితీయా బహువచనమునందు "దారాన్" అని నకారాన్తరూపము వొందును. లౌకిక లిఙ్గము ననుసరించి యది స్త్రీవాచకము కాన స్త్రీలింగమందే

యుండవలసి వచ్చును. కాని యలౌకిక లిఙ్గము ననుసరించి యడి పుంలిఙ్గమందే ప్రయోగింపఁదగినది. కావున సత్వ - రజస్తమస్సులనెడి ప్రాకృత గుణములకు వృద్ధియున్నచో పుంలిఙ్గమనియు క్షయమున్నచో స్త్రీలింఙ్గమనియు సామ్యస్థితి యున్నచో నపుంసక లిఙ్గమనియు నరయవలయును

ఈ సత్త్వాది గుణములు క్షణికములు. అనగా నుత్పన్నమై క్షణకాల ముండి నశించును. తర్వాత మఱియొకటి యుత్పన్న మగుచుండును. కావున నొక్కొక్క శబ్దము మూడులిఙ్గముల యందున్నను హానిలేదు. ఆ గుణములు క్షణికములు గానిచో నొక్కొక్క శబ్దము ఒక్కొక్క లిఙ్గమునందే యుండ వలయును కాని మఱియొక లిఙ్గమునందుంఁడ వలనుపడదు.

మూలం :

ప్రాతిపదికవాచ్యం స్త్రీత్వం ద్యోతయితుం టాబాదయః ప్రత్యయాః భవన్తి అతః స్త్రీత్వాది విషయే ప్రత్యయానాం ద్యోతకత్వం ప్రకృతేః వాచకత్వ మితి సమ్ప్రదాయః.

అనువాదము :

ప్రాతిపదికము, అనగా శబ్దప్రకృతిచే చెప్పఁబడు స్త్రీత్వమను ధర్మ మును సూచించుటకై టాప్ మున్నగు ప్రత్యయములు వచ్చుచున్నవి. ప్రకృతి ప్రత్యయములలో ప్రత్యయము స్త్రీత్వాది ధర్మములను ద్యోతనఁ జేయును గాన నవిద్యోతకములు, ప్రకృతులా ధర్మములనుఁ జెప్పుచున్నవి గాన వాచకములని సమ్ప్రదాయము.

మూలం :

టాప్ ప్రత్యయవిధిః

అజాది శబ్దానా మదన్తప్రాతిపదికానాం స్త్రీత్వే ద్యోత్యే టాప్ ప్రత్యయః భవతి. అజా ఏడకా అశ్వా చటకా మూషికా, ఇత్యాదిషు జాతిలక్షణం జీషం బాధిత్వా టాప్ భవతి.

ఖట్వ శబ్దస్య అదన్తత్వాత్ తస్మాత్ టాపి విహితే "ఖట్వా" ఇతి రూపమ్.

పఞ్చాజీ:- పఞ్చానాం అజానాం సమాహార ఇతి విగ్రహః అత్ర స్త్రీత్వస్య అజశబ్దనిష్ఠత్వాఽభావాత్ సమాహారనిష్ఠత్వాత్ న టాప్ కిన్తు జీపేవ

బాలా, వత్సా, హోఢా బలాకా శబ్దేషు వయోలక్షణ జీపం బాధిత్వా టాప్ భవతి.

అనువాదము :

అజ మున్నగు శబ్దములకును, అత్ యనగా హ్రస్వమైన అకారమునుఁ జివరఁగల ప్రాతిపదికములకును స్త్రీత్వము ప్రకాశిత మగుటకు, దానికిఁ బ్రకాశకముగా టాప్ ప్రత్యయము వచ్చును.

అజ ఏడక-చటక-మూషకాదిశబ్దములపై జాతిద్యోతకముగా వచ్చునట్టి "జీష్"ను బాధించి "టాప్" వచ్చును.

"ఖట్వ"శబ్దము హ్రస్వాకారమునుఁ జివరఁ గల్గినది కాన దానికి స్త్రీత్వ ద్యోతకముగా "టాప్" రాగా "ఖట్వా" యని రూపము.

పఞ్చాజీ - పఞ్చానాం అజానాం సమాహారః = పఞ్చాజీ. ఇచ్చట స్త్రీత్వము అజశబ్దమునందు లేదు, సమాహారమునందు, అనగా పఞ్చాజ సమూహము నందున్నది కాన టాప్ రాక జీప్ వచ్చినది.

బాల-వత్స-హోఢ-బలాకశబ్దములపైన బాల్యాది వయస్సులను నిమిత్తీకరించి వచ్చెడి "జీప్"ను బాధించి టాపే వచ్చును.

మూలం :

సమ్, భస్త్ర, అజిన, శణ, పిణ్డ శబ్దేభ్యః పరాత్ ఫలశబ్దాత్ జీష్ న భవతి కిన్తు టాబేవ భవతి.

సమ్ఫలా భస్త్రఫలా ఇత్యాది : ఇత్థమేవ, సత్, అచ్, కాణ్డ, ప్రాన్త, శత, ఏక శబ్దేభ్యః పరాత్ పుష్పశబ్దాదపి జీషం బాధిత్వా టాబేవ భవతి.

సత్పుష్పా, ప్రాక్పుష్పా ప్రత్యక్పుష్పా ఇత్యాది.

అనువాదము :

సమ్, భస్త్ర, అజిన శణ, పిణ్డశబ్దములకుఁ బరమైన ఫలశబ్దముపైన జీష్ రాదు. మరేమనగా టాపే వచ్చును కాన :-

సమ్ఫలా, ఛత్త్రఫలా, ఇత్యాదిరూపములు సిద్ధించుచున్నవి.

ఇట్లే, సత్-అచ్-కాణ్డ-ప్రాన్త-శత-ఏక- శబ్దములకు పరమైన పుష్ప శబ్దమునకు "ఙీష్"ను బాధించి టాప్‌వచ్చును. కాన, సత్పుష్పా, ప్రాక్పుష్పా ప్రత్యక్పుష్పా మున్నగు రూపములు సిద్ధించుచున్నవి

మూలమ్ :

జాతివాచక శూద్రశబ్దాదపి టాప్ భవతి- శూద్రా

పుంయోగే శూద్రీ ఇతి మహత్పూర్వత్వే మహాశూద్రీ ఇతి.

క్రుఞ్, ఉష్ణిక్, దేవవిట్‌శబ్దానా మదన్తత్వా భావేఽపి అజాది గణపాఠ బలాత్ టాపి సతి క్రుఞ్చా ఉష్ణిహా-దేవవిశా-ఇతి రూపాణి భవన్తి-

అనువాదము :

జాతివాచకమగు శూద్రశబ్దమునకు, టాప్ వచ్చును. కాన - "శూద్రా" యని రూపము సిద్ధించును.

శూద్రస్యస్త్రీ (శూద్రునియొక్క స్త్రీ)యని పురుష సమ్బంధ మున్నప్పుడు "శూద్రీ" యని రూపము సిద్ధించును.

మహచ్ఛబ్దమును పూర్వమునఁ గల్గిన శూద్ర శబ్దమునకు "ఙీష"రాగా మహాశూద్రీయని రూపము.

క్రుఞ్, ఉష్ణిక్-దేవవిట్ శబ్దము లు అదన్తములు కాకపోయినను, అజాది గణమునఁ బఠింపఁబడుటవలన 'టాప్'వచ్చి క్రుఞ్చా, ఉష్ణిహా - దేవవిశా-యను రూపములు సిద్ధించును.

మూలం :

జ్యేష్ఠా, కనిష్ఠా మధ్యమానాం పుంయోగే ఙీషం బాధిత్వా అజాది గణపాఠ బలాత్ టాపేవ భవతి.

కోకిల శబ్దస్య అజాది గణపాఠ బలాత్ జాతిలక్షణం ఙీషం బాధిత్వా టాపేవ భవతి. అతః కోకిలా ఇతి రూపమ్.

నఞః పరః యః మూలశబ్దః తస్మాదపి ఙీషం బాధిత్వా టాబేవ భవతి-తేన అమూలా ఇతి రూపం సిద్ధ్యతి.

అనువాదము :

జ్యేష్ఠ-కనిష్ఠ-మధ్యమ శబ్దములకు పురుష సంబంధమున "జీప్" రావలయును. కాని, అజాది గణపాఠమువలన నా "జీప్"ను బాధించి "టాప్" వచ్చును. కావున, "జ్యేష్ఠస్యస్త్రీ" యిత్యాది స్థలములయందు జ్యేష్ఠా కనిష్ఠా, మధ్యమా యను రూపములు సిద్ధించును.

కోకిల శబ్దము 'అజా'ది గణమునందు పఠింపఁ బడుటవలన జాతి నిమి త్తకమగు "జీష్"ను బాధించి "టాప్"వచ్చును. కాన "క్రోకిలా" యని రూపము.

"నఞ్‌"కు పరమగు మూలశబ్దమునకును టాప్ వచ్చును కాన -
"అమూలా"యని రూప సిద్ధించును.

మూలం :

ఋకారా న్త శబ్దేభ్యః నకారా న్త శబ్దేభ్యశ్చః స్త్రీత్వే ద్యోత్యే జీప్ భవతి.
యథా కర్తృ + ఈ = కర్త్రీ, దణ్డిన్ + ఈ = దణ్డినీ ఉగిద న్తాత్ ప్రాతిపదికాత్ స్త్రీత్వే ద్యోత్యే జీప్ భవతి. యథా భవతు + ఈ = భవతీ
పచన్ + ఈ = పచన్తీ. ఏవ మేవ ప్రాచీ ప్రతీచీ ఇతి.

అనువాదము :

ఋకారా న్త శబ్దములకును, నకారా న్త శబ్దములకును స్త్రీత్వద్యోతకముగా "జీప్" వచ్చును. "జీప్" రాగా - కర్తృ + ఈ, కర్త్రీయని, దణ్డిన్ + ఈ, దణ్డినీ యనియు రూపములు సిద్ధించును.

"ఉక్"ను అనగా "ఉ, ఋ, ఌ" నక్షరముల నిత్తుగాఁగల్గిన ప్రాతిపదిక మునకు స్త్రీత్వద్యోతకముగా "జీప్" వచ్చును కాన నివి,

భవన్ + ఈ, భవన్తీ (భవ్ + శతృ)

పచన్ + ఈ, = పచన్తీ (పచ్ + శతృ)

అని శతృప్రత్యయా న్తములగుటవలన ఋకారము ఇత్ అగుటవలన ఉగిద న్తములైనవి.

ప్రాచీ, ప్రతీచీ శబ్దములు, ఉకారము ఇత్తుగా గల్గిన "అఞ్చు" ధాత్వ న్తములగుటవలన "ఉగిద న్త"పములై 'జీప్' వచ్చి ప్రాచీ, ప్రతీచీ రూపములనుఁ బొందినవి.

మూలం :

అతిసుత్వరీ:- సుత్వాన మతిక్రాన్తా అతిసుత్వరీ అత్ర అతిసుత్వన్ + ఈ ఇతి స్థితే నకారస్య రత్వే అతిసుత్వరీ ఇతి రూపమ్. ఏవ మేవ అతిధీవరీ. ధీవాన మతిక్రాన్తా అతిధీవరీ స్త్రీ. అత్ర జీపి నకారస్య రత్వేచ, అతిధీవరీ ఇతిరూపమ్.

బహుబ్రీహౌ జీప్ రత్వం చ వికల్పేన భవతః

బహుధీవరీ:- బహవః ధీవానః యస్యాః ఇతి విగ్రహః. అతబహుధీవన్ ఈ ఇతి స్థితే నకారస్య రత్వే బహుధీవరీ ఇతి రూపమ్. జీప్ నత్వయోః వికల్పత్వాత్ తదభావే బహుధీవా ఇతి నకారాన్త శబ్దవద్రూపమ్.

అనువాదము :

అతిసుత్వరీ అనునెడ సుత్వాన మతిక్రాన్తా = అని విగ్రహము -

ఇచ్చట ''అతిసుత్వన్ + ఈ'' యని యుండగా నకారమునకు రత్వము రాగా, ''జీప్''తో కలుపగా 'అతిసుత్వరీ' యని రూపము సిద్ధించినది.

ఇట్లే '*అతిధీవరీ*' అనునెడ 'ధీవానమతిక్రాన్తా' యని విగ్రహము.

అతిధీవన్ అను శబ్దమునకు 'జీప్' చేయగా అతిధీవన్ + ఈ యనికాగా, నకారమునకు రత్వమురాగా ''జీప్'' తో కలుపగా అతిధీవరి అనురూపము సిద్ధించును.

బహుబ్రీహియందు పైనఁజెప్పఁబడిన,''జీప్''రత్వములు వైకల్పికములు.

బహుధీవరీ ''బహవః ధీవానః యస్యాం'' యని విగ్రహము.

ఇచ్చట బహుధీవన్ అనియుండగా ''జీప్''నుచేయగా బహుధీవన్ + ఈ యనియగును. నకారమునకు రత్వమురాగా జీప్‌తో కలుపగా ''బహుధీవరీ''అను రూపము. ఇది వికల్పము కాన''బహుధీవా''యని నకారాన్త శబ్దముచే లెరూపము.

మూలము :

కృతసమాసాన్తః యః పాచ్ఛబ్దః తదన్తాత్ ప్రాతిపదికాత్ జీప్ వికల్పేన భవతి.

ద్విపదీ ద్వౌ పాదౌ యస్యాః ఇతి విగ్రహః. అత్ర జీపి పదాదేశే ద్విపదీ ఇతి, వికల్పత్వాత్ తదభావపక్షే ద్విపాత్ ఇతి చ రూపే భవతః.

ద్విపదా, ఏకపదా (ఋక్):- పాదన్తాత్ ప్రాతి పదికాత్ ఋచి వాచ్యాయాం టాప్ భవతి. ద్వౌ పాదౌ యస్యాః ఇతి ఏకః పాదః యస్యాః ఇతి చ విగ్రహః. అత్ర ఉభ యత్ర టాపి పదాదేశే ద్విపదా, ఏకపదా చేతి రూపే.

అనువాదము :

సమాసాన్తము చేయఁబడిన "పాద్"శబ్దమును చివరఁగల్గిన ప్రాతిపది కమునకు జీప్ వైకల్పికము.

ద్విపదీ:-ద్వౌపాదౌయస్యాః యని విగ్రహము. ఇచ్చట "జీప్" పరకమైన పదాదేశము చేయగా "ద్విపదీ" యని రూపము. అది వికల్పముగాన చేయని పక్షమున 'ద్విపాత్' అని రూపము.

ద్విపదా ఏకపదా (ఋక్). 'పాద్' శబ్దమును చివరగల ప్రాతిపదికము నకు, "ఋక్కు" వాచ్యమైనపుడు "టాప్" వచ్చును.

'ద్వౌపాదౌయస్యాః' అనియు, ఏకః పాదః యస్యాః అనియు విగ్రహ ములు ఇచ్చట రెండుచోట్లను, టాప్ చేయగా పదాదేశమువచ్చి - "ద్విపదా" "ఏకపదా"యను రూపములు సిద్ధించును

మూలం :

మన్నన్తాత్, అన్నన్తాచ్చ బహువ్రీహేః డాప్ వికల్పేన భవతి.

సీమా-సీమే-సీమానౌ

దామా-దామే-దామానౌ

బహవః యజ్వానః యస్యా ఇతి విగ్రహః

బహుయజ్వా బహుయజ్వే-బహుయజ్వానౌ, అన్నన్తాత్ బహువ్రీహేః ఉపధాలోపే వికల్పేన జీప్ భవతి.

బహురాజ్ఞీ బహవః రాజానః యస్యా మితి విగ్రహః

బహురాజన్ శబ్దాత్ జీపి బహురాజన్ + ఈ ఇతి స్థితే, అలోపే బహురాజ్ న్ + ఈ ఇతి చ స్థితే సంధివశాత్ బహురాజ్ఞీ ఇతి భవతి.

అస్య విధేః వికల్పత్వాత్ జీబాద్యభావే డాపి బహురాజా ఇతి భవతి.

ఇత్థమేవ బహురాజ్ఞ్యౌ బహురాజే, బహురాజానౌ

ఇతి రూపాణి భవన్తి

అనువాదము :

మన్నన్తమగు బహువ్రీహికిని, అన్నన్తమగు బహువ్రీహికిని "డాప్" వికల్పముగా వచ్చును-డాప్‌రాగా:-

సీమా-సీమే అని రూపములు

రానిపక్షమున, సీమానౌ

అట్లే టాప్‌రాగా బహుయజ్వా, బహుయజ్వే. రానిపక్షమున - బహుయజ్వానౌ అని రూపములు.

బహురాజ్ఞీ - "బహవః రాజానః యస్యాం" అని విగ్రహము

బహురాజన్ శబ్దమునకు, "ఙీప్"రాగా

బహురాజన్ + ఈ యని యుండగా అకారము లోపింపగా "బహు రాజ్ న్ + ఈ"యని యుండగా సంధిరాగా "బహురాజ్ఞీ"యని రూపము.

ఇవ వికల్పముగాన - "ఙీప్"రాని పక్షమున, డాప్, రాగా "బహు రాజా"యని రూపము సిద్ధించును.

ఇట్లే బహురాజ్ఞ్యౌ బహురాజే, బహురాజానౌ అను రూపములు.

మూలం :

ప్రత్యయస్థ కకారాత్ పూర్వస్య అకారస్య ఇకారః స్యాత్ సః ఆప్ సుపః పరః యది న భవేత్. సర్వికా-కారికా తథాహి-సర్వా + కా (సర్వా + అకచ్) సర్వ కా = సర్వికా ఇతి భవతి.

కారా + కా (కృ + అక = కారక) కారకా = కారికా ఇతి భవతి.

మామక నరక శబ్దయోరపి ఉపర్యుక్త మిత్త్వం భవతి.

మామికా, నరికా ఇతి భవతి.

త్యగన్త-త్యబన్త శబ్దయోరపి ఇత్త్వం భవతి.

దాక్షిణాత్యికా, ఇహత్యికా.

అనువాదము :

ప్రత్యయమందలి కకారమునకంటె పూర్వమందలి అకారమునకు ఇకారము వచ్చును. ఆ "ఆప్" "సుప్"నకు పరముగా నుండనిచో. దాని ననుసరించి

సర్వికా-కారికా రూపములు సిద్ధించును. ఎట్లనగా-సర్వా + కా(సర్వా + అకచ్) = సర్వకా = సర్వికా అని యగును.

కారా + కా(కృ + అక) కారకా = కారికా అని యగును.

మామక, నరక శబ్దములకు పైన జెప్పిన ఇత్వమురాదు కాన

మామికా-నరికా అని యగును.

త్యగ న్త-త్యబ న్త శబ్దములకును ఇత్వము వచ్చును. దాగా
దాక్షిణాత్యికా- ఇహాత్యికా అని రూపములు సిద్ధించును.

మూలం :

యచ్ఛబ్ద తచ్ఛబ్దయోః అకారస్య ఇత్వం న భవతి.

యకా—సకా. యకాం-సకాం.

త్యకన్ ప్రత్యయా న్తస్యాఽపి ఇత్వం న భవతి.

ఉపత్యకా-అధిత్యకా.

ఆశీరర్థక వున్ ప్రత్యయాదేశభూతస్య అక ప్రత్యయ గతస్య అకారస్య ఇత్వం న భవతి.

జీవకా-భవకా జీవతాత్ భవతాత్ ఇతి వివరణే.

ఉత్తరపద లోపేఽపి ఇత్వం న భవతి.

దేవదత్తికా-దేవకా. అత్ర దత్తపదస్య లోపః

క్షిపకాది శబ్దాన్తర్గత్య అకారస్య ఇత్వం న భవతి.

క్షిపకా, ధ్రువకా, కన్యకా, చటకా,

అనువాదము :

యచ్ఛబ్ద-తచ్ఛబ్దములోని అకారమునకు ఇత్వము రాదు. కాన
యకా, సకా, యకాం సకాం అని రూపములు.

త్యకన్ ప్రత్యయా న్తమునకును ఇత్వమురాదు. కాన, ఉపత్యకా - అధిత్యకా అని రూపములు.

ఆశీరర్థకమైన "వున్" ప్రత్యయమునకు అదేశమైన "అక" ప్రత్యయమందలి అకారమునకు ఇత్వమురాదు కాన -

జీవకా - భవకా అనిరూపములు "బ్రతుకుగాత-ఉండునుగాత" అని వివరణములు.

ఉత్తర పదలోపము వచ్చినను "ఇత్వ"మురాదు.

దేవదత్తికా = దేవకా ఇచ్చట 'దత్త' పదము లోపించును.

క్షిపకాది శబ్దాన్తర్గతమైన అకారమునకు ఇత్వము రాదు. కావున-

క్షిపకా-ధ్రవకా-కన్యకా-చటకా అని రూపములు.

మూలం :

నక్షత్రవాచక తారకాశబ్దగతస్య అకారస్య ఇత్వం న భవతి తారకా.

తన్తు సంబన్ధ్యర్థక వర్ణకా శబ్దగతస్య అకారస్య ఇత్వం న భవతి. వర్ణకా.

శకున్యర్థక వర్తకా శబ్దగతస్య అకారస్య 'ఇత్వం' న భవతి వర్తకా.

ఉదీచాం మతే తు ఇత్వం భవతి. తథా చ వర్తికా ఇతి రూపమ్.

పిత్రరే కర్మణి వాచ్యే అష్టకా శబ్దగతస్య అకారస్య ఇత్వం న భవతి. అష్టకా.

అనువాదము :

నక్షత్రవాచకమైన తారకాశబ్దాన్తర్గతమగు అకారమునకు "ఇత్వము" రాదు కాన- తారకా యనిరూపము.

తన్తువునకు సంబంధించిన యర్థము గల వర్ణకా శబ్దమందలి అకారమునకును ఇత్వమురాదు కాన, 'వర్ణకా' యని రూపము.

శకునిని అనగా పక్షిని బోధించెడి వర్తకా శబ్దమందలి అకారమునకును, ఇత్వమురాదు. కాన-వర్తకా యని రూపము.

ఉత్తరదేశస్థుల మతమునందు ఇత్వము వచ్చును కాన-వర్తికా యనియు రూపము.

పితృకర్మను చెప్పునప్పుడు, అష్టకా శబ్దమందలి అకారమునకు "ఇత్వము" రాదు. కాన "అష్టకా" అనిరూపము.

మూలం :

సూతకా- పుత్రకా-బృన్దారకాణాం వికల్పేన ఇత్వం కాత్పూర్వస్య అకారాదేశశ్చ భవతి.

సూతికా-సూతకా.

య-క-పూర్వస్య స్త్రీప్రత్యయాకారస్య స్థానే యః అకారః తస్య కకారాత్ పూర్వస్య "ఇత్" వికల్పేన భవతి.

ఆర్యకా-ఆర్యికా, చటకకా-చటకికా.

అనువాదము :

సూతకా, పుత్రకా, బృన్దారకశబ్దములకు వికల్పముగా ఇత్వము కకారమునకు పూర్వమున అకారాదేశము వచ్చును. కాన-

సూతికా-సూతకా అని రూపములు సిద్ధించును.

య-క-లకు పూర్వమందలి స్త్రీ ప్రత్యయాకారము యొక్క స్థానమున, ఆకారమునకు, కకారమునకు పూర్వమందున్నయా యక్షరమునకు "ఇ" కారము వికల్పముగా వచ్చును కాన-

ఆర్యకా-ఆర్యికా, చటకకా-చటకికా అనిరూపములు.

మూలం :

ధాత్వన్త యకార కకారయో రుపరి విద్య మానస్య అకారస్య నిత్య మిత్వం భవతి

సునయికా: శోభనః నయః యస్యా ఇతి విగ్రహః.

సుపాకికా: శోభనః పాకః యస్యా ఇతి విగ్రహః.

భస్త్రా ఏషా అజా-జ్ఞా-ద్వా-స్వాశబ్దానాం, నఞ్ పూర్వాణాం తద్భిన్న పూర్వాణాం కేవలానాం చ అత ఇత్ వికల్పేన భవతి.

ఏషా-ద్వా-శబ్దయోస్తు పూర్వపద సహితయో రిద మిత్వం న భవతి. అత్ర స్వాశబ్దః సంజ్ఞోపసర్జనీభూతః గ్రాహ్యః అనుపసర్జనీభూతః ఆత్మీయవాచీ చ స్వశబ్దః అకజర్హః.

ఉదాహరణాని—

నిర్భస్త్రికా—నిర్భస్త్రకా.

భస్త్రా—భస్త్రికా.

ఏషకా—ఏషికా.

అజా—అజికా.

జ్ఞకా—జ్ఞికా.

ద్వకే—ద్వికే

నిః స్వకా—నిః స్వికే ఇతి-

అనువాదము :

ధాతువు చివరనున్నట్టి యకారమునకును కకారమునకును పైనున్న అకారమునకు నిత్యముగా "ఇత్వ"ము వచ్చును—కాన—

సునయికా (శోభనః నయః యస్యాస్సా అని విగ్రహము) అనియు

సుపాకికా (శోభనః పాకః యస్యాస్సా అని విగ్రహము) యనియు రూపములు.

భస్త్రా-ఏషా-అజా-జ్ఞా-ద్వా-స్వా శబ్దములకు, నఞ్ పూర్వకములైన వానికిని నఞ్ భిన్న పూర్వకములైన వానికిని, దేనినిగూడ పూర్వమున నుంచు కొననివానికిని సంబంధించిన అకారమునకు ఇత్ వచ్చును.

పూర్వపదములతోఁ గూడిన ఏషా-స్వా శబ్దములకు ఈ ఇత్వమురాదు. ఇచ్చట స్వ శబ్దము, సంజ్ఞోపసర్జనమైనది గ్రాహ్యము. ఉపసర్జనము కానిదియు స్వకీయులనుఁ జెప్పునట్టిదియునైన "స్వ" శబ్దము అకజ్ ప్రత్యయమున కర్హమైనది.

ఉదాహరణములు

నిర్భస్త్రికా—నిర్భస్త్రకా

భస్త్రా-భస్త్రికా

ఏషకా—ఏషికా

అజా—అజికా

జ్ఞకా—జ్ఞికా

ద్వకే—ద్వికే

నిఃస్వకా—నిఃస్వికా, యని.

మూలమ్ :

అభాషిత పుంస్కాత్ విహితస్య ఆతః స్థానే విద్యమానస్య అతః ఇత్ వికల్పేన భవతి.

గఙ్గకా—గఙ్గికా.

తస్యైవ అతః ఆత్ వికల్పేన భవతి.

గఙ్గాకా

భాషితపుంస్కాత్వాత్—

శుభ్రికా-ఇతి నిత్య మిత్వే రూపమ్. అనుపసర్జ నేభ్యః టిద న్తేభ్యః, ఢ, అణ్, అఞ్, ద్వయసచ్, దఘ్నచ్, మాత్రచ్, తయప్, ఠక్, ఠఞ్, కఞ్, క్వరప్ ప్రత్యయా న్తేభ్యశ్చ ప్రాదిపదికేభ్యః స్త్రీత్వే ద్యోత్యే జీప్ భవతి—

అనువాదము :

భాషితపుంస్కముకానట్టి శబ్దమునకు విధింపఁబడిన 'ఆకారము' యొక్క స్థానమందలి అత్తునకు ఇత్-వికల్పముగా వచ్చును-

గఙ్గకా-గఙ్గికా.

ఆ-అత్తునకు 'ఆత్' వికల్పముగా వచ్చును గఙ్గాకా.

భాషితపుంస్కమగుటవలన-

'శుభ్రికా' యని నిత్యముగా ఇత్వము వచ్చినది.

ఉపసర్జనములు కానివియు టిత్తులను చివర గలవియు, ఢ-అణ్-అఞ్-ద్వయసచ్-దఘ్నచ్-మాత్రచ్-తయప్-ఠక్-ఠఞ్-కఞ్ - క్వరప్ప్రత్యయా న్త ములైనవియునగు ప్రాతిపదికములకు స్త్రీత్వద్యోతకముగా జీప్ వచ్చును-

మూలం :

అత్ర టిత్ త్రివిధః—
ప్రత్యయః
ప్రాతివదకం
ధాతుశ్చ ఇతి.
తత్ర టిత్ప్రత్యయా న్తః ఉదాహ్రియతే యథా—

కురుచరీ: అత్రకురుచరశబ్దస్య టిత్ ప్రత్యయా న్తత్వాత్ జీపి కురుచరీతి రూపమ్. కురుషుచరతీతి అధికరణే ఉపపదే క ర్తరి ట ప్రత్యయః

అనువాదము :

ఇందు "టిత్" మూడు విధములుగా నున్నది. ప్రత్యయము-ప్రాతిపదికము-ధాతువు అని.

అందు టిత్ ప్రత్యయా న్తముదాహరింప బడుచున్నది-

కురుచరీ: ఇచ్చట 'కురచర' శబ్దము టిద న్తముగాన "జీప్" రాగా "కురుచరీ" అని రూపము-కురుచరశబ్దము అధికరణార్థకమైన కురుశబ్దము, ఉపపదమైనందువలన 'ట' ప్రత్యయమురాగా టి ద న్తమైనది.

మూలం :

నదీ శబ్దస్య నదట్ ఇతి టిత్ ప్రాతిపదికత్వాత్, తతోఽపి జీప్; నదీ ఇతి రూపమ్.

అనువాదము :

నదీ ఈ శబ్దము "నదత్" ప్రత్యయాన్తమైనందు వలన టిద న్తము కాగా "జీప్" రాగా "నదీ" యను రూపము నొందినది.

మూలం :

బహుకురుచరా ఇత్యత్ర బహవః కురుచరాః యస్యా మితి విగ్రహః. అత అస్య ఉపసర్జనత్వాత్ నాత్ర జీప్.

వక్ష్యమాణా-ఇత్యత్ర టాపేవ న తు జీప్.

అనువాదము :

బహుకురుచరా అనునెడ "బహవః కురుచరాః యస్యామ్" అనివిగ్రహము. ఇదిబహువ్రీహియై యుపసర్జనమైనది గాన జీప్ రాలేదు.

వక్ష్యమాణా: ఇచ్చట టాప్ వచ్చును కాని జీప్ రాదు.

మూలమ్ :

సౌపర్ణేయీ ఇత్యత్ర సుపర్ణస్య అపత్యం స్త్రీ ఇత్యర్థే ఢక్ ప్రత్యయః ప్రాప్తః. అస్య ఢాంతత్వాత్ జీప్ భవతి.

అనువాదము :

సౌపర్ణేయీ సుపర్ణస్య అపత్యం స్త్రీ అని విగ్రహము. ఇచ్చట అపత్యార్థమున 'ఢక్' ప్రత్యయమురాగా ఢాన్తమైనందువలన జీప్ వచ్చినది.

మూలమ్ :

ఐంద్రీ: ఇంద్రో దేవతా అస్యా ఇత్యర్థే అణ్ అణన్తత్వాత్ జీప్ భవతి.

అనువాదము :

ఐన్ద్రీ: ఇచ్చట "ఇన్ద్రోదేవతా అస్యాః" అనునర్థమున అణ్ ప్రత్యయము రాగా, అణన్త మగుట వలన జీప్ వచ్చినది.

మూలమ్ :

ఔత్సీ: ఇత్యత్ర ఉత్సస్య ఇయమిత్యర్థే అణి జీపేవ భవతి.

అనువాదము :

ఔత్సీ: ఇచ్చట 'ఉత్సస్య ఇయమ్' అనునర్థమున అణ్ రాగా "జీప్" వచ్చినది.

మూలమ్ :

ఊరుద్వయసీః ఊరూ ప్రమాణ మస్యా ఇత్యర్థే ద్వయసచ్ ప్రత్యయే తదంతాత్ జీప్ భవతి.

అనువాదము :

ఊరుద్వయసీః ఊరూప్రమాణ మస్యాః అనునర్థమున 'ద్వయసచ్' ప్రత్యయమురాగా జీప్ వచ్చినది.

మూలమ్ :

ఊరుదఘ్నీ: అత్రాఽపి పూర్వవత్ ప్రమాణార్థే దఘ్నచ్ ప్రత్యయే జీపేవ భవతి.

అనువాదము :

ఊరుదఘ్నీ: ఇచ్చటకూడ పూర్వమువలె ప్రమాణార్థమున 'దఘ్నచ్' ప్రత్యయమురాగా జీప్ వచ్చినది.

మూలమ్ :

ఊరుమాత్రీః అత్రాఽపి పూర్వవత్ ప్రమాణార్థే మాత్రచ్ ప్రత్యయే జీప్భవతి.

అనువాదము :

ఊరుమాత్రీః ఇచ్చట గూడ పూర్వమువలె మాత్రచ్ ప్రత్యమురాగా 'జీప్' వచ్చినది.

మూలమ్ :

పఞ్చతయీ: పఞ్చ-అవయవా యస్యా ఇత్యర్థే తయప్ ప్రత్యయే తదంతాత్ జీప్:

అనువాదము :

పఞ్చతయీ: "పఞ్చ అవయవాః యస్యాః" అనివిగ్రహమున అవయవార్థమున "తయప్" రాగా జీప్ వచ్చినది.

మూలమ్ :

ఆక్షికీ: అక్షైర్దీవ్యతి ఇత్యర్థే అక ప్రత్యయే ఆదివృద్ధౌ తదంతాత్ ఙీప్ భవతి.

అనువాదము :

ఆక్షికీ: "అక్షైర్దీవ్యతి" అనునర్థమున "ఠక్" ప్రత్యయము వచ్చి ఆదివృద్ధిరాగా ఙీప్ వచ్చినది.

మూలమ్ :

లావణికీ: లవణం పణ్య మస్యా ఇత్యర్థే ఠఞ్ ప్రత్యయే, ఆదివృద్ధౌ తదంతాత్ ఙీప్ భవతి.

అనువాదము :

లావణికీ: లవణం పణ్యమ్, అస్యాః "అనునర్థమున "ఠఞ్" ప్రత్యయ మురాగా ఆదివృద్ధి వలన తదన్తమునకు ఙీప్ వచ్చినది.

మూలమ్ :

యాదృశీ: యచ్ఛబ్దే ఉపపదే దృశః కఞ్, యకారస్య దీర్ఘః తతశ్చ ఙీప్ భవతి.

అనువాదము :

యాదృశీ: యచ్ఛబ్దము ఉపపదమైనప్పుడు దృశ్ధాతువునకు కఞ్ రాగా యకారము దీర్ఘమగును. తర్వాత 'ఙీప్' వచ్చును.

మూలం :

ఇత్వరీ: ఇణ్ ధాతోః క్వరప్ ప్రత్యయే తుగాగమే చ ఇత్వర శబ్దః. తస్మాత్ ఙీప్ భవతి.

అనువాదము :

ఇత్వరీ: ఇణ్ ధాతువునకు 'క్వరప్' ప్రత్యయమును తుగాగమును జేయగా నేర్పడిన ఇత్వర శబ్దమునకు 'ఙీప్' వచ్చును.

మూలం :

చౌరీ: చురా శీల మస్యా ఇత్యర్థే ణ ప్రత్యయః. ఆదివృద్ధౌ చౌరశబ్దః. తస్మాత్ ఙీప్ భవతి.

అనువాదము :

చౌరీ: చురాశీలమస్యాః అనునర్థమున ణ ప్రత్యయమురాగా ఆదివృద్ధిరాగా దానికి ఙీప్ వచ్చును.

మూలమ్ :

సై్త్రణీ: అత్ర సై్త్రణ శబ్దః నఞ్ ప్రత్యయాంతః. తస్మాత్ తతో ఙీప్.

అనువాదము :

సై్త్రణీ: ఇది నఞ్ ప్రత్యయాన్తము దీనికి ఙీప్ వచ్చును.

మూలమ్ :

పౌంస్నీ: అత్ర పౌంస్న శబ్దః స్నఞ్ ప్రత్యయాంతః తతో ఙీప్.

అనువాదము :

పౌంస్నీ: ఇచ్చట పౌంస్న శబ్దము 'స్నఞ్' ప్రత్యయాన్తము. దానికి ఙీప్ వచ్చును.

మూలమ్ :

శాక్తికీ: శక్తిః ప్రహరణం అస్యా ఇత్యర్థే ఈకక్ ప్రత్యయే ఆదివృద్ధౌ శాక్తిక ఇతి భవతి. తతః ఙీపి శాక్తికీతి రూపం భవతి.

అనువాదము :

శాక్తికీ: శక్తిః ప్రహరణం అస్యాః అనునర్థమున 'ఈకక్' ప్రత్యయము వచ్చి ఆదివృద్ధిరాగా దానికి ఙీప్వచ్చును.

మూలమ్ :

ఆఢ్యఙ్కరిణీ: అనాఢ్యః ఆఢ్యః క్రియతే అనయా ఇత్యర్థే ఖ్యుఞ్ ప్రత్యయః. తస్య అనాదేశః. ముమాగమః. ణత్వం చ తతః ఙీప్.

అనువాదము :

ఆఢ్యఙ్కరిణీ: అనాఢ్యః, ఆఢ్యఃక్రియతే అనయా యను నర్థమున "ఖ్యుఞ్" ప్రత్యయము, దానికి అనాదేశము, ముగాగమము, ణత్వము, రాగా ఆఢ్యఙ్కరిణీ యనురూపము.

మూలమ్ :

తరుణీ: తరుణ శబ్దస్య స్త్రీత్వే ద్యోత్యే ఙీప్ భవతి.

అనువాదము :

తరుణీ తరుణశబ్దమునకు స్త్రీత్వద్యోతకముగా "ఙీప్" వచ్చును.

మూలమ్ :

తలునీ: ఇత్యత్ర తలున శబ్దాత్ స్త్రీత్వే ద్యోత్యే ఙీప్ భవతి.

అనువాదము :

ఇట్లే 'తలునీ' అనునెడ "తలునీ"శబ్దమునకు స్త్రీత్వద్యోతకముగా జీప్ రాగా "తలునీ" అను రూపము.

మూలమ్ :

గార్గీ: గర్గస్య అపత్యం స్త్రీ ఇత్యర్థే యత్ ప్రత్యయే, ఆదివృద్ధౌ, అకారలోపే యకారలోపే, తదుత్తరస్య అకారస్య లోపే, జీప్ భవతి.

అనువాదము :

గార్గీ: "గర్గస్య అపత్యంస్త్రీ" యనునర్థమున 'యత్' ప్రత్యయము, ఆదివృద్ధి అకారయకారలోపములు రాగా "జీప్" వచ్చును.

మూలమ్ :

ద్వైప్యా: ద్వీపే భవా. అనపత్యాధికారే విద్యమానత్వాత్ నాత్ర జీప్ కింతు టాప్ భవతి.

దైవ్యా: దేవస్య అపత్య మిత్యర్థే జీపం విహాయ టాప్ భవతి.

అనువాదము :

ద్వైప్యా: ద్వీపే భవా = ద్వైప్యా, అనపత్యాధికారమున నుండుటవలన దీనికి 'జీప్' రాదు-కాన "టాప్" వచ్చును.

మూలమ్ :

గార్గ్యాయణీ: గర్గస్య అపత్యం స్త్రీ ఇత్యర్థే ష్ఫ ప్రత్యయే ఆయన్నాదేశే తత్ర యకారోత్తరస్య అకారస్యలోపే జీషి ణత్వే చ గార్గ్యాయణీతిరూపమ్.

అనువాదము :

గార్గ్యాయణీ "గర్గస్య అపత్యం స్త్రీ" అను నర్థమున 'ష్ఫ' ప్రత్యయము ఆయన్నాదేశము. యకారము తర్వాతనున్న, అకారమునకులోపము, "జీష్" ణత్వము, రాగా 'గార్గ్యాయణీ' యనిరూపము సిద్ధించును.

మూలమ్ :

లౌహిత్యాయనీ: లోహితస్య అపత్యం స్త్రీ ఇత్యర్థే, పూర్వవదేవ అత్రాపి జీష్.

అనువాదము :

లౌహిత్యాయనీ: లోహితస్య అపత్యంస్త్రీ యనునర్థమున పూర్వము వలెనే ప్రత్యయములు రాగా జీష్ వచ్చున.

మూలమ్ :

కాత్యాయనీః కతస్య అపత్యం స్త్రీ ఇత్యర్థే అత్రాఽపి పూర్వవదేవ జీష్.

అనువాదము :

కాత్యాయనీః కతస్య అపత్యం స్త్రీ యనునర్థమున పూర్వమువలెనే జీష్ వచ్చును.

మూలమ్ :

కౌరవ్యాయణీః కురోరపత్యం స్త్రీ ఇతి విగ్రహే పూర్వవదేవ ప్రక్రియాయాం, జీష్ భవతి.

అనువాదము :

కౌరవ్యాయణీః కురోః అపత్యంస్త్రీ = కౌరవ్యాయణీ, అనునర్థమున పూర్వమువలెఁ బ్రక్రియనుఁ జేయగా జీష్ వచ్చును.

మూలమ్ :

మాణ్డూకాయనీః మణ్డూకస్య అపత్యం స్త్రీ ఇత్యరే పూర్వవత్ ప్రక్రియాయాం జీష్ భవతి.

అనువాదము :

మాండూక్యాయనీః మణ్డూకస్య అపత్యం స్త్రీయను నర్థమున పూర్వము వలెనే ప్రక్రియతో "జీష" వచ్చును.

మూలమ్ :

ఆసురాయణీఃఅసురస్య అపత్యం స్త్రీ ఇత్యర్థే పూర్వవత్ ప్రక్రియాయాం జీష్ భవతి.

అనువాదము :

ఆసురాయణీః అసురస్య అపత్యంస్త్రీ యనునర్థమున పూర్వమువలెనే ప్రక్రియఁజేయగా జీష్ వచ్చును.

మూలమ్ :

కుమారీః ప్రథమ వయోవాచిత్వాత్ అత్ర జీప్.

అనువాదము :

కుమారీః ఇది ప్రథమవయస్సునుఁజెప్పును కానదీనికి "జీప్"వచ్చును.

మూలమ్ :

వధూటీః చరమ భిన్న వయోవా చిత్వార్థే జీప్.

అనువాదము :

వధూటీ: కడపటివయస్సుకంటె భిన్నమైన వయస్సును జెప్పును కాన దీనికిని "ఙీప్" వచ్చును.

మూలమ్ :

చిరణ్టీ: అత్రాపి చరమ భిన్న వాచిత్వార్థే ఙీప్.

అనువాదము :

చిరణ్టీ: ఇదియు వధూటీ శబ్దమువలె "ఙీప్"ను పొందును.

మూలమ్ :

త్రిలోకీ: త్రయాణాం లోకానాం సమాహారః ఇతి విగ్రహే త్రిలోక శబ్దస్య ద్విగుత్వాత్ తతః ఙీప్ భవతి.

అనువాదము :

త్రిలోకీ: త్రయాణాం లోకానాం సమాహారః యను నర్థమున, ద్విగువైనందువలన "ఙీప్" వచ్చినది.

మూలమ్ :

త్రిఫలా: త్రయాణాం ఫలానాం సమాహార ఇతి విగ్రహే ద్విగుత్వేఽపి అజాది గణపాఠాత్ నాఽత్ర ఙీప్ కింతు టాపేవ.

అనువాదము :

త్రిఫలా: త్రయణాం ఫలానాం సమాహారః యని విగ్రహముచేయగా, నిదిద్విగునైనను. అజాదిగణపాఠము వలన దీనికి టాప్ వచ్చునుగాని ఙీప్ రాదు. త్ర్యనీకా దీనికి పూర్వమువలెనే టాప్ వచ్చును.

మూలమ్ :

త్ర్యనీకా: త్రయాణా మనీకానాం సమాహార ఇతి విగ్రహే ద్విగుత్వేఽపి నాఽత్ర ఙీప్ కింతు అజాది గణపాఠాత్ టాప్ భవతి.

అనువాదము :

త్ర్యనీకా: దీనికి పూర్వమువలెనే టాప్ వచ్చును.

మూలమ్ :

పఞ్చాశ్వా: అత్ర పఞ్చభి రశ్వైః క్రీతా ఇత్యర్థే ఠక్ ప్రత్యయే తస్య లుకి ఙీప్ న భవతి కింతు టాబేవ.

అనువాదము :

పఞ్చాశ్వా: పఞ్చభిరశ్వైః క్రీతాయను నర్థమున "ఠక్" ప్రత్యయము రాగా, అజాదిగణపాఠమువలన దానికి టాప్ వచ్చును.

మూలమ్ :

ద్వైబిస్తా: ద్వౌ బిస్తౌ పచతీ త్యర్థః, ఠక్. తస్య లుక్ చ. అస్య బిస్తాన్తత్వాత్ నఙీప్; కింతుటాపేవ।

అనువాదము :

ద్విబిస్తా: "ద్వౌబిస్తౌ పచతి" అనునర్థమున ఠక్ప్రత్యయము. దానికి లోపమురాగా, అజాదిగణ పాఠమువలన దీనికి టాప్ వచ్చును.

మూలమ్ :

ద్వ్యాచితా: ద్వౌ ఆచితౌ వహతీ త్యర్థే ఠఞ్ తస్య లుకి ఙీప్ న భవతి; కింతు టాబేవ.

అనువాదము :

ద్వ్యాచితా: ద్వౌ ఆచితౌ వహతి యను నర్థమున ఠఞ్, దానికి లుక్ వచ్చును తర్వాత టాప్ వచ్చును.

మూలమ్ :

పంచాశ్వీ: పంచానా మశ్వానాం సమాహార ఇత్యర్థే ఙీప్ భవత్యేవ.

అనువాదము :

పఞ్చాశ్వీ: పఞ్చానా మశ్వానాం సమాహారః-అనునర్థమున "ఙీప్" వచ్చును.

మూలమ్ :

ద్వికాండా: ద్వే కాండే యస్యా ఇత్యర్థే విహితస్య మాత్రచ్ ప్రత్యయస్య లోపాత్ నాత ఙీప్ కింతు టాపేవ. అయం ద్వికాండ శబ్దః క్షేత్రార్థకః కదైవ న ఙీప్

ద్వికాండీరజ్జుః ఇతి క్షేత్రారకత్వం పరిత్యజ్య రజ్జ్వర్థకత్వే టాప్ న భవతి కింతు ఙీప్.

అనువాదము :

ద్వికాణ్డా: ద్వేకాణ్డే యస్యాః అనునర్థమున విధింపబడిన మాత్రచ్ ప్రత్యయములోపింపగా "ఙీప్" రాక "టాప్" వచ్చును. ఇది క్షేత్రమును

బోధించునుకాన ''జీప్'' రాదు. త్రాటిని బోధించునప్పుడు జీప్‌రావచ్చును. కావుననే "ద్వికాణ్డీరజ్జుః" అనురూపము.

మూలమ్ :

ద్విపురుషీ: ద్వౌ పురుషౌ ప్రమాణ మస్యా ఇత్యర్థే జీప్ భవతి. తస్య వికల్పత్వాత్ టాబపి భవతి. తథా చ ద్విపురుషా ఇత్యపి రూపమ్.

అనువాదము :

ద్విపురుషీ: ద్వౌపురుషౌ ప్రమాణమస్యా అనునర్థమున జీప్ వచ్చును. అది వికల్పముగాన టాప్ గూడవచ్చును కాన ద్విపురుషా యనియు రూపము.

మూలమ్ :

కుణ్డోధ్నీ: కుణ మివ ఊధః యస్యా ఇతి బహువ్రీహౌ అనజి, తతః జీప్.

అనువాదము :

కుణ్డోధ్నీ: కుణ్డమివ ఊధః యస్యాః అనునర్థమున అనజ్-రాగా తర్వాత, 'జీష్' వచ్చును.

మూలమ్ :

ద్వ్యూధ్నీ: ద్వే ఊధసీ యస్యా ఇతి బహువ్రీహౌ అనజి, జీపి, అల్లోపే రూపమ్. నాఽత్ర జీష్.

అనువాదము :

ద్వ్యూధ్నీ: ద్వే ఊధసీయస్యాః అనుబహువ్రీహియందు అనజ్‌ను, జీప్‌ను. అకారలోపము నుఁజేయగా రూపము. ఇచ్చట "జీష్" రాదు.

మూలమ్ :

అత్యూధ్నీ: అతిశయితం ఊధః యస్యా ఇతి బహువ్రీహౌ పూర్వ వదనజాదౌ జీపి రూపమ్. నాత్ర జీష్.

అనువాదము :

అత్యూధ్నీ: అతిశయితం, ఊధః యస్యాస్సా అని బహువ్రీహియందు పూర్వమువలె అనజాదేశాదులుచేయగా జీప్ వచ్చును కాని జీష్ రాదు.

మూలమ్ :

ద్విదామ్నీ: ద్వే దామనీ యస్యా ఇతి విగ్రహే జీపః ప్రతిషేధాత్ అత్ర జీప్ విధానమ్.

అనువాదము :

ద్విదామ్నీ: ద్వేదామనీయస్యాః అనువిగ్రహమున జీప్ ప్రతిషిద్ధమైనందు వలన "జీష్" వచ్చును.

మూలమ్ :

ద్విహాయనీ: ద్వే హాయనే యస్యా ఇతి విగ్రహే అదంతత్వాత్ టాపి ప్రాప్తే అత్ర జీప్ విధానమ్.

అనువాదము :

ద్విహాయనీ: ద్వేహాయనే యస్యాః అను విగ్రహమున అద న్తమైనందు వలన టాప్ ప్రా ప్తింపగా దానిని వారించి జీప్ వచ్చును.

మూలమ్ :

త్రిహాయణీ: త్రీణి హాయనాని యస్యా ఇతి విగ్రహః. అత్ర వయో వాచకస్య హాయనస్య జీప్ ణత్వం చ భవతః త్రిహాయణీ బాలా చతుర్హాయణీ బాలా. ఇదం చ ణత్వం త్రిచతుర్భ్యాం పరస్య హాయనస్యైవ భవతి.

అనువాదము :

త్రిహాయణీ: త్రీణిహాయనానియస్యాః అని విగ్రహము. వయస్సునుఁ జెప్పునట్టిహాయనశబ్దమునకు జీప్, ణత్వములు వచ్చును. ఇట్లే చతుర్హాహాణీ 'బాలా' అనునెడఁ గూడఁజెప్పవలయును. ఈణత్వముత్రి-చతుర్-శబ్దములకు పరమైనహా యన శబ్దమునకే వచ్చును.

మూలమ్ :

సురాజ్ఞీ: శోభనః రాజా యస్యాః ఇతి విగ్రహః. అయం చ, సురాజన్నితి అన్నంత బహువ్రీహిః. అత్ర జకారోత్తరస్య ఉపధాభూ తతస్య అకారస్య లోపే సంధికార్యే జీబేవ భవతి. అతః సురాజ్ఞీ ఇతి.

అనువాదము :

సురాజ్ఞీ: శోభనః రాజాయస్యాః అని విగ్రహము. ఇది సురాజన్-అని, అన్న న్తమగు బహువ్రీహి. ఇచ్చట జకారముపైన ఉపధయగు అకారము లోపించి సంధికార్యమునుఁజేయగా "జీప్" వచ్చును.

మూలమ్ :

శతమూర్ధ్ని ఇతి వేదే రూపమ్. శతం మూర్ధానః యస్యాః ఇతి విగ్రహే ఉపధా లోపే, అనేన జీపి శతమూర్ధ్నీ తి భవతి.

అనువాదము :

శతమూర్ధ్ని: ఇది వైదికరూపము. శతం మూర్ధానః యస్యాస్సా యని విగ్రహము. ఇచ్చట "ధ" కారముపైని యుపధయగు 'అ' కారమునకు లోపమురాగా "జీప్" వచ్చును.

లమ్ :

కేవల, మామక, భాగనుయ, పాప, అపర, సమాన, ఆర్యకృత, సుమఙ్గల, భేషజ } ఇతి నవభ్యః శబ్దేభ్యః సంజ్ఞాయాం, వేదే చ నిత్యం జీప్ భవతి. తేన-

కేవలీ, మామకీ, భాగధేయీ, పాపీ. అపరీ సమానీ ఆర్యకృతీ, సుమఙ్గలీ, భేషజీ, ఇతి స్త్రీలిఙ్గ రూపాణి సిధ్యన్తి

సంజ్ఞాభిన్నస్థలే, వేదభిన్నస్థలే చ కేవలా మామకేత్యాది రూపాణి భవంతి.

అనువాదము :

కేవల, మామక, భాగధేయ, పాప, అపర, సమాన, ఆర్యకృత, సుమఙ్గల, భేషజ } అను నీ తొమ్మిది శబ్దములకు సంజ్ఞయై నప్పుడును, వేదమందును, నిత్యముగా జీప్ వచ్చును.

అందువలన, కేవలీ, మామకీ, భాగధేయీ, పాపీ, అపరీ, సమానీ ఆర్యకృతీ-సుమఙ్గలీ-భేషజీ-అనిరూపములు సిద్ధించును-

సంజ్ఞకానప్పుడు వేదమునకంటె భిన్నస్థలముల యందును, కేవలా, మామకా ఇత్యాది టాబన్త రూపములు వచ్చును.

మూలమ్ :

అన్తర్వత్నీ: అంతః అస్తి అస్యాం గర్భ ఇతి విగ్రహే అన్తః శబ్దస్య మతుప్ నిపాత్యతే. అన్తర్వత్ శబ్దాత్ నుగాగమే అన్తర్వత్-న్-ఇతి స్థితే జీపి, అన్తర్వత్నీ ఇతి రూపమ్.

అనువాదము :

అన్తర్వత్నీ: అంతః అస్తి అస్యాం గర్భః అని విగ్రహము. "అన్తః" శబ్దమునకు "మతుప్" నిపాతింపఁబడును. అందువలన-"అన్తర్వత్" యను రూపమేర్పడును. దానికినుగాగమమురాగా 'అన్తర్వత్న్' అని యేర్పడును. దానిపై "జీప్" రాగా 'అన్తర్వత్నీ" యని రూపమేర్పడు చున్నది.

మూలమ్ :

పతివత్నీ: పతిః అస్యాః అస్తీతి విగ్రహే పతిమత్ ఇతి భవతి. తత్ర మకారః వకారః నిపాత్యతే. తదనన్తరం నుగాగమః. తథా చ పతివత్న్, ఇతి స్థితే జీపి పతివత్నీతి రూపమ్.

అనువాదము :

పతివత్నీ: "పతిః అస్యాః అస్తి" యని విగ్రహము చేయగా "పతిమత్" అని రూపమేర్పడును. అందుమకారమునకు వత్వము నిపాతింపఁబడును. తర్వాత నుమాగమమురాగా "పతివత్న్" అని రూపమేర్పడగా తర్వాత "జీప్" రాగా "పతివత్నీ" అనురూపము సిద్ధించును.

మూలమ్ :

పత్నీ: పతిశబ్దస్య యాగేన సంబంధే నకారః భవతి. పతి-న,=పత్న్ ఇతి స్థితే జీపి పత్నీ ఇతి భవతి.

అనువాదము :

పత్నీ: పతిశబ్దమునకు యాగసంబంధముచే నకారమురాగా పతి + న్ అని యేర్పడగా, "జీప్" వచ్చి, "పత్నీ"యని రూపము సిద్ధించినది.

మూలమ్ :

పూర్వపదేన సహితస్య పతిశబ్దస్య వికల్పేన "నః" భవతి.

తథా చ గృహపత్నీ ఇత్యత్ర గృహస్య పతిః ఇతి విగ్రహే గృహపతి రితి గృహపత్నీ ఇతి చ రూపద్వయమ్.

ఏవమేవ బహువ్రీహౌ దృఢపత్నీ దృఢపతిః ఇతి వృషలపత్నీ, వృషలపతిః ఇతి చ, రూపద్వయమ్.

అనువాదము :

పూర్వపదముతోఁగూడిన పతిశబ్దమునకు వికల్పముగా 'నకారము' వచ్చును. కావున.

గృహపత్నీ: యనునెడ "గృహస్యపతిః" యని విగ్రహంమునుఁజేయగా- గృహపత్నీ యనియు గృహపతిః యనియు రెండు రూపములేర్పడుచున్నవి.

ఇట్లే బహువ్రీహి సమాసమందును-

దృఢపత్నీ,
దృఢపతిః
వృషలపత్నీ,
వృషలపతిః అని రెండు రూపములు సిద్ధించును.

మూలమ్ :

సపత్నీ: సమానః పతిః యస్యా ఇతి విగ్రహే నకారే జీపి చ పూర్వవత్ సపత్నీ ఇతి రూపమ్. ఇత్థమేవ ఏకః పతిః యస్యాస్సా ఏకపత్నీ ఇతి, వీరః పతిః యస్యాస్సా వీరపత్నీ ఇతి చ జ్ఞేయమ్.

అనువాదము :

సపత్నీ: "సమానఃపతిః యస్యాః" అని విగ్రహముఁజేయగా నకారము, జీప్, రాగా "సపత్నీ" యని రూపము. ఇట్లే ఏకః పతిః యస్యాస్సా యని విగ్రహమునను సరించి "ఏకపత్నీ" యనియు, "వీరః పతిః యస్యాః" అని విగ్రహమునను సరించి 'వీరపత్నీ' "యనియు రూపము లేర్పడుచున్నవి.

మూలమ్ :

పూతక్రతాయీ: పూతక్రతు శబ్దాత్ స్త్రీత్వ ద్యోతకతయా ఐ, జీప్ చ భవతః

పూతక్రతోః స్త్రీ ఇత్యత్ర పూతక్రతుశబ్దాత్ ఉకారస్య ఐకారే సతి పూతక్రత్ + ఐ ఇతి స్థితే. తతః జీపి సంధికార్యే సతి పూతక్రత్ + అయ్ + ఈ = పూతక్రతాయీతి రూపం సిద్ధ్యతి యయా యాగాః పవిత్రితాః సా పూతక్రతాయీ ఇత్యుచ్యతే.

అనువాదము :

పూతక్రతాయీ: పూతక్రతు శబ్దమునకు స్త్రీత్వద్యోతకముగా, ఐ-జీప్'లు వచ్చును. పూతక్రతోః స్త్రీ యను నర్థమున, పూతక్రతు శబ్దమునకు చివర నున్న ఉకారమునకు "ఐ" కారము రాగా, పూత్రక్రత్ + ఐ, యనికాగా తర్వాత జీప్, వచ్చును. సంధికార్యమురాగా పూతక్రత్ + ఆయ్ + ఈ = పూతక్రతాయీ యనిరూపము సిద్ధించును. ఎవతెచే యాగములు పవిత్రములు గావింపబడునో, ఆమె పూతక్రతాయీ యని చెప్పబడును.

మూలమ్ :

వృషాకపాయీః వృషాకపి శబ్దాత్ ఐకారః అంతాదేశః తతః జీప్ చ భవతః. తథాచ వృషాకప్ + ఐ + ఇత్యేతత్ సంయోజనేన వృషాకపై ఇతి భవతి. తతః జీపి వృషాకపై + ఈ ఇతి స్థితే ఆయాదేశే సతి వృషాకపాయీ ఇతి రూపం భవతి.

వృషాకపాయీశబ్దః లక్ష్మ్యాః గౌర్యాశ్చ వాచకః

అనువాదము :

వృషాకపాయీ: వృషాకపి శబ్దమునకు "ఐ" అన్తాదేశము తర్వాత వచ్చును. అట్లురాగా వృషాకప్ + ఐ + అని కాగా వానిని కలుపగా "వృషాకపై" యనియగును. తర్వాత "జీప్" రాగా "వృషాకపై + ఈ" యని ఏర్పడును. తర్వాత "పై"లోని ఐకారమునకు ఆయాదేశమురాగా వృషాకప్ + ఆయ్ + ఈ = వృషాకపాయీ యని రూపము సిద్ధించుచున్నది. వృషాకపి శబ్దము లక్ష్మిగౌరీ వాచకము.

మూలమ్ :

కుసితాయీ కుసిదాయీ: పూర్వవదేవ అనయోరపి ఐకారః అంతాదేశః భవతి. తథాచ కుసిత్ + ఐ కుసిద్ + ఐ ఇతి స్థితే తతః సంయోజనే కుసితై కుసిదై ఇతి భవతః తదః జీపి కుసితై + ఈ, కుసిద్దై + ఈ ఇతి స్థితే ఆయాదేశేన కుసితాయీ, కుసిదాయీ, ఇతి చ రూపద్వయం సిద్ధ్యతి.

అనువాదము :

కుసితాయీ కుసిదాయీ: పూర్వమువలె నీ రెంటికిని "ఐ" కారము అన్తాదేశమగును. అందువలన కుసిత్ + ఐ, కుసిద్ + ఐ అని రూపములేర్పడును. తర్వాత 'జీప్' రాగా, కుసితై + ఈ, కుసిదై + ఈ అని యుంటగా ''ఆయా'' దేశముచే, కుసిత్ + ఆయ్ + ఈ = కుసితాయీ, కుసిద్ + ఆయ్ + ఈ = కుసిదాయీ అనియు రూపము లేర్పడును.

మూలమ్ :

మనావీమనాయీ: మనుశబ్దాత్, ఔకారః, ఐకారశ్చ ఆదేశౌ వా భవతః—

తథాచ మనుశబ్దాత్ ఔకారే,

మన్ + ఔ ఇతి స్థితే తతః జీపి మన్ + ఔ + ఈ ఇతి స్థితే ఆవాదేశే, మనావీ ఇతి రూపం భవతి.

మనుశబ్దాత్ ఐకారే మన్ + ఐ ఇతి స్థితే తతః జీపి పూర్వవత్ ఆయాదేశే మనాయీ ఇతి రూపం భవతి.

అనువాదము :

మనావీ మనాయీ: మనుశబ్దమునకు, ఔకారము, ఐకారము ఆదేశము లగును.

మను శబ్దమునకు 'ఔకార' ము రాగా మన్ + ఔ అని యుండగా తర్వాత 'జీప్' రాగామన్ + ఔ + ఈ అని యేర్పడగా, పిదప 'ఆవా' దేశమురాగా ''మనావీ'' యనురూప మేర్పడుచున్నది.

మను శబ్దమునకు 'ఐ' కారమురాగా, మన్ + ఐ యనికాగా, తర్వాత 'జీప్' రాగా 'ఆయాదేశమురాగా 'మనాయీ' యను రూపము సిద్ధించును.

మూలం :

మనుః : పూర్వోక్తస్య ఐకారాదేశస్య ఔకారదేశస్య చ వికల్పత్వాత్ తదభావ పక్షే మను రిత్యేవ రూపం భవతి.

అనువాదము :

పైనఁజెప్పిన ఔకారము, ఐకారము, వికల్పములు గానవి రాని పక్షమున, 'మనుః'' అని ప్రకృతి రూపమేయుండును.

మూలమ్ :

ఏనీ; ఏతా :

ఏతశబ్దః శ్వేతవర్ణవాచకః । తథాచ తద్ఘటకస్య తకారస్య నకారే జీపి చ ఏనీ ఇతి రూపం భవతి. తదభావ పక్షే ఏతా ఇతి టాప్ భవతి.

అనువాదము :

ఏనీ-ఏతా : వర్ణవాచకమైన ఏతశబ్దములోని తకారమనకు. నకారము, స్త్రీత్వ ద్యోతకముగా 'జీప్' వికల్పముగా వచ్చును.

ఏత శబ్దము శ్వేతవర్ణవాచకము కాన నా 'ఏత' శబ్దమునందుఁజేరిన తకారమునకు నకారము, జీప్ రాగా 'ఏనీ' యనురూపమేర్పడు చున్నది. అదిరానిపక్షమున ''ఏతా'' యని 'టాప్' వచ్చును.

మూలమ్ :

రోహిణీ-రోహితా : అత్రాఽపి పూర్వపదేవ తకారస్య నకారే ణత్వే జీపి చ రోహిణీ ఇతి రూపమ్. తదభావ పక్షే టాపి రోహితా ఇతి రూపమ్.

అనువాదము :

రౌహిణీ-రోహితా : ఇచ్చటగూడ పూర్వమువలె తకారమునకు నకారము దానికి 'ణత్వము' ''జీప్'' రాగా రోహిణీ యనియు. అవి రాని పక్షమున ''టాప్'' రాగా రోహితా యనియు రూపములు సిద్ధించుచున్నవి.

మూలమ్ :

పిశఙ్గీ-పిశఙ్గా : అత్ర పిశజశబ్దాదపి వా జీప్ భవతి. అతః పిశఙ్గీ ఇతి, తదభావ పక్షే టాపి పిశఙ్గా ఇతి చ రూపమ్.

అనువాదము :

పిశఙ్గీ-పిశఙ్గా : ఇచ్చట 'పిశఙ్గ' శబ్దమునకు వికల్పముగా 'జీప్' [illegible] కాని 'పిశఙ్గీ' యను రూపము సిద్ధించుచున్నది. అది రానిపక్షమున 'టాప్' రాగా పిశఙ్గా యనురూపము సిద్ధించును.

మూలం :

అసితా, పలితా : అనయోః నత్వం జీష్ చ న భవతః

అసిక్నీ; పలిక్నీ: పూర్వోక్తయోః అసిత పలిత శబ్దయోః వేదే త ఇత్యస్య క్నాదేశం జీషం చ వదన్తి అతః:-

అసిక్నీ పలిక్నీ: ఇతి రూపే ఛందసి భవతః.

అనువాదము :

అసితా-పలితా: వీనికి, "నత్వము" "జీప్" రావు.

అసిక్నీ-పలిక్నీ: పైనఁజెప్పిన "అసిత-పలిత" శబ్దములకు వేదమునందు "క్నమ్" అని యాదేశమురాగా "జీప్" వచ్చి అసిక్నీ, పలిక్నీ యనురూపము లేర్పడుచున్నవి.

మూలం :

అవదాతా: అవదాత శబ్దస్య శుద్ధవాచకత్వ మేవ న పునర్వర్ణవాచకత్వమ్. తస్మాత్ తతః నకారః జీప్ చ న భవతః కింతు టాపి అవదాతా ఇత్యేవ రూపం భవతి.

అనువాదము :

అవదాతా: అవదాతశబ్దము, వర్ణవాచకముకాదు. అది విశుద్ధమైన దానినిఁ జెప్పును. కాన 'అవదాతా' యనియేరూపము. అనగా నకారము జీప్, రావు. కేవలము 'టాప్' వచ్చును.

మూలం :

కల్మాషీ: తకారోపధభిన్న శబ్దేభ్యః స్త్రీత్వే జీప్ భవతి. తేన కల్మాష శబ్దాత్ జీపి కల్మాషీ ఇతి రూపమ్.

అనువాదము :

కల్మాషీ: తకారము ఉపధగాలేని శబ్దములకు స్త్రీత్వద్యోతకముగా "జీప్" వచ్చును. కాన కల్మాషశబ్దమునకు "జీప్" రాగా 'కల్మాషీ' యను రూపము సిద్ధించుచున్నది.

మూలమ్ :

సారఙ్గీ: పూర్వవదేవ అత్రాపి జీప్.

అనువాదము :

సారఙ్గీ: పూర్వమువలె నిచ్చటగూడ 'జీప్ మాత్రమే వచ్చును.

మూలం :

నర్తకీ: యేషాం షకారః ఇత్, తత్ప్రత్యయాన్తేభ్యః గౌరాదిగణపఠితేభ్యశ్చ శబ్దేభ్యః జీష్ భవతి. నృతీ (గాత్రవిక్షేపే) ఇతి నృత్ ష్వున్ ప్రత్యయః, సః షిత్, తత్ర షకారస్య లోపే నకారోపి ఇత్ తయో ర్లోపే, అకాదేశే లఘూపధ గుణే నర్తక ఇతి భవతి. తతః జీషి నర్తకీ ఇతి రూపం సిద్ధ్యతి.

అనువాదము :

నర్తకీ: షకారమును ఇత్తుగా గల్గిన ప్రత్యయమును చివరగల్గిన శబ్దములకును, గౌరాదిగణ పఠిత శబములకును "జీష్" వచ్చును. గాత్ర విక్షేపమునుజెప్పు 'నృతీ' ధాతువునకు "ష్వున్" ప్రత్యయము విధింపబడినది. అదిషిత్తు. అందుషకారమునకు లోపము వచ్చును. అందలి నకారము 'ఇత్తు' అగుటవలన దానికిని లోపమువచ్చినది. తర్వాత 'అకా' దేశము వచ్చి లఘూపధ గుణముగాగా అనగా 'నృతీ'లోని ఋకారమునకు 'అర్' అని గుణమురాగా 'నర్తక' యను రూపమేర్పడును. తర్వాత 'జీష్' రాగా "నర్తకీ" యనురూపము సిద్ధించును.

మూలం :

గౌరీ: అయం చ గౌరాదిగణ పఠితః. తతః జీషి గౌరీ ఇతి రూపమ్.

అనువాదము :

గౌరీ: ఇది గౌరాది గణమున పఠితముకాన దీనికిని 'జీష్' రాగా 'గౌరీ' యను రూపమేర్పడుచున్నది.

మూలమ్ :

అనడుహీ: అనడుహ్ శబ్దాత్ జీషి రూపమ్.

అనడ్వాహీ: అనడుహ్ శబాత్ వికల్పేన ఆమి తతః జీషి రూపమ్.

అనువాదము :

అనడుహీ: అనడుహ్ 'శబ్దమునకు 'జీష్' రాగా అనడుహీ యను రూపము.

అనడ్వాహీ: 'అనడుహ్' శబ్దమునకు వికల్పముగా "ఆమ్" రాగా, 'జీష్' విధించుటచే 'అనడ్వాహీ' యనిరూపము.

మూలమ్ :

మత్సీ: మత్స్య శబ్దాద్ జీషి యకారలోపే రూపమ్.

అనువాదము :

మత్సీ : మత్స్య శబ్దమునకు "జీష్" రాగా, యకారలోపమును జేయుటచే, 'మత్సీ' అనురూపము.

మూలమ్ :

దంష్ట్రా : ఇత్యత్ర షిత్ ప్రత్యయే పరేఽపి జీష్ న భవతి కింతు టాపేవ-

అనువాదము :

దంష్ట్రా ; ఇచ్చట 'ష్ట్రన్" అను 'షిత్' ప్రత్యయము పరమైనను 'జీష్' రాదు-"టాప్" వచ్చును.

మూలమ్ :

జానపదీ : వృత్త్యర్థేఽయం జీషన్తః అన్యత్రజీబన్తః.

అనువాదము :

జానపదీ : జీవికను తెలుపునపుడు ఇది "జీష"న్తము. తద్భిన్నార్థమున, "జీ" బన్తము.

మూలమ్ :

కుణ్డీ : పాత్రార్థే జీషన్తః జారజార్థేఽపి జీబన్తః.

అనువాదము :

కుణ్డీ : పాత్రను చెప్పునప్పుడిది జీషన్తము. జారజుడను నర్థమున నిది "జీ" బన్తము.

మూలమ్ :

కుణ్డా : పాత్ర భిన్నార్థే టాబన్తః.

అనువాదము :

కుణ్డా : పాత్రకంటె భిన్నమయిన యర్థమున దీనికి "టాప్" వచ్చును. కానసప్పుడు 'కుణ్డా' యను రూపమేర్పడును అనగా దహనీయ మని యర్థము.

మూలమ్ :

గోణీ : పూరణీయార్థే జీషన్తః ।

గోణా : పూరణీయ భిన్నార్థే టాప్ భవతి.

అనువాదము :

గోణీ : పూరింపదగిన గోనెమున్నగు నర్థమున "జీప్" వచ్చును. తద్భిన్నార్థమున అనగా నొకరికి పేరుగాఁబెట్టినప్పుడు 'టాప్' వచ్చి,

గోణా యను రూపమేర్పడును.

మూలమ్ :

స్థలీ : మనుష్యైః పరిష్కృతభూమిః

అనువాదము :

స్థలీ : మనుష్యులు త్రవ్వి కల్పించిన భూమియను నర్థమున జీప్ వచ్చును.

మూలమ్ :

స్థలా మనుష్యా పరిష్కృత భూమిః.

అనువాదము :

స్థలా : సహజముగనున్న భూమినిఁ జెప్పునపుడు టాప్ వచ్చును.

మూలమ్ :

ఖాజీ : యవాగ్వర్థే జిషన్తః.

అనువాదము :

ఖాజీ : యవాగునుఁ జెప్పునపుడు జీష వచ్చును.

మూలమ్ :

ఖాజా : యవాగూ భిన్నార్థే టాబన్తః.

అనువాదము :

ఖాజా : యవాగుకంటె భిన్నమగునర్థమునుఁ జెప్పునప్పుడు "టాప్" వచ్చును.

మూలమ్ :

నాగీ : గజవాచకశ్చేత్ జీషన్తః.

అనువాదము :

నాగీ : గజవాచకమైనపుడు జీషన్తము.

మూలం :

నాగా : సర్పవాచకశ్చేత్ టాబన్తః.

అనువాదము :

నాగా: సర్పవాచకమైనపుడు టాబన్తము.

మూలమ్ :

కాలీః వర్ణవాచకశ్చేత్ జీషన్తః.

అనువాదము :

కాలీ: వర్ణవాచక మైనపుడు జీషన్తము.

మూలమ్ :

కాలాః అన్యత్ర టాబన్తః.

అనువాదము :

కాలా: క్రూరార్థకమున టాబన్తము.

మూలమ్ :

నీలీః వస్త్ర భిన్నార్థే జీషన్తః. ఓషధౌ ప్రాణి వాచకత్వేఽపి జీషన్తః. నామ్ని వికల్పః నీలీ, నీలావేతి.

అనువాదము :

నీలీ: వస్త్ర భిన్నార్థమున జీషన్తము. ఓషధివాచకమైనను, ప్రాణివాచకమైనను జీషన్తమే.

నీలాః వస్త్రార్థమున టాప్ వచ్చును.

నీలీ–నీలా: సంజ్ఞయందును వికల్పముగా జీష్ వచ్చునుగాక రెండు రూపములు.

మూలమ్ :

కుశీ: అయోవికారహలాదిశ్చేత్ జీషన్తః.

అనువాదము :

కుశీ: ఇనుముతో తయారైన నాగలి మున్నగు వానిని జెప్పునపుడు జీషన్తము.

మూలమ్ :

కుశాః అన్యా.

అనువాదము :

కుశా: యజ్ఞ సంబంధమైన వస్తువును బోధించునపుడు టాబన్తము.

మూలమ్ :

కాముకీః మైథనేచ్ఛావతీ చేత్ జీషన్తః

అనువాదము :

కాముకీః మైథునేచ్ఛ యున్నప్పుడు జీషన్తము.

మూలమ్ :

కాముకాః ధనాది విషయకేచ్ఛావతీ చేత్ టాప్.

అనువాదము :

కాముకాః ధనాది విషయకమగు కోరిక గల్గినప్పుడు టాబన్తము.

మూలమ్ :

కబరీః కేశసన్నివేశే జీషన్తః.

కబరాః చిత్రవర్ణే టాబన్తః.

అనువాదము :

కబరీః కేశవేశమను నర్థమున జీషన్తము.

కబరాః చిత్రవర్ణమునందు టాబన్తము.

మూలమ్ :

శోణీః అత్ర అ వా జీష్.

శోణాః తదభావ పక్షే టాప్.

అనువాదము :

శోణీః ఇది వికల్పముగా జీషన్తము.

శోణాః జీష్ రానపుడు టాబన్తము.

మూలమ్ :

మృద్వీః ఉదన్తగుణవాచకాత్ వా జీషి రూపమ్.

మృదుః : తదభావపక్షే రూపమ్.

అనువాదము :

మృద్వీః ఉదన్త గుణవాచకముగాన దీనికి వికల్పముగా జీష్ వచ్చినది.

మృదుః: జీష్ రాని పక్షమున ప్రకృతి రూపమునందుండును.

మూలమ్ :

పాణ్డుః : నాత్ర ఙీప్.

అనువాదము :

పాణ్డుః : దీనికి 'ఙీష్' రాదు.

మూలమ్ :

బహ్వీ బహ్వాదిగణపాఠాత్ వా ఙీషి రూపమ్
బహుః : తదభావపక్షే రూపమ్.

అనువాదము :

బహ్వీః బహ్వాదిగణ పాఠమువలన దీనికి వికల్పముగా ఙీష్ వచ్చును.
బహుః: పై విధానము వికల్పముగాన, రాని పక్షమున రూపము.

మూలమ్ :

రాత్రీ రాత్రి : కృత్ప్రత్యయస్య తు—ఇకారః తదన్తాత్ వా ఙీష్. రాత్రిరితి "త్రిప్" ప్రత్యయాన్తః తస్య ఇకారస్య వా ఙీషి రాత్రీ ఇతి, తదభావపక్షే రాత్రి రితి రూపే.

అనువాదము :

రాత్రీః కృత్ప్రత్యయమునకు సంబంధించిన 'ఇ' కారమునుఁ జివరగల శబ్దమునకు ఙీష్ వైకల్పికముగా వచ్చును గాన, దాని ననుసరించి యిట ఙీష్.
రాత్రిః: పై విధివైకల్పికముగాన నది రాని పక్షమునందు, ఈ రూపము.

మూలమ్ :

శకటీ—శకటిః : కృదికారాంతాత్ అకృదికారాంతాత్ సర్వత్ర అక్తిన్నార్థాత్ ఙీష్ భవతి. తేన, శకటి రిత్యత్ర ఙీషి శకటీ ఇతి తదభావే శకటిః ఇతి చ రూపే.

అనువాదము :

శకటీ : కృదికారమును తద్భిన్నమైన 'ఇ' కారమునుఁ జివరఁగల్గిన శబ్దములకు వైకల్పితముగా "ఙీష్" వచ్చునను విధి ననుసరించి యీ రూపము.
శకటిః: పై విధి వైకల్పికముగాన రాని పక్షమునందు, ఈ రూపము.

మూలమ్ :

పద్ధతీ-పద్ధతిః అత్ర క్తిన్నన్తత్వాత్ అప్రాప్తే జీషి, బహ్వాది గణపాఠాత్ జీషి పద్ధతీ ఇతి, తదభావపక్షే పద్ధతి రితి రూపద్వయమ్-

అనువాదము :

పద్ధతీః ఇది క్తిన్నన్తమగుటవలన "జీష్" ప్రాప్తించదు. కాని బహ్వాది గణమునం బఠితమైనందు వలన వైకల్పితముగా 'జీష్' వచ్చినది.

పద్ధతిః : పై 'జీష్' రాని పక్షమున ఈ రూపము.

మూలమ్ :

గోపీ : గోపస్య స్త్రీ ఇతి పుంయోగాత్ అత్ర జీషి- రూపమ్.

గోపాలికాః గోపాలకస్య స్త్రీ ఇతి పుంయోగే సత్యపి నాఽత్ర జీష్. కింతు టాపి రూపమ్.

అనువాదము :

గోపీః "గోపస్యస్త్రీ" యని పుంయోగమువలన నిచ్చట "జీష్" రాగా రూపము.

గోపాలికాః "గోపాలకస్యస్త్రీ" యని పుంయోగమున్నను ఇది పాలక' శబ్దాన్తముగాన "జీష్" రాక "టాబ్" వచ్చినది.

మూలమ్ :

అశ్వపాలికా : పూర్వవదేవ అత్రాపి రూపమ్.

అనువాదము :

అశ్వపాలికాః ఇదియు పూర్వమువలె పాలకాన్తముగాన "జీష్" రాకుండ 'టాప్' వచ్చినది.

మూలమ్ :

సూర్యా : సూర్యస్య స్త్రీ (దేవతా) సూర్యా ఇతి దేవతార్థే చాపి రూపమ్,

సూరీ : దేవతా భిన్నార్థే సూర్యశబ్దాత్ జీషి యకారలోపే రూపమ్ సంతీత్యర్థః. ఇయం తు మానుషీ న దేవతా. అతః పూర్వోక్తటాపః అప్రవృత్తిః ।

అనువాదము :

సూర్యా: "సూర్యస్యస్త్రీ (దేవతా)" యని దేవతార్థమున 'చాప్' వచ్చి రూప మేర్పడినది.

సూరీ: దేవతా భిన్నార్థమున సూర్య శబ్దమునకు 'ఙీష్' రాగా యకార లోపమేర్పడగా నీ రూపము. కుంతియని యర్థము. ఈమె మానవియే గాని దేవత గాదు కాన పూర్వోక్తమైన 'చాప్' రాదు.

మూలమ్ :

ఇంద్రాణీ : ఇంద్రస్య స్త్రీ ఇతి పుంయోగే అనుగాగమః, ఙీష్ చ భవతః. ఏవమేవ, వరుణానీ, భవానీ, శర్వాణీ, రుద్రాణీ, మృడానీతిరూపాణి.

అనువాదము :

ఇన్ద్రాణీ : "ఇన్ద్రస్య స్త్రీ" యని పుంయోగమునందు, అనుగాగమము, "ఙీష్" వచ్చును. ఇట్లే, వరుణానీ, భవానీ, శర్వాణీ, రుద్రాణీ, మృడానీ యను రూపము లూహ్యములు.

మూలమ్ :

మాతులానీ-మాతులీ : మాతులశబ్దాత్ అనుగాగమస్య వికల్పత్వాత్, అనుగాగమే పూర్వవత్ మాతులానీతి, తదభావపక్షే మాతులీ ఇతి చ రూపద్వయమ్. మాతుల స్త్రీ ఇత్యర్థః.

అనువాదము :

మాతులానీ: మాతుల శబ్దమునకు అనుగాగమము వైకల్పికముగాన, అనుగాగమము వచ్చిన పక్షమున ఈ రూపము.

మాతులీ: అది రాని పక్షమున 'ఙీష్' రాగా ఈ రూపము.

మూలమ్ :

ఉపాధ్యాయానీ-ఉపాధ్యాయీ : పూర్వవదేవ అత్ర అనుగాగమస్య వికల్పత్వాత్ ఉపాధ్యాయానీ ఇతి అనుగాగమపక్షే రూపమ్. తదభావపక్షే ఉపాధ్యాయీ ఇతి రూపమ్. ఉపధ్యాయస్యస్త్రీ ఇత్యర్థః ।

ఉపాధ్యాయీ : యా చ స్వయమేవ అధ్యాపికా తత్ర వా ఙీష్ భవతి. తేన ఉపాధ్యాయీతి రూపమ్.

ఉపాధ్యాయా : ఙీషః వికల్పత్వాత్ తదభావపక్షే టాపి రూపమ్. ఇయమపి స్వయమధ్యాపికా.

అనువాదము :

ఉపాధ్యాయానీ: "ఉపాధ్యాయస్యస్త్రీ" యని పుంయోగము ననుసరించి, ఉపాధ్యాయ శబ్దమునకు, ఆనుగాగమమునచ్చి 'ఙీష్' రాగా రూపము.

ఉపాధ్యాయీ : పైవిధి వికల్పముగాన రానిపక్షమున, ఈరూపము.

ఉపాధ్యాయీ : ఏ స్త్రీ స్వయముగ నధ్యాపకురాలో నాయర్థమున "ఙీష్" వచ్చును.

ఉపాధ్యాయా : పైవిధి వైకల్పికము గాన రానిపక్షమున 'టాప్' రాగా, రూపము.

మూలమ్ :

ఆచార్యానీ : ఆచార్యస్య స్త్రీ-ఇతి పుంయోగే ఆచార్యానీ ఇతి రూపం భవతి. అత్ర నకారస్య న ణత్వ నిషేధాత్.

అచార్యా: యా చ స్వయమేవ వ్యాఖ్యాత్రీ తత్ర టాబేవ. తేన ఆచార్యా ఇతి రూపమ్.

అనువాదము :

ఆచార్యానీ : "ఆచార్యస్యస్త్రీ" యను పుంయోగమున ఈ రూపము. ఇచ్చట నకారమునకు 'ణత్వము' రాదు.

ఆచార్యా : ఎవ్వతె 'స్వయముగ వ్యాఖ్యానముఁ జేయునో' అచ్చట "టాప్" వచ్చును కాన నీ రూపము.

మూలమ్ :

అర్యాణీ : అత్ర పుంయోగం వినైవ స్వార్థే ఆనుగాగమః, వికల్పేన భవతి. తేన అర్యాణీ ఇతి రూపమ్. స్వామినీ వైశ్యావే త్యర్థః.

అర్యా: ఆనుగాగమస్య ఙీషశ్చ వికల్పత్వాత్ టాపి, అర్యా ఇతి రూపమ్ అత్రాఽపి పూర్వవదేవ అర్థః.

అనువాదము :

అర్యాణీ : ఇచ్చట పుంయోగము లేకయే స్వార్థమందే ఆనుగాగమము వైకల్పికము. అందువలన. నీ రూపమేర్పడినది. యజమనురాలనియో, వైశ్య యనియో నర్థము.

అర్యా : అదివైకల్పికముగాన రానిపక్షము నందీ రూపము.

మూలమ్ :

క్షత్రియాణీ : క్షత్రియ శబ్దాత్ స్వార్థే పుంయోగం వినైవ ఆనుగాగమే జీషి చ రూపమ్. తదభావపక్షే క్షత్రియా ఇతి భవతి.

అనువాదము :

క్షత్రియాణీ : క్షత్రియ శబ్దమునకు పుంయోగములేకయే, స్వార్థమున, ఆనుగాగమము "జీష్" వైకల్పికముగ రాగా రూపము.

క్షత్రియా : పై విధి వైకల్పికముగాన నది రాని పక్షమున "టాప్" రాగా రూపము

మూలమ్ :

అర్యీ : అర్య శబ్దస్య పుంయోగే ఇత్యుక్తౌ అర్యస్య స్త్రీ ఇతి పుంయోగే జీషేవ భవతి తేన చ అర్యీ-ఇతి రూపమ్.

అనువాదము:

అర్యీ : అర్యశబ్దమునకు పుంయోగమందు "జీష్" వచ్చును అదిరాగా ఈ రూపము.

మూలం :

క్షత్రియీ: క్షత్రియశబ్దస్య పుం యోగే ఇత్యుక్తౌ క్షత్రియస్య స్త్రీ ఇతి పుంయోగే జీషేవ భవతి-తేనక్షత్రియీ-ఇతి రూపమ్.

అనువాదము :

క్షత్రియీ : క్షత్రియ శబ్దమునకు 'క్షత్రియస్యస్త్రీ" అను పుంయోగము నందు "జీష్" వచ్చి యీరూపమేర్పడినది.

మూలమ్ :

బ్రహ్మణీ అత్ర బ్రహ్మణమానయతి, ప్రాణయతి జీవయతీత్యర్థే అణి జీష్ భవతి.

అనువాదము :

బ్రహ్మణీ : ఇచ్చట 'బ్రహ్మణమ్ ఆనయతి (జీవయతి') అనునర్థమున, "అణ్" రాగా "జీష్" వచ్చియీరూపమేర్పడినది.

మూలం :

హిమానీ: మహత్ హిమ మిత్యర్థే ఆనుగాగమే జీషి చ రూపమ్.

అరణ్యానీ : మహత్ అరణ్యమిత్యర్థే ఆనుగాగమే జీషి చ రూపమ్.

యవానీ : దుష్టోయవః ఇతి దోషార్థే ఆనుగాగమే జీషి చ రూపమ్.

యవనానీ : యవన శబ్దాత్ లిప్యర్థే ఆనుగాగమే జీషి చ రూపమ్.

అనువాదము :

హిమానీ : "మహత్ హిమమ్" అనునర్థమున 'ఆనుగాగమము, జీష్ రాగా రూపము.

అరణ్యానీ : "మహత్ అరణ్యమ్'' అనునర్థమునందు, ఆనుగాగమము 'జీష్' రాగారూపము.

యవానీ : "దుష్టోయవః" అనుదోషార్థమున, ఆనుగాగమము రాగా "జీష్'' వచ్చిన రూపము.

యవనానీ : యవన శబ్దమునకు 'లిప్య'ర్థమున, ఆనుగాగమము, జీష్, రాగారూపము.

మూలమ్ :

వస్త్రక్రీతీ : వస్త్రాది సాధనవాచక పదాని ఆదౌ క్రీత శబ్దః అంతే చ యేషాం వర్తతే తాదృశాత్ అదంతాత్ స్త్రీత్వే ద్యోత్యే జీష్ భవతి. తథా చ వస్త్రక్రీత శబ్దే వస్త్ర శబ్దః సాధనవాచకః. స చ ఆదౌ క్రీతశబ్దః అంతే చ వర్తతే. అదంతశ్చ. తేన తతః జీషి వస్త్రక్రీతీ ఇతి రూపం సిద్ధమ్.

అనువాదము :

వస్త్రక్రీతీ : వస్త్రాది సాధనములను(జెప్పెడి పదములుమొదటను, క్రీతశబ్దము చివరను(గల్గిన అదన్తమునకు స్త్రీత్వద్యోతకముగా ''జీష్'' వచ్చును. వస్త్రక్రీత శబ్దమున, వస్త్రశబ్దము సాధనవాచకము ఆదియందును, క్రీతశబ్దము చివరయందు నుండుటవలనను, నది అదన్తమగుటవలనను "జీష్" రాగా "వస్త్రక్రీతీ'' యను రూపమేర్పడినది.

మూలమ్ :

ధనక్రీతా : అత్ర బహుళగ్రహణాత్ జీష్ న భవతి కింతు టాబేవ.

అభ్రలిప్తీ: యేషాం సాధనవాచకశబ్దాః ఆదౌ తేషాం క్తప్రత్యయాన్తానా మల్పత్వే ద్యోత్యే జీష్ భవతి.

అనువాదము :

ధనక్రీతా : పై విధి బాహుళకముగాన, ''జీష్'' రాదు. మరేమన "టాప్" వచ్చియీరూపమేర్పడుచున్నది.

మూలం :

అభ్రలిప్తీ (ద్యౌః): అత్ర అభ్రాణి లేపనసాధనాని. తైః ద్యౌః కిఞ్చిదేవ లిప్తా. లిప్తశబ్దశ్చ క్తప్రత్యయాన్తః. తేన అభ్రలిప్తశబ్దాత్ ఙీషి అభ్రలిప్తీ-ఇతి రూపం భవతి.

అనువాదము:

అభ్రలిప్తీ : సాధనవాచకశబ్దములు ఆదియందు నుండి "క్త" ప్రత్యయాన్తశబ్దములు చివరనుండి 'అల్పత్వ"మునుసూచించినచో నచ్చట "ఙీష్" వచ్చును. కాననిచ్చట అభ్రములు లేపనసాధనములు. వానితో నాకసముకొద్దిగ నంటియున్నది. లిప్త శబ్దము "క్త" ప్రత్యయాన్తము. కాన "అభ్రలిప్త" శబ్దమునకు "ఙీష్" రాగా "అభ్రలిప్తీ" యని పైరూపమేర్పడినది.

మూలమ్ :

ఊరుభిన్నీ : యస్మిన్ బహువ్రీహౌ, జాతివాచకశబ్దః పూర్వః, క్తప్రత్యయాన్తః అదన్తశబ్దః అంతే వర్తతే తస్మాత్ స్త్రీత్వే ద్యోత్యే ఙీష్ భవతి. ఊరూ భిన్నౌ యస్యాస్సా ఇతి విగ్రహః. అత్ర ఊరుశబ్దః జాతివాచకః స చ సమాసే పూర్వం వర్తతే. భిన్న ఇతి క్తాన్తః అకారాన్తశ్చ. తథా చ ఙీషి ఊరుభిన్నీతి రూపమ్.

అనువాదము :

ఊరుభిన్నీ : ఏ బహువ్రీహి సమాసమునందు జాతివాచక శబ్దము పూర్వమందును, క్త ప్రత్యయాన్తమైన అదన్తశబ్దముచివర నుండునో, దానికి స్త్రీత్వద్యోతకముగా "ఙీష్" వచ్చును. ప్రకృతము 'ఊరూభిన్నౌ యస్యాః' అను బహువ్రీహి విగ్రహము నందు, ఊరుశబ్దము జాతివాచకము. అదిసమాసమునకు, ఆదియందేయున్నది. "భిన్న" యనునది క్త ప్రత్యయాన్తమై, అకారాన్తమై, చివరయందే యున్నది. కాన 'ఙీష్' రాగా "ఊరు భిన్నీ" యనురూపము సిద్ధించు చున్నది.

మూలమ్ :

బహుక్రీతా: అత్ర బహుశబ్దస్య జాతివాచకత్వాభావాత్ నఙీష్-కిన్తు టాపేవ.

దన్తజాతా: అత్ర దంతశబ్దస్య జాతివాచకత్వేపి ఙీష్ న భవతి నిషేధాత్.

పాణిగృహీతీ: పాణిః గృహీతః యస్యాస్సా ఇతి విగ్రహః. విధివదూఢా భార్యేత్యర్థః అత్ర జీషి పాణిగృహీతీతి రూపమ్.

పాణిగృహీతా : దాసీప్రభృతిః అనూఢత్వాత్. నాత్ర జీష్ కింతు టాబేవ.

సురాపీతీ-సురాపీతా: యస్య పూర్వం పదం స్వాఙ్గం న భవతి తస్మాత్ పరం యత్ క్తప్రత్యయాన్తం తదన్తాత్ బహువ్రీహేః జీష్ స్యాత్. అతః సురాపీతీ ఇత్యత్ర అస్వాఙ్గం యత్ పూర్వం పదం సురేతి పదం, తస్మాత్ పరం యత్ క్తాన్తం పీతేతి క్తాన్తం, తదంతః బహువ్రీహిః సురాపీతేతి (సురాపీతా యయా ఇతి విగ్రహాత్). తతః జీషి సురాపీతీఇతి తదభావపక్షే సురాపీతా ఇతి రూపే భవతః

అనువాదము :

బహుక్రీతా : ఇచ్చట బహు శబ్దము జాతివాచకముకానందువలన, "జీష్" రాక 'టాప్' వచ్చినది.

దన్తజాతా : ఇచ్చట 'దన్త' శబ్దము జాతివాచకమైనను, నిషేధముండుట వలన "జీష్" రాక "టాప్" వచ్చినది.

పాణిగృహీతీ : పాణిః గృహీతః యస్యాః అని విగ్రహము . శాస్త్ర ప్రకారము పరిణీతురాలైన భార్య యనియర్థము. ఇచ్చట 'జీష్' రాగా రూప ము.

పాణిగృహీతా : పాణి చేపట్టుకొనఁబడిన స్త్రీ యని యర్థము కాన నిట జీష్ రాక, "టాప్" వచ్చినది.

సురాపీతీ : దేనికి పూర్వపదము స్వాఙ్గముకాదో, దానికి క్తప్రత్యయాన్త శబ్దము పరమగుచో, తదన్తమగు బహువ్రీహికి "జీష్" వచ్చును. ఇదివైకల్పికము. కాన "సురాపీతీ" యనునెడ స్వాఙ్గభిన్నమైన పూర్వపదము "సురా" యనునది. దానికి పరమైన 'క్త' ప్రత్యయాన్తము "పీత" యని. దానినంత మందుగల్గిన బహువ్రీహి "సురా పీతా యయాసా"యను విగ్రహము నను సరించి, సురాపీత యనునది. దానికి జీష్ రాగా "సురాపీతీ" యని రూప మేర్పడును.

సురాపీతా : పైవిధి వైకల్పికము కాన నది. రానిపక్షమున 'టాప్' రాగా "సురాపీతా" యను రూపము.

మూలమ్ :

